శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్టు (రి)

స్వస్తి శ్రీ చాంద్రమాన

క్రోధి నామ సంవత్సరము 2024 - 2025

జ్ఞానముద్రాం న్యాసదండం
దధానం సౌమ్యవర్చసమ్।
అర్ధోన్మీలిత నేత్రాబ్జం
దరహాస మనోహరమ్॥

శ్రీశ్రీ జనార్దనానన్ద
సరస్వత్యాత్మకం గురుమ్।
వృద్ధరూపం కృపాసిన్ధుం
దక్షిణామూర్తి మాశ్రయే॥

సిద్ధయోగులు, సద్గురువులు,
పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు

శ్రీ జనార్దనానంద సరస్వతీ యతీశ్వరులు

(శ్రీ కాంచీ పరమాచార్యానుగ్రహమున జీవన్ముక్తులై వందలాది సాధకులకు తత్త్వమార్గ నిర్దేశకులై మహర్షికల్పులని మన్ననలందినవారు)

2023లో తెలంగాణ, రాయలసీమలలో జరిగిన వేద, స్మార్త సభల చిత్రమాలిక

శ్రీరామ

శ్రీ వేదమాత్రే నమ:

విద్యాశిష్యులతో...

ప్రేరణతో...

దిశా నిర్దేశంతో...

జయ జయ శంకర

శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ (ర)

ISO 9001:2015 Certified Organisation

ప్లాట్ నెం 69&70, నవోదయ ఎన్ క్లేవ్, బద్దం శివారెడ్డి క్రికెట్ గ్రౌండ్స్ దాటిన వెంటనే వచ్చు కుడి ప్రక్కల గల మొదటి రోడ్డు దగ్గర, (నాగోల్ నుండి గౌరెల్లి గుండా జెటర్ రింగ్‌కు వెళ్లే రోడ్) కుంట్లూరు, హైదరాబాద్-501505.

https://goo.gl/maps/sgGkm9vuJvM2

గౌరవ సలహాదారులు

1. శ్రీ తూములూరు శాయినాధ శర్మ గారు
   9490513438
2. శ్రీ అడుసుమిల్లి లీలా ప్రసాద్ గారు
   9848449596
3. శ్రీ చిట్టా శంభు ప్రసాద్ గారు
   9849250587

అధ్యాపక బృందము

శాస్త్ర అధ్యాపకులు:

"అద్వైత సిద్ధి రత్నాకర", "భాగవత వ్యాఖ్యాన వాచస్పతి"
డా॥ బ్రహ్మశ్రీ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు

వేద అధ్యాపకులు:

బ్రహ్మశ్రీ కుప్పా శ్రీ ఆంజనేయ శాస్త్రి గారు
బ్రహ్మశ్రీ కుప్పా వేంకట సుధామ అవధాని గారు
బ్రహ్మశ్రీ కౌశిక కాశ్యప శర్మ గారు

ట్రస్టీలు

1. శ్రీ పసుమర్తి బ్రహ్మానంద శర్మ గారు
   9849011009
2. శ్రీ కలవకొలను లక్ష్మీ నరసింహ శర్మ గారు
   9492925133
3. శ్రీ వేంపాటి సూర్యనారాయణ గారు
   8106155000
4. శ్రీ కుప్పాశ్రీ ఆంజనేయశాస్త్రి గారు
   040-29887088
5. శ్రీ పుచ్చా వి.హెచ్ ప్రతాప్ గారు
   9397194084
6. శ్రీ పసుమర్తి శివ వంశీ గారు
   8008391458

ప్రధాన కార్యకలాపములు

- 11 సం॥లోపు సంప్రదాయ బ్రహ్మచారులకు కృష్ణ యజుర్వేద అధ్యాపనం, సంస్కృత వాఙ్మయ పరిచయము.
- ఆంగ్లము, గణితములలో అవసరమైన శిక్షణ. విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి తగిన విద్యా వ్యాపకములు.
- విద్యార్థులకు ఉచిత భోజన వసతి సదుపాయములు.
- ప్రతి శని, ఆది వారములలో ఆసక్తి, అర్హత గల ఉద్యోగస్థులు, వయోజనులు మొదలగు వారికి నిత్య కర్మానుష్ఠానమునకు ఉపయోగపడు మంత్రభాగమును, క్రియావిధానమును నేర్పుట.

2024 సంవత్సరపు విద్యాది వివరములు

గ్రంథము	విద్యార్థుల సంఖ్య
శాస్త్ర అధ్యయనం	11
జటా, ఘన పాఠములు	02
పద, క్రమ పాఠములు	04
మూల పాఠము	38
మొత్తము విద్యార్థుల సంఖ్య	55

NIOS ద్వారా 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు - 10 మంది

Scan to PAY

Bank Details: SVVP Trust: SB A/C NO: 52340200000250, Uppal Branch, Hyderabad., IFSC Code: BARB0UPPALX (Please read it as BARB ZERO UPPALX)

ఈ సంస్థకు ఆదాయ పన్ను చట్టం క్రింద పన్ను మినహాయింపు సౌకర్యం కలదు. Under Section 80 G

వివరములకు: ట్రస్టీ : బ్ర॥శ్రీ పసుమర్తి బ్రహ్మానంద శర్మ గారు 9849 011 009, ట్రస్టీ : బ్ర॥శ్రీ కలవకొలను లక్ష్మీ నరసింహ శర్మ గారు 9492 925 133

కీ.శే. శ్రీ కుప్పా ప్రసన్నాంజనేయ శాస్త్రి, సీతారామమ్మ గార్ల జ్ఞాపకార్థం

Website : www.kamakoti.org.
email : kanchimutt@gmail.com

౭

☎ : 044-27222115
Acts : 044-27224236

॥ Sri Chandramouleeswaraya Nama: ||

Sri Sankara Bhaghavadpadacharya Paramparagatha Moolamnaya Sarvajnapeeta

His Holiness Sri Kanchi Kamakoti Peetadhipathi

JAGADGURU SRI SANKARACHARYA SWAMIGAL

Srimatam Samsthanam

No. 1, Salai Street, Kancheepuram - 631 502, Tamilnadu State, INDIA.

శ్రీ జనార్దనానంద స్వామివారు మహాపెరియవారు గురువులు 1936-37 లో ఆంధ్రదేశ విజయయాత్ర నుండి శ్రీమఠమునకు అనుయాయులై స్వామివారి ఎనుపున అనేక వేదవేదాంగ వేదార్థ శాస్త్రముల అభివృద్ధికి, వ్యాప్తికి అనన్యమైన కృషి సల్పినారు. అంతేయు ఆశ్రమ స్వీకారానంతరము బహుకాలము స్వామివారి సన్నిధి నుండి వారిని సేవించినారు. మహాస్వామివారికి వేదశాస్త్రములపైగల అనురక్తి ఎరిగిన వారగుటవలన తురీయాశ్రమస్వీకారానంతరము కూడ వేదవ్యాప్తికై వేదాభివృద్ధి ముఖ్యముగ నున్న ఉత్తరాంధ్ర, రాయలసీమ, తెలంగాణ మండలములయందు వేదసభ, పరీక్షల నిర్వహణము చేయుటకు విశేషకృషితో ఏర్పాటు చేయించినారు. వారి శిష్యప్రశిష్యులు, పూర్వాశ్రమ కుటుంబసభ్యులు ఈ బృహత్కార్య నిర్వహణమునకై వారిపేర ఒక ట్రస్టు ఏర్పాటు చేసినారు. ఈ ట్రస్టు ఆధ్వర్యమున ఆయా ప్రాంతములలో సభలు, పరీక్షలు నిర్వహింపబడుచున్నవి. ఇట్టి సభలలో ఒకటి రెండు సార్లు ప్రసాదమాధ్యమున పాల్గొనినాము. వేదపరీక్షలలో దరిదాపు 800 వరకు విద్యార్థులు సుమారుగా 250 నుండి విద్యార్థులు పల్గొనుచున్నట్లు తెలిసికొని ఆనందమును పొందినాము. అంతేకాదు. వీరు నూతన పద్ధతులకు 15 లక్షలు సంబంధ శిక్షణాతరగతులు నిర్వహించుట ముదావహము.

వీరు నిర్వహించు వేదవిద్యా వేదార్థముల మాత్రమే గాక పద్యాచనములు సందర్భోచితము. ఈ పోటీల వలన పరిమాణముగా నిర్వహించబడుచున్నవి.

మా శ్రీమఠపు అద్వైత సిద్ధాంతముల శ్రీమత్ శంకరభగవత్పాదుల వ్యాఖ్యానముల ఈ ట్రస్టు వారు పంచాంగము వెలువరించి ప్రచారము చేయుట యనునది మాకు మిక్కిలి తృప్తికర విషయమే!

ఇట్టి మహోత్తరమైన ధార్మిక సేవ చేయుచున్న శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామివారి ట్రస్టు నిర్వాహకులైన వారి శిష్యప్రశిష్యులు, పూర్వాశ్రమ కుటుంబసభ్యులు ఉత్తరోత్తరాభివృద్ధి గాంచగలరని నారాయణ స్మృతి పూర్వకముగ ఆశీర్వదించుచున్నాము.

ఇతి నారాయణ స్మృతిః.

జయ జయ శంకర



హర హర శంకర

కామకోటి ఘటికాస్థానం

శ్రీ జయేంద్ర సరస్వతి స్వామిగల్ అర్ధశాస్త్ర పాఠశాల

(రెసిడెన్షియల్)

వేడల్, కాంచీపురం, తమిళనాడు-631561 (జాతీయ రహదారి NH4)

అర్హులైన బ్రాహ్మణ విద్యార్థులకు 50-100% వరకు స్కాలర్‌షిప్‌తో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ చదువుకునే అద్భుత అవకాశం.

శంకర కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్

(అండర్ గ్రాడ్యుయేట్ & పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు)

(Affiliated to University of Madras)

www.sankaracollege.edu.in

శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయ

(ఇంజినీరింగ్, యం.బి.ఎ & రీసెర్చ్ కోర్సులు)

ఎనాతూర్, కాంచీపురం

(Deemed to be an University)

www.kanchiuniv.ac.in

అర్హత

12th / ఇంటర్మీడియట్ పాస్ : ఉపనయనం అయ్యి ఉండాలి

వయోపరిమితి

గ్రాడ్యుయేట్ కోర్సులకు 21 సంవత్సరముల లోపు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు 25 సంవత్సరాల లోపు

ప్రత్యేక శిక్షణ

వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు సంస్కృతం, తమిళం, తెలుగు, కన్నడ మళయాల భాషల యందు ప్రావీణ్యత

నైపుణ్య శిక్షణ

ఇండస్ట్రీ ఓరియంటెడ్ కంప్యూటర్ ట్రెయినింగ్ అకౌంటెన్సీ సాఫ్ట్‌వేర్, ఆఫీస్ ఆటోమేషన్ సంగీతం, స్పోర్ట్స్ & యోగా

సనాతన ధార్మిక శిక్షణ

త్రికాల సంధ్యావందనం, వేద సూక్తములు, విష్ణు సహస్రనామం, భగవద్గీత

మరిన్ని వివరములకు సంప్రదించండి

Mobile and WhatsApp : 7780243420

To Apply, Please Visit www.kamakotighatikasthanam.com

Email : kamakotighatikasthanam@gmail.com

Scan to Register

INTEGRATED PATASALAS

A unit of kanchi kamakoti peetam

Sampradaya Patasala for girls started at Tirupati in 2015. It spread its wings to Hyderabad, Mahabubnagar, Vijayawada, Pune, Nasik and Tiruvanikaval with strong vision to Embrace, Enlighten and Empower girls with contemporary education and cultural training. Integrated Patasalas for boys has started to preserve our culture and Traditions. The Integrated system of teaching has been inculcated where the children were educated about our Vedas, Agamas, Sastras along with modern education.

KANCHI INTEGRATED PATASALAS

Girls

- Tirupati - 6th class to Degree
- Hyderabad – 6th class to Inter
- Mahabubnagar - Inter
- Vijayawada - Inter

Boys

- Vaikhanasa Agama
- Rigveda and Krishna/Shukla yajurveda
- Pancharatra
- Shaiva and Smartha
- Sangeetha and Gurukul patasalas at various places in AP and TN

- **Vedal Ghatikasthanam:** Brahmin boys pursuing higher education after completion of studies in veda patasala can join Kanchi University stay at Hostel and follow traditions and rituals.
- **Sastra Sarani:** Brahmin girls pursuing higher education after completion of studies in sampradaya patasala can join Kanchi Universit, stay at Hostel and follow traditions and rituals.

For more information do Visit

Sampradaya .org

Contact Details: 9500195021, 8217563887, 9490257605

SHASTRA SARANI

(An Integrated Patashala for Women)

Enathur, Kanchipuram - 631 502, Tamil Nadu.

Supported by SRI PRATYAKSHA CHARITABLE TRUST

WITH THE BENIGN BLESSINGS OF THE ACHARYAS OF SRI KANCHI KAMAKOTI PEETHAM

50%-100% SCHOLARSHIP FOR UG & PG COURSES	**SUBSIDIZED FOOD, ACCOMMODATION AND TRANSPORT**
UG & PG COURSES AT SANKARA COLLEGE OF ARTS & SCIENCE (AUTONOMOUS) KANCHIPURAM.	**TRAINING IN SANATHANA DHARMA YOGA, AYURVEDA, SLOKAS, PUJA VIDHI, TRADITIONAL COOKING & ARTS.**
BE., B.Tech, MBA & Ph.D. COURSES AT SRI CHANDRASEKHARENDRA SARASWATHI VISWA MAHA VIDYALAYA, KANCHIPURAM.	• CAREER GUIDANCE & COUNSELLING • ASSURED PLACEMENT • PROJECT ASSISTANCE • ENTREPRENEURSHIP

2023 ADMISSIONS OPEN

With The Benign Blessings Of The Acharyas Of Sri Kanchi Kamakoti Peetham,

Shastra Sarani was started in the year 2022 with a vision to impart cultural training along with modern education. With a mission to create a strong and efficient women force, we focus on the holistic development of a woman that includes cultivating healthy habits, practising traditions, celebrating festivals and developing culinary skills, learning new arts, shlokas, music, puja rituals, etc. The curriculum covers all dimensions that can make a women successful in all spheres of life. We focus on creating empowered women who are ready to face the future world of personal and professional life.

Contact : 73059 73770 | 73059 71770

Email : shastrasarani.kanchi@gmail.com

Holistic Curriculum to Create Successful Women

In the memory of
my beloved Parents

Sri Malladi Balarama Murty and
Srimathi Malladi Amrutha Valli

Malladi Lakshmi Narayana

IN THE MEMORY OF
MY BELOVED FATHER

Sri Pendyala Veera Venkata
Satyanarayana Murthy

Pendyala Atma Rama
Surya Subrahmanyam

A 507, India Bulls Centrum, Elchiguda, Lower
Tankbund, Hyderabad - 500 027, T.S.
Ph : 09000279090

With Best Compliments From :

SRI GURUDATTA HIGH SCHOOL

Recognised by Govt. of A.P. Established in 2004

Under the managemeant of :

SRI GURUDATTA COACHING CENTRE (SARMA INSTITUTE)

Premises of Nursery to VII
1-8-678/3/c,
New Padma Colony,
Behind Shankarmutt,
Vidyanagar,Hyderabad - 44.
Phone: 040 - 39123496

Premises for VII to X
2-1-488%489,
Lane Adjacent to food World,
O.U. Road,
Nallakunta, Hyderabad - 44.
Phone: 040-39123496

- 100% First classes in S.S.C Public Examinations every year.
- Fully equipped Physics, Chemistry & Biology Laboratories
- Classes for slow learners and needy children after school hours upto 6.00PM
- Affrodable fee for all classes.
- No admission fee and no donation fee.

స్థాపితము : 1994 | ర.నెం. : 1335/2010 | ధర్మో రక్షతి రక్షితః

బ్రాహ్మణ సేవా సమితి, అల్వాల్

కార్యాలయము : 18 - 87/1, శ్రీరామనగరమ్, వేంకటాపురమ్, సికింద్రాబాద్ – 500015

Email : brahmanasevasamithi1994@gmail.com

సమితి ఆశయాలు, కార్యక్రమములు :-

1. బ్రాహ్మణ జీవన విధానమును ప్రోత్సహించు కార్యక్రమములు చేపట్టుట
2. బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహణ
3. అల్వాల ప్రాంత పరిష్ఠ పౌరులకు విశిష్టసేవా సన్మానము చేయుట, పిల్లలకు విద్యాప్రోత్సాహకములు బహూకరించుట
4. ఆచార సంప్రదాయముల పరిరక్షణ కార్యక్రమములు (సామూహిక వ్రతములు, అభిషేకములు)
5. బ్రాహ్మణుల అభివృద్ధికి, సంక్షేమమునకు కార్యక్రమములు చేపట్టుట

"క్రోధి" నామ ఉగాది శుభాకాంక్షలు

ధీరతనాశ్రయించుచు సత్ప్రధర్మక్షమలన్ సుధీజనులార! క్రోధిని,
తత్ప్రసిద్ధ స్వభావములన్ జయింపుడు! సర్వావస్థలన్, నిరవధిక
ఆయుర్ధ్యైశ్వర్యంబులనాహ్వానించుడు! అధిపతి కుజుండైన, అంగారకుడైననేమి,
విబుధులచే మంగళుడని కీర్తింపబడె గదా! ఇక భయమేల గనన్ శోభనములన్

సమితి కార్యవర్గము

అధ్యక్షులు : శ్రీమతి పాకల విమల (94920 36640)

కార్యదర్శి : శ్రీ నిమ్మగడ్డ బాలసుబ్రహ్మణ్యం (98490 33145)

ఉపాధ్యక్షులు : శ్రీ యనమండ్ర వెంకటరమణ (91609 89051)

సంయుక్త కార్యదర్శి : శ్రీ రామాభొట్ల వెంకట సుబ్బారావు (96422 03151)

కోశాధికారి మరియు ప్రధాన ప్రచారకులు : శ్రీ కుప్పా కుమారస్వామి శాస్త్రి (89787 90746)

కార్యనిర్దేశకులు : శ్రీ విజాపురపు రామమోహనరావు (98486 46449)

కార్యవర్గ సభ్యులు :

శ్రీ బొజ్జా వేంకట సుబ్రహ్మణ్యం (97053 83697)

శ్రీ పాకల తిరుమల రావు (86394 57023)

శ్రీ డొక్కా సత్యనారాయణ శర్మ (91609 15149)

శ్రీమతి గూడూరు లలిత (94918 69151)

శ్రీ భాగవతుల వేంకట సూర్యనారాయణ (98855 49946)

శ్రీ చింతలపాటి సదాశివ శాస్త్రి (99898 83111)

శ్రీ ఎ.వి.కె. సుబ్రహ్మణ్య శర్మ (98482 91894)

శ్రీమతి సూర్య భరద్వాజ్ (98669 38844)

శ్రీరామ

స్వస్తి శ్రీ చాన్ద్రమాన

క్రోధి నామ సంవత్సర పంచాంగము 2024 - 2025

జ్ఞానముద్రాం న్యాసదండం దధానం సౌమ్యవర్చసమ్। అర్ధోన్మీలిత నేత్రాబ్జం దరహాస మనోహరమ్॥
శ్రీశ్రీ జనార్దనానన్ద సరస్వత్యాత్మకం గురుమ్। వృద్ధరూపం కృపాసిన్ధుం దక్షిణామూర్తి మాశ్రయే॥

రచయిత

ఆస్థాన సిద్ధాంతి, శ్రీ కాంచీ కామకోటి పీఠము మరియు శ్రీ అవధూత దత్తపీఠము

శ్రీ కుప్పా శ్రీ ఆంజనేయ శాస్త్రి

శ్రీ వేదవ్యాస పాఠశాల,

ప్లాట్ నెం.65, ఇ.నెం. 5-78/65, నవోదయ ఎన్‌క్లేవ్, కుంట్లూరు, (నాగోలు నుండి గౌరెల్లి - ఘటకేసర్ కు వెళ్ళే రోడ్డు) హైదరాబాద్ - 501 505.

☎ 040-29887088, (For SMS - 09492888088), e-mail : kuppasastry@gmail.com

ప్రాప్తి స్థానము

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు (రి)

H.No.1-6-1/2/6, Chaitanyapuri, Hyderabad – 60. Ph: 9490513438, 9849011009

email:- sjssstrust@gmail.com, www.sjssstrust.org

ధర్మో రక్షతి రక్షితః – వేదోఖిలో ధర్మ మూలం

శతమానం భవతి

(Whatsapp Group)

ఆస్తిక మహాశయులకు విజ్ఞప్తి.

భారతీయ సంస్కృతికి పునాది వేదములు. అట్టి వేదములు మినహాయించిన ధర్మము, సంస్కృతి మనము ఊహించలేము. జగత్తు యొక్క స్థితి ధర్మము మీద ఆధారపడితే ఆ ధర్మమును నిర్వహించవలసినది వేదములు మాత్రమే.

వేదాధ్యయనం ఒక అత్యుత్తమమైన తపస్సు. తద్ధి తప స్తద్ధి తపః అని వేదమే వాక్కాణించినది. అందుకే పూర్వము రాజులు, జమీందారులు, ఆస్తికులు వేదాధ్యయన, అధ్యాపకత్వ ములను ప్రోత్సహించెడివారు. పోషించెడివారు.

తపస్సును రక్షిస్తే అది యావత్ప్రపంచమునకు కూడా శ్రేయస్సును కలిగిస్తుంది. అలాగే తపస్సులో 6 వ వంతు పుణ్యం కూడా ఆ తపస్సును పోషించి రక్షించే వారికి చేరుతుంది. ఇది ఆ రక్షించేవారి వంశానికి తరగని పుణ్యం. శ్రీ మహావిష్ణువు మత్స్యవతార ఆవిర్భావం కూడా ఆ వేద సంరక్షణ, ధర్మ పరిరక్షణల నిమిత్తమే.

అయితే కాలధర్మం కారణంగా మరియు అన్యమత పరిపాలనలో దేశం ఎన్నో శతాబ్దాల కాలం ఉండటం వలన, వీటి ఉనికే ప్రమాదంలో పడటం జరిగింది.

జగద్గురు శ్రీ శంకర భగవత్పాదుల వారు, విద్యారణ్యుల వంటి వారు అవతరించి వేద ధర్మానికి పునర్వైభవం అందించారు. తర్వాత కాలంలో ఎంతో మంది సత్పురుషులు వారి జీవితాలను ఈ వేదమాత సేవకై అంకితం ఇస్తూ ఉండటం వలన ఇప్పటికీ మనం వేద మంత్రాలను విని, ఆ మంత్ర శక్తి ద్వారా ఎంతో ప్రయోజనం పొందుతున్నాము.

తమ జీవితాన్ని వేద మాత సేవకై ధారపోసిన శ్రేష్ఠులలో "**శ్రీ జనార్దనానంద సరస్వతీ**" స్వామి వారు ఒకరు. వీరికి సాక్షాత్తు "నడిచే దేవుడి" గా ప్రసిద్ధి చెందిన కంచి పరమాచార్య **శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి** వారి దివ్య సమక్షంలో, వారి నిర్ణయంగా సన్యాస దీక్ష ఇవ్వటం జరిగింది.

వీరు వేద ప్రాచుర్యం తక్కువగా ఉన్న తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో అభివృద్ధి చేయ సంకల్పించి ఆంధ్ర ప్రాంతము నుండి తెలంగాణ ప్రాంతమునకు వచ్చి వేద విద్యా వ్యాప్తికై విశేష కృషి చేసిన మహానుభావులు. చివరగా పరమ పావన శివ క్షేత్రమైన శ్రీశైలంలో జీవన్ముక్తులైరి. వీరికి భారతదేశం యావత్తు ఎంతోమంది శిష్యులుగా ఉన్నారు.

స్వామివారి దివ్య ఆశీస్సులతో, వారి శిష్యులు **శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్** అని, ఒక సంస్థను ప్రారంభించి గత 2002 సం॥ నుండి తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో వేదవ్యాప్తికై విశేష కృషి చేయు చున్నారు. ఈ కృషి ఫలితంగా ఈ ప్రాంతాలలో వేదాధ్యయనం చేసే విద్యార్థులు, వేద పాఠశాలలు ప్రతి సంవత్సరము పెరుగుతూ ఉండటం విశేషం.

"శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్" ఆధ్వర్యంలో **"శ్రీ వేదవ్యాస పాఠశాల"** హైదరాబాద్ లోని కుంట్లూరు లో నిర్వహించబడుతున్నది. ప్రస్తుతం 50 మంది పైచిలుకు విద్యార్థులు వేదాధ్యయనం చేయుచున్నారు. ఇక్కడ విద్యను పూర్తి చేసి, శాస్త్రాధ్యయనం కూడా చేయుచున్నారు.

ఈ వేద పాఠశాలను కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామి వారు, హంపి పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి వారు, సద్గురు శ్రీ శివానంద మూర్తి గారు, వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి సద్గురు శ్రీశ్రీశ్రీ వాడ్రేవు వేంకట సుబ్రహ్మణ్యము (వెదురుపాక గాడ్) గారు మొదలగు ఎందరో మహాత్ములు దర్శించి వారి అనుగ్రహ ఆశీస్సులను అందజేశారు.

"శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్" ప్రతి సంవత్సరం రాయలసీమలో, తెలంగాణ ప్రాంతములలో వేదసభలు, స్మార్తసభలు నిర్వహించి, ఈ ప్రాంతములలోని వేద విద్యార్థులకు వేద పరీక్షలు నిర్వహించి జయపత్రికలు ఇవ్వడం గత 22 సంవత్సరముల నుండి జరుగుతున్నది. ఈ పరీక్షలకు 400 మంది విద్యార్థులు పైగా పాల్గొనటం విశేషం. అంతేకాకుండా ప్రతి సంవత్సరం వేసవి లో ఒక పక్షం రోజులు "సంధ్యావందన శిబిరం" నిర్వహించడం జరుగుతున్నది.

ఈ కార్యక్రమాలన్నీ వేదమాత సేవకై నిష్కామంగా ట్రస్ట్ నిర్వాహకుల, కార్యకర్తల మరియు ఇతర ఆస్తిక మహాశయుల ప్రోత్సాహంతో నిర్వహించబడుతున్నాయి.

ప్రతి సంవత్సరము వేద, స్మార్త పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు గణనీయంగా పెరుగుతూ ఉండటం వేదాధ్యయనం మీద ఆసక్తి పెరుగుతున్నదనటానికి నిదర్శనం.

ఈ వేదసభల నిర్వహణ యజ్ఞం లో ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని పాల్గొనటం వేదమాత సేవయే అవుతుంది.

ఈ వేదసభల నిర్వహణ నిర్విఘ్నముగా కొనసాగుటకై తపనపడు ఆస్తిక మహాశయులు **శతమానం భవతి** Whatsapp **గ్రూపులో** మెంబర్ గా చేరి వారి శక్తికొలది ప్రతినెలా ఒక 100/- రూపాయలు తక్కువ కాకుండా **"శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్"** అకౌంట్ కు పంపి వేదపురుషుని ఆశీస్సులు పొందవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

ఈ సంస్థకు **ఆదాయపన్ను చట్టం సెక్షన్ 80** G క్రింద పన్ను మినహాయింపు సౌకర్యం కలదు. కనుక పన్ను మినహాయింపు పొందగోరు వారు సంస్థ నుండి తమ విరాళములకు సంబంధించి రసీదును పొందగలరు.

బ్యాంకు అకౌంట్ వివరములు

S J S S S TRUST
SB A/c No : 52340100002126
Bank of Baroda, Uppal Branch,Hyderabad.
IFSC Code: BARB0UPPALX
(BARB ZERO UPPALX)

శ్రీ వేదమాత్రే నమః

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (ల)

ఇ.నెం. 1-6-1/2/6, చైతన్యపురి, హైదరాబాద్ - 500060.

Ph: 9490513438, 9849011009

email: sjssstrust@gmail.com, www.sjssstrust.org

చైర్మన్	కార్యదర్శి	కోశాధికారి
తూములూరి శాయినాథ శర్మ	పసుమర్తి బ్రహ్మానంద శర్మ	బండారు విశ్వనాథ్

స్వస్తి శ్రీ శోభకృన్నామ (2023 - 2024) సంవత్సరపు వార్షిక నివేదిక

ఆస్తిక మహాశయులకు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

భారతీయ విజ్ఞానమునకు, సంస్కృతికి పునాది వేదములే. లోకములో అందరకు సుఖశాంతులు తప్పని సరి. వాటికి ఆధారము ధర్మమే. అట్టి ధర్మమును తెలుపునవే **వేదములు.** అవే మన భారతీయుల జీవనాడులు. మన అందరి క్షేమమునకై, మన భావితరాల క్షేమమునకై వైదిక విజ్ఞాన సంస్కృతి, చైతన్యములను సజీవముగా పదిలపరచుకొనుట మనందరి కర్తవ్యము.

శ్రీశ్రీశ్రీ జనార్దనానంద సరస్వతీ స్వాముల వారు (పూర్వాశ్రమములో "సాంగ స్వాధ్యాయ భాస్కర" కుప్పా లక్ష్మావధానులు గారు) వేద వేదాంగ వేదార్థములను, వేదాంతాది శాస్త్రములను సాంప్రదాయికముగ సద్గురువుల వద్ద అధ్యయనము చేసి, ధర్మాన్ని ఆచరించి, బోధించి, ప్రచారము చేసి బ్రహ్మీభూతులైన పూర్ణ పురుషులు.

కాగా, కాల ప్రభావమున కనుమరుగగుచున్న సాంప్రదాయిక వేదాధ్యయన అధ్యాపనాదులను పునరుజ్జీవింప జేయుటకై వారు మన తెలుగునాట అంతయు వేదసభలను ఏర్పరిచి ఈ రంగమున ఎనలేని కృషి సలిపియుండిరి.

ఇట్టి శ్రీ స్వాముల వారి ఆశయములను సాకార మొనర్చుటకై 2002 సంవత్సరములో ఏర్పడినదే **శ్రీ జనార్దనానంద సరస్వతీ సంస్కృతి ట్రస్టు.** ఇందులో భాగముగా ప్రతియేడు **(1) శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారి ఆరాధనోత్సవములు, (2) సంధ్యా వందన శిక్షణా శిబిరము, (3) శ్రీ జనార్దనానంద సరస్వతీ వేద విద్వన్మహా సభలు (రాయలసీమ ప్రాంతీయ శాఖ), (4) శ్రీ తెలంగాణా వేద విద్వన్మహాసభలు, (5) శ్రీ జనార్దనానంద సరస్వతీ స్మార్త విద్వత్సభలు** నిర్వహింప బడుచున్న సంగతి మీ అందరుకు విదితమే.

-: ఈ సంవత్సరము జరిగిన పై కార్యక్రమముల సంగ్రహ వివరములు :-

(1) శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి ఆరాధనోత్సవములు

వైశాఖ శుద్ధ తృతీయ **(అక్షయ్యతృతీయ)** తేది **22-04-23** మరియు **23-04-23** తేదీలలో శ్రీ స్వామివారి **22వ ఆరాధనోత్సవములు హైదరాబాదు లోని కుంట్లూరులో గల శ్రీ వేదవ్యాస పాఠశాలలో** భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొడమైనది.

ఈ సందర్భముగా **బ్రహ్మశ్రీ వేదాన్తం ఆంజనేయ కుమార స్వామి గారు, బ్రహ్మ శ్రీ చిట్టూరి శివరామ కృష్ణ శర్మ గారు** మొదలగు విద్వాంసులు ఉపనిషత్ పారాయణ, వేదాన్త భాష్య పారాయణలు చేసిరి.

అలాగే, **శ్రీ వేదవ్యాస పాఠశాల** అధ్యాపకులు బ్రహ్మశ్రీ

కుప్పా వేంకట సుధామ అవధాని గారి ఆధ్వర్యములో విద్యార్థులు అందరూ కలసి సంపూర్ణముగా కృష్ణ యజుర్వేద మూల పారాయణమును పూర్తి చేసిరి.

అలాగే ఈ కార్యక్రమములో పాల్గొన్న ఆస్తిక వరేణ్యుల సహకారములతో శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము చేయడమైనది.

అలాగే బ్రహ్మశ్రీ తూములూరి శాయినాథ శర్మ గారి చేత వేద బ్రాహ్మణోత్తముల ద్వారా **ప్రత్యక్ష ఆరాధన** మొదలగు వైదిక కార్యక్రమములు అత్యంత వైభవముగా భక్తి శ్రద్ధలతో నిర్వహింపబడినాయి.

ఈ సందర్భములోనే **శ్రీ విద్యారణ్య వేదభాష్య విద్వత్పరిషత్** వారి సౌజన్యముతో నిర్వహించిన **విద్యారణ్య వేదభాష్య సభలలో** పాల్గొన్న **బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠి గారు, బ్రహ్మశ్రీ హరి సీతారామ ఘనపాఠి గారు, బ్రహ్మశ్రీ కుప్పా వేంకట జనార్దన ఘనపాఠి గారు** మొదలగు విద్వాంసులు వేద భాష్యముపై ఎంతో వివరణాత్మకమైన ప్రసంగాలు చేశారు. అలాగే బ్రహ్మ శ్రీ డా॥ శ్రీ యం.వి.ఆర్. శర్మ గారు, శ్రీ పి.వి.ఆర్. శర్మ గారు, బ్రహ్మశ్రీ తూములూరి శాయినాథ శర్మ గారు మొదలగు వారు కూడా పాల్గొని వారి సందేశాలను ఇచ్చారు.

ఈ కార్యక్రమములలో పాల్గొన్న విద్వాంసులను నగదు పురస్కారము, వస్త్రములు, దుశ్శాలువ తదితరము లతో ఘనంగా సత్కరించడమైనది.

బ్రహ్మశ్రీ పసుమర్తి బ్రహ్మానంద శర్మ గారి కార్యదర్శి నివేదిక మరియు ఈ కార్యక్రమములకు శ్రీ స్వామి వారి మీద భక్తితో విచ్చేసిన శ్రీస్వామివారి శిష్యులు, భక్తులు, ప్రముఖులు మొదలగు వారందరికి కూడా వందన సమర్పణ మరియు ప్రసాద వితరణలతో ఈ కార్యక్రమ ములు దిగ్విజయముగా ముగిసినవి.

(2) సంధ్యా వందన శిక్షణా శిబిరము

ఉపనీతులగు బ్రాహ్మణ బాలురకు నిత్య కర్మానుష్ఠాము నకు వలయు శిక్షణ ఉచితముగా ఇచ్చుటకై గత 10 సం.లుగా వేసవి శిక్షణా శిబిరములను దిగ్విజయ ముగా నిర్వహించినట్లే, గత 2023 సం॥న **మే 03 నుండి 14 వరకు** నిర్వహించిన **10వ వేసవి శిక్షణా శిబిరములో** పాల్గొన్న 30 మంది వటువులకు త్రికాల సంధ్యా వందనము, అగ్నికార్యము, బ్రహ్మయజ్ఞము, యోగ, తదితర దైనందిన అనుష్ఠానములలో తగు శిక్షణను ఇవ్వడం జరిగినది.

ఈ సందర్భముగా **శ్రీ వేదవ్యాస పాఠశాలలో** ఘనాంతము ద్విగ్విజయముగా పూర్తి చేసుకున్న 9 మంది విద్యార్థులు ఈ 30 మంది వటువులకు శ్రద్ధతో శిక్షణ ఇచ్చినందుకు మా ట్రస్టు తరపున వారందరకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపు కుంటున్నాము.

అలాగే, చివరి రోజు జరిగిన సమారోపణ ఉత్సవము నకు విచ్చేసిన వేదిక్ యూనివర్సిటీ ఆచార్యులు "ధర్మ శాస్త్ర సామ్రాట్" **బ్రహ్మ శ్రీ ముష్టి పవన కుమార శర్మ గారు** నిత్య సంధ్యావందన విశిష్టత, గాయత్రీ మంత్ర అనుష్ఠాన ఫలితములను గురించి విద్యార్థులందరకు అత్యంత సులభముగా అర్థమయ్యేలాగా వివరించారు.

అలాగే **శ్రీ అష్టకాల రాంమోహన్ గారు** (తెలంగాణా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు), **శ్రీ నారుమంచి అనంతకృష్ణ గారు** (ప్రముఖ న్యాయవాది) వంటి పెద్దలు విచ్చేసి వారి సందేశాలను కూడా ఇచ్చారు.

ఈరకంగా ఈ కార్యక్రమము కూడా దిగ్విజయముగా ముగిసినది.

(3) శ్రీ రాయలసీమ ప్రాంత వేద విద్వన్మహాసభలు

శ్రీ కాంచీ కామకోటి సర్వజ్ఞ పీఠాధిపతులు, జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ శ్రీ చరణుల దివ్యానుగ్రహములతో 06-07-2023 నుండి 09-07-2023 వరకు తిరుపతిలోని అలిపిరి రోడ్డులో గల శ్రీ కంచి కామకోటి శంకర మఠము నందు 14 వ రాయలసీమ ప్రాంత వార్షిక వేద విద్వన్మహా సభలు దిగ్విజయముగా జరిగినవి.

ఈ సభలలో భాగంగా జరిగిన 4 వేదముల పరీక్షలలో 223 మంది విద్యార్థులు పరీక్షలు ఇచ్చి, ఉత్తీర్ణులై జయ పత్రికలను పొందినారు. ఈ సభలకు విచ్చేసిన అందరకు కూడా **శ్రీ కంచి కామకోటి పీఠము** వారు చక్కటి వసతిని సమకూర్చారు. అలాగే ఆరోగ్య గురువులుగా లబ్ధ ప్రతిష్ఠులైన **ఆల్ ఇండియా యోగ**

విద్యా ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్స్ ట్రస్ట్ అధ్యక్షులు అగు **శ్రీ సి.కైలాష్ గారు** విచ్చేసిన పండితులకు, విద్యార్థులకు చక్కటి యోగదానం చేశారు. **అఖిల భారతీయ బ్రాహ్మణ కరివెన నిత్యాన్నదాన సత్రము వారు గత 7 సంవత్సరములుగా చేస్తున్నట్టుగానే ఈసారి కూడా** చక్కటి ఆతిథ్య సేవను అందించారు. వీరందరకు మా హృదయపూర్వక ధన్యవాదములు.

ఈ సందర్భముగా జగద్గురువులు **శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు** పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు **శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు** ఎంతో అపార కరుణతో ప్రత్యక్ష ప్రసార మాధ్యమము ద్వారా వారి అనుగ్రహ భాషణమును చేసినారు. శ్రీవారు వారి మాటలలో శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారికి పరమాచార్యుల వారికి ఉన్న అనుబంధాన్ని, అలాగే వారి ఆశయ సిద్ధికై ఈ ట్రస్టు వారు నిర్వహిస్తున్న వివిధ వేదసభల గురించి ప్రస్తావించినారు. వేద విద్యార్థులందరూ వేద విద్యతోపాటు, సంస్కృతం, భాష్యము మరియు షడంగములందు కృషి చేయాలని ఆశీఃపూర్వక సూచన చేసినారు.

ఈ సభలలో విశేషంగా ప్రతిరోజూ ఒక్కొక్క వేద శాఖలో వేదస్వస్తి నిర్వహించటం అందరకు ఎంతో ఆనందదాయకమైనది. ఈ వేదస్వస్తిలో 4 వేదముల యొక్క ఘన, క్రమ విద్వాంసులు సుమారు 190 మంది పాల్గొని చతుర్వేద స్వస్తిని ఘనంగా నిర్వహించినారు. వారందరికీ మా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ సభలలో విశేషంగా బ్రహ్మ శ్రీ రెందుచింతల కృష్ణ మహోగ్నిచిత్ యాజులు గారిని, అలాగే బ్రహ్మశ్రీ మద్దూరి అంజనేయ అవధాని సోమయాజులు గారిని, విద్వదాహితాగ్ని సన్మానముతోను, "మహామహోపాధ్యాయ" బ్రహ్మశ్రీ మద్దులపల్లి సూర్యనారాయణ ఘనపాఠి గారిని విశిష్ట అధ్యాపక సన్మానముతోను సత్కరించడమైనది.

అలాగే **ఇంకొక ముఖ్యవిశేషమేమనగా GLOBAL MANAGAGEMENT CERTIFICATION SERVICES వారు శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్** చేస్తున్న వేదవిద్యా ప్రచార కృషిని గుర్తింపుగా **ISO 9001:2015 సర్టిఫికెట్‌ను 09-07-2023** నాడు తిరుపతిలో మన వేదసభల ముగింపు సందర్భములో అందజేశారు.

ఈ సభలలో "ఆరోగ్య గురు" **బ్రహ్మశ్రీ సి.కైలాష్ గారు, బ్రహ్మశ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని గారు,** (ప్రిన్సిపాల్, ధర్మగిరి వేదపాఠశాల), **బ్రహ్మశ్రీ రాణి సదాశివ మూర్తి గారు** (ఉపకులపతి, వేదిక్ యూనివర్సిటీ), **"మహామహోపాధ్యాయ" బ్రహ్మశ్రీ డా॥ గుళ్ళపల్లి శ్రీరామ కృష్ణ మూర్తి గారు** (ఉపకులపతి, రాష్ట్రీయ సంస్కృత సంస్థానము), "తర్కవేదాన్త విద్వత్ప్రవర" **బ్రహ్మశ్రీ డా॥ కుప్పా విశ్వనాథ శర్మ గారు,** "ధర్మశాస్త్ర సామ్రాట్" **బ్రహ్మశ్రీ డా॥ ముష్టి పవన కుమార శర్మ గారు, శ్రీ ఆకెళ్ళ విభీషణ శర్మ గారు** (ప్రాజెక్టు ఆఫీసర్), **డా॥ శ్రీ ఎన్. వేణుగోపాల్ గారు** (కార్యదర్శి, అఖిల భారత కరివెన బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రము), **శ్రీ శ్రీధర్ గారు** (మేనేజరు, శ్రీ కంచి శంకరమఠం), **శ్రీ ఓంనగర్ సత్యనారాయణ శర్మ గారు, శ్రీ టి.డి.కమలనాభ శర్మ గారు** (ఆదోని బ్రాహ్మణసేవా సంఘము), **శ్రీ తూములూరి సుందర కుమార్ గారు** (Ex Chairman, Chittor Co-Operative Bank) వంటి పెద్దలు ఎందరో పాల్గొని వారి యొక్క అమూల్యమైన సందేశాలను అందచేశారు.

వీరందరికి కూడా మా ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయుచున్నాము. ఈరకంగా ఈ సభలు దిగ్విజయముగా ముగిసినవి.

(4) శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభలు

శ్రీ శ్రీ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారి 113వ జయంత్యుత్సవముల సందర్భముగా 23వ శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభల వార్షికోత్సవములు - చతుర్వేదపరీక్షలు - సంపూర్ణ శుక్ల యజుర్వేద హవనము మంత్రపురి (మంథని) లో **02-11-2023 నుండి 05-11-2023** వరకు **బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురూజీ గారి** సౌజన్యముతో **శ్రీ సీతారామ సేవా సదన్ & మంథని బ్రాహ్మణ సేవా సంఘం** సభ్యుల సహకారములతో అత్యంత వైభవోపేతముగా జరిగినాయి.

కాగా, ఈ సంవత్సరము అత్యధిక సంఖ్యలో 519 మంది విద్యార్థులు వేద పరీక్షలకు దరఖాస్తు చేయడం చాల విశేషం. ఇలా ప్రతి సంవత్సరము పాల్గొను విద్యార్థుల సంఖ్య ఇతోధికముగా వృద్ధిచెందడం అన్నది కేవలం **శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారి**

అనుగ్రహమునకు తర్కాణమే అని మేము భావిస్తున్నాము.

ఈ సందర్భముగా జగద్గురువులు **శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు** పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు **శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు** ఎంతో అపార కరుణతో ప్రత్యక్ష ప్రసార మాధ్యమము ద్వారా వారి భాషణమును అనుగ్రహించారు. అలాగే ఈ సభలో పాల్గొన్న పరీక్షాధికారులను, పండితులను, విద్యార్థులను పలకరిస్తూ వారి అనుగ్రహ భాషణం చేశారు. వారి అనుగ్రహ భాషణలో శ్రీ కాంచీ పరమాచార్యుల వారితో శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామివారికి ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని స్మరించుకున్నారు. అలాగే శ్రీ స్వామివారి ఆశయ సాధనల కొరకు ఈ ట్రస్టు నిర్వహిస్తున్న వివిధ వేద సభలకు కొంత దిశానిర్దేశము చేస్తూ, వేద విద్యార్థులు అందరూ వేద విద్యతోపాటు, సంస్కృతం, భాష్యము మరియు షడంగముల యందు కూడా యథాశక్తి కృషి చేయాలని ఆశీఃపూర్వక సూచన చేసినారు. అలాగే ఈ ప్రాంతములో వేద విద్యాభివృద్ధికై రాష్ట్రప్రభుత్వము అందిస్తున్న సహాయ, సహకారముల గురించి కూడా స్మరిస్తూ, 2016లో వరంగల్లులో జరిగిన 16వ వార్షిక వేదసభలలో వారు స్వయముగా పాల్గొన్న విషయమును కూడా ప్రస్తావించి, సభికులందరును ఆశీర్వదించారు.

ఈ సభలకు తెలంగాణ ప్రభుత్వం తరపున నాటి దేవదాయ ధర్మదాయ మంత్రివర్యులు **డా॥ శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి గారు,** నాటి ప్రభుత్వ సలహాదారులు **శ్రీమాన్ కే.వి. రమణాచారి గారు** వారి సహాయ సహకారములను సంపూర్ణముగా అందచేశారు. అలాగే **తిరుమల తిరుపతి దేవస్థానము** వారు పండితుల సంభావన నిమిత్తము కొంత ఆర్థిక సహాయమును అందచేశారు.

అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ.శే. శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి పుత్రులు, మంథని శాసన సభ్యులును అగు **గౌ॥ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర బాబు గారు** ఈ సభలలో స్వయంగా పాల్గొనడమే కాకుండా, తమ వంతు పూర్తి సహాయ సహకారములు కూడా అంద చేశారు. వీరికి మా ట్రస్టు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ పరచుకొనుచున్నాము.

ఈ సందర్భముగా లోకకల్యాణార్థము అందరకు వేదోక్త సకల యాగ ఫలము లభించి, ఐహికాముష్మిక సకల శ్రేయస్సులు కలుగుట కొరకు **సంపూర్ణ శుక్ల యజుర్వేద హవనము బ్రహ్మ శ్రీ ఆర్. దండపాణి సలక్షణ ఘనపాఠి గారి** ఆధ్వర్యమున శాస్త్రీయముగా భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినది.

అలాగే, సభలో పాల్గొన్న విద్యార్థులు, పండితులు, పరీక్షాధికారులు, అర్చకులు, పురోహితులు, ఆస్తిక వరేణ్యులు, పురప్రముఖులు మొదలగు వారందరితో **అయోధ్య శ్రీ రామ పాదుకలను** ఊరేగింపుగా, వేదస్వస్తి, భజనలు, కోలాటాలు, పాటలు, నృత్యాలతో పట్టణములో అత్యంత వైభవోపేతముగా **శోభాయాత్ర** నిర్వహించ బడినది.

అలాగే **బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురూజి గారి** నిర్వహణలో "మహామహోపాధ్యాయ" **బ్రహ్మశ్రీ దోర్బల ప్రభాకర శర్మ గారు,** "మహామహోపాధ్యాయ" **బ్రహ్మశ్రీ శలాక రఘునాథ శర్మ గారు,** "మహామహోపాధ్యాయ" **బ్రహ్మశ్రీ నల్లగొండ పురుషోత్తమ శర్మ గారు, డా॥ బ్రహ్మశ్రీ రంగి సత్యనారాయణ శర్మ గారు, బ్రహ్మశ్రీ రాళ్ళపల్లి రామసుబ్బారావు గారు, డా॥ బ్రహ్మశ్రీ రాచకొండ వి.ఎస్.ఎన్. శర్మ గారు, డా॥ బ్రహ్మశ్రీ గొర్తి రవి ప్రకాశ్ గారు** మొదలగు విద్వాంసులచే తైత్తిరీయోపనిషత్ తత్త్వము, శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి విరచిత వృత్త్యష్టక వివరణ, వైదికధర్మ తత్త్వము, ఆధ్యాత్మిక చింతన– భాగవత మాహాత్మ్యము, బృహదారణ్యకాంతర్గత అంతర్యామి బ్రాహ్మణ సారంశము, కఠోపనిషదంతర్గత మృత్యుదేవతా బోధిత ఆత్మవిద్యా, ఉపనిషదధ్యయనము – సంగ్రహ అవగాహన వంటి **తాత్త్విక చింతనా ప్రసంగాల విజ్ఞాన వీచికలలో** ఆధ్యాత్మిక ప్రేక్షకులు ఓలలాడితిరి.

కాగా, ఈ సభల ముగింపు సమావేశములకు ధర్మపురి పీఠాధిపతులు **శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారు** విచ్చేసి, వారి అనుగ్రహభాషణముతో సభికులు అందరును పరమ సంతోషముతో ఆశీర్వదించారు. అలాగే పరీక్షలలో ఉత్తీర్ణులైన అందరు విద్యార్థులకు జయపత్రికలను కూడా అనుగ్రహించారు.

ఈ కార్యక్రమములలో "పురాణ వాచస్పతి" **బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ గారు,** "భగవత్కథా కళా ప్రపూర్ణ" **బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ గారు,**

బ్రహ్మశ్రీ చల్లా విశ్వనాథ శాస్త్రి గారు (శ్రీకార్యం, శ్రీ కంచి కామకోటి పీఠం), **బ్రహ్మశ్రీ వి.శ్రీరాం సలక్షణ ఘనపాఠి గారు** (వేదభవన నిర్వాహకులు), **బ్రహ్మశ్రీ చింతపల్లి సుబ్రహ్మణ్యం గారు** (శ్రీ మహావిద్యా పీఠ వ్యవస్థాపకులు), **శ్రీ చిల్లప్పగారి లక్ష్మీ రాజం గారు** (ప్రముఖ పారిశ్రామికవేత్త), **డా॥ శ్రీ సువర్ణ లక్ష్మణ్‌రావు గారు** (శాశ్వత గౌరవాధ్యక్షులు, సీతారామసేవాసదన్), **శ్రీ K.V.L.N. హరి గారు** (అధ్యక్షులు, సీతారామ సేవాసదన్), **శ్రీమతి చిల్లప్పగారి విజయరాజం గారు, డా॥ శ్రీమతి సోమంచి (తంగిరాల) విశాలాక్షి గారు, శ్రీ కొల్లూరు భీమాచార్యులు గారు** (అర్చక పురోహితులు, పాలమూరు), **శ్రీ గొండ్యాల రాఘవేంద్ర శర్మ గారు** (ప్రధానార్చకులు, పాలమూరు), **శ్రీ తోటపల్లి శ్రీకాంత శర్మ గారు** (సంస్కృత అధ్యాపకులు, పాలమూరు), **శ్రీ మరుమాముల వేంకట రమణ శర్మ గారు** (దర్శనమ్ పత్రికా సంపాదకులు) వంటి పెద్దలు ఎందరో పాల్గొని వారి యొక్క అమూల్యమైన సందేశాలను అందచేశారు. వీరందరికి కూడా మా ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయుచున్నాము.

అలాగే, 2011 నుండి **వేద సన్మాన సభ ఫౌండేషన్, హైదరాబాద్** వారిచే జయపత్రికలను సాధించిన విద్యార్థులకు చేయు **ప్రత్యేక బహుమానం** ఈ యేడు కూడా బహుకరించబడినది. అలాగే, **శ్రీ యేడిది సుబ్రహ్మణ్య సూర్యనారాయణ మూర్తి స్మారక ఉత్తమ అధ్యాపక పురస్కారము, "సాంగ స్వాధ్యాయ భాస్కర" శ్రీ కుప్పా లక్ష్మావధాని స్మారక అత్యుత్తమ విద్యార్థి పురస్కారము, బ్రహ్మశ్రీ కుప్పా ప్రసన్నాంజనేయ శాస్త్రి స్మారక విద్యార్థి పురస్కారము, బ్రహ్మశ్రీ ఈవని రామకృష్ణ ఘనపాఠి స్మారక ఉత్తమ విద్యార్థి పురస్కారము, బ్రహ్మశ్రీ శ్రీపాద వేంకటేశ్వర్లు స్మారక విద్యార్థి పురస్కారములు** కూడా వారి వారి కుటుంబ సభ్యులచే బహుకరింప బడినవి.

వీరందరికి కూడా మా ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయుచున్నాము. ఈరకంగా ఈ సభలు దిగ్విజయముగా ముగిసినవి.

(5) శ్రీ జనార్దనానంద సరస్వతీ స్మార్త విద్వత్సభలు

కీసరగుట్టలో గల తిరుమల తిరుపతి దేవస్థాన పరిపాల్యమాన శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠములో – తిరుమల తిరుపతి దేవస్థానము మరియు పాఠశాల వారి ఆతిథ్య సౌజన్య సహకారములతో 2024 జనవరి 5,6,7 తేదీలలో 9వ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్మార్త విద్వత్సభలు దిగ్విజయముగా జరిగినాయి.

ప్రవేశ, పంచదశ కర్మాత్మక, స్మార్త క్రియా కోవిద, స్మార్త విద్యా విశారద అను 4 విభాగములలో జరుగు ఈ పరీక్షలకు 147 మంది విద్యార్థులు హాజరు కాగా **ప్రవేశపరీక్ష**లో 45 మంది, **పంచదశకర్మాన్త పరీక్ష**లో 44 మంది ఉత్తీర్ణతను సాధించారు.

జగద్గురువులు **శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు** పరమహంస పరివ్రాజకాచార్యులు **శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు** ప్రసార మాధ్యమము ద్వారా సభికులను అనుగ్రహిస్తూ వారి సందేశాన్ని, ప్రసాదమును అనుగ్రహింప చేశారు.

ఈ సభల సందర్భముగా లోకకల్యాణార్థం **శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవము** అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినది.

ఈ సందర్భములో వైదిక మార్గమున జీవితమును సార్థక మొనరించుకొనుచు – ఆ వైదిక విజ్ఞాన జ్యోతిని తరువాతి తరములకు కూడా అందజేయుచు – వైదిక స్మార్త విద్యా తపో రంగమున గణనీయమగు కృషి సలుపుచున్న మహనీయులు, అచ్చలాపురంలోని **శ్రీ మహాదేవ వేదపాఠశాల నిర్వాహకులును అగు,** "వైదిక ఆగమ వేద వాస్తు శిరోమణి" **బ్రహ్మశ్రీ దుద్దిళ్ళ మనోహరావధాని గారిని శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్మారకము** తో గౌరవించటమయినది.

కాగా, ఈ సభల ముగింపు సమావేశములలో **బ్రహ్మశ్రీ గూడా శ్రీనివాస శర్మ అవధాని గారు (ప్రిన్సిపల్, శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం, కీసరగుట్ట),** "సాహిత్య, వ్యాకరణ విద్వాంసులు" **బ్రహ్మశ్రీ కందుకూరి సత్య**

సూర్యనారాయణ శాస్త్రి గారు, "పురోహిత సార్వభౌమ" "అధ్యాపక శిరోమణి" **ప్రొఫెసర్ బ్రహ్మ శ్రీ మార్తి వేంకట రామ శర్మ గారు,** "ధర్మశాస్త్ర సామ్రాట్" **బ్రహ్మశ్రీ ముష్టి పవన కుమార శాస్త్రి గారు** (ఆచార్యులు, వేదిక్ యూనివర్సిటీ) వంటి విద్వాంసులు పాల్గొని ఇటువంటి ఈ వార్షిక సభలు, పరీక్షలు అవిచ్ఛిన్నముగా ప్రతి జిల్లాలోను నిర్వహించి, ఆ జిల్లా ప్రజలలో సనాతన వైదికసంస్కృతిని పునరుజ్జీవింప చేయుటయే కాకుండా ఆ ప్రాంత విద్యార్థులను **ఉత్తమ స్మార్త విద్వాంసులు**గా కూడా తయారుచేయుట ద్వారా అచిరకాలములోనే తెలంగాణా రాష్ట్రం **"సనాతన వైదిక సంస్కృతి భూమి"** అనెడి పూర్వవైభవమును తిరిగి పొందేలాగే కృషి చేస్తున్న మన ట్రస్టును అభినందిస్తూ, విద్యార్థులకు వలయు స్మార్త విద్యకు అవసరమైన విషయముల గురించి ప్రత్యేకంగా చర్చించి అమూల్యమైన తమ సూచనలను, సలహాలను కూడా అందించినారు.

అలాగే, ఇచటి పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు సభకు విచ్చేసి నటువంటి పరీక్షాధికారులు మరియు సభికులకు అతంత్య అదరముతో ఆతిథ్య సేవలను అందించారు.

వీరందరికి కూడా మా ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయుచున్నాము. ఈరకంగా ఈ సభలు దిగ్విజయముగా ముగిసినవి.

(6) శ్రీ శ్రీ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

సద్వంశ జనకులు, సదాచార సత్సంస్కార సంశోభితులు, వేద వేదాఙ్గ వేదార్థ వేదాన్త పారంగతులు, నిరంతర బ్రహ్మాత్మభావనా ధీరులు, జీవన్ముక్తులు, మహర్షి కల్పులని మన్ననలందినవారు, కాశీ, కాంచీ, కాళహస్తి, శ్రీశైలాది క్షేత్ర పాద సంచారులు, ఉభయ తెలుగు రాష్ట్రాలలో వేదవిద్యాది వ్యవస్థలకు మూల పురుషులు, అనేకమందికి జన్మ సార్థకతా ప్రబోధకులు, వందలాది సాధకులకు తత్త్వమార్గ నిర్దేశకులు, సిద్ధ పురుషులు, నిత్యస్మరణీయ పుణ్యశ్లోకులు, మనందరి భాగ్యవశాన మనకు మార్గనిర్దేశకులు, మన ఈ ట్రస్టుకు ఆవిర్భావమునకు మూలకారకులు అయిన వారు మన పూజ్య సద్గురుదేవులు, పరమహంస పరివ్రాజకాచార్య వర్యులు **శ్రీ శ్రీ శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి వారు.**

మానవ జీవిత సాఫల్యహేతువైన వైదిక జీవనవిధానం అధీతి – బోధ – ఆచరణ – ప్రచారణలు అనే నాలుగు స్థాయిలలో ఉండగా, కేవలం మొదటి మెట్టైన అధ్యయనం చేస్తేనే జీవితం ధన్యమౌతుందని భావించే ఈ రోజుల్లో, నాలుగు స్థాయిలను కూడా ఒకే జీవితంలో సాధించి, చూపించిన **సిద్ధయోగీంద్రులు** మన **సద్గురుదేవుల వారు.**

ఇట్టి **సిద్ధయోగీంద్రులైన** మన **సద్గురుదేవుల జీవితం** ఈనాటి మన ప్రతి భారతీయ యువతకు నిత్య స్ఫూర్తిదాయకంగా ఉండాలని, నేడు వారు మనమధ్యన భౌతికంగా లేకున్ననూ, మన **సద్గురుదేవుల విగ్రహమును** ప్రతిష్ఠించుకున్నచో, నిరంతరం వారి దర్శన, చైతన్యార్చనల ద్వారా స్ఫూర్తినందుకుని, ఏ నిష్కామ కర్మయోగ సాధన ద్వారా వారు అంతటి మహోన్నత స్థితిని అందుకో గలిగారో, వారు నడచిన ఆ ఆధ్యాత్మిక మార్గంలో ఒక – కనీసం ఒక్కటైనా సరే – అడుగు మనం వేసి, మన భావితరాల చేత కూడా వేయించి, అలాంటి మహోన్నత స్థితిని – మనం, మన భావితరాలు కూడా పొందాలనే సత్సంకల్పముతో, మన **శ్రీ వేదవ్యాస పాఠశాలలో –**

శ్రీ శ్రీ శ్రీ జనార్దనానన్ద సరస్వతీ సద్గురుదేవుల విగ్రహమును

స్వస్తి శ్రీ చాంద్రమాన శోభకృన్నామ సంవత్సర మాఘ శుద్ధ దశమీ ఆదివారం తేది 18-02-2024 పగలు గం॥ 10:58 లకు మృగశిర నక్షత్రయుక్త మేషలగ్న మందు ప్రతిష్ఠించుటకొనటమైనది.

ఈ ప్రతిష్ఠా కార్యక్రమములు16-02-2024 నుండి 18-02-2024 వరకు త్ర్యాహ్నిక దీక్షతో, వైదిక విధానములో, **శ్రీ మేధా దక్షిణా మూర్తి యంత్ర పురస్సరముగా** అత్యంత వైభవముగా, శ్రద్ధాభక్తులతో నిర్వహించబడినవి.

కాగా, మన **సద్గురుదేవుల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమము పరిపూర్ణము కావాలి** అనే సద్భావముతో శిష్యులు, వేదాభిమానులు, స్వచ్ఛంద సహాయకులు,

దాతలు, పోషకులు చాలామంది శ్రద్ధాభక్తులతో స్వయముగా ముందుకువచ్చి 25-01-2024 నుండి ప్రతిరోజు యథాశక్తి జప / స్తోత్ర పారాయణను అనుష్ఠించి, ఆ ఫలమును ధారపోసి సహకరించారు.

అలాగే ఈ 3 రోజులు ఉపనిషద్భాష్య పారాయణలు, వేదపారాయణలు, సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ – శ్రీ లలితా సహస్ర నామ పారాయణలు, కూడా శ్రీ స్వామి వారి శిష్యులు, భక్తుల చేత శ్రద్ధాభక్తులతో చేయబడినవి.

అలాగే శ్రీ స్వామి వారికి ఎంతో ప్రీతిపాత్రమైన **తాత్త్విక చింతనలు** కూడా "జ్ఞానకులపతి" **బ్రహ్మశ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి గారు,** "విద్యాలంకార" **బ్రహ్మశ్రీ డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణ శర్మ గారు,** "తర్కవేదాన్త విద్వత్ప్రవర" **డా॥ బ్రహ్మ శ్రీ కుప్పా విశ్వనాథ శర్మ గారు,** "వ్యాకరణాచార్య" **బ్రహ్మశ్రీ డా॥ కందుకూరి సత్యసూర్యనారాయణ శాస్త్రి గారు, బ్రహ్మ శ్రీ డా॥ కుప్పా వేంకట జనార్దన సలక్షణ ఘనపాఠి గారు** మొదలగు విద్వాంసులు చేత చేయబడినది.

అలాగే **"పూర్ణవిద్యానిధి" బ్రహ్మశ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి గారు రచించిన శ్రీ నిమిషాంబా సుప్రభాతం, శ్రీ సరస్వతీ రహస్యోపనిషత్ వివరణ** గ్రంథాలు కూడా ఆవిష్కరింపబడ్డాయి.

ఇలా ఈ 3 రోజుల సిద్ధయోగీంద్రులు పూజ్యశ్రీ జనార్దనానన్ద సరస్వతీ సద్గురుదేవుల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమములలో పాల్గొన్న ఆస్తిక మహాశయులందరకు పూజ్యశ్రీ సద్గురు దేవుల పరిపూర్ణ దివ్యాశీస్సులతో, సన్మార్గములో, ధర్మబద్ధతతో సర్వసంపత్సమృద్ధి, బ్రహ్మ విద్యా సంపత్తి కూడా పొందుదురు గాక అని ఆ **సద్గురు దేవులను** ప్రార్థిస్తూ, మా ట్రస్టు తరపున ప్రత్యేక ధన్య వాదములు తెలియచేయుచున్నాము.

–: ముఖ్య విజ్ఞప్తి :–

ఇలా వేదమాత అనుగ్రహముతో, సద్గురువుల దివ్యాశీస్సులతో, ఆస్తిక వరేణ్యులందరి ప్రోత్సాహక సహాయ సహకారములతో ఈ పై కార్యక్రమములన్నింటిని దిగ్విజయముగా జరుపుకున్నాము. ఈ కార్యక్రమములు అన్నింటికి అండగా నిలబడి ఈ సంస్థను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నటు వంటి ఆస్తిక వరేణ్యులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయు చున్నాము.

విద్యార్థుల వార్షిక చదువులు మరియు భవిష్యత్తుకు విఘాతము కలుగకుండా చేయడమే ఈ సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యము. ఇలా సంస్థ ఉద్దేశ్యమునకు సంఘీ భావముగా పరీక్షలకు హాజరైన విద్యార్థులకు, వారిని పంపిన గురువులు, వేద విద్యార్థులు మరియు వివిధ పాఠశాలల యాజమాన్యములు, విద్యార్థుల తల్లిదండ్రులు, **ముఖ్యముగా – నిస్వార్థముతో విశేషముగా సేవ చేయుచున్న మా ట్రస్ట్ కార్యకర్తలు** అందరకు కూడా పేరుపేరున **మా ట్రస్ట్** తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్నాము.

–: మరొక ముఖ్య విజ్ఞప్తి :–

ఈ కార్యక్రమములిట్లు ఉత్తరోత్తరాభివృద్ధిగ విజయ వంతములగుటకు కారణభూతులగు వేద వేద్యుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారు (తి.తి.దే.), శ్రీ కాంచీ, శ్రీ శృంగేరీ, శ్రీ హంపి, శ్రీ పుష్పగిరి, శ్రీ అహోబిల, మంత్రాలయ రాఘవేంద్ర మఠ, అవధూత దత్త పీఠ, శ్రీ మదనానంద సరస్వతీ, శ్రీ సచ్చిదానంద తపోవన పీఠ, శ్రీమదుభయ వేదాన్తాచార్య పీఠాధిపతులు మున్నగు గురువర్యులు అందరకును కృతజ్ఞతాపూర్వక సాష్టాంగ వందనములు.

అట్లే, అనునిత్యము సర్వవిధముల ప్రోత్సాహమును అందించుచు మమ్ములను ముందుకు నడుపుచున్న **డా॥ శ్రీ కే.వి.రమణాచారి గారు** (తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు), **శ్రీ సముద్రాల వేణు గోపాలాచారి గారు** (తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పూర్వ అధికార ప్రతినిధి), **శ్రీ దుద్దిళ్ళ శ్రీధర బాబు గారు** (శాసన సభ్యులు), **శ్రీ వి.సతీష్ కుమార్ గారు** (మాజీ శాసన సభ్యులు), **శ్రీ గట్టు నారాయణ గురుజీ గారు** మున్నగు ప్రముఖులు ఏందరో ! అందరకు పేరుపేరునా వందనములు.

తూములూరి శాయినాథ శర్మ

చైర్మన్

శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు (రి)

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు (రి)

ఆవిర్భావము – ఆశయములు – నిర్వహించుచున్న కార్యక్రమములు – భవిష్యత్ ప్రణాళిక

ఆవిర్భావము

"ఉత్తిష్ఠత మా స్వప్త – ప్రాప్య వరాన్ నిబోధత"

సనాతన ధర్మానికి గ్లాని కలిగినప్పుడు భగవంతుడు స్వయముగా గానీ, మహనీయుల రూపములో గాని అవతరించి ధర్మానికి ఉత్థానము చేస్తూ వుంటాడు.

శాన్తా మహాన్తో నివసన్తి సన్తః వసన్తవల్లోకహితం చరన్తః.

20వ శతాబ్దిలో అవతరించి, సనాతనధర్మాన్ని ఆచరించి, సమాజానికి మార్గదర్శకులుగా వెలుగొందిన మహానుభావులలో **శ్రీ శ్రీ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి** వారు చిరస్మరణీయులు.

భారతీయ సంస్కృతికి మూలకందమైనవి (1) ఆత్మవిద్య (2) కర్మ సిద్ధాంతము (3) లోక సంగ్రహము (4) సహిష్ణుత (5) దైవసంపద (6) ఆత్మనిగ్రహము (7) ఆదర్శవాదము (8) శిష్టాచారము (9) ఆహార విహార నియంత్రణ (10) వివేకము (11) వైరాగ్యము.

వీటన్నిటి సమాహారమే శ్రీ స్వామివారి జీవితము.

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారు పూర్వాశ్రమములో **"సాంగస్వాధ్యాయ భాస్కర" శ్రీ కుప్పా లక్ష్మావధాన్లు గారు.**

వీరు వేదము, వేదాంగములు, వేదాంతాది శాస్త్రములను శ్రద్ధతో అధ్యయనము, అధ్యాపనము చేసి ధర్మాన్ని ఆచరించి, బోధించి, తుదకు సన్యసించి బ్రహ్మీభూతులైన పూర్ణ పురుషులు.

కంచి కామకోటి పరమాచార్య జగద్గురు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేన్ద్ర సరస్వతీ స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రులైన శిష్యులుగా, శ్రీ కంచి కామకోటి మఠము వారు నిర్వహించు వేదభాష్య పరీక్షలకు ముఖ్య పరీక్షాధికారిగా, అనేక వేద శాస్త్ర సంస్థలకు ముఖ్య సలహాదారులుగా వేద విద్యాభివృద్ధికి నిరంతరము నిరుపమ సేవ చేసినారు.

ఆదర్శప్రాయమైన వారి జీవితము, వారి రచనలు, వారి ఉపదేశములు చాలామందిని ఎంతో ఉత్తేజపరచి, జీవితములో సాధన, తపస్సులను అమలు పరచుటకు సహాయభూతమైనవి.

వారి ఆశయములను, ఉపదేశములను అమలు జరుపుటకు, ప్రచారము చేయుటకు ఒక సంస్థ ఉండుట ఆవశ్యకమని భావించి –

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు అను సంస్థను 2002లో స్థాపించి, రిజిష్టరు చేయటమైనది.

ఈ ట్రస్టు ఆశయములు

భారతీయ సంస్కృతికి పునాది **వేదములు.** అట్టి వేదములు మినహాయించిన ధర్మము, సంస్కృతి మనము ఊహించలేము. జగత్తు యొక్క స్థితి ధర్మము మీద ఆధారపడితే ఆ ధర్మమును నిర్వచించవలసినది వేదములు మాత్రమే. వేదరక్షణకు సాక్షాత్తు పరమేశ్వరుడు మత్స్యావతారము ఎత్తినాడు. వేదాధ్యయనము, అధ్యాపనము ఉత్తమమైన తపస్సుగా వేదమే వక్కాణించినది. సనాతన ధర్మము కావలెనని కోరుకొనెడి వారికి, వేదరక్షణ ఒక కర్తవ్యము, ఆవశ్యకము.

1. వేదాధ్యయనము

వేదాధ్యయనము ఒక తపస్సు. అది అత్యుత్తమమైన తపస్సు. **తద్ధి తప స్తద్ధి తపః** అని వేదమే వక్కాణించినది. అందుకే పూర్వము రాజులు, జమీందారులు, ఆస్తికులు వేదాధ్యయన, అధ్యాపకత్వములను ప్రోత్సహించే వారు, పోషించెడివారు. దీని రక్షణకు తమ శక్తివంచన లేకుండా కృషి చేశారు. **తపస్సును రక్షిస్తే అది దేశమునకే కాక యావత్ప్రపంచమునకు కూడా శ్రేయస్సును కలిగిస్తుంది. అలాగే ఆ తపస్సులో 6వ వంతు పుణ్యం కూడా ఆ తపస్సును పోషించి రక్షించేవారికి చేరుతుంది. ఇది ఆ రక్షించేవారి వంశానికి తరగని పుణ్యం.** అలనాడు

శ్రీరామచంద్రుల వారు వనవాసము నకు వెళ్ళింది సైతం ఈ తపస్సును రక్షించే నిమిత్తమేనన్న విషయం జగద్విదితం. శ్రీ మహావిష్ణువు మత్స్యావతార ఆవిర్భావం కూడా ఆ వేద సంరక్షణ, ధర్మ పరిరక్షణల నిమిత్తమే.

అందువలన వేదాధ్యయన, అధ్యాపకత్వాలను వృత్తిగా కాకుండా, తపస్సుగా భావించాలి. ఆచరించాలి. ఇంతటి పవిత్రకార్యాన్ని కేవలం వృత్తి (బతుకుతెరువు)గా భావించి నట్లయితే, అందులో పాపస్పర్శ అనివార్యంగా సంభవిస్తుంది. సాధారణంగా వృత్తి లౌక్యాన్ని నేర్పుతుంది, అవకాశవాదాన్ని అవలంబింప చేస్తుంది. **అలా కాకుండా వేదాధ్యయన, అధ్యాపకత్వాలను తపస్సుగా ఆచరించి, రక్షిస్తే ఉభయతారకంగా ఉంటుంది. పుణ్యం – పురుషార్థం రెండూ సమకూరుతాయి.**

వేదశ్శివః శివోవేదః వేదాధ్యాయీ సదాశివః ।
తస్మాత్ సర్వ ప్రయత్నేన వేదమేవ సదా భ్యాసేత్ ॥

వేదమే శివుడు (శుభకరుడైన భగవంతుడు). శివుడే వేదము. అందువలన సర్వవిధ ప్రయత్నముల జేసి వేదమునే సర్వదా అభ్యసించాలి.

కుక్షౌ తిష్ఠతి యస్యాన్నం వేదాభ్యాసేన జీర్యతే ।
కులం తారయతే తేషాం దశపూర్వం దశాపరం ॥

ఎవని కడుపులోని అన్నం వేదాభ్యాసంతో జీర్ణమవుతుందో వాడు వానిపైన 10 తరాలవారు, క్రింద 10 తరాలవారు తరిస్తారు. అలాగే వేదాధ్యయనానికి అన్నం పెట్టినవాడు వానిపైన 10 తరాలు, క్రింద 10 తరాలవారు కూడా తరిస్తారు– అని మన శాస్త్రాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి.

శ్రీ స్వామివారి ఆశయములలో ప్రధానమైనది, వేదాధ్యయనమును ప్రోత్సహించుట. ఇందు నిమిత్తము వేదాధ్యయనములో వెనుకబడిన ప్రాంతములను గుర్తించి ఆ ప్రాంతములలో వేదసభలను ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు **జయపత్రికల నిచ్చి,** వారిని ప్రోత్సహించుటకు తగిన పారితోషికములను, ఆర్థిక సహాయమును అందచేయుట. ఈ సమయములోనే ఆ ప్రాంతీయ వేద పండితుల సభ నేర్పాటుచేసి, వారిని ఉచితరీతిని సత్కరించుట.

2. ధ్యానమందిరములు, తపోవనములు

మానవజన్మ అత్యంత ఉత్కృష్టమైనది, విశిష్టమైనది. అపూర్వ పుణ్య ఫలము. వచ్చే జన్మలో కూడా మానవునిగా జన్మిస్తామనే నిర్ధారణ ఏమీ లేదు. అందువలన ఈ జన్మను సార్థకము చేసుకొనవలసిన అవశ్యకత, బాధ్యత ప్రతి మనుష్యుని మీద ఉన్నది. వేదములు, మహర్షులు మనకు అందించిన మార్గమే ఇందుకు శరణ్యము. వారు నిర్దేశించిన సత్కర్మానుష్ఠానము, శ్రవణ, మనన, నిధిధ్యాసనల ద్వారా అఖండ ఆత్మానందానుభూతిని పొందటమే మానవ జీవిత పరమావధి. కర్మ జన్మ హేతువు. కానీ, అది ముక్తి హేతువు కావాలి. అప్పుడే మానవ జీవితం చరితార్థమవుతుంది. అందుకు సాధన, తపస్సులు అవసరం. సాధన, తపస్సుల ద్వారానే ఈ లక్ష్యమును చేరుకొనగలము. ఈ సాధన రెండు విధములు 1. బహిరంగ సాధన. 2. ఆంతరంగిక సాధన.

సత్సంగము, సత్కర్మానుష్ఠానము, శ్రవణము, భజనలు, బహిరంగ సాధనలు. నామస్మరణ, చింతన, మననము, నిధిధ్యాసలు ఆంతరంగిక సాధనలు. మానసిక పరివర్తన లేని శ్రవణము, సత్సంగము, సత్కర్మానుష్ఠానము ఒక మ్రొక్కుబడిగా మాత్రమే మిగులును. మానసిక పరివర్తన ఆంతరంగిక సాధన మీదనే ఆధారపడి ఉన్నది. మన మహర్షులు మన ముందు ఉంచిన జీవిత లక్ష్యమును చింతన, మనన, ధ్యానము లను చేయుట ద్వారా జీవన వివేకము కలిగి, జీవితము పట్ల సదవగాహన నిర్మాణాత్మక దృక్పథము విశ్వాసము, అసక్తి, అభిరుచి కలుగును.

అట్టి సాధన ప్రస్తుత కాలములో లోపించు చుండుట చేత, బాధ్యతా రహితమైన మాటలు, చేతలు ప్రబలినవి. మంచిభావనలు ఎప్పుడో ఒకప్పుడు కలిగినను, స్థిరపడుట లేదు. అవి స్థిరపడుటకు ఆంతరంగిక సాధన ముఖ్యము.

ఆంతరంగిక సాధనకు కావలసిన వాతావరణము ఎలా వుండాలి? ఎలా సాధన చేయాలి? అనే విషయములో భగవద్గీత 6వ అధ్యాయము 11, 12, 13, 14 శ్లోకములలో క్లుప్తముగా వివరించటమైనది.

నిత్యము వున్న ఇంటి వాతావరణమునకు కనీసము నెలకు ఒకసారి అయినా దూరముగా వుండి ఆధ్యాత్మిక

సాధన చేయాలి – అని శ్రీ రామకృష్ణ పరమహంస నుడివినారు.

ఈ తపస్సాధనకు నదీ తీరములు, క్షేత్రములు చాలా ఉపయుక్తమైనవి. ఇట్టి చోట్ల మానసిక ప్రశాంతత కలిగి, చేసే సాధన తపస్సులు ఫలిస్తాయని శాస్త్రములు చెప్పు చున్నవి. సాధకుల అనుభవము రూఢి చేయు చున్నది. అందువలన పూర్వకాలములో మహర్షులు పుణ్యక్షేత్రము లను, తీర్థములను ఆశ్రయించుకుని వుండేవారు. వీరి వలన ఆ ప్రదేశాలకు కూడ ఔన్నత్యము, ఖ్యాతి లభించేది. మన ఆధ్యాత్మిక సంపదంతా ఇట్టి నదీ తీరములలో, క్షేత్రములలోనే ఎక్కువగా విస్తరించి యావద్భారతదేశానికి ఆదర్శప్రాయముగా నిలచినది. **మరల మన పూర్వ వైభవము పొందవలెనన్ని, ఇట్టి క్షేత్రములలో ఆధ్యాత్మికత ఉట్టిపడులాగున, తపోవనములు, ధ్యాన మందిరములు యోగసాధన కేంద్రములు ఏర్పాటు చేయవలెను.**

తపోవన లక్ష్యములు

(i) ప్రస్తుత పరిస్థితులలో, ఎవరికైనను ఇంటి వద్ద సత్కర్మానుష్ఠానము పరిమితముగానే జరుగు చున్నది. ఆంతరంగిక సాధనకు అవకాశము చాలా తక్కువగా ఉంది. ఇంటి వాతావరణము నుండి బయట పడి కొద్దిరోజులు సత్కర్మానుష్ఠానము చేసుకుని ఆధ్యాత్మిక బలము పుంజుకొనుటకు ఒక స్ఫూర్తి కేంద్రము అవసరము. ఇటువంటి వారికి జప, తప, ధ్యాన, యోగసాధన నిమిత్తము తగు వసతి కల్పించి, ప్రోత్సహించినచో, వారు మంచి స్ఫూర్తిని పొంది, నిత్య జీవితములో ఉత్తమ సాధకులుగా ఉండెదరు.

(ii) సాంప్రదాయిక యతీశ్వరులు, ఆధ్యాత్మిక గురువు లకు వసతి భోజన సౌకర్యములు కలుగచేసి వారి తపస్సుకు దోహదము చేయుట.

(iii) ఈ క్షేత్రములను దర్శించు నిమిత్తము దేశము నలు మూలల నుండి అనేకమంది భక్తులు వచ్చెదరు. వారిలో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించి, నిత్య జీవితములో ధార్మిక జీవనము నడిపే నిమిత్తముగా ధార్మిక, పురాణ, ప్రవచనములు ఏర్పాటు చేయుట. వారికి మార్గదర్శకముగా వుండగలందులకు తగిన కరపత్రములను, పుస్తకములను ప్రచురించి అంద చేయుట.

(iv) సత్కర్మానుష్ఠానమునకు, ఆధ్యాత్మిక ప్రగతికి తగు సూచనలు మార్గదర్శకత్వము ఇప్పించుట.

(v) యోగ, ధ్యానములలో తగు శిక్షణ కల్పించుట.

(vi) గోసేవ, వేదముల సేవ చేయుట.

(viii) ఆధ్యాత్మిక వికాసము పట్టణములలో, పల్లెలలో విస్తరింప చేయుటకు సత్సంగములు నిర్వహించుట.

(ix) ఉచిత వైద్య సదుపాయము చేయుట.

3. గాయత్రీ మంత్రానుష్ఠానము

గాయత్రీ మంత్ర అనుష్ఠానము ద్వారా బ్రాహ్మణ సమాజమును చైతన్యవంతము చేయుట. ఇది స్వామివారి ఆశయములలో చాలా ముఖ్యమైనది. శ్రీ ఆదిశంకరుల వారు భగవద్గీతా భాష్య ఉపక్రమణికలో వ్రాసిన వాక్యములు ఈ సందర్భముగా జ్ఞప్తి చేసుకొనవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. వాటి సారాంశము –

1. వర్ణాశ్రమ ధర్మములు బ్రాహ్మణత్వము మీద ఆధారపడి ఉన్నవి.
2. బ్రాహ్మణత్వము రక్షించబడితే వైదిక ధర్మము రక్షించబడును.
3. వైదిక ధర్మము రక్షించబడితే దేశమునకు, ప్రపంచమునకు అభ్యుదయము కలుగును.
4. భగవంతుని అవతార ప్రయోజనము ఈ వైదిక ధర్మరక్షణే.

ప్రస్తుత పరిస్థితులలో బ్రాహ్మణులందరు కూడా వేదాధ్యయనాదులను చేయుట సాధ్యము కాదు. మరి – బ్రాహ్మణత్వము రక్షించబడాలంటే నిష్కామంగా లోక సంగ్రహార్థము గాయత్రీ మహా మంత్రానుష్ఠానము ప్రతి బ్రాహ్మణ కుటుంబములో విధిగా జరగాలి. ఈ లక్ష్య సాధనకు కోటి గాయత్రీ మహాయజ్ఞము పేర ఈ క్రింది ప్రణాళిక ఏర్పాటు చేయటమైనది.

i. ప్రతి జిల్లాకు 100 మంది స్వచ్ఛంద గాయత్రీ అనుష్ఠాతలను స్వీకరించవలెను.
ii. ఈ నూరుగురు 100 రోజులు రోజుకు ఒక సహస్ర గాయత్రీ మంత్రజపము నిర్దేశించిన సంకల్పము ప్రకారము చేయవలెను.
iii. అపుడు కోటి జపము పూర్తి యగును. తదుపరి ఈ అనుష్ఠాతలు అందరూ నిర్దేశించిన స్థలములో సమావేశమై 2/3 రోజులు జప, దశాంశ తర్పణము, తద్దశాంశము హోమము చేయగలరు.
iv. వీరికి ఈ తర్పణ, హోమములకై భోజన, వసతులతో సహా అన్ని ఏర్పాట్లు చేయబడును.
v. ఈ రీతిగా కోటి గాయత్రీ మహా యజ్ఞము ప్రతి జిల్లాలోను సంవత్సరమునకు ఒకసారి నిర్వహించ వలెను.

ఈ సందర్భముగా భవిష్యత్కార్యాచరణము, లక్ష్యములు

i. ప్రతి జిల్లాలోను నిత్యము సహస్ర గాయత్రీ మంత్ర అనుష్ఠానము చేయు 1000 మందిఅనుష్ఠాతలను తయారు చేయటం.
ii. ప్రతి జిల్లాలోను సంవత్సరమునకు 1పర్యాయము 100 మంది అనుష్ఠాతలతో కోటి గాయత్రీ మహా యజ్ఞము నిర్వహించటం.
iii. ప్రతి రోజు సహస్ర గాయత్రీ మంత్ర అనుష్ఠానము చేసెడి సాంప్రదాయక పేద బ్రాహ్మణునకు నెలకు రు. 500/ తగ్గకుండా ఆర్థిక సహకారమును ఏర్పాటు చేయుట.
iv. భవిష్యత్తులో అన్ని జిల్లాల అనుష్ఠాతలతో సహస్ర కోటి గాయత్రీ మహాయజ్ఞము నిర్వహించటం.
v. ఈ అనుష్ఠాతలతో సుసంపన్నమైన స్వయం చోదిత వైదిక వ్యవస్థను నిర్మించటం.

దేశక్షేమానికై బ్రాహ్మణత్వము రక్షించబడి, సుసంపన్నమైన వైదిక వ్యవస్థ ఏర్పాటు జరుగవలెననిన గాయత్రీ మంత్రానుష్ఠానమే శరణ్యమనుట నిర్వివాదము. ఈ లక్ష్య సాధనకు స్వచ్ఛందముగా అనుష్ఠాతలు ముందుకు వచ్చి వారి చిరునామాలు, ఫోను నెంబర్లు మాకు తెలియచేయ కోరుచున్నాము.

4. యతి భిక్ష

సాంప్రదాయముగా తురీయాశ్రమమును స్వీకరించు యతీశ్వరులకు, వసతి భోజన సౌకర్యములు కలుగచేసి వారి తపస్సుకు దోహదము చేయుట. శ్రీరామచంద్రమూర్తి అరణ్యవాసము చేసినది తాపసులను, మునులను రక్షించుటకే. దేశము యొక్క అభ్యుదయము సాధన, తపస్సుల మీద ఆధారపడి ఉన్నది.

సాక్షాత్తు చేయలేకపోయినా ఇట్టి పుణ్య కార్యములను వాటిని పోషించి, రక్షించి, సహకరించే వారికి కూడా ఆ పుణ్యఫలములో భాగము లభిస్తుందని ధర్మశాస్త్రములు నొక్కి వక్కాణించుచున్నవి. అందువలన ఈ బాధ్యత మనపైన ఉన్నది.

యతి ర్యస్య గృహే భుంక్తే తస్య భుంక్తే హరి స్స్వయమ్ ।
హరి ర్యస్య గృహే భుంక్తే తస్య భుంక్తే జగత్త్రయమ్ ॥

తా: యతిభిక్ష పెట్టితే అది సాక్షాత్తు భగవంతునికి పెట్టినట్లే. అంటే, ముల్లోకాలకీ పెట్టినట్లే అని దీని భావం.

ఈరకంగా ట్రస్టు యొక్క కొన్ని ప్రధానమైన ఆశయములు పైన వివరింపబడినవి.

ట్రస్టు ప్రస్తుతము నిర్వహించుచున్న కార్యక్రమములు

1. శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారి ఆరాధనోత్సవములు

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారు వైశాఖ శుద్ధ తదియ **(అక్షయ్య తదియ)** నాడు సిద్ధిపొందినారు. శ్రీ స్వామివారి శిష్యులు **శ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారి** పర్యవేక్షణలో శిష్యులు మరియు భక్తులచే ప్రతి సంవత్సరము ఈ తిథి నాడు శ్రీ స్వామివారి ఆరాధన మరియు సంస్మరణ సభ నిర్వహించబడుచున్నవి. ఈ సందర్భముగా వేదపారాయణలు, రుద్రాభిషేకము, ప్రస్థాన త్రయ భాష్య పారాయణలు, వేదాంత చింతనలు, పండితుల ప్రవచనములు నిర్వహించబడును.

ఈ సందర్భముగా సద్వంశ సంజాతులై, ఆను వంశిక వేద వేదాజ్గాదులను అధ్యయనము జేసి, అధ్యాపన ఆచరణములతో దీనికి పరిపుష్టి జేకూర్చుకుని, దేశ

కాలానుగుణముగ అధికార తారతమ్యమును, స్థాయిని బట్టి, ఆ వేద విద్యలను, వాటి బోధలను, వాటి సారమును అందరకు తెలుపుచు, లోకమున వైదిక విద్యా చైతన్య సంస్కృతుల పునర్జీవమునకై శ్రీ స్వాముల వారు వేసిన తోటలో, వారి బాటలో, వారు మనకు అందించిన ఆ దివ్య జ్యోతిస్సుని ముందుకు తీసికొనిపోవుచున్న మహనీయులను గుర్తించి, అట్టి వారిని **శ్రీ జనార్దనానంద సరస్వతీ పురస్కార ప్రదానము** తో గౌరవించుట మున్నగు కార్యక్రమములు జరుగును.

గత సంవత్సరము 2023 ఏప్రిల్ 22 మరియు 23 తేదీలలో శ్రీ స్వామివారి ఆరాధనను నిర్వహించడమైనది.

(మరిన్ని వివరములకై పుట 3 & 4 ను చూడగలరు)

ఈ సంవత్సరము మే 9, 10 తేదీలలో హైదరాబాదు – కుంట్లూరులో గల శ్రీ వేదవ్యాస పాఠశాలలో శ్రీ స్వామి వారి ఆరాధన నిర్వహణకు ఏర్పాటు అయినది. మరిన్ని వివరములకై ట్రస్టు వారిని సంప్రదించగలరు.

2. సంధ్యావందన శిక్షణా శిబిరము

బ్రాహ్మణ బాలురకు సకాలమున ఉపనయనము జరిగి – వారు స్వధర్మానుష్ఠానపరులు అగుట వారికి, వారి కుటుంబములకే కాక లోకమున కంతటికినీ శుభకరము. నేటి కాలమానపరిస్థితులలో ఇది చాలా కష్టముగా నున్నది. సకాలములో ఉపనయనమయిన వారికి కూడ సంధ్యావందనాది కనీసధర్మానుష్ఠానమును గరపుట మనలో చాలామందికి సాధ్యమగుట లేదు.

గాయత్రీమాత్రసారోఽపి న చ దుర్బ్రాహ్మణో భవేత్

బ్రాహ్మణులు అందరు కనీసము సంధ్యావందము, గాయత్రీ జపమును మానకుండా చేయవలెనని మహర్షుల ఉపదేశము. కనుక ఉపనీతులైన బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మలలో అవగాహన కలిగించి వారికి సంధ్యావందనాది నిత్య కర్మానుష్ఠానమునకు వలయు శిక్షణ ఇచ్చుటకై గత 8 సంవత్సరములుగా **వేసవి శిక్షణా శిబిరములను** నిర్వహించాము. ఈ శిక్షణ **ఋగ్వేదము మరియు కృష్ణ యజుర్వేద శాఖీయుల కొఱకు** ఏర్పాటయినది. దీనికి విశేష స్పందన వచ్చింది. ప్రతి సంవత్సరము కూడా సుమారు 125 మంది విద్యార్థులు దీనిలో శిక్షణ పొందుచున్నారు.

కాగా, గత సంవత్సరము **10 వ వేసవి శిక్షణా శిబిరము మే 03 నుండి 14 వరకు** జరిగినది.

(మరిన్ని వివరములకై పుట 4 ను చూడగలరు)

ఈ సంవత్సరపు **11 వ వేసవి శిక్షణా శిబిరము మే 16 నుండి 26 వరకు** జరుగునటుల ఏర్పాటు అగుచున్నది. ఆసక్తి గలవారు ట్రస్టు వారిని సంప్రదించగలరు.

3. శ్రీ రాయలసీమ ప్రాంత వేద విద్వన్మహాసభలు

శ్రీ స్వామివారి ప్రధాన ఆశయము మేరకు 2010 వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరము ఆషాఢ పూర్ణిమా ప్రాంతమున రాయలసీమ అన్ని జిల్లాలకు **శ్రీ జనార్దనానంద సరస్వతీ వేద విద్వన్మహాసభ** పేర వేదసభలు, అర్హులైన విద్యార్థులకు వార్షిక వేద పరీక్షలు (4 వేదములలోను, వాటి ఉపశాఖలలోను కూడ) నిర్వహించుచున్నది.

గత సంవత్సరము **తిరుపతిలోని శ్రీ కంచి కామకోటి శంకర మఠమున 06-07-2023 నుండి 09-07-2023 వరకు శ్రీ జనార్దనానంద సరస్వతీ వేద విద్వన్మహాసభల 14వ వార్షికోత్సవ విద్వత్సమావేశములు – చతుర్వేద పరీక్షలను** వైభవోపేతముగా నిర్వహించడమైనది.

(మరిన్ని వివరములకై పుట 4,5 &20 ను చూడగలరు)

ఈ సంవత్సరపు **శ్రీ జనార్దనానంద సరస్వతీ వేద విద్వన్మహాసభల 15వ వార్షికోత్సవ విద్వత్సమావేశములు – పరీక్షలను 12-07-2024 నుండి 14-07-2024 వరకు** పరమ పవిత్రమైన **శ్రీకాళహస్తి** క్షేత్రములో జరుగునటుల ఏర్పాటు అయినది. మరిన్ని వివరములకై ట్రస్టు వారిని సంప్రదించగలరు.

4. శ్రీ తెలంగాణా వేద విద్వన్మహాసభలు

శ్రీ స్వామివారి ప్రధాన ఆశయము మేరకు 2002 సం॥ నుండి ప్రతి సంవత్సరము ఆశ్వయుజ బహుళ సప్తమి (శ్రీ స్వామి వారి జయంతి) ప్రాంతమున తెలంగాణ రాష్ట్రము అన్ని జిల్లాలకు కలిపి **శ్రీ తెలంగాణా వేద విద్వన్మహాసభ** పేర వేదసభలు, అర్హులైన విద్యార్థులకు వార్షిక వేదపరీక్షలు (నాలుగు వేదములలోను, వాటి ఉప శాఖలలోను కూడ) నిర్వహించుచున్నది.

గత సంవత్సరము **మంథనిలో 23వ శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభల వార్షికోత్సవములు – చతుర్వేద పరీక్షలు – సంపూర్ణ శుక్ల యజుర్వేద హవనమును 02-11-2023 నుండి 05-11-2023** వరకు వైభవోపేతముగా నిర్వహించడమైనది.

(మరిన్ని వివరములకై పుట 5-7 &20 ను చూడగలరు)

ఈ సంవత్సరపు **శ్రీ 24వ శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభల వార్షికోత్సవములు – చతుర్వేద పరీక్షలు 24-10-2024 నుండి 27-10-2024** వరకు **హైదరాబాదులో** జరుగునటుల ఏర్పాటు అయినది. మరిన్ని వివరములకై ట్రస్టు వారిని సంప్రదించగలరు.

5. శ్రీ జనార్దనానంద సరస్వతీ స్మార్త విద్వత్సభలు

గృహస్థులు ఉత్తమ సంస్కారాలు పొందుటకు స్మార్త కర్మలు అత్యంత ఆవశ్యకము. శాస్త్రీయముగా వివాహ, ఉపనయనాది సంస్కారములను చేయించు విద్వాంసులు చాలా తక్కువ మంది ఉన్నారు. తెలంగాణా రాష్ట్రమున, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతములలో ఈ దిశలో శాస్త్రీయముగా స్మార్త కర్మలు చేయించగల విద్వాంసులు తయారు కావలెననెడి సంకల్పముతో **ఆపస్తంబీయ స్మార్త పరీక్షలను** నిర్వహించుచున్నాము.

గత సంవత్సరము **కీసరగుట్టలో గల తిరుమల తిరుపతి దేవస్థాన పరిపాల్య మాన శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠములో – తిరుమల తిరుపతి దేవస్థానము మరియు పాఠశాల వారి ఆతిథ్య సౌజన్య సహకారము లతో 2024 జనవరి 5,6,7 తేదీలలో 9వ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్మార్త విద్వత్సభలు – పరీక్షలు** దిగ్విజయముగా జరిగినాయి.

(మరిన్ని వివరములకై పుట 7 & 8 ను చూడగలరు)

ఈ సంవత్సరపు **శ్రీ జనార్దనానంద సరస్వతీ స్మార్త విద్వత్సభల 10వ వార్షికోత్సవ విద్వత్సమావేశములు – పరీక్షలను 03-01-2025 నుండి 05-01-2025** వరకు **హైదరాబాదులో** జరుగునటుల ఏర్పాటు అయినది. మరిన్ని వివరములకై ట్రస్టు వారిని సంప్రదించగలరు.

6. శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ (రి)

సదాచారము ప్రధానముగా వేదాధ్యయనము, అధ్యాపనము జరుగవలెననెడి లక్ష్యముతో స్వస్తి శ్రీ సర్వధారి నామ సంవత్సర శ్రావణ పూర్ణిమ తేది 16-08-2008 నాడు హైదరాబాదులో తైత్తిరీయ కృష్ణ యజుర్వేద శాఖీయుల కొరకు **శ్రీ వేదవ్యాస పాఠశాలను** ప్రారంభించడమైనది.

దీనిలో వేదాధ్యయనము, సంస్కృతమున శిక్షణతో పాటు, లౌకిక విద్యలో కూడ తగు శిక్షణ ఏర్పాటు చేయబడినది. తమ కుమారులకు వేదాధ్యయనము చేయించవలెననెడి ఉత్తమ సంకల్పము కలిగిన తల్లి దండ్రులు **శ్రీవేదవ్యాస పాఠశాల ట్రస్టు** వారిని సంప్రదించ వచ్చును. విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయములు గలవు. ప్రస్తుతము ముగ్గురు సమర్థులైన అధ్యాపకుల పర్యవేక్షణలో 54 మంది విద్యార్థులకు శిక్షణ జరుగుచున్నది.

అలాగే – సుప్రసిద్ధ విద్వాంసులు, తర్క వేదాన్త శాస్త్ర పారంగతులు, పౌరాణికులు "అద్వైతసిద్ధి రత్నాకర" "శాస్త్రనిధి" "భాగవత వ్యాఖ్యాన వాచస్పతి" **బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు** సదాచార సత్సంస్కార సంపన్నత, పరంపరాగతమైన ఉపాసన, కఠోర శ్రమ, లోతైన శాస్త్రవిశ్లేషణత, బహుగ్రన్థ ద్రష్టత, అవిశ్రాంత ధర్మ ప్రచారత, నిష్కల్మషమైన భక్తి, లౌకిక – పండిత – ముముక్షువులనెడి ముత్తెరంగుల స్థాయి వారికి తమ

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

విజ్ఞానాన్ని అందిస్తున్న ఏకైక ఆచార్యులుగా కీర్తి గడించి నటువంటి పెక్కు అద్భుతాల సమాహారమే అని జగమెరిగిన సత్యం.

కాగా, మన శ్రీ స్వామి వారి తత్త్వమార్గ నిర్దేశకత్వానికి వలయు విజ్ఞానం కొఱకు పరంపరాగతమైన శాస్త్రీయ విధానములోనే శాస్త్రాధ్యయనము జరగాలి. మన సద్గురు దేవుల అనుగ్రహముతో ఇట్టి ఆశయసాధనకై **బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు** ఇచట ఉండి విద్యార్థులకు సాంప్రదాయికముగా శాస్త్రాధ్యాపనమును చేయుటకు అంగీకరించారు. ఇది మనందరికి ఎంతో అదృష్టము. వారికి మా ట్రస్టు తరపున శతకోటి నమస్కార పూర్వక ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయుచున్నాము.

ప్రస్తుతము ఈ పాఠశాలలో **బ్రహ్మశ్రీ శాస్త్రి గారి** వద్ద 9 మంది విద్యార్థులు శాస్త్రాధ్యయనమునకు వలయు సాహిత్యమును అధ్యయనము చేస్తున్నారు. త్వరలో వీరికి శాస్త్రాధ్యయనము కూడా ప్రారంభము కాబోతున్నది.

అలాగే, ఇద్దరకు జట పాఠము, 4 గురు క్రమ పాఠములు అధ్యయనము చేయుచున్నారు. మిగిలిన 39 మందికి మూలపాఠము నడచుచున్నది.

కాగా, మూలాన్త, క్రమాన్త, ఘనాన్త అధ్యయనము పూర్తి చేసిన ఇక్కడి విద్యార్థులు వేద రక్షణ నిధి ట్రస్ట్ (కంచి కామకోటి పీఠము), వేద పోషక పరిషత్ (శృంగేరీ పీఠము), వేద శాస్త్ర విద్వత్పరిషత్ (ఆరేపల్లి), అవధూత దత్తపీఠం (మైసూరు), రాజమండ్రి వేదశాస్త్ర విద్వత్పరిషత్, గుంటూరు మండల వేద ప్రవర్ధక విద్వత్పరీక్షా సభ, కృష్ణా మండల వేదవిద్వత్ప్రవర్ధక సభ, శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభలు, శ్రీ భారతీ తీర్థ సనాతన ధర్మ పరిషత్ (గుంటూరు), కవుతా పూర్ణానందం సభ (విజయవాడ), శ్రీ ఉత్తరాంధ్ర వేద విద్యా ట్రస్ట్ (విశాఖ పట్టణం), జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (సీతానగరం, గుంటూరు), శ్రీ పరమాచార్య సాంగ వేద సర్వ శాస్త్ర సభ (హైదరాబాద్) మొదలగు సుప్రసిద్ధ సంస్థలలో పరీక్షలచ్చి ఉత్తీర్ణత నందుచున్న విషయము కూడా అందరకు విదితమే.

(మరిన్ని వివరములకు లోపల ఉన్న ప్రకటనను చూడగలరు.)

భవిష్య ప్రణాళిక

(1) బ్రాహ్మణత్వము రక్షించబడాలంటే ఉపనీతుడైన ప్రతి వ్యక్తి విధిగా ప్రతి నిత్యము సన్ధ్యావన్దనము చేయవలెను. సన్ధ్యావన్దనము మినహాయించి చేసే ఏ నిత్య, నైమిత్తిక కార్యములకు ఫలము లేదు అని శాస్త్రములు ఘోషించుచున్నవి. చాలామంది, మాకు సంధ్యా వందనము చేయాలని ఆసక్తి ఉన్నది కాని స్వరయుక్తముగా చెప్పే వారు లేరని అంటూంటారు. అటువంటి ఆసక్తి ఉన్నవారు మాకు తెలియచేయుచో తగు సహకారము చేయగలము. వీలువెంట ఆయా ప్రాంతములందు తగు ఉపాధ్యాయులను కూడ ఏర్పాటు చేయుటకు ప్రయత్నించెదము.

(2) భవిష్యత్తులో పూర్తిస్థాయిలో శాస్త్రపరీక్షలు, శాస్త్ర పాఠశాలల ఏర్పాటుకు తగిన ప్రయత్నము జరుగుచున్నది.

(3) ఆర్థికముగా వెనుకబడిన సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబములలోని పిల్లలకు సకాలంలో ఉపనయనములు చేసి వారిని వేద, స్మార్త, అర్చకత్వ విద్యలతోపాటు లౌకిక విద్యలో కూడ తర్ఫీదు నిచ్చి జీవితములో స్థిరపడునట్లు చేయుట.

(4) విద్యార్థులను దత్తత తీసుకుని వారికి, వేదము, శాస్త్రములలో ఉత్తమ శిక్షణ నిచ్చి వారికి స్థిర జీవనము ఏర్పాటు చేయుట.

(5) ఆర్థికముగా వెనుకబడిన వృద్ధ వేదపండితులను గుర్తించి ఆర్థిక సహకారము నందించుట.

(6) ఆర్థికముగా వెనుకబడిన సాంప్రదాయక బ్రాహ్మణులకు అనుష్ఠాన ప్రాతిపదికన ఉపాధి కల్పించుట.

(7) ఆర్థికముగా వెనుకబడిన బ్రాహ్మణ కుటుంబములను గుర్తించి, వారి విద్యా విషయక, ప్రత్యేక వృత్తి నైపుణ్యము ననుసరించి తగు ఉపాధులు / వృత్తులు కల్పించుట.

(8) అర్హులైన యువకులకు సంస్కృతము, జ్యోతిషము మొ॥ విద్యలలో శిక్షణనిచ్చి వారిని గ్రామములో ధర్మరక్షకులుగా నియమించి ఉపాధి కల్పించుట.

(9) నెలవారిగా ధార్మిక విషయక కరపత్రములు ప్రచురించి పై కార్యక్రమములలో ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చుట.

(10) సంస్థ ఆశయముల సాధనకై – ఇట్టివి మరిన్ని కార్యక్రమములు, అవసరమును బట్టి వీలువెంట చేపట్టుట.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

ఈ ఆశయములను అమలు చేయుటకు, ఆర్థిక పరిపుష్టికి కార్యకర్తలు ముఖ్యము. అందుచే ఈ ట్రస్టు సభ్యులుగా చేరి ట్రస్టు కార్యక్రమములలో పాల్గొని, ఈ వ్యవస్థను ముందుకు నడిపించవలసినదిగా అందరిని ప్రార్థించుచున్నాము.

సభ్యత్వము	విరాళము
సాధారణ సభ్యత్వము	1116/-
పోషకులు	10001/-
రాజపోషకులు	50001/-
మహారాజ పోషకులు	100001/-

విరాళములను పంపు దాతలు 1వ పేజీలో గల ట్రస్టు చిరునామాకు చెక్కు / డ్రాఫ్ట్ ద్వారా గాని

S. J. S. S. S. TRUST

పేరున పంపి, వాటి వివరములను

sjssstrust@gmail.com కు

తెలయ జేసి రశీదును పొందగలరు. నగదు రూపములో విరాళములను ఇచ్చువారు రశీదును తీసుకొనవలసినదిగా ప్రార్థన.

మా బ్యాంకు వివరములు

S.J.S.S.S.TRUST, SB A/c No. 52340100002126
Bank Of Baroda, Uppal Branch,
IFSC Code : BARB0UPPALX
(Pls read it as BARB ZERO UPPALX)

ఇక ఉత్తమోత్తమము, పరమపవిత్రమును అగు వేదాధ్యాపనరూప తపస్సు ద్వారా వేద విద్యాభివృద్ధికి తోడ్పడుచు మన సభలకు విద్యార్థులను పంపుచు సహకరించుచున్న కొన్ని వేదపాఠశాలల వివరములు :-

(01) శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(02) శ్రీ శంకర గురుకుల వేద పాఠశాల (వేదభవనము) హైదరాబాదు. (ఋగ్వేద, కృష్ణ యజుర్వేదములు)

(03) శ్రీ సాందీపని గురుకుల పాఠశాల, హైదరాబాదు. (యజుర్వేదము)

(04) శ్రీ రాజరాజేశ్వర సాంగ వేద విద్యాలయం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(05) శ్రీవత్స చలపతి రాజేశ్వరీ వేదవిద్యాపీఠం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(06) శ్రీమాతా వేద విద్యాలయం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(07) శ్రీ చల్లగళ్ళ నరసింహం వేదపాఠశాల, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(08) శ్రీ భ్రామరీ సూర్య ప్రకాశక శంకర వేద స్మార్త పాఠశాల,హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(09) శ్రీ గురుకృప వేద విద్యాలయం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(10) శ్రీ వేంకటేశ్వర విద్యారణ్య వేద విద్యాలయం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(11) మహా సుబ్రహ్మణ్య వేద వేదాంగ విద్యాపీఠం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(12) శ్రీ కనకదుర్గా సంస్కృత మరియు వేదిక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(13) శ్రీ జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమి, శంషాబాద్, హైదరాబాదు. (ఋగ్వేద, యజుర్వేద, అథర్వణ వేదములు)

(14) శ్రీ విజయ శంకర దేశిక ట్రస్ట్, హైదరాబాదు.(కృష్ణ యజుర్వేదము)

(15) శ్రీ సత్య శివ గురుకుల వేదపాఠశాల ట్రస్ట్, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(16) శ్రీ శారదాంబ వేద విద్యాలయం, హైదరాబాదు. (ఋగ్వేదము)

(17) శ్రీపాదుక వేద గురుకులం, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(18) విద్యారణ్య పాఠశాల, హైదరాబాదు. (ఋగ్వేద, సామవేద, యజుర్వేదములు)

(19) శ్రీ వేదగురుకుల ఋగ్వేద పాఠశాల, హైదరాబాదు. (ఋగ్వేదము)

(20) రమణ మహర్షి వేదపాఠశాల, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(21) యాజ్ఞికపీఠం వైదిక పాఠశాల, హైదరాబాదు. (శుక్ల యజుర్వేదము)

(22) శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల, చిలుకూరు, హైదరాబాదు. (కృష్ణ యజుర్వేదము)

(23) శ్రీ వేంకట సాందీప వేద విద్యాలయం, హైదరాబాదు.

(24) శ్రీ కాణ్వ వేద విద్యా పీఠం, హైదరాబాదు.

(శుక్ల యజుర్వేదము)

(25) శ్రీ గాయత్రీ సాంగ వేద విద్యాలయం చీకటి మామిడిపల్లి, నల్గొండజిల్లా. (కృష్ణ యజుర్వేదము)

(26) శ్రీ వేంకటేశ్వర వేద సంస్కృత పాఠశాల, కీసరగుట్ట, రంగారెడ్డి జిల్లా. (కృష్ణ యజుర్వేదము)

(27) శ్రీ హరిహర స్మార్తాగమ పాఠశాల, నార్కెట్‌పల్లి.(కృష్ణ యజుర్వేదము)

(28) శ్రీ గురుమదనానన్ద సరస్వతీ సాంగ వేద విద్యాలయము, రంగంపేట, మెదక్ జిల్లా. (ఋగ్వేద, సామవేదములు)

(29) శ్రీ సీతారామ వేద సంస్కృత విద్యాపీఠము, జగదేవపురం, మెదక్ జిల్లా. (కృష్ణ యజుర్వేదము)

(30) శ్రీ సదానంద వైదిక పాఠశాల, సిద్ధిపేట. (కృష్ణ యజుర్వేదము)

(31) జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్, సంగారెడ్డి. (యజుర్వేదము)

(32) శ్రీ భారతీ తీర్థ వేదపాఠశాల, లింగన్నపేట. (కృష్ణ యజుర్వేదము)

(33) శ్రీ చన్ద్రశేఖరేన్ద్ర సరస్వతీ వేద పాఠశాల, మహబూబ్‌నగర్. (కృష్ణ యజుర్వేదము)

(34) శ్రీ గాయత్రీ వేదపాఠశాల, కల్వకుర్తి (కృష్ణ యజుర్వేదము)

(35) శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల, నల్గొండ. (కృష్ణ యజుర్వేదము)

(36) శ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి వేద స్మార్త పాఠశాల, మట్టపల్లి, (కృష్ణ యజుర్వేదము)

(37) శ్రీ జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కరీంనగర్ (కృష్ణ యజుర్వేదము – మైత్రాయణీ శాఖ)

(38) శ్రీ రాజరాజ్యేశ్వర వేదపాఠశాల, వేములవాడ, (ఋగ్వేద, సామవేద, యజుర్వేద, అథర్వణ వేదములు)

(39) శ్రీ మహాదేవ వేద పాఠశాల, అచ్చలాపురం, (యజుర్వేదము)

(40) రామతీర్థ సేవాశ్రమం, పిడుగురాళ్ళ. (కృష్ణ యజుర్వేదము)

(41) శ్రీ గాయత్రీ వేదపాఠశాల, ఖమ్మం. (కృష్ణ యజుర్వేదము)

(42) సద్గురు శ్రీ చరణ గురుకులం, విజయవాడ. (కృష్ణ యజుర్వేదము)

(43) శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వేదపాఠశాల, ఆగిరిపల్లి (ఋగ్వేద, యజుర్వేదములు)

(44) శ్రీ దేవీ వేద విద్యాలయము, శ్రీశైలం. (ఋగ్వేద, యజుర్వేదములు)

(45) శ్రీ ఎమ్.ఎస్.ఎన్.చారిటీస్ వేదపాఠశాల, కాకినాడ. (యజుర్వేదము)

(46) కోనసీమ యజుర్వేద పాఠశాల, ముక్కామల. (కృష్ణ యజుర్వేదము)

(47) శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ పరమాచార్య వేదపాఠశాల, ఐ భీమవరం (శుక్ల యజుర్వేద, కృష్ణ యజుర్వేద, అథర్వ వేదములు)

(48) శ్రీ సచ్చిదానంద గురుకులం, తుని. (ఋగ్వేదము)

(49) విరిజా ఆశ్రమం, విశాఖపట్టణం. (శుక్ల యజుర్వేదము)

(50) శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల, విజయనగరం. (సామవేదము)

(51) శ్రీ గురు సార్వభౌమ వేద విద్యా పీఠం, మంత్రాలయం (ఋగ్వేద, యజుర్వేదములు)

(52) శ్రీ వాసిష్ఠ వేద విద్యా గురుకులం, సింధనూరు. (యజుర్వేదము)

(53) శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల, ధర్మగిరి, తిరుమల.(ఋగ్వేద, యజుర్వేద, సామవేదములు)

(54) శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం, ధర్మగిరి. (కృష్ణ యజుర్వేదము)

(55) శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయము, తిరుపతి. (ఋగ్వేద, శుక్ల యజుర్వేదములు)

(56) ఆదర్శ వేద గురుకులం, తిరుపతి. (కృష్ణ యజుర్వేదము)

(57) శ్రీరంగం శ్రీమదానందవనం వేదపాఠశాల, తిరుచానూరు (శుక్ల యజుర్వేదము)

(58) శ్రీ మాణిక్య ప్రభు వేద పాఠశాల,హుమ్నాబాదు, మహారాష్ట్ర.(ఋగ్వేద, యజుర్వేదములు)

(59) శ్రీ వేదవ్యాస గురుకులం, చెన్నై. (శుక్ల యజుర్వేదము)

(60) శ్రీ చతుర్వేద విద్యాగణపతి వేద ఆశ్రమం,

చెన్నై. (శుక్ల యజుర్వేదము)

(61) మాతృ శ్రీ చిన్నపన్నై సరస్వతీ అమ్మాల్, చెన్నై. (కృష్ణ యజుర్వేదము)

(62) శ్రీ మహాపెరివ అనుగ్రహ వేద పరంపరా పాఠశాల, చెన్నై (కృష్ణ యజుర్వేదము)

(63) శ్రీ సాందీపని గురుకుల ట్రస్ట్, చెన్నై. (కృష్ణ యజుర్వేదము)

(64) శ్రీ కలవై గురుపరంపరా వేదవిద్యాలయం, కాంచీపురం.(ఋగ్వేదము)

(65) శ్రీ వేదమాల వేద సంస్కృత గురుకుల పాఠశాల, శ్రీరంగపట్టణం (కృష్ణ యజుర్వేదము)

(66) శ్రీ గణపతి సచ్చిదానంద వేదపాఠశాల, మైసూరు (ఋగ్వేద, యజుర్వేద, సామవేదములు)

ఈ కార్యక్రమములిట్లు దివ్యముగ జరుగుచుండుటకు అనేకవిధముల సహాయపడుచున్న వారు –

బ్ర.వే. గట్టు నారాయణ గురూజీ గారు (మంథని), శ్రీ ఇందారపు సాంబన్నగారు (ధర్మపురి), శ్రీ సువర్ణ లక్ష్మణ రావు గారు (మంథని), శ్రీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు గారు MP, శ్రీ వి. సతీష్ కుమార్ గారు MLA, శ్రీ జ్యోషి గోపాలశర్మ గారు (మహబూబ్ నగర్), మాజీ మంత్రివర్యులు గౌ. దుద్దిళ్ళ శ్రీధరబాబు గారు (మంథని), శ్రీ కే.వి.రమణాచారి గారు IAS, శ్రీ ఐ.వై.ఆర్.కృష్ణా రావు గారు IAS, శ్రీ రొడ్డం ప్రభాకర రావు గారు IPS మున్నగు ఎందరో మహానుభావులు – అందరికీ (పేరుపేరునా) వందనములు. అట్లే తిరుమల తిరుపతి దేవస్థానములు, యాదగిరి దేవస్థానము వారి ఆర్థిక సహాయము మరియు మంథని వైదిక వికాస మండలి – శ్రీ సీతారామ సేవా సదనము – ధర్మపురి బ్రాహ్మణ సంఘము – రామగుండం బ్రాహ్మణ సేవా సమాఖ్య, పాలమూరు బ్రాహ్మణ సేవా సమాఖ్య, భద్రాచలంలోని అంబాసత్రం మున్నగు సంస్థల సహాయ సహకారములు కూడ మరువరానివి.

చివరి మాట

శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణభగవానుడు అర్జునుని ద్వారా గృహస్థులకు బోధించినది సంన్యసించమని కాదు. కర్తవ్యముగా యుద్ధము చేయమని. (**ఉత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః** – ఈశ్వరార్పణ బుద్ధితో స్వధర్మము నాచరించుట.) అదే లోక సంగ్రహార్థము నిష్కామకర్మ.

సనాతన ధర్మము పట్ల ఆసక్తి, దీనిని రక్షించి పోషించుకోవాలి, ఇది ఆవశ్యకము అనే వ్యక్తులు మనకు నిత్యజీవితంలో తటస్థ పడుతూ ఉంటారు. కాని చాలామంది ఒంటరిగా నా వలన ఇది సాధ్యము కాదు అనెడి నిస్పృహతో ముందుకు రాలేక బాధపడుతూంటారు. ఈ సమాజానికి ఏదైనా తమకు చేతనైనది చేయాలనే తపన ఉన్నవారు చాలా మంది ఉన్నారు. ఇటువంటి వ్యక్తులనందరినీ సమీకరించి ఒక త్రాటిమీదకు తీసుకు రావలెనని మా ట్రస్టు ఆశయము. ఈ సమాజసేవలో, వారెంత సమయం కేటాయించ గలరో, ఏ రంగములో ఐచ్ఛికమగు సేవ చేయుటకు సిద్ధముగా ఉన్నారో మొదలగు వివరములు మాకు తెలియ చేయవలసినదిగా కోరుచున్నాము. **సంఘే శక్తిః కలౌ యుగే** – అందరము కలసి ఏమి చేయాలో, ఏమి చేయగలమో ఆలోచించి నిర్ణయములు తీసుకుందాము.

ఇట్లు శ్రీశ్రీశ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వాముల వారి స్ఫూర్తితో ఈ మహోన్నతాశయముల సాధనకై ఇట్లు పలువిధముల కృషిచేయుచున్న ఈ సంస్థ జగద్గురువులు శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు **శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వాముల వారలు**, సద్గురువర్యులు **శ్రీ కందుకూరి శివానందమూర్తి మహోదయులు**, అవధూత దత్త పీఠాధిపతులు **శ్రీ సచ్చిదానంద స్వామి వారు, శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి వారు**, అహోబిల మఠాధిపతులు **శ్రీవణ్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి వారు**, శివగంగ పీఠాధిపతులు **శ్రీ సచ్చిదానందభారతీ స్వామి వారు**, ధర్మపురి పీఠాధిపతులు **శ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామివారు**, శ్రీగురు మదనానంద పీఠాధిపతులు **శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు,** మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర పీఠాధిపతులు **శ్రీ సుబుధేంద్రతీర్థ స్వామి వారు** మున్నగు గురువర్యుల దివ్యాశీస్సులు, మార్గనిర్దేశకసూచనలతో పురోగమించుచుండుట ఎల్లరకును అమితానంద దాయకము, సర్వ శుభప్రదమును.

సహ నా వవతు సహ నౌ భునక్తు ।
సహ వీర్యం కరవావహై ।
తేజస్వినా వధీత మస్తు మా విద్విషావహై ।
ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః ॥

వేదసభల యొక్క సంగ్రహ స్వరూపము

గమనిక :-

1. విద్వాంసుల సన్మానస్థాయి అనగా – క్రమాంత పండితునకు ఒక రోజుకని. విద్యావిశేషములను బట్టి వ్యక్తికి – వ్యక్తికి వ్యత్యాసము ఉండును.
2. విద్యార్థుల సన్మాన స్థాయి అనగా క్రొత్తగా పరీక్షనిచ్చిన పన్నమునకు అని. దీనిపై పాత గ్రంథమునకు మరియు 80% మార్కులకు అదనపు సత్కారము ఉండును.
3. విద్వాంసులు, విద్యార్థులకందరకును గమనాగమనములతో సహా చేసిన సర్వవిధ సత్కారముల మొత్తము (వేలలో) చివరి వరుసలో చూపబడినది.
4. సభానిర్వహణ – భోజనాదుల ఖర్చు ఇచట చూపబడలేదు.

శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభల యొక్క గత 5 సంవత్సరముల సంగ్రహ వివరణ

సమావేశము	నెల, సంవత్సరము	సభలు జరిగిన స్థలము	పాల్గొన్న విద్వాంసులు	పాల్గొన్న విద్యార్థులు	వేద శాఖలు	సన్మాన స్థాయి విద్వాంసులు/విద్యార్థులు		సన్మానముల మొత్తము (వేల రూ.లలో)
19	10/2019	సిద్ధిపేట	60	340	7	1100	120	1750
20	02/2021	హైదరాబాద్	60	227	7	1300	120	1250
21	10/2021	హైదరాబాద్	83	350	6	1500	120	1850
22	10/2022	మహబూబ్‌నగర్	72	388	6	1500	120	1925
23	11/2023	మంథని	93	513	6	1500	120	2150

శ్రీ రాయలసీమ వేద విద్వన్మహా సభల యొక్క గత 5 సంవత్సరముల సంగ్రహ వివరణ

సమావేశము	నెల, సంవత్సరము	సభలు జరిగిన స్థలము	పాల్గొన్న విద్వాంసులు	పాల్గొన్న విద్యార్థులు	వేద శాఖలు	సన్మాన స్థాయి విద్వాంసులు/విద్యార్థులు		సన్మానముల మొత్తము (వేల రూ.లలో)
10	07/2019	గుంతకల్లు	30	98	6	1100	120	525
11	01/2021	కర్నూలు	22	43	5	1300	120	425
12	08/2021	శ్రీశైలం	31	51	3	1200	120	515
13	07/2022	ఆదోని	39	124	7	1200	120	625
14	07/2023	తిరుపతి	190	223	6	1200	120	860

స్వస్తిశ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగము 2024-2025

-: ఓమ్ :-

దైవ ప్రార్థన

వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే ।
యం నత్వా కృత కృత్యాస్సు స్తన్నమామి **గజాననమ్** ॥
సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధి ర్భవతు మే సదా ॥
కారణపరచిద్రూపా కాఞ్చీపురసీమ్ని **కామపీఠగతా** ।
కాచన విహరతి కరుణా కాశ్మీర స్తబక కోమలాఙ్గలతా ॥
చిన్తిత ఫల పరిపోషణ చిన్తామణి రేవ **కాఞ్చీనిలయా** మే ।
చిరతర సుచరిత సులభా చిత్తం శిశిరయతు చిత్సుధాధారా ॥
శివనామని భావితేఽ తరంగే
మహతి జ్యోతిషి మానినీ మయార్థే ।
దురితాన్యపయాన్తి దూరదూరే
ముహు రాయాన్తి మహాన్తి మంగళాని ॥
స శంఖ చక్రం సకిరీట కుండలం
సపీత వస్త్రం సరసీరుహేక్షణమ్ ।
సహార వక్ష స్థలశోభి కౌస్తుభం
నమామి **విష్ణుం** శిరసా చతుర్భుజమ్ ॥
సంధ్యా మారాధయే ద్దేవీం చరాచర నమస్కృతామ్ ।
స్వాత్మరూపాం పరాం దేవీం భుక్తిదాం ముక్తిరూపిణీమ్ ॥
సర్వచిత్త పరిస్పంద సాక్షిణీం బుద్ధిరూపిణీమ్ ।
సంధ్యాం ప్రత్యగభిన్నాం తాం సర్వాధారాం నుమ శ్శివామ్ ॥

నవగ్రహ ప్రార్థన

జపా కుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్ ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి **దివాకరమ్** ॥
దధి శంఖ తుషారాభం క్షీరోదార్ణవ సంభవమ్ ।
నమామి శశినం **సోమం** శంభోర్మకుట భూషణమ్ ॥
ధరణీగర్భసంభూతం విద్యుత్కాంతిసమప్రభమ్ ।
కుమారం శక్తిహస్తం తం **మంగళం** ప్రణమామ్యహమ్ ॥
ప్రియంగుకలికాశ్యామం రూపేణాప్రతిమం బుధమ్ ।
సౌమ్యం సత్వగుణోపేతం తం **బుధం** ప్రణమామ్యహమ్ ॥
దేవానాం చ ఋషీణాం చ గురుం కాంచనసన్నిభమ్ ।
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి **బృహస్పతిమ్** ॥
హిమకుంద మృణాలాభం దైత్యానాం పరమం గురుమ్ ।
సర్వశాస్త్ర ప్రవక్తారం **భార్గవం** ప్రణమామ్యహమ్ ॥
నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజమ్ ।
ఛాయా మార్తాండ సంభూతం తం నమామి **శనైశ్చరమ్** ॥
అర్ధకాయం మహావీరం చంద్రాదిత్య విమర్ధనమ్ ।
సింహికాగర్భసంభూతం తం **రాహుం** ప్రణమామ్యహమ్ ॥
ఫలాశ పుష్ప సంకాశం తారకా గ్రహ మస్తకమ్ ।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం **కేతుం** ప్రణమామ్యహమ్ ॥
ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయ చ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

గురు ప్రార్థన

సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమామ్ ।
అస్మదాచార్య పర్యన్తాం వందే **గురు పరంపరామ్** ॥
గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్ ।
నిధయే సర్వ విద్యానాం **దక్షిణామూర్తయే** నమః ॥
శ్రుతి స్మృతి పురాణానా మాలయం కరుణాలయమ్ ।
నమామి **భగవత్పాద శంకరం** లోకశంకరమ్ ॥
త్రయీమయం త్రయీవేద్యం త్రయీధర్మ ప్రవర్తకమ్ ।
త్రిమూర్తిం కాల విజ్ఞాన బోద్ధారం నౌమి **భాస్కరమ్** ॥
యే మయాద్యాశ్చ మన్వాద్యా వరాహమిహిరాదయః ।
మాధవాద్యాః కేత్కరాద్యాః కాలధర్మ ప్రబోధకాః ॥
సిద్ధాన్త కరణగ్రన్థ ధర్మశాస్త్రాది రూపతః ।
సత్సంప్రదాయ **గురవ** స్తేభ్యో నిత్యం నమో నమః ॥

శ్రీ శ్రీ శ్రీ గురు చన్ద్రశేఖర జయ శ్రీ శంకరేన్ద్రాకృతి -
ష్వాస్తే యా త్రిపురా త్రిశక్తి రుచిరా వేదత్రయాతిత్రికా ।
యాకాప్యాయతన త్రయేజ్యమహిమా సచ్చిత్సుఖా తత్త్వతః
కామాక్షీ పరిపాతు న స్సకలదా సైకామ్రనాథా సదా ॥

శ్రీ శ్రీ జయేన్ద్ర విజయేన్ద్ర సురూపతో యా
శ్రీ చన్ద్రశేఖర మహా గురు దివ్యమూర్తిః ।
శ్రీ కామకోటి గురుపీఠ మధిష్ఠితాఽ ఽ స్తే
సా భా జగన్తి పరిపాతు సమస్త కాలమ్ ॥

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

దేవీ జయేన్ద్రవినుతా విజయేన్ద్రగీతా
శ్రీ చన్ద్రశేఖరనుతా చ జనార్దనేద్యా।
త్రైవేదికీ త్రిపురుషా విగతత్రికా సా
త్రైకాలికీ సకరుణావతు కామకోటిః॥

అశ్రితాంధతమ సచ్చిదం శివం
శాంతమూర్తి మనఘం తపోనిధిమ్।
కామకోటి విజయేన్ద్ర శంకరం
భావయామి హృదయే నిరంతరమ్॥

జ్ఞానముద్రాం న్యాసదండం దధానం సౌమ్యవర్చసమ్।
అర్ధోన్మీలిత నేత్రాబ్జం దరహాస మనోహరమ్॥
శ్రీశ్రీ జనార్దనానన్ద సరస్వత్యాత్మకం గురుమ్।
వృద్ధరూపం కృపాసిన్ధుం దక్షిణామూర్తి మాశ్రయే॥

పుష్పత్రయం షట్పలాని మద్భక్తానాం సదేతి యః।
శీర్షైః కరై స్సూచయన్స్వాన్ భక్తాన్పాతి దయామయః॥

దత్తాత్రేయ స్స్మర్యగామీ **సచ్చిదానన్ద**వాహినీ।
దద్యాచ్ఛ్రీ **విజయానన్ద తీర్థం** చాపి సదాపి నః॥

సమర్థత్వం సమగ్రత్వం భారతీయత్వమేవ చ।
సంభూయైకత్ర రాజన్తే యద్వాక్చిత్త క్రియాత్మసు॥
శ్రీ శివానన్దమూర్త్యాఖ్యమవ్యాజ కరుణామయమ్।
విశ్వక్షేమ విధాతారం సద్గురుం తం నుమ స్సదా॥

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ తదనుస్మరన్।
తస్య సాకారరూపం యత్ లోకే **గాడితి** విశ్రుతమ్॥

వాడ్రేవు సుబ్రహ్మణ్యాఖ్య మవ్యాజకరుణామయమ్।
స్తుమో నుమ స్స్మరామశ్చ పున ర్భూయో ముహు శ్శివోఽమ్॥

విద్యాగురు ప్రార్థన

వేద వేదాఙ్గ వేదార్థ వేదాన్తాది విదీడితమ్।
తప స్స్వాధ్యాయ నిరతం నిత్యాగ్న్యాదివ్రతం శుచిమ్॥
సత్సంస్కారం సదాచారం వాస్తు జ్యోతిః కళానిధిమ్।
వేద జ్యోతిష సాహిత్య వ్యాకృత్యాదిషు మే గురుమ్॥
యేడిద్యన్వయ సద్రత్నం స్థాపత్య విదుషాం వరమ్।
సూర్యనారాయణాభిఖ్యం సద్గురుం నౌమి సర్వదా॥
బిజుమళ్ళ కులాబ్ధీందుం జ్యోతిర్విద్యా విశారదమ్।
కీర్తిశాలిన మాచార్యం **సూర్యనారాయణం** నుమః॥
వృద్ధం పంచాంగ గణన ప్రజ్ఞా పరిణతం గురుమ్।
నిర్మలం నిర్మలావాసం **రాజేశ్వర** బుధం నుమః॥
చిఱ్ఱావూరి కులోద్భూతం జ్యోతిషార్ణవ మంథరమ్।
సుబ్రహ్మణ్యాఖ్యమమలం పితృతుల్యం గురుం నుమః॥

స్వీయ విజ్ఞాపనా

యన్నామ వర్ణాంచిత కర్ణరంధ్రా
ఆంధ్రా భవంత్యుత్పులకీ కృతాంగాః।
యద్వంశజా స్సర్వ దిగంతతాంత
భ్రాజద్యశ శ్శాలిన ఏవ లోకే॥
అద్యాపి జీవేదితి తూహ్యమానః
యన్మూలభూతః పురుష శ్చకాస్తి॥

కౌండిన్యగోత్ర ప్రథితో హి సోఽయం
వర్వర్తి **కుప్పా**హ్వాయ వంశమౌళిః।
తజ్జ స్తపస్వీ గ్రహవేదవేత్తా
శ్రీ **దక్షిణామూర్తి** రితీద్యశీలః॥
తత్పుత్రరత్నం స్పృహణీయశీలః
లక్ష్మావధానీ శ్రుతి తత్త్వవేత్తా।
జనార్దనానంద సరస్వతీతి
తుర్యాశ్రమే యః ప్రథితః ప్రపంచే॥
దృష్టాంతభూతస్య నవీనకాలే
జీవన్ముక్తే ర్విధితత్పరస్య।
తస్యోత్పునానస్య గృహస్థ భావం
త్రయః ప్రజాతా స్తనయాః పవిత్రాః॥
తన్మధ్యమో మే జనకో గుణీ **సు-**
బ్రహ్మణ్యశాస్త్రీతి సునామధారీ।
మీనాక్షికా మే జననీ సుసాధ్వీ
తయో ర్వయం వై తనుజా స్త్రయ స్స్మః॥
తన్మధ్యమోహం గురుమధ్యగామీ
శ్రీయాంజనేయ స్సుధియాం విధేయః।
వంశర్షిమాలా కృపయాత్తవిద్యః
కరోమి పంచాంగ మిహాన్వయాహ్వమ్॥

శుభాభివృద్ధ్యా అశుభ ప్రశాన్త్యై నృజన్మన స్సార్థకతా ప్రసిద్ధ్యై।
సత్కర్మకాలస్య వివేకసిద్ధ్యై పంచాంగ మేతత్సుధియాం ముదేఽస్తు॥

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

విషయసూచిక

	విషయసూచిక	పేజీ
01.	ప్రార్థన	01
02.	వ్యవహారమానాబ్ద పట్టిక + అయనాంశ	03
03	పంచాంగ పద్ధతి – ముఖ్య గమనిక	04
04.	సంవత్సర ఫలితాంశములు	05
05.	తిథిభేద, శ్రాద్ధ భేద దినముల పట్టిక	07
06.	శ్రీ కృష్ణాష్టమీ – శ్రీ కృష్ణ జయన్తీ నిర్ణయః	07
07.	దీపావళి నిర్ణయః	08
08.	పండుగలు, ముఖ్యదినాలు	09
09.	విశేషయోగములు, అలభ్యయోగముల పట్టిక	11
10.	వైష్ణవ తిరు నక్షత్రములు	15
11.	మాధ్వ పుణ్యదినములు	16
12.	నవనాయక, గ్రహచార ఫలములు	17
13.	కార్తెలు, కందాయ ఫల, అమృతాది యోగములు	22
14.	గ్రహచారములు	23
15.	శుభముహూర్తములు	27
16.	లగ్నములకు దేశాంతర సంస్కార పట్టిక	49
17.	ప్రతిదిన తిథ్యాది రాశిచక్రములు	53
18.	ద్వాదశ రాశుల గోచార ఫలితములు	142
19.	ముహూర్తాలు చూచుకునే విధానము	154
20.	ముహూర్త దోషములు – మినహాయింపులు	157
21.	వివాహ ప్రకరణము	163
22.	ధర్మశాస్త్ర విశేషములు	165
23.	స్వప్న విషయములు, బల్లిపాటునకు ఫలములు	166
24.	అవయవములు అదరుట ఫలము	167
25.	కార్యసిద్ధి, కార్యభంగ సూచనలు	167
26.	పుట్టుమచ్చల ఫలితములు	167
27.	రజస్వలశాంతి, జననకాల నక్షత్రశాంతి వివరములు	168
28.	ఆశౌచ ప్రకరణము	170
29.	60 సంవత్సరముల పేర్లు	174
30.	తిథులలో చేయదగిన కార్యములు	174
31.	వారములలో చేయదగిన కార్యములు	175
32.	నక్షత్రాలలో చేయదగిన కార్యములు	176
33.	యోగాలు – ఉపయోగాలు	177
34.	కరణాలలో చేయదగిన కార్యములు	178
35.	పంచక రహితము	179
36.	తారాబలము – ఫలితములు	179
37.	వాస్తు ప్రకరణము	180
38.	సూర్యోదయాది పట్టిక	192
39.	వింశోత్తరీ దశాంతర్దశా పట్టిక	193
40.	రాశికూట చక్రము	194
41.	వధూవర గుణ మేళన పట్టిక	195
42.	గ్రహ దినాధిపతులు – తారాబలము	196
43.	ప్రయాణమునకు తిథ్యాది శూలలు	197
44.	రాహుకాలాది పట్టిక, వృషభ కలశ చక్ర పట్టిక	197
45.	హోరా చక్రము – ఫలితములు	198
46.	నవగ్రహ ద్వాదశ స్థాన గోచార ఫల పట్టిక	199
47.	గౌరీ పంచాంగము	199
48.	ఆనందాది యోగములు గౌరీ పంచాంగము	200

విషయా వినివర్తన్తే చిత్తే యద్విషయే సతి ।
సమస్త విషయాతీతం బ్రహ్మ తన్మంగళం పరమ్ ॥

శ్రీరామ

శ్రీ కల్యాణ గుణావహం రిపుహరం
దుస్స్వప్న దోషాపహం
గంగా స్నాన విశేష పుణ్య ఫలదం
గోదాన తుల్యం నృణామ్ ।
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం
సంతాన సంపత్ప్రదం
నానాకర్మ సుసాధనం సముచితం
పంచాంగ మాకర్ణ్యతామ్ ॥

అస్య శ్రీ సమస్త కల్యాణ భాజనస్య శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక కామ్య కర్మానుష్ఠాన నిదాన భూతస్య స్వస్తి శ్రీ చాంద్రమాన **క్రోధి నామ** సంవత్సరస్య సృష్ట్యాది గత సౌరాబ్దాః 15552195,58,85,125 కల్యాది గతాబ్దాః 5125, విక్రమార్క శకాబ్దాః 2081, శాలివాహన శకాబ్దాః 1946, క్రీస్తు శకాబ్దాః 2024-2025.

వ్యవహారమానాః

అస్మిన్దేశే లోక వ్యవహారార్థం **చాంద్రమానాబ్దో** గ్రాహ్యాః.
వింధ్యస్యోత్తరదేశే **బార్హస్పత్యమానాబ్దో** గ్రాహ్యాః.
శేషాచలస్య దక్షిణదేశే **సౌరమానాబ్దో** గ్రాహ్యాః.
చాంద్రమానవశాదయం సంవత్సరో నామ **క్రోధిః.**
సౌరమానవశాదయం సంవత్సరో నామ **క్రోధిః.**
బార్హస్పత్యమానవశాదయం సంవత్సరో నామ **పింగళః.**
గురూదయ వశాత్ **కార్తికాబ్దః.**
అస్మిన్ చైత్ర శుక్ల ప్రతిపది **అయనాంశాః** 24°11'39''

పంచాంగ పద్ధతి - ముఖ్య గమనిక

01. ఈ పంచాంగము శ్రీ కేత్కరీయ జ్యోతిర్గణిత దృక్సిద్ధాంత విధానములో గుణించబడినది. ఇందు కాలమానము హైదరాబాదు ప్రాంతమునకు చూపబడినది.

02. పూర్వకాలపు పంచాంగాలలో తిథి వారాదులు, వర్జ్యాలు మొదలైనవన్నీ ఒకే వరుసలో ఉండేవి. గ్రహస్థితి గతులు స్పష్టంగా తెలియుట చాల ఇబ్బందే అయేది. నవీనులు కొందరు ప్రతిదిన చక్రాలు వేస్తున్నారు. ఈ పంచాంగములో ఈ రెండు పద్ధతులను సమ్మేళనం చేసి ప్రతిదిన చక్రాల దగ్గరనే పంచాంగాలలో ఉండవలసిన విశేషాలన్నీ పొందు పరచడమైనది.

03. పండుగలు, తిథి పర్వాదుల విషయమున మన దేశమున ప్రసిద్ధములు, శిష్టులందరు ప్రమాణముగ గ్రహించుచున్న నిర్ణయ సింధువు, ధర్మసింధువు, కాలమాధవీయము, కాల నిర్ణయ చంద్రిక మున్నగు గ్రంథములను, మా పూర్వుల / ఇతర ప్రసిద్ధ పూర్వ పంచాంగ కర్తల నిర్ణయములను సరి చూచుకుని, పెద్దలను సంప్రదించి, యథామతి, నిర్ణయించ టమైనది. ముఖ్యమైన కొన్ని తిథి పర్వాదుల విషయాలలో నిర్ణయాలకు తగిన ప్రమాణ వాక్యాలు కూడా సంగ్రహంగా తెలుపబడినాయి. ఇట్టి వాటిలో కులాచార/ వర్ణాచార / దేశాచార / ప్రాంతీయ సంప్రదాయ భేదములు ఉంటాయి. ఎవరికి వారు తమ తమ సంప్రదాయమును, తగిన పెద్దల ద్వారా, నిర్ణయించుకుని అనుసరించుటయే న్యాయము. అవసరమును బట్టి పంచాంగ కర్తను కూడ సంప్రదించ వచ్చును.

04. ప్రతిరోజు : గ్రహస్థితులు **ఉదయం 5:30 ని. I.S.T.** కి సరిపోవునట్లుగా సవ్యకుండలనీ చక్రములో ఇవ్వబడినవి. (గ్రహములకు ప్రక్కనున్న అంకెలు డిగ్రీలు, నిమిషములు). అలాగే తిథి, నక్షత్ర, యోగ, కరణముల అంతము, అట్లే వర్జ్యము, అమృత ఘడియల ఆద్యంతములు **I.S.T.** లో ఇవ్వబడినాయి. కనుక ఇవన్నియు భారతదేశమున అన్ని ప్రాంతములకు సరిపోవును. (ఏ మార్పు అవసరము లేదు.)

05. కాని, సూర్యోదయాస్తమయములు, లగ్న ప్రమాణ, లగ్నాంతములు స్థానిక అక్షాంశ, రేఖాంశములతో ముడిపడి యున్న స్థానికాంశములు. వారదుర్ముహూర్త, రాహు, గుళిక, యమ కంటక కాలాదులు కూడా స్థానికములే. **ఇక** – కర్మానుష్ఠానమునకు వలయు తిథి, పర్వాదుల నిర్ణయము I.S.T. పై గాక, స్థానిక సమయాదుల పైననే ఆధారపడును. సంధ్యావందనాది నిత్యకర్మలకు సూర్యోదయ కాలీన తిథి, ఆబ్దికాది నైమిత్తికములకు అపరాహ్ణ వ్యాప్తి, అట్లే వివిధ వ్రత, పర్వాదులకు అహోరాత్రము లందలి నిర్దిష్ట భాగములలో తిథి వ్యాప్తి – కొన్నిటికి నక్షత్రవ్యాప్తి కూడ ప్రధానములు. **ఈ వ్యాప్తులు అన్నియు కూడ స్థానిక సూర్యోదయాస్తమయ కాలములను బట్టి మారుచుండును.** సన్నిహిత ప్రాంతములలో కూడ, ఈ తిథి పర్వాదులు ఖచ్చితముగ ఒకే రోజున అని అనుట ఏ మాత్రము శాస్త్రీయము కాదు. కనుక వీటిని ఆయా ప్రాంతములకు సరిచూచుకొనుటయే శాస్త్రీయము. తప్పదు.

06. కాగా, ఈ పంచాంగమున ప్రతిదిన చక్రముల దగ్గర సూచించిన సూర్యోదయాస్తమయములు, లగ్నాంతములు, వారదుర్ముహూర్తములు I.S.T. లో హైదరాబాదు ప్రాంతమునకే సరిపోవును. అట్లే ఇట సూచించిన తిథి పర్వాదుల నిర్ణయములు కూడ హైదరాబాదు ప్రాంతమునకే.

07. కొన్ని ఇతర ప్రాంతములకు సూర్యోదయాస్తమయముల పట్టికలు, లగ్నప్రమాణ లగ్నాంతములకు వలయు సంస్కార పట్టికలు కూడ ఇవ్వబడినాయి. తిథి పర్వాదుల విషయమున ఇతర ప్రాంతములకు వలయు సూచనలు కూడ కొన్ని ఇవ్వబడినాయి.

08. ఇట్టి స్థానికాంశములన్నిటిని – ప్రతిరోజు – అన్ని ప్రాంతములకు ఒకే చోటున సూచించుట పాఠకులకు అత్యంతము అసౌకర్యము అయి తీరును. కనుక ఆ పని చేయుట లేదు. కనుక ఇతర ప్రాంతములకు వీటిని తగురీతిగ సరిచూచుకొనుచుండుట తప్పదు.

09. పూర్వకాలములో పంచాంగములు సామాన్యంగా ఆయా పంచాంగ కర్తల ప్రాంతములకు పరిమితమై ఉండెడివి. కనుక తిథిపర్వాది నిర్ణయములలో సవరణలను సూచించెడి అలవాటు ఉండెడిది కాదు. ప్రస్తుత కాలమున ఒకే పంచాంగము అనేక ప్రాంతములలో ఉపయోగింపబడు చున్నది. కావున విజ్ఞుల ఉపయోగము కొరకై పై సూచనలు అందించబడుచున్నాయి.
అవసరమును బట్టి పండితుల సహాయమున స్థానిక తిథ్యాది పర్వ నిర్ణయములను చేసుకొనవలెను.

10. దిన చక్రముల మధ్యలో ఉన్న సంకేతములు :-
తి = తిథి, **న** = నక్షత్రము, **యో** = యోగము,
క = కరణం, **అ.ఘ** = అమృత ఘడియలు,
దు = దుర్ముహూర్తము, **వ** = వర్జ్యము, **ప** = పగలు,
రా = రాత్రి, **రా.తె** = రాబోవు తెల్లవారుజాము.

11. సత్కర్మానుష్ఠానమునకు వలయు కాలవిశేషములను తెలిసి కొనుటయే పంచాంగము యొక్క పరమ ప్రయోజనము. తదర్థమై సనాతన ధర్మశాస్త్రమునకు, అధునాతన విజ్ఞాన శాస్త్రమునకు రెంటికీ సరి పోవునట్లుగా నిర్ణయములు వచ్చు రీతిలో **ఈ పంచాంగము సత్పురుషుల సేవలో** సవినయముగా సమర్పించబడుచున్నది.

సత్కర్మ కాలస్య వివేక సిద్ధ్యై
పంచాంగ మేత త్సుధియాం ముదేఽస్తు

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

శ్రీ క్రోధి సంవత్సర నాయకులు - సంవత్సర ఫలితాంశములు



01. రాజా	**కుజుఁ**	11. పరీక్షకుఁ	చంద్రుఁ	21. నరాధిపతిఁ	శుక్రుఁ
02. మంత్రీ	**శనిఁ**	12. గణకుఁ	బుధుఁ	22. గ్రామాధిపతిఁ	చంద్రుఁ
03. సేనాధిపతిఁ	**శుక్రుఁ**	13. గ్రామపాలకుఁ	శనిఁ	23. వస్త్రాధిపతిఁ	గురుఁ
04. సస్యాధిపతిఁ	**కుజుఁ**	14. దైవజ్ఞుఁ	శుక్రుఁ	24. రత్నాధిపతిఁ	శనిఁ
05. ధాన్యాధిపతిఁ	**రవిఁ**	15. రాష్ట్రాధిపతిఁ	కుజుఁ	25. వృక్షాధిపతిఁ	రవిఁ
06. అర్ఘాధిపతిఁ	**శుక్రుఁ**	16 ఉద్యోగపతిఁ	శనిఁ	26. జంగమాధిపతిఁ	కుజుఁ
07. మేఘాధిపతిఁ	**శుక్రుఁ**	17. అశ్వాధిపతిఁ	శనిఁ	27. సర్పాధిపతిఁ	బుధుఁ
08. రసాధిపతిఁ	**గురుఁ**	18. గజాధిపతిఁ	కుజుఁ	28. మృగాధిపతిఁ	శుక్రుఁ
09. నీరసాధిపతిఁ	**కుజుఁ**	19. పశ్వధిపతిఁ	శుక్రుఁ	29. శుభాధిపతిఁ	కుజుఁ
10. పురోహితుఁ	కుజుఁ	20. దేవాధిపతిఁ	కుజుఁ	30. స్త్రీణామధిపతిఁ	శుక్రుఁ



వీరు సంవత్సర నాయకులు. వీరిలో మొదటి తొమ్మిది మంది ప్రధాన నాయకులు. మిగిలిన వారు ఉపనాయకులు. వీరిని బట్టి ఈ సంవత్సర కాలంలో భారతదేశంలోని ప్రజల మనోవృత్తుల గణనములు, శుభాశుభ విషయములలో ఎట్లు ప్రవర్తించునో తెలియును. ప్రకృతమున ఈ సంవత్సరము 9 మంది ప్రధాన నాయకులలో 4 గురు శుభులు. 21 మంది ఉపనాయకులలో 10 మందికి శుభత్వం కలిగినది.

కాగా, ప్రధాన రంగాలలో నాయకులైన వారి ఏకాధిపత్య ధోరణుల వల్ల చిక్కులు, అకాల వైరాలు పెరుగుతాయి. ఇక, సేనాధిపతి మందగ్రహము అగుట వల్ల శాంతి భద్రతల విషయము లోను, దోషులను అదుపు చేయటంలోను అప్పుడప్పుడు కొంత మెత్తదనము, అసమర్థత కనిపించుచుండును. అలాగే సైన్యాధిపతులకు, రాజకీయ నాయకులకు బయటకు కనబడని వైషమ్యములు పొడచూపవచ్చును. కాగా, శత్రుదేశముల వైఖరిలో స్వల్ప సానుకూలతను నాయకులు సాధించగలుగు సూచనలు ఉన్నాయి. అలాగే, అంతర్జాతీయంగా కొన్ని ఒత్తిళ్ళు ఎదుర్కొనప్పటికిని నాయకులు, అధికారులు దృఢసంకల్పంతోనే వ్యవహరిస్తారు. కొన్ని ప్రధాన రంగాలలోను, ఆర్థిక వ్యూహాలలోను సరికొత్త ఆలోచనలు, ప్రణాళికలు వెలువడుతాయి. కాని, పాలకులకు అధికారులకు సమన్వయము లోపించుట వలన తరచు కొన్ని చిక్కులు కలుగును. ఇక, కొన్ని ప్రాంతాలలో వర్షములు ఒకమోస్తరిగా బాగానే కురుస్తాయి. అలాగే, తొలకరి పంటలు కంటే మలి పంటలు, ఎఱ్ఱని / నల్లని ధాన్యములు, మినుములు, ఉలవలు ఎక్కువగా ఫలించును. పశువులు పుష్కలముగ పాలిచ్చును. తుఫానులు పెరిగినప్పటికీ, పంటలకు పెద్దగా దెబ్బ తగలకపోచ్చును. అయినను, పంటకు గిట్టుబాటగు సూచనలు తక్కువగా ఉన్నాయి. మొత్తము మీద అన్ని రంగములలోను ఇటు ప్రజలకు అటు పాలకులకు సంక్లిష్ట పరిస్థితి ఎదురవుతున్నను కొంత ధర్మానికి, న్యాయానికి కట్టుబడి ఉండే లక్షణములున్నాయి. ఈ అంశములు పునాదిగా వర్షలగ్న, జగల్లగ్నాలను విచారణ చేయగా –

రాష్ట్రంలో ప్రభుత్వ పాలనా విషయంలో పాలకులు కొంతమేర చైతన్యముతోను, వివేకముతోను నిర్దేశిక సూత్రాలను ఎంచుకొని రాష్ట్రాభివృద్ధికి పాటుపడటం, అలాగే వారికి కొంతమేర సహచర ప్రధాన నాయకుల సహకారములు కూడా ఉండి, రాష్ట్రాభివృద్ధి పనులలో వేగిరం కలిగి ప్రజల పురోగతికి దోహదం కలిగే సూచనలెక్కువగా ఉన్నాయి. కాగా, అక్కడక్కడ కరువు కాటకాలు, వరదలతో కొంత ఇబ్బందులున్నప్పటికి మొత్తం మీద పాండి పంటలు బాగా అభివృద్ధిలోకి వస్తాయి. ప్రజల సామాన్య ఆరోగ్య స్థితిగతులు బాగానే ఉంటాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచే విషయంలో ప్రభుత్వ ప్రయత్నములు గతము కంటే కొంత మెరుగ్గా ఉంటాయి. రాష్ట్ర ఆర్థికపరిస్థితి గతంకంటే కొంత మెరుగు పడ్డప్పటికినీ, వృధావ్యయమెక్కువయి ప్రజలకు సకాలంలో ఆర్థిక ప్రయోజనాలు అందే విషయంలో అసంతృప్తి ఏర్పడుతుంది. కుటుంబ వ్యవహారాలలో కొంత సామరస్య ధోరణులు పెరుగుతాయి. యాజమాన్య వైఫల్యాలతో బ్యాంకింగ్ రంగము కొంత కుదేలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కాగా, నిత్యావసరాల నిర్వహణ గతము కంటే కొంత మెరుగ్గా ఉండుట ప్రజలకు కాస్త ఊరడింపు. ప్రజలకు సకాలంలో వైద్యమందే విషయములో మాత్రం గతం కంటే కొంత మెరుగైన ధోరణి కనిపిస్తోంది. రవాణా రంగము కొన్ని క్లిష్ట సమస్యలను, ఆకస్మిక దుర్ఘటనలను ఎదుర్కొనవలసి వస్తుంది. కాగా, పత్రికా, సమాచార రంగాలలో ప్రతిభకు, వినూత్నమైన సంస్కరణలకు ప్రోత్సాహము తక్కువగా కనిపిస్తోంది. విద్యారంగములో గతము కంటే అభివృద్ధి, ప్రభుత్వ ప్రోత్సాహం తక్కువగా గోచరించుచున్నవి. వ్యవసాయ రంగములో ప్రకృతి బాధలు వల్ల పంటలు తగ్గటం, రైతులకు గిట్టుబాటు ధర విషయమున పరిశ్రమాధిపతుల దమన శాసన ములు, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి బాగా వ్యక్తమవుతాయి. అయితే, శిశు సంక్షేమం, సంగీత, సాహిత్య, పరిశోధనా రంగాలలో ప్రభుత్వ అలసత్వ ధోరణి ఉన్నప్పటికిని ప్రభుత్వేతర సహకారం, ప్రోత్సాహాలతో కాస్త నిలదొక్కుకుంటాయి. కాగా, రాష్ట్రంలో అంటువ్యాధులు బాగా ప్రబలి ప్రజలకు ఆరోగ్య విషయంలో ఆందోళన పెరిగినా, ప్రభుత్వం సమర్థవంతముగా వ్యవహరించి ప్రజల మన్ననుచూడగొంటుంది. కాగా, ఇతర రంగాలలో ఆరోగ్యకరమైన పోటీకి

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

తగినట్లు అభివృద్ధి కనిపించుట లేదు. భద్రతాదళ, శ్రామిక వ్యవస్థల అభివృద్ధికై నిధులు కొంతమేర పెంచవలసి వచ్చును. అలాగే, కేంద్ర ప్రభుత్వ పరోక్ష సహకారముతో రాష్ట్ర వాణిజ్య వ్యవహారాలు బాగా అభివృద్ధి పథంలో కొనసాగుతాయి. కాగా, ఆదర్శ వివాహ వ్యవస్థలను కొంత ప్రక్షాళన చేయవలసిన పరిస్థితులు బాగా కనిపిస్తున్నాయి. ఈ యేడు కూడా ప్రేమ వివాహాలు పెరగటం, కుటుంబ విలువలకు ప్రాధాన్యత తగ్గడం వంటి సూచనలు ఉన్నాయి. అలాగే, మధ్య మధ్య ప్రభుత్వపు రహస్యములు కొన్ని బయటపడుట ద్వారా ప్రభుత్వం కొంత అప్రతిష్ట పాలు కావలసి వచ్చును. కాగా, అక్కడక్కడ కరువు కాటకాలతోను, ఆర్థిక మోసాలు ఎక్కువ అవడంతోను సామాన్యజనజీవనానికి విఘాతంగా పరిణమించడం ప్రభుత్వాన్ని కలవరపెడుతుంది. న్యాయవ్యవస్థ కూడా తన గౌరవమును నిలబెట్టుకొనుటలో సఫలీకృతమవుతుంది. ఇక. మత సంబంధ / ఆధ్యాత్మికత విషయాలలో పీఠాధిపతుల, మఠాధిపతుల కృషి విశేషంగా ఉండి ఇటు ప్రజలలో, అటు పాలకులలో కూడా ఆధ్యాత్మికత పెరుగు సూచనలున్నాయి. ప్రభుత్వపరంగా కూడా తగిన ప్రోత్సాహం లభిస్తుంది. అలాగే వైజ్ఞానిక పరిశోధన విషయాలలో మన విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు, విజయాలను ఇనుమడింపచేస్తారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పరస్పర సుహృద్భావ ధోరణులు బాగా పెరుగుతాయి. అలాగే, గ్రామీణ, వ్యవసాయ రంగాలలో మాత్రము సానుకూల సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. కాగా, గ్రామీణ వ్యవసాయరంగంలో ప్రభుత్వ ప్రోత్సాహం తగు మాత్రమే ఉండడం ఆ రంగంలోని వారికి తీవ్ర నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. కాగా, చట్టపరమైన వ్యవహారాలు మాత్రము గత యేడు కంటే బాగా వృద్ధి చెందుతాయి. అలాగే, రాజకీయ ఆందోళనకారులు, అంతర్గత శత్రువులు, విప్లవకారుల దౌర్జన్యాలను అదుపు చేయటంలోను ప్రభుత్వం ఎక్కువగా శ్రమించ వలసి వస్తుంది.

జగల్లగ్నమును బట్టి పరిశీలించగా కేంద్ర ప్రభుత్వములోను, రాజకీయ రంగాలలోను విప్లవాత్మకమైన మార్పులకు తగిన గ్రహ సన్నివేశములు కనిపించుచున్నవి. దేశ భాగస్వామ్య పార్టీలలో చైతన్యం మరింత పెరిగి, నిర్దేశక సూత్రాలను ఎంచుకొని దేశాభివృద్ధికి పాటుపడుతారు. అలాగే కేంద్రంలోని పాలకుల సమర్థతతో అంతర్జాతీయంగా మన దేశఖ్యాతి గతయేడు కంటే మరింత వృద్ధి చెందుతుంది. ఇక, దేశ ఆర్థిక సంస్కరణల విషయాలలో ప్రభుత్వము, నాయకులు పట్టుదలగా ఉన్నప్పటికిని వాటిలో గల లోపాలను సరిచేయడంలో వారు సమర్థులు కాలేరు. దేశ పురోగమనం, జాతీయ అభివృద్ధి, రాజకీయ సుస్థిరతకు భంగమును కలిగించపోయినప్పటికిని ప్రశాంతత ఉండు సూచనలు తక్కువగా ఉన్నాయి. కాగా, ఇతర దేశాలతో దౌత్య సంబంధాలు, ఒప్పందాలు కుదర్చడంలో ప్రభుత్వం మరింత సమర్థతతో వ్యవహరించి ఊహించని పురోగతిని సాధిస్తుంది. సమాచార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు వస్తాయి, కానీ, రాజకీయ తీవ్రత వలన ఆశించిన ఫలితాలు రాక పోవుచ్చును. కాగా, కొన్ని ఆకస్మిక దుర్ఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికిని వాటిని అధిగమించి జాతీయ రహదారులు కూడా తగిన పురోగతితో ముందుకు సాగుతాయి. ఇక, విద్యారంగంలో కేంద్రప్రభుత్వ నిరాదరణ ధోరణితో ప్రగతి తిరోగమనంగా కనిపించుచున్నది. కాగా, వైజ్ఞానికులు భూగర్భ వనరులను, ఖనిజాలను వెలికితీయడంలో నూతన విజయాలు సాధిస్తారు. కానీ, అంతర్జాతీయ స్థాయికి తగిన కృషిని ప్రోత్సహించలేని పరిస్థితి ఏర్పడును. అయితే, నూతన విశ్వ విద్యాలయములు తెరుచుటకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ఉన్నతవిద్యాలయములందు నమ్మెలు జరుగుటకు అవకాశమున్నది. వ్యవసాయరంగములో సానుకూల సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. గత అనుభవములతో రైతులు, ప్రభుత్వము కూడ ఆహార ధాన్యముల విషయములో శ్రద్ధ వహిస్తారు. వాటి ఫలితాలు కూడ ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికి ప్రభుత్వధరల విధానాలు రైతులకు నష్టాన్ని, అసంతృప్తిని కలిగించ వచ్చు. ఇక, సంగీత, సాహిత్య, కళా రంగాలలో ప్రభుత్వ ప్రోత్సాహం కొంత తగ్గవచ్చు. కాగా, మన దేశ దౌత్యాధికారులు అంతర్జాతీయంగా దేశ ఖ్యాతిని ఇనుమడింప చేయడంలో కొంత విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా, శత్రు దేశముల తాకిడిని, ఉగ్రవాదుల ధాటిని అణచడంలో మన దేశఖ్యాతి అంతర్జాతీయ ప్రశంసలను అందుతుంది. అలాగే, శత్రుదేశముల వెన్నుపోట్లను సమర్థవంతముగా త్రిప్పికొట్టడం, ఉగ్రవాదులను అణగద్రొక్కు విధానముతో అంతర్జాతీయముగా మన దేశానికి గతం కంటే మద్దతు పెరిగే సూచనలున్నాయి. విదేశములతో అనుకూల సంబంధాలను వాణిజ్యపరంగాను, వ్యావహారిక పరంగాను వృద్ధి చేసుకోవటంలో కేంద్ర ప్రభుత్వం సమర్థవంతముగా వ్యవహరించే సూచనలు ఉన్నాయి. విదేశ వ్యవహారాలు, విదేశీ వాణిజ్యం మీద కేంద్ర ప్రభుత్వానికి పట్టు బాగా పెరిగే అవకాశం ఉంది. కాగా, షేర్ మార్కెట్లు, స్పెక్యులేషన్ వ్యవహారాలు, ఆర్థిక వ్యాపారాలలో నిరుత్సాహకరమైన మార్పు, తీవ్రమైన మాంద్యం కనిపిస్తున్నాయి. ద్రవ్యోల్బణం కొంతమేర పెరుగు సూచనలు కనిపిస్తున్నాయి. ఇక, దేశంలో ఆధ్యాత్మిక భావాలు పెరిగి ప్రజలలో దేశభక్తి, జాతీయ భావము ఇనుమడింప చేస్తున్నప్పటికినీ ఇతరుల ప్రమేయాల వల్ల కొన్ని ఆందోళనలు నెలకొంటాయి. కాగా, ప్రభుత్వం దానికి సమర్థవంతమైన నివారణ చర్యలు తీసుకొను సూచనలున్నాయి. కాగా, ఒక ప్రముఖ మఠాధిపతికి ఆయుర్దాయ గండము ఏర్పడు సూచనలు ఉన్నాయి. కాగా, న్యాయశాఖలో విప్లవాత్మక తీర్పులతో జాతీయస్థాయి సంస్కరణలు కొన్ని రావచ్చును. నౌకా వ్యాపారములు ఈ యేడు కూడా విప్లవాత్మకమైన మార్పులతో వృద్ధిని చూస్తాయి. ఇక, పారిశ్రామిక రంగము కొంత ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశమున్నది. యాజమాన్య కార్మిక సంబంధాలు కొంత గందరగోళమును కలుగ చేస్తాయి. భారీ పరిశ్రమ రంగంలో మంచి పరిణామాలు తక్కువగా ఉన్నాయి. అలాగే, దేశంలో ఉత్తమమైన వ్యక్తులు సామాజిక న్యాయము గురించి ఆందోళన చేసే అవకాశమున్నది. నూతన ఉద్యోగావకాశాలు పెరిగి నిరుద్యోగ తీవ్రత కొంతమేర తగ్గే అవకాశము ఉన్నది. కాగా, వివిధ పథకముల ద్వారా సమృద్ధిగా ఆదాయ వనరులు సమీకరించు కొనుటలో కేంద్ర ప్రభుత్వము సఫలము అగును. కాగా, రాజకీయ, సాంఘిక వత్తిడుల తీవ్రత ఎక్కువైనను, వారి నియంత్రణ విషయంలో ప్రభుత్వం సకాలంలోనే నియంత్రించి విజయం సాధిస్తుంది. అలాగే దేశ ప్రయోజనాలను, శాంతి భద్రత విషయాలను, ఆంతరంగిక రక్షక విభాగాలు విశేషమైన పరిశ్రమతో శ్రద్ధ వహించటంలో గత యేడు వలే విజయములు సాధిస్తాయి.

మొత్తం మీద ఈ సంవత్సరము రాజకీయ, ఆర్థిక సుస్థిరతలలో కొంత ప్రగతి కనిపిస్తోంది. ప్రజలు, నాయకులు తమ ఆధ్యాత్మిక దృష్టిని మరింత పెంచుకుని, విశేషముగా **శ్రీరామోపాసన** చేసి, ఆస్వామి అనుగ్రహముచే ప్రగతిని, సన్మంగళములు పొందుదురు గాక ! శుభమ్ !!

సూర్యోదయ కాలీన తిథి భేద దినముల పట్టిక

(పుట 4 లోని **పంచాంగ పద్ధతి - ముఖ్య గమనిక** ను చదువగలరు)

ఈ పంచాంగమున సూచించిన తిథి పర్వాదుల నిర్ణయములు హైదరాబాదు ప్రాంతమునకే. కాగా, ఇతర ప్రాంతముల వారు అవసరమును బట్టి పండితుల సహాయమున స్థానిక సంకల్పములకు వలయు తిథి, మరియు పర్వ నిర్ణయములకు చూసుకొనవలసిన తిథి భేద దినముల పట్టిక.

30-04-2024	సప్తమి	**రా.తె.05:45**
		(హైదరాబాద్ సూ.ఉ. 05:54)
04-07-2024	త్రయోదశి	**ఉ 05:54**
		(హైదరాబాద్ సూ.ఉ. 05:50)
09-07-2024	తృతీయ	**ఉ 06:09**
		(హైదరాబాద్ సూ.ఉ. 05:52)
17-08-2024	త్రయోదశి	**రా.తె.05:50**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:03)
24-08-2024	షష్ఠి	**రా.తె. 05:30**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:04)
01-09-2024	చతుర్దశి	**రా.తె. 05:21**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:06)
04-10-2024	ద్వితీయ	**రా.తె. 05:30**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:10)
14-10-2024	ఏకాదశి	**ఉ 06:40**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:12)
14-11-2024	చతుర్దశి	**రా.తె. 06:19**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:24)
28-11-2024	ద్వాదశి	**రా.తె. 06:23**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:31)
09-12-2024	నవమి	**రా.తె. 06:01**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:38)
11-01-2025	త్రయోదశి	**రా.తె. 06:34**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:52)
03-02-2025	పంచమి	**ఉ 06:52**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:51)
27-02-2025	అమావాస్య	**రా.తె. 06:13**
		(హైదరాబాద్ సూ.ఉ. 06:39)

శ్రాద్ధములకు స్థానికముగా భేదము వచ్చు దినముల పట్టిక

పగటిని 5 భాగములు చేయగా దానిలో 4 వ భాగం అపరాహ్ణం. శ్రాద్ధ తిథి నిర్ణయము స్థానిక అపరాహ్ణ వ్యాప్తిని బట్టి నిర్ణయించుకోవాలి. ఈ అపరాహ్ణ వ్యాప్తి స్థానిక సూర్యోదయాస్తమయ కాలములను బట్టి మారుచుండును. ఈ పంచాంగమున సూచించిన ప్రతిదిన శ్రాద్ధ తిథి నిర్ణయములు హైదరాబాదు ప్రాంతమునకు సరిపడును. కాగా, ఇతర ప్రాంతములలో శ్రాద్ధ తిథి మారు అవకాశమున్న దినములను ఈ క్రింది పట్టికలో సూచించడమైనది. అవసరమును బట్టి పండితుల సహాయమున స్థానిక శ్రాద్ధ తిథిని నిర్ణయించుకొని శుభములను పొందగలరు.

11-04-2024	తృతీయ	**ప**	**03:08**
12-04-2024	చతుర్థి	**ప**	**01:17**
28-05-2024	పంచమి	**ప**	**03:21**
29-05-2024	షష్ఠి	**ప**	**01:38**
12-11-2024	ఏకాదశి	**ప**	**04:01**
13-11-2024	ద్వాదశి	**ప**	**12:59**
30-01-2025	ప్రతిపత్	**ప**	**04:08**
31-01-2025	ద్వితీయ	**ప**	**01:57**
01-02-2025	తృతీయ	**ప**	**11:37**

శ్రీ కృష్ణాష్టమీ - శ్రీ కృష్ణ జయన్తీ నిర్ణయము

26/08/24 సోమ అష్టమి రా 02:21 కృత్తిక ప 03:58
27/08/24 మంగళ నవమి రా 01:35 రోహిణి ప 03:41

శ్రీ కృష్ణావతార శుభ సందర్భమునకు సంబంధించిన వ్రతములు రెండు.

1) శ్రీ కృష్ణాష్టమీ (జన్మాష్టమి) వ్రతము
2) శ్రీ కృష్ణ జయన్తీ వ్రతము.

1. శ్రీ కృష్ణాష్టమీ (జన్మాష్టమి) వ్రతము

శ్రావణ కృష్ణ అష్టమి యొక్క నిశీథ వ్యాప్తిని బట్టి నిర్ణయము.

శ్రావణస్య తు మాసస్య యాష్టమీ కృష్ణ పక్షగా ।
సైవ జన్మాష్టమీ ఖ్యాతా ఉపోష్యా సా మహాఫలా ॥

కాగా ఈ సంవత్సరము 26-08-2024 సోమవారం నాటి నిశీథముననే అష్టమి యున్నది. ఈనాడే రోహిణీ నక్షత్రమునకు కూడ నిశీథ వ్యాప్తి యున్నది. కాలమాధవీయ, కాలనిర్ణయ చన్ద్రికాది ప్రమాణ గ్రన్థములందు –

కృష్ణాష్టమీ ద్విధా, రోహిణీ సహితా/ రహితా చేతి
ఉభే అపి ద్వివిధే – శుద్ధా విద్ధా చేతి
తత్ర రహితా – విద్ధా వా నిశీథ వ్యాపిన్యేవ ముఖ్యా

అనగా సప్తమీ విద్ధ అయినను, కాకున్నను రోహిణీ సహితయైనను కాకున్నను నిశీథ వ్యాప్తియే ముఖ్యమని నిర్ణయము చేయబడినది.

ఈ సం॥ ఇట్టి వ్యాప్తి నిస్సందేహముగా 26-08-2024 సోమవారము నాడే ఉన్నది కనుక ఈనాడే **శ్రీ కృష్ణ జన్మాష్టమి** యగును. ఈ నిశీథమున రోహిణి కూడ ఉండుటచే ఇది మరింత శుభమైనది.

2. శ్రీ కృష్ణ జయన్తీ వ్రతము

కాలమాధవీయములో

శ్రావణస్య చ మాసస్య కృష్ణాష్టమ్యాం నరాధిప ।
రోహిణీ యది లభ్యేత జయన్తీ నామ సా తిథిః ॥

అనగా శ్రావణ కృష్ణాష్టమికి రోహిణీ నక్షత్రము కలసినచో నాడు జయన్తీ వ్రతము. ఈ తిథి నక్షత్ర యోగము పగలు గాని – రాత్రి గాని ఎంత ఎక్కువ యున్న అంత మంచిది. నిశీథమున ఇట్టి యోగము మరింత మంచిది. సూర్యుడు సింహరాశి యందు ఉండగా ఇది లభించుట విశేషము. ఇట్టి జయన్తీ వ్రత యోగము ప్రతి సంవత్సరము లభించకపోవచ్చు. ఈ సం॥ 26-08-2024 సోమవారము నాడే నిశీథమునకు అష్టమీ + రోహిణి ల యోగము ఉన్నది. సూర్యుడు కూడా సింహరాశిలోనే ఉన్నాడు కనుక, ఈనాడే **శ్రీకృష్ణ జయన్తీ వ్రతము**ను కూడా ఆచరించనగును.

కాగా, వైష్ణవులకు రోహిణి కూడా కృత్తికా విద్ధ కాకూడదు. శ్రావణమున / భాద్రపదమున గాని – సింహరాశిలో సూర్యుడు ఉన్నప్పుడే – సప్తమీ విద్ధ కాని అష్టమికి, కృత్తికా విద్ధ కాని రోహిణితో నిశీథమున గాని, మరొక సమయమున గాని, ఏ మాత్రము యోగమున్నను **జయన్తి** యగును. ఒక్కటి అయినను లభించనిచో **అష్టమ్యాం వా నవమ్యాం వా దశమ్యాం యది రోహిణీ** శుద్ధాష్టమికి కాకున్నను, నవమికి గాని / దశమికి గాని శుద్ధ రోహిణీ యోగము ఉన్నప్పుడే **జయన్తి. (వ్రత నిర్ణయ కల్పవల్లి)** 27/8/24 మంగళవారం నాడు కృత్తికా విద్ధగాని నవమితో కూడిన రోహిణీ యోగమున్నది. సూర్యుడు కూడా సింహరాశిలో ఉండును. కనుక ఈనాడు వైష్ణవులకు **శ్రీకృష్ణ జయన్తి** యగును.

–: సారాంశము :–

26-08-2024 సోమవారము స్మార్తులకు

శ్రీకృష్ణ జన్మాష్టమీ, శ్రీకృష్ణ జయన్తీ వ్రతములు.

27-08-2024 మంగళవారం వైష్ణవులకు **శ్రీకృష్ణ జయన్తి.**

దీపావళీ నిర్ణయః

31-10-2024 గురువారం చతుర్దశి ప 03:51
01-11-2024 శుక్రవారం అమావాస్య సా 06:14
02-11-2024 శనివారం ప్రతిపత్ రా 08:19

దీపావళీతి సంజ్ఞా స్యాద్భూతాది త్రిదినం క్రమాత్ ।
ద్విజాతిభ్యో భవేద్దత్తం సర్వం తత్రాక్షయం నృప ॥ (మహాభారతే)

ఆశ్వయుజ చతుర్దశీ, అమావాస్యా, కార్తిక శుక్ల ప్రతిపత్ దినములు మూడింటికిని **దీపావళి** దినములని పేరు. ఈ మూడు రోజులలో చేయు దానములన్నియు అక్షయఫలప్రదములు.

కాగా, ఈ మూడింటిలో అమావాస్య (దర్శశ్రాద్ధము అగు రోజు) నాడు ఉదయం అభ్యంగ స్నానము చేసి, అపరాహ్ణములో పార్వణశ్రాద్ధము (దర్శశ్రాద్ధము)ను పాలు, పెరుగు, నెయ్యి మొదలగు వాటితో (ఈనాటి పగటి భోజనము నిషేధమని శాస్త్రములో విశేషముగా చెప్పబడినందున) ఆచరించి, ప్రదోష కాలములో దీపదానం (దీపప్రజ్వలనం), **ఉల్కాప్రదర్శనం** ఆచరించి భుజించవలెనని శాస్త్రనిర్దేశము.

కన్యాగతే సవితరి పితరో యాన్తి వై సుతాన్ ।
శూన్యా ప్రేతపురీ సర్వా యావద్వృశ్చిక దర్శనమ్ ॥
తతః ప్రదోషసమయే దీపాన్ దద్యాన్నరోత్తమాన్ ।
దేవాలయే మఠే వాపి ప్రాకారోద్యాన వీథిషు ॥
గో వాజి హస్తి శాలాయా మేవం ఘస్రత్రయేఽపి చ ।
తులాసంస్థే సహస్రాంశౌ ప్రదోషే భూతదర్శయోః ।
ఉల్కాహస్తా నరాః కుర్యుః పితౄణాం మార్గదర్శనమ్ ॥

పితృదేవతలు మహాలయపక్షములో పితృలోకము నుండి భూలోకమునకు వచ్చి, ఇక్కడి వారు చేసే మహాలయ శ్రాద్ధ తర్పణాదుల వలన తృప్తి చెంది, ఆశ్వయుజ అమావాస్య నాడు మరల పితృలోకమునకు ప్రయాణమవుతారు. అందువల్ల ఈ మూడు రోజులు ప్రదోష సమయమున ఆకాసం వైపు చూపుతూ ఉండేలా మనోహరమైన దీపములను దేవాలయములలోను, మఠములలోను, ప్రాకారములపైన, వీధులలోను, గోశాలాదుల లోను పెట్టుట ద్వారా పితృలోకమునకు వెళ్ళేవారికి మార్గం చూపుట అని మన సనాతన సంప్రదాయం. కాగా, మన తెలుగు నాట కొన్ని ప్రాంతములలో కాగడాని వెలిగించి ఆకాసం వైపు **(ఉల్కాప్రదర్శనం)** చూపుతూ –

అగ్నిదగ్ధాశ్చ యే జీవా యేప్యదగ్ధాः కులే మమ ।
ఉజ్జ్వలజ్యోతాషాదగ్ధా స్తే యాన్తు పరమాం గతిమ్ ॥
యమలోకం పరిత్యజ్య ఆగతా యే మహాలయే ।
ఉజ్జ్వల జ్యోతాషా వర్త్మ ప్రపశ్యన్తు వ్రజన్తు తే ॥

అని ప్రార్థిస్తారు. ఈ కాగడా స్థానములో గోగుదుత్తలు / గోగు కట్టలు / చెఱుకు కట్టలు / ఆముదపు కట్టలు ఉపయోగించి వాటి చివరన గుడ్డవత్తులను వెలిగించి చూపుట కూడా కొన్ని ప్రాంతములలో ఆచారముగా ఉన్నది.

అందువల్ల దర్శ శ్రాద్ధములు ఆచరింప యోగ్యులు దర్శశ్రాద్ధ దినమగు ఈ రోజునే **(01-11-2024)** ప్రదోష కాలములో దీపదానం (దీపప్రజ్వలనం), **ఉల్కాప్రదర్శన (దీపావళిः)** ఆచరించనగును. కాగా,

అమావాస్యా యదా రాత్రౌ దివాభాగే చతుర్దశీ ।
పూజనీయా తథా లక్ష్మీः విజ్ఞేయా సుఖరాత్రికా ॥

అన్న విశేష శాస్త్రవాక్యమును బట్టి **31-10-2024** నాడు అలక్ష్మీనిస్సరణం, లక్ష్మీపూజనం (సుఖరాత్రిः) ఆచరించనగును.

శుభమ్.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

ఏప్రిల్ 2024

09 స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరాదిః
వసంతనవరాత్రారంభః
10 ఉమాశివాగ్నిపూజా చంద్రదర్శనం
11 మాస గౌరీ / సౌభాగ్య గౌరీ వ్రతారంభః
13 లక్ష్మీపంచమీ మేషసంక్రమణం
14 సౌర సంవత్సరాదిః
17 సర్వేషాం శ్రీరామనవమి
19 సర్వేషాం కామదైకాదశీ
20 వామనద్వాదశీ
21 అనంగత్రయోదశీ
26 మత్స్యజయన్తీ
27 సంకష్టహర చవితి
28 శుక్రమౌఢ్యారంభః
29 స్కందోపవాసః

మే 2024

01 నర్మదా నద పుష్కరారంభము
02 వరాహ జయంతి
03 గురుమౌఢ్యారంభః
04 సర్వేషాం వరూథిన్యేకాదశీ
డొల్లు కర్తరీ ప్రారంభః
06 మాసశివరాత్రిః
09 వైశాఖస్నానారంభం, చంద్రదర్శనం
10 అక్షయతృతీయ, పరశురామ జయన్తీ, **శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి వారి ఆరాధన**
11 నాగచతుర్థీ, నిజకర్తరీ ప్రారంభః
12 శ్రీశంకరభగవత్పాద జయంతి
14 గంగావతారః, శ్రీవిద్యారణ్య స్వామి జయంతి, వృషభ సంక్రమణం
19 సర్వేషాం మోహిన్యేకాదశీ
20 పరశురామ ద్వాదశీ మధుసూదన పూజ
22 సర్వేషాం నరసింహజయన్తీ
23 మహావైశాఖీ, సముద్రస్నానం వ్యాసపూర్ణిమ, సంపద్గౌరీవ్రతం, అర్ధనారీశ్వరవ్రతం
24 శ్రీ కాంచీ పరమాచార్యజయన్తి
26 సంకష్టహర చవితి
29 కర్తరీ త్యాగః

జూన్ 2024

01 శ్రీ హనుమజ్జయంతి
02 సర్వేషామపరైకాదశీ
గురుమౌఢ్య త్యాగః
04 మాసశివరాత్రిః
07 దశాశ్వమేధ ఘట్టే దశదిన స్నానారంభః, కరవీర వ్రతం బుద్ధ, కల్కి జయంతులు, చంద్రదర్శనం
11 ఉపాంగ లలితా వ్రతం
14 శుక్లా దేవీ పూజ మిథునసంక్రమణం
16 దశాశ్వమేధ ఘట్టే దశదినస్నాన పరిసమాప్తిః, సేతు బంధన రామేశ్వర ప్రతిష్ఠా దినం
17 మంజులైకాదశీ
18 సర్వేషాం నిర్జలైకాదశీ, కూర్మజయంతి
19 శ్రీవిద్యారణ్య స్వామ్యారాధనం
25 సంకష్టహర చవితి

జులై 2024

02 సర్వేషాం యోగిన్యేకాదశీ
04 మాసశివరాత్రిః
07 శ్రీరామ (జగన్నాథ)రథోత్సవం, చంద్రదర్శనం
11 స్కన్దపంచమీ, **శుక్రమౌఢ్య త్యాగః**
12 స్కన్దషష్ఠీ
14 మహిషాసురమర్దినీ పూజ
16 మహాలక్ష్మీవ్రతారంభః, కర్కాటక సంక్రమణం, **దక్షిణాయన పుణ్యకాలము**
17 **సర్వేషాం శయనైకాదశీ (తొలిఏకాదశీ)**
18 వాసుదేవ / వామన ద్వాదశీ
21 మహాషాఢీ (సముద్రస్నానం) గురుపూర్ణిమా, వ్యాస పూర్ణిమా యతి చాతుర్మాస్యారంభః, గోపద్మ వ్రతం
24 సంకష్టహర చవితి
31 సర్వేషాం పవిత్రైకాదశీ, కామదైకాదశీ

ఆగష్టు 2024

02 మాసశివరాత్రిః
05 శివనక్త వ్రతారంభః చంద్రదర్శనం
06 మంగళగౌరీ వ్రతారంభః
07 మధుశ్రవా, స్వర్ణగౌరీవ్రతములు
08 నాగచతుర్థీ, దూర్వాగణపతివ్రతం
09 నాగ పంచమి, గరుడ పంచమి
10 వేంకటేశ్వర వ్రతారంభః
15 స్వాతంత్ర్యదినోత్సవం ఏకాదశీ గురువారవ్రతం
16 సర్వేషాం పుత్రదైకాదశీ, వరలక్ష్మీ వ్రతం
సింహసంక్రమణం
17 దామోదర ద్వాదశీ
19 మహాశ్రావణి, రక్షాబన్ధనం, సర్వ యజు శ్శాఖినాముపాకర్మ హయగ్రీవావతారః
22 ముఖ్య సంకష్టహర చవితి
26 స్మార్తానాం శ్రీ కృష్ణ జన్మాష్టమీ, శ్రీ కృష్ణ జయన్తీ చ దూర్వాష్టమీ
27 వైష్ణవానాం శ్రీ కృష్ణ జయన్తీ
29 సర్వేషాం అజైకాదశీ ఏకాదశీ గురువారవ్రతం

సెప్టెంబరు 2024

01 మాసశివరాత్రిః
02 అమాసోమవతీవ్రతం, సంజీవినీ వ్రతం, పోలావ్రతం
04 మహత్తమవ్రతం, బలరామ జయంతి, చంద్రదర్శనం
05 సామగోపాకర్మ
06 హరితాలికా, షోడశోమా, స్వర్ణ గౌరీ వ్రతములు
07 వరసిద్ధి వినాయక వ్రతం
08 ఋషి పంచమీ వ్రతం
10 ఆముక్తాభరణ సప్తమీ
11 జ్యేష్టాష్టమీ వ్రతం మహాలక్ష్మీ వ్రతారంభః
12 కేదారనవమి, నన్దానవమి
13 గజలక్ష్మీవ్రతం, క్షీరవ్రతారంభః
14 సర్వేషాం పరివర్తనైకాదశీ
15 వామనజయంతి
16 కన్యా సంక్రమణం
17 అనన్తపద్మనాభ చతుర్దశీ
18 యతీనాం (మాసద్వయాత్మక) చాతుర్మాస్యా సమాప్తిః, ఉమా మహేశ్వర వ్రతం, **మహాలయ పక్షారంభః**
20 ఉండ్రాళ్ళ తద్దె
21 సంకష్టహర చవితి
22 చన్దషష్ఠీ వ్రతం
28 సర్వేషాం ఇన్దిరైకాదశీ
30 మాసశివరాత్రిః

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

అక్టోబరు 2024

02 మహాలయామావాస్య
03 శరన్నవరాత్రారంభః
04 ప్రీతి ద్వితీయ, చంద్రదర్శనం
06 స్తన్యవృద్ధిగౌరీవ్రతం
09 పుస్తకరూప సరస్వత్యావాహనమ్
10 దేవీత్రిరాత్ర వ్రతారంభః,
11 దుర్గాష్టమీ, మహానవమీ
12 విజయదశమీ, శమీపూజా, అపరాజితాపూజ,దేవ్యుద్వాసనం, సరస్వత్యుద్వాసనం
13 విజయైకాదశీ, స్మార్తానాం ఏకాదశ్యుపవాసః
గోపద్మ / తులసీ వ్రతారంభః
14 గోద్వాదశీ, పద్మనాభ ద్వాదశీ
17 తులాసంక్రమణం
19 చన్ద్రోదయోమావ్రతం (అట్లతద్ది)
20 కరక చతుర్థీ, సంకష్టహర చవితి
23 శ్రీ జనార్దనానందసరస్వతీ స్వామి వారి జయన్తి
27 మంజులైకాదశీ
28 సర్వేషాం రమైకాదశీ
గోవత్సద్వాదశీ
30 గోత్రిరాత్ర వ్రతం, మాసశివరాత్రిః
31 నరకచతుర్దశీ

నవంబరు 2024

01 దీపావళిః, ఉల్కాప్రదర్శనం
02 కార్తికస్నానారంభః, నక్త వ్రతారంభః, ఆకాశదీపారంభః
03 చంద్రదర్శనం, యమద్వితీయ (భగినీహస్తభోజనం)
04 త్రిలోచనగౌరీవ్రతం
05 నాగచతుర్థీ, దూర్వాగణపతి వ్రతం
06 నాగపంచమీ
07 స్కందషష్ఠీ
08 యాజ్ఞవల్క్య జయంతి
09 గోష్పాష్టమీవ్రతం, కార్తవీర్యజయంతి
10 అక్షయనవమి, విష్ణుత్రిరాత్రవ్రతం
12 సర్వేషాం ఉత్థానైకాదశీ (బోధనైకాదశీ), క్షీరాబ్ధి ఏకాదశీ, తులసీ పద్మవ్రతం
13 క్షీరాబ్ధి, చిలుకు, యోగీశ్వర ద్వాదశులు (చుల్క వ్రతం) తులసీవ్రతోద్యాపనం విశ్వేశ్వర ప్రతిష్ఠా దినం
14 వైకుంఠచతుర్దశీ, పాషాణచతుర్దశీ
15 మహాకార్తికీ, సముద్రస్నానం, వ్యాసపూర్ణిమ, జ్వాలాతోరణం, భర్గవరాకావ్రతం
16 వృశ్చికసంక్రమణం
18 సంకష్టహర చవితి
23 కాలభైరవాష్టమీ
26 సర్వేషాం ఉత్పన్నైకాదశీ
29 మాసశివరాత్రిః

డిశంబరు 2024

02 పోలి స్వర్గం, చంద్రదర్శనం
05 వరచతుర్థీ, కపర్ది గణపతివ్రతం
06 నాగ పంచమీ, సుబ్రహ్మణ్య షష్ఠి (పూజోపవాసాదులు)
07 సుబ్రహ్మణ్య షష్ఠి (పారణోత్సవాదులు)
08 నందాసప్తమి
09 నన్దినీనవమీ
11 సర్వేషాం మోక్షదైకాదశీ
గాన్ధారికైకాదశీ, గీతాజయన్తి
12 మత్స్యద్వాదశీ, వాసుదేవద్వాదశీ రుక్మాంగద, అఖణ్డ ద్వాదశులు
13 హనుమద్వ్రతం, పాషాణచతుర్దశీ
14 దత్తాత్రేయజయన్తీ
15 ధనుస్సంక్రమణం
16 ధనుర్మాసారంభః, ఆర్ద్రోత్సవః
18 సంకష్టహర చవితి
23 ప్రధాన అనఘాష్టమి
26 సర్వేషాం సఫలైకాదశీ
ఏకాదశీ గురువారవ్రతం
27 **శ్రీశ్రీశ్రీ చన్ద్రశేఖరేన్ద్ర సరస్వతీ స్వామ్యారాధనం**
29 మాసశివరాత్రిః
30 అమాసోమవతీవ్రతం

జనవరి 2025

01 చన్ద్రదర్శనం
05 సుబ్రహ్మణ్యార్చనం
10 వైకుంఠైకాదశీ,

సర్వేషాం పుత్రదైకాదశీ

11 కూర్మ / త్రివిక్రమ ద్వాదశీ
13 భోగి, తైలాభ్యంగము
14 సంక్రాన్తి పండుగ, మకర సంక్రమణం **(ఉత్తరాయణ పుణ్యకాలం)**
15 కరిదినం (కనుము)
16 సావిత్రీ గౌరీ వ్రతారంభః
17 సంకష్టహర చతుర్థీ
18 శ్రీత్యాగరాజస్వామి ఆరాధనం
25 సర్వేషాం షట్తిలైకాదశీ
27 మాసశివరాత్రిః
28 ఆరటన్తీ చతుర్దశీ
30 మాఘస్నానారంభ,చన్ద్రదర్శనం

ఫిబ్రవరి 2025

01 తిలచతుర్థీ, కున్ద చతుర్థీ
02 శాన్త చతుర్థీ, వరచతుర్థీ, **శ్రీపంచమీ**
04 రథసప్తమీ
05 భీష్మాష్టమీ
06 మహానందానవమీ
08 సర్వేషాం జయైదశీ
భీష్మైకాదశీ,
భీష్మపంచక వ్రతారంభః
09 భీష్మ, భీమ, ప్రహ్లాద, వరాహ, తిల ద్వాదశులు
12 కుంభ సంక్రమణం
16 సంకష్టహర చతుర్థీ
24 సర్వేషాం విజయైకాదశీ
25 శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి 55 వ జయంతి (తమిళ పద్ధతిలో)
26 మహాశివరాత్రిః, మాసశివరాత్రిః
27 నవనీత ధేను దానం

మార్చి 2025

01 చన్ద్రదర్శనం
03 తిలచతుర్థీ, పుత్రగణపతివ్రతం
07 లక్ష్మీ పూజ, సీతా పూజ
09 దశాదిత్యవ్రతం
10 సర్వేషామమలైకాదశీ
11 నరసింహద్వాదశీ, **శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి వారి ఆరాధన**
12 (నిశీథే) కామదహనం
13 హోళికోత్సవః
14 మదనపూర్ణిమా మీన సంక్రమణం
15 వసన్తోత్సవః,
18 శుక్రమౌఢ్యారంభః, సంకష్టహరచతుర్థీ
24 శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి 55 వ జయంతి (చాన్ద్రమాన పద్ధతి)
25 పాపవిమోచిన్యేకాదశీ
27 మాసశివరాత్రిః
28 శుక్రమౌఢ్యత్యాగః
30 స్వస్తి శ్రీ చాన్ద్రమాన విశ్వావసు నామ సంవత్సరాదిః

ఈ సంవత్సరపు విశేష యోగములు, అలభ్య యోగములు

09-04-2024 మంగళవారం

భౌమాశ్వినీ యోగః (యేన కేనాపి స్తోత్ర / మంత్ర జపేన మహామృత్యుం తరతి)

భాద్రపదం : గు,శు, శ లు శుభులు. కు,రా,కే లు అర్ధ శుభులు. 17/9 ల రవి అర్ధశుభుడు. 23/9 ల బుధుడు అర్ధ శుభుడు. ముఖ్యమైన విషయాలపై దృష్టి కేంద్రీకరిస్తే శుభఫలితాలు కలుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలతో మనోవికాసం కలుగుతుంది. పిల్లల వివాహ, వృత్తి, విద్యా విషయాలలో శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి.

ఆశ్వయుజం : గు, శు, శ లు శుభులు. ర, రా, కే లు అర్ధశుభులు. 19/11 కు కుజుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. 9/10 కు బుధుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. అనవసరపు ఖర్చులు మీద పడును. కుటుంబమున చికాకు పెరుగును. అశాంతి ఎక్కువ. అయినను భార్యా బిడ్డల సహకారం చక్కగా ఉంటుంది. కోర్టు వ్యవహారములు వాయిదా కోరుట మంచిది. బంధువులతో స్వల్ప అవగాహనా లోపం ఏర్పడవచ్చు.

కార్తికం : కుజ, గు, శు, శ లు శుభులు. రాహువు, కే లు అర్ధశుభులు. 15/11 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. వివాహాది శుభకార్యములు స్థిరపడును. పుణ్య నదులలో స్నానము లభించగలదు. వర్తక, వ్యాపారములకు మధ్యముగా ఉన్నది. స్నేహితుల సహాయ సహకారములు బాగుగా లభించును. ఆర్థిక ఇబ్బందులతో చికాకులు పెరుగును. ఉద్యోగస్థులు పై అధికారులతో జాగ్రత్తగా మెలగాలి.

మార్గశిరం : కు, గు, శు, శ లు శుభులు. 15/12 కు రవి శుభుడు. రా, కే లు అర్ధశుభులు. రుణ ప్రయత్నం ఫలిస్తుంది. అందరితో కలసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు బరువు బాధ్యతలు పెరుగుతాయి. కొంతమంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువగా అంచనా వేస్తారు. రాజకీయాల్లో ఉన్నవారికి గుర్తింపు, రాణింపు లభిస్తాయి.

పుష్యం : గు, శ లు శుభులు.20/1 కు కుజుడు శుభుడు. తదాది అర్ధశుభుడు. రా, కే లు అర్ధశుభులు. 14/1 ల రవి అర్ధ శుభుడు. ముఖ్యులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. కళల పట్ల, శాస్త్రాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. సినిమా, విద్యా రంగాల్లో చరుకుగా పాల్గొంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు అనుకూలమైన స్థాన చలనములు ఉంటాయి. నిరుద్యోగులకు ఇవి మంచి రోజులు.

మాఘం : గు, శ లు శుభులు. కుజ, రా, కే లు అర్ధశుభులు. 12/2 కు రవి అర్ధశుభుడు. వివాహాది శుభకార్యములు, అతిప్రయాసతో నెరవేరును. శుక్రుని మార్పుచే కళాకారులకు, ఆధ్యాత్మిక రంగాలలోని వారికి అభివృద్ధి కలుగును. నిరుద్యోగులకు ఉపాధి కలుగును. ధనాభివృద్ధి సిద్ధించును. శాస్త్రవేత్తలకు ప్రోత్సాహం, గుర్తింపు లభిస్తాయి.

ఫాల్గునం : గు, శ లు శుభులు. కుజ, రా, కే లు అర్ధశుభులు. కాంట్రాక్టు పనుల వలన లాభములు, భూమి కొనుట, పదవీ లాభము సిద్ధించును. ప్రవైటు ఉద్యోగులకు శుభపరిణామాలు, వ్యవసాయాభివృద్ధి, ఫలసాయానికి ప్రోత్సాహంగా ఉంటుంది. సహోద్యోగులతో సంబంధాలు మెరుగు పడతాయి.

ఈ రాశి వారికి నిత్యం శివ, దత్త కవచ స్తోత్ర పారాయణ ఉత్తమం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

సౌర గోచారము	**తులా రాశి**	నామ నక్షత్రము
తులా మాసములో		రా, రీ, రూ, రే,
పుట్టిన వారికి		రో, తా, తీ, తూ, తే
చాంద్ర గోచారము		ఆదాయం 02
చిత్ర 3, 4 పాదాలు		వ్యయం 08
స్వాతి 4 పాదాలు		రాజపూజ్యం 01
విశాఖ 1,2,3 పాదాలు		అవమానం 05

గురువు : మే 1 వరకు 7న తామ్రమూర్తి. సమయమునకు ఆదుకొనువారు ఉందురు. తదాది వత్సరపర్యన్తం 8న లోహమూర్తి. చాలా శ్రమ చేయును. విఘ్నములెక్కువ.

శని : వత్సరపర్యన్తం 5న రజతమూర్తి. మానసిక కష్టములు, అనవసర చికాకులు తరచు కలుగును.

రాహువు : వత్సర పర్యన్తం 6న లోహమూర్తి. తరచు ఊహించని అనారోగ్యములు కలుగును.

కేతువు : వత్సరపర్యన్తం 12న లోహమూర్తి. వ్యవహారములందు వ్యతిరేకతలు పెరుగును.

చైత్రం : బు, రా లు శుభులు. 23/4 ల కుజుడు శుభుడు. 30/4 కు గురువు శుభుడు. అనవసరపు ఆందోళనలకు గురవుతారు. రిపర్షన్ లేక సస్పెండు అయ్యే సూచనలున్నాయి. ప్రయాణాలలో దొంగతనం జరుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మాసాంతంలో కొంత ఊరట కలుగుతుంది. కొన్ని సౌకర్యాలు అనుభవిస్తారు. ఆర్థికంగా అనుకూలత పెరుగుతుంది. దూరపు బంధు మిత్రులు దగ్గరవుతారు. వ్యాపారం బాగుండి ఆదాయం బాగా వచ్చును.

వైశాఖం : రాహువు శుభుడు. 1/6 కు కుజుడు శుభుడు. 01/6 ల బుధుడు శుభుడు. 19/5 ల శుక్రుడు అర్ధశుభుడు. ఏ పని ఆరంభించినా విఘ్నాలు ఎదురవుతూ ఉంటాయి. భూ, గృహ విషయాలలో చికాకులు పెరుగును. ఫైనాన్సు కంపెనీల పరిస్థితి ఇబ్బందికరముగా మారును. కొనుగోళ్ళ విషయంలో శ్రద్ధ అవసరము. సంతానమునకు అభివృద్ధి కలుగును. ప్రమోషన్లకు అనుకూలంగా లేదు. మాసాంతంలో శ్రమకు తగిన ప్రతిఫలం పొంద గలరు. ప్రైవేటు ఉద్యోగులకు రాబడి, గుర్తింపు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యము పెరుగును.

జ్యేష్ఠం : రాహువు శుభుడు. 14/6కు బుధుడు శుభుడు. 29/6 ల బుధుడు శుభుడు. 15/6 ల రవి అర్ధశుభుడు. 12/6 కు శుక్రుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. అనుకున్న పనులు దిగ్విజయంగా సాధిస్తారు. ఉన్నత పదవులలోని వ్యక్తులు మీ లక్ష్య సాధనకు తోడ్పడతారు. ఉద్యోగ, వ్యాపార విషయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. విద్యార్థులు విద్యావిషయాలపై, క్రీడలపై ఎక్కువ శ్రద్ధ చూపుతారు.

ఆషాఢం : బు,రా లు శుభులు. 1/8 ల శుక్రుడు శుభుడు. 15/7 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. అప్పుల బాధ తగ్గుతుంది. వస్త్ర వ్యాపారులకు బేరములు చురుకుగా సాగుతాయి. ఆరోగ్యము మెరుగు అవును. సోదరులతో మైత్రీ ప్రయత్నము ఫలించును. కుటుంబమున స్త్రీ సహాయ సహకారములు లభించును. కోర్టు వ్యవహారాదులలో జోక్యం పనికిరాదు. ఉద్యోగులకు, అధికారులకు భేదాభిప్రాయములు పెరుగును.

శ్రావణం : ర, బు, శు, రా లు శుభులు. ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక లావాదేవీలకు ఈ మాసం అనుకూలంగా ఉంటుంది. రావలసిన మొత్తం వసూళ్ళకు, చెల్లింపులకు ప్రయత్నిస్తారు. కొనుగోళ్ళు, అమ్మకాలు, విలువైన వస్తు సేకరణకు, డిపాజిట్లకు, వ్యాపార అభివృద్ధికి, పొదుపు పథకాలకు, పెట్టుబడులకు అనుకూలం.

భాద్రపదం : శు, రా లు శుభులు. 16/9 కు రవి శుభుడు. 22/9 కు బుధుడు శుభుడు. అగ్రిమెంట్లు, ఉత్తరప్రత్యుత్తరాలకు ఈ మాసం అనుకూలంగా ఉన్నది. వివాహాది శుభకార్య ప్రయత్నములు అనుకూలించే సమయం ఆసన్నమైనది. నూతనోత్తేజం, ఉత్సాహం తొణికిసలాడుతుంది. విదేశీ గమనం, ఉన్నత విద్యలు, రచనలు, ప్రచురణలు బాగా అనుకూలిస్తాయి.

ఆశ్వయుజం : శు, రా లు శుభులు. 17/10 ల రవి అర్ధశుభుడు. 20/11 ల కుజుడు అర్ధశుభుడు. 10/10 ల బుధుడు అర్ధశుభుడు. వివాహాది శుభకార్యములు నిశ్చయమవుతాయి. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా, కొంత ఉత్సాహంగా ఉంటుంది. సంగీత, వాయిద్య కళాకారులకు మంచి ప్రోత్సాహకపు రోజులు. వ్యవసాయ దారులకు అనువైన సమయం. క్రయ, విక్రయములందు లాభములు కలుగును.

కార్తికం : బు, శు, రా లు శుభులు. ర, కు లు అర్ధశుభులు. ఒక స్థాయి వ్యక్తుల సహకారం మీ కెంతో సంతృప్తి నిస్తుంది. ఆర్థికంగా ఇబ్బందంటూ ఏదీ ఉండదు. అవివాహితులకు ఒక వార్త ఆందోళన కలిగిస్తుంది. భాగస్వాముల మధ్య అవగాహనా లోపం పెరుగుతుంది. గృహోపకరణాలు కొంటారు. ఇనుము, సిమెంట్, కలప వ్యాపారులకు ఆశాజనకం.

మార్గశిరం : బు, శు, రా లు శుభులు. కుజుడు అర్ధశుభుడు. 15/12 ల రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. మీ జీవిత భాగస్వామి విషయంలో కొన్ని స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నది. వ్యాపారస్థులకు కొన్ని లెక్కలు తేలక పోవటం కలవర పెడుతుంది. ఆస్తి వ్యవహారాలలో మౌనం మంచిది. కొన్ని చిన్న అప్పులను వదులుకోక తప్పదు. ఉద్యోగాన్ని మార్చుకోవాలన్న నిర్ణయాన్ని వాయిదా వేయటం మంచిది.

పుష్యం : శు, రా లు శుభులు. 13/1 కు రవి శుభుడు. 3/1 కు బుధుడు శుభుడు. 20/1 కు కుజుడు అర్ధశుభుడు. భార్యాబిడ్డలతో మాట పట్టింపు రావచ్చును. స్నేహితులతో జాగ్రత్తగా ఉండాలి. వ్యాపారస్థులకు అనుకూలమైన సమయమే అయినప్పటికి భాగస్వాములతో మెలకువ అవసరం.

మాఘం : రాహువు శుభుడు. 13/2 ల రవి అర్ధశుభుడు. ఉద్యోగస్తులకు అధిక శ్రమ, తోటివారితో మనస్పర్థలు చికాకు కల్గించును. వ్యాపారస్తులు జాగ్రత్తగా ముందుకు సాగవలెను. ఆర్థిక నష్టము రాకుండా ఉండుటకై జాగ్రత్త వహించవలెను. మానసిక ఆందోళన, అయిన వారితో పేచీల వలన చికాకు పొందుతారు. అరుగుదల లోపం, మానసిక ఆందోళన యిబ్బంది పెడతాయి.

ఫాల్గునం : బు, రా లు శుభులు. 14/3 కు రవి అర్ధశుభుడు. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. విశ్రాంతికి చేసే ప్రయత్నాలు అనుకూలించవు. కుటుంబ సభ్యుల ధోరణి ఆశ్చర్యం కలిగిస్తుంది. వ్యాపార రంగంలో ఉన్నవారికి సంతృప్తి ఉండదు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు ఉంటాయి. కూరలు, పండ్ల వ్యాపారులకు శుభదాయకం.

ఈ రాశివారికి నిత్యం లక్ష్మీనారాయణహృదయ స్తోత్ర పారాయణ ఉత్తమం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

సౌర గోచారము	**వృశ్చిక రాశి**	నామ నక్షత్రము
వృశ్చిక మాసములో		తో, నా, నీ, నూ, నే,
పుట్టిన వారికి		నో, యా, యీ, యూ
చాంద్ర గోచారము		ఆదాయం 08
విశాఖ 4 వ పాదం		వ్యయం 14
అనూరాధ 4 పాదాలు		రాజపూజ్యం 04
జ్యేష్ఠ 4 పాదాలు		అవమానం 05

గురువు : మే 1 వరకు 6న సువర్ణమూర్తి. సంతోషం, సౌఖ్యము వృద్ధి చెందును. తదాది వత్సరపర్యన్తం 7న తామ్ర మూర్తి. సమయమునకు ఆదుకొనువారు ఉందురు.

శని : వత్సరపర్యన్తం 4న సువర్ణమూర్తి. అయినవారి సహాయ సహకారములు బాగా లభించును.

రాహువు : వత్సరపర్యన్తం 5న తామ్రమూర్తి. ఊహించని మానసిక చికాకులు ఎక్కువగును.

కేతువు : వత్సరపర్యన్తం 11న తామ్రమూర్తి. కొద్దిపాటి నష్టంతో లాభము కలుగచేయును.

చైత్రం : కేతువు శుభుడు. 1/5 ల గురువు శుభుడు. 24/4 కు శుక్రుడు శుభుడు. 13/4 కు రవి అర్ధశుభుడు. ముఖ్యులతో పెద్దలతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. వ్యాపారుల ఓర్పు, నేర్పులకు పరీక్షా సమయం. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. భాగస్వాములతోను, భార్యతోను మాట పట్టింపు రావచ్చు. వ్యాపారులకు రాబడి ఖర్చు ఎక్కువగా ఉంటుంది. కోర్టులలో వాయిదాలు కోరటం మంచిది.

వైశాఖం : గు,కే లు శుభులు. 2/6 ల కుజుడు శుభుడు. 31/5 కు బుధుడు శుభుడు. రాజకీయ రంగంలోని వారికి ఉన్నత పదవులు, పలుకుబడి పెరుగును. గృహమందు, ఉద్యోగమునందు కొన్ని మార్పులు కనబడును. కోర్టు వ్యవహారాలు, వృత్తి వ్యాపారాలు, స్పెక్యులేషన్లు అనుకూలంగా ఉంటాయి. ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, సాంస్కృతిక విషయాలలో ఆసక్తి చూపుతారు. నూతన వస్త్రాభరణాలు సమకూర్చుకుంటారు.

జ్యేష్ఠం : కు, గు, కే లు శుభులు. 14/6 ల 28/6 కు బుధుడు శుభుడు. 13/6 ల శుక్రుడు అర్ధశుభుడు. విద్యార్థులు శ్రమ పడినచో కొన్నింటిలోనైనా విజయమును సాధించగలరు. రైతులకు వాతావరణం అనుకూలించక చికాకుగా ఉంటుంది. మాసాంత ములో గ్రహస్థితి కాస్త అనుకూలంగా ఉన్నది. స్నేహితుల సహాయ సహకారములు బాగా లభించును. ప్రయత్న పూర్వకముగా చేసిన పనులలో కొన్నింట విజయమును సాధించగలరు.

ఆషాఢం : గు, కే లు శుభులు. 12/7 కు కుజుడు శుభుడు. 20/7 ల బుధుడు శుభుడు. 31/7 కు శుక్రుడు శుభుడు. 15/7 ల రవి అర్ధశుభుడు. గృహాలంకరణ వస్తు సామగ్రి సమకూర్చు కుంటారు. అకారణంగా భార్యా బిడ్డలతో ఘర్షణలు మొదలు అవుతాయి. భూలాభము కలుగును. మధ్యవర్తిత్వం పనికిరాదు. మిత్రులతో విందులు, విహార వినోదాలు అనుకూలిస్తాయి. కవులకు, పండితులకు శ్రమకు తగిన ఫలము సిద్ధించును. ఋణము చేయవలసిన అవసరం ఏర్పడును.

శ్రావణం : గు, కే లు శుభులు. 21/8 కు బుధుడు శుభుడు. 25/8 ల శుక్రుడు శుభుడు. 16/8 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. గొప్ప వారితో స్నేహము, వారి మూలకముగా ధనసిద్ధి కలుగును. ప్రాణాయామం వంటి యోగ ప్రక్రియలకు అనుకూలమైన సమయం. ట్రిబ్యునల్‌లో కేసులు వేద్దామని అనుకునే వారు, ప్రభుత్వంతోను, కోర్టు వ్యవహారాలతోను తలపడదలుచుకున్న వారు ఈ నెల ఆగటం మంచిది.

భాద్రపదం : ర, బు, గు, శు, కే లు శుభులు. ఆర్థిక వ్యవహారాలు చక్కబడతాయి. ఆరోగ్యం మెరుగు పడుతుంది. విద్యార్థులకు విదేశీ మోజు చాలా వరకు తగ్గుతుంది. నూతన ప్రయాణములకు అవకాశములు కలుగును. ఆధ్యాత్మిక సాహిత్యాన్ని అధ్యయనం చేస్తారు. శుభకార్యములు, తీర్థయాత్రలు, కాంట్రాక్టు పనుల వలన లాభములు సిద్ధిస్తాయి.

ఆశ్వయుజం : గు, శు, కే లు శుభులు. 16/10 కు రవి శుభుడు. 9/10 కు బుధుడు శుభుడు. నిర్మాణ పథకాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. పనివారి ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ఆర్థికంగా ఒడుదుడుకులు ఎదుర్కో తప్పదు. ఫైనాన్స్, చిట్‌ఫండ్, తాకట్టు వ్యాపారులకు బకాయిలు వసూలు కాగలవు. మీ వ్యక్తిగత భావాలను బయటకు వ్యక్తం చేయకండి.

కార్తికం : గు,శు,కే లు శుభులు. బుధుడు అర్ధశుభుడు. 16/11 ల రవి అర్ధశుభుడు. వాహన సౌఖ్యం, సంఘంలో పేరు, రాజకీయ నాయకుల పరిచయము, ప్రభుత్వ అధికారులతో సఖ్యత, వ్యాపార మందు సంతృప్తి కలుగును. కుటుంబ సౌఖ్యము పెరుగును. అప్పుల బాధ తగ్గుతుంది. కోర్టు వ్యవహారములు పునర్విమర్శకై వచ్చును. ఉద్యోగులు బదలీలు కోరకుండుట మేలు.

మార్గశిరం : గు,శు,కే లు శుభులు. ర,బు లు శుభులు. అగ్రిమెంట్లు, ఉత్తరప్రత్యుత్తరాలకు ఈ మాసం అనుకూలంగా ఉన్నది. వివాహాది శుభకార్య ప్రయత్నములు అనుకూలించే సమయం ఆసన్నమైనది. నూతనోత్తేజం, ఉత్సాహం తొణికి సలాడుతుంది. విదేశీ గమనం, ఉన్నత విద్యలు, రచనలు, ప్రచురణలు బాగా అనుకూలిస్తాయి.

పుష్యం : గు,శు,కే లు శుభులు. 13/1 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. 3/1 కు బుధుడు అర్ధశుభుడు. తదాది 24/1 కు శుభుడు. అనవసరపు ఖర్చు ఎక్కువ చేస్తారు. రావలసిన బకాయిలు సకాలంలో అందుట కష్టము. అధికశ్రమ వలన ఆరోగ్యం మందగిస్తుంది. ద్వితీయార్ధం నుండి కాస్త అనుకూలంగా ఉన్నది. గృహమరమ్మత్తులు, గృహనిర్మాణాలకు ఆలోచన చేస్తారు. కోర్టు వ్యవహారాదులు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు కొన్ని మార్పులు రావచ్చు.

మాఘం : గు, శు, కే లు శుభులు. 12/2 కు రవి శుభుడు. ఆరోగ్యము, సంతోషము వృద్ధి చెందును. కుటుంబ సభ్యుల మధ్య ఏకీభావం కలుస్తుంది. ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు బిల్లుల వసూళ్ళు ఆలస్యమగు సూచనలు కలవు. ఫైనాన్స్ వ్యాపారులు ఆచితూచి వ్యవహరించ వలెను. నూతన ప్రయాణములకు అవకాశములు కలుగును. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

ఫాల్గునం : గు, శు, కే లు శుభులు. 15/3 ల రవి అర్ధశుభుడు. రైతులు ఆందోళనకు గురవుతారు. నిరుద్యోగులకు, ప్రైవేట్ సంస్థలలో ఉన్నవారికి సదవకాశాలు లభిస్తాయి. చిన్నతరహా పరిశ్రమల వారికి, పీచు, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు సంతృప్తి. రవాణా, ఆటోమొబైల్, మెకానికల్ రంగాల్లో ఉన్నవారికి పనివారితో సమస్యలు తలెత్తుతాయి.

ఈ రాశివారికి నిత్యం దుర్గా సప్తశ్లోకీ పారాయణ ఉత్తమం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

సౌర గోచారము	**ధనూ రాశి**	నామ నక్షత్రము
ధనుర్మాసములో		యే, యో, భా, బి,
పుట్టిన వారికి		భూ, ధా, భా, ధా, భే
చాంద్ర గోచారము		ఆదాయం 11
మూల 4 పాదాలు		వ్యయం 05
పూ.షాఢ 4 పాదాలు		రాజపూజ్యం 07
ఉ.షాఢ 1 వ పాదం		అవమానం 05

గురువు : మే 1 వరకు 5న రజతమూర్తి. మానసిక కష్టములు, అనవసర చికాకులు తరచు కలుగును. తదాది వత్సర పర్యన్తం 6న రజతమూర్తి. అన్ని రంగాల వారికి నిదానముగా విజయములు సిద్ధించును.

శని : వత్సరపర్యన్తం 3న లోహమూర్తి. అందరితో అనవసరమైన చికాకులు ఏర్పడును.

రాహువు : వత్సరపర్యన్తం 4న సువర్ణమూర్తి. అయినవారి సహాయ సహకారములు బాగా లభించును.

కేతువు : వత్సరపర్యన్తం 10న సువర్ణమూర్తి. అన్ని రంగముల లోను అడ్డంకులు తొలగి జయము కలుగును.

చైత్రం : శు, శ లు శుభులు. 22/4 కు కుజుడు శుభుడు. 30/4 కు గురువు శుభుడు. 13/4 ల రవి అర్ధశుభుడు. మీ ఆలోచనలకు ఒక రూపం ఏర్పడుతుంది. శుభ కార్యాలకు, ఉన్నత విద్యాభ్యాసానికి, కళారంగంలోని వారలకు అనుకూలమైన కాలం. గుర్తింపు, సదవకాశాలు లభిస్తాయి. చర, స్థిర ఆస్తుల మూలంగా ఆదాయం లభిస్తుంది. ఋణాలు తీరుస్తారు.

వైశాఖం : శని శుభుడు. 1/6 ల బుధుడు శుభుడు. 18/5 కు శుక్రుడు శుభుడు. 14/5 కు రవి అర్ధశుభుడు. పిల్లల విద్యా, వివాహ, వృత్తి విషయాల నిర్ణయాలకు ఇది సమయం. యోగ, ధ్యాన, ఆరాధనలు, ఏకాగ్రత చర్చలు, దర్యాప్తు విచారణలు, విందులు, విహార వినోదాలు అనుకూలిస్తాయి. కృషి రంగంలో మీ బాధ్యతలు పెరుగుతాయి. శుభకార్యములు స్థిరపడగలవు.

జ్యేష్ఠం : శని శుభుడు. 14/6 కు బుధుడు శుభుడు. మరల 28/6 ల బుధుడు శుభుడు. ఉద్యోగం మార్పు విషయంలో తొందరపడి ఒక నిర్ణయానికి రాకండి. తండ్రి మాటలను విన్నట్లే విని వదిలేయడం ఉచితం కాదు. దేవాలయ సమీపంలోని స్థలాన్ని కొనే ముందు సమర్థుల సలహా అవసరం. సాహిత్య సదస్సులలో పాల్గొనే అవకాశం ఉంది. వాహనంపై ప్రయాణం అంత మంచిది కాదు. ఆర్థిక ఇబ్బందులు, మనోవ్యాకులత పెరుగును.

ఆషాఢం : శని శుభుడు. 13/7 ల కుజుడు శుభుడు. 19/7 కు బుధుడు శుభుడు. 31/7 కు శుక్రుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. కోర్టు వ్యవహారములలో రాజీ ప్రయత్నము ఉత్తమము. విద్యార్థులకు చదువు మీద శ్రద్ధ తగ్గి, ఇతర విషయముల మీద శ్రద్ధ పెరుగుతుంది. రివర్షన్ లేక సస్పెండు అయ్యే సూచనలు ఉన్నాయి. అనవసరపు ఆందోళనలకు గురి అవుతారు. కుటుంబ వ్యవహారములు అనుకూలముగా ఉండును.

శ్రావణం : శని శుభుడు. 25/8 కు కుజుడు శుభుడు. 22/8 ల బుధుడు శుభుడు. 24/8 కు శుక్రుడు శుభుడు. 17/8 ల రవి అర్ధశుభుడు. ప్రథమార్ధంలో మానసికమైన చికాకులు పెరుగును. చేయదలచిన పనులలో ఒత్తిడి, శ్రమ కలుగును. ఆర్థికంగా, వ్యావహారికంగా దాపరికం అవసరం. ఆంతరంగిక సమస్యల వలన నిందలు, అవమానాలు ఎదురవుతాయి. తీర్థయాత్రలు, క్షేత్ర దర్శనం వలన కాస్త ఊరట కలుగుతుంది.

భాద్రపదం : శని శుభుడు. 23/9 ల బుధుడు శుభుడు. 18/9 ల శుక్రుడు శుభుడు. 16/9 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. ఊహించని సన్నివేశాలు మీ విషయంలో విస్మయాన్ని కలుగ చేస్తాయి. భూ, గృహ, వాహన విషయాలలో చికాకులు పెరుగును. విద్యార్థులు అధ్యాపకుల నుంచి నిరసనలు ఎదుర్కొంటారు. ప్రభుత్వ రంగంలో ఉన్నవారికి ఒత్తిడి పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ పట్టి వైద్యసలహాలు పాటించాలి.

ఆశ్వయుజం : ర, బు, శు, శ లు శుభులు. కొన్ని సౌకర్యాలు అనుభవిస్తారు. విద్యార్థులు అధ్యాపకుల స్థాయిని బట్టి మసులు కోవాలి. స్త్రీ సౌఖ్యం, మిత్రుల సహకారం, దానధర్మములు చేయుట, మాతృవంశ అభివృద్ధి, గృహనిర్మాణాలు చేపట్టెదరు. కొన్ని సమస్యలు పరిష్కారవుతాయి. మాసాంతమున కొద్దిగా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, మనోవ్యాకులత పెరుగును. ఊహించని సన్నివేశాలతో విస్మయం చెందుతారు.

కార్తికం : శు, శ లు శుభులు. 15/4 కు రవి శుభుడు. మీ శ్రమకు తగిన ఫలితాలు, గుర్తింపు లభిస్తాయి. నూతన పథకాలకు, నూతన ఆలోచనలకు ఈ మాసం అనుకూలం. ఆరోగ్యము, వైద్య సలహాలపై శ్రద్ధ వహిస్తారు. శ్రామికులు, వ్యవసాయ దారులు గత మాసం కంటే మెరుగయిన ఫలితాలు పొందుతారు. నూతనోత్సాహం తొణికిసలాడుతుంది. మీ అభివృద్ధికి మీ తోటివారి సహాయ సహకారాలు సంపూర్ణంగా లభిస్తాయి.

మార్గశిరం : శు, శ లు శుభులు. 16/12 ల రవి అర్ధశుభుడు. శుభకార్యక్రమాలకు తరచు అవరోధాలు కలుగుతూ ఉంటాయి. భార్యాభర్తల మధ్య సయోధ్య లోపిస్తుంది. కొన్ని పరిమితులను, నియమ నిబంధనలను అనుసరించవలసి వస్తుంది. కృషి రంగంలో మీ బాధ్యతలు పెరుగుతాయి. మానసిక చింతన ఎక్కువ. ఉద్యోగ రంగంలో అధికారులు వత్తిడికి లోనవుతారు.

పుష్యం : శు, శ లు శుభులు. రవి అర్ధశుభుడు. 4/1 ల బుధుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడును. నవవస్త్రాభరణ ప్రాప్తి, నూతన పదవీ ప్రాప్తి, సంతాన సౌఖ్యము కలుగును. మధురమైన మాటలతో అసాధ్యం అనుకున్న దానిని సుసాధ్యం చేస్తారు. కానీ, శ్రమ ఎక్కువగును. కొనుగోళ్ళ విషయంలో శ్రద్ధ అవసరము.

మాఘం : శు, శ లు శుభులు. 10/2 కు బుధుడు శుభుడు. 12/2 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. ఇతరుల జోక్యం వల్ల పాతసమస్యలు కొలిక్కి వస్తాయి. నూతన వ్యాపార ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ తెలివితేటలకు, వాక్‌చాతుర్యానికి మంచి గుర్తింపు లభిస్తుంది. విద్యార్థులకు సంతృప్తి ఉండదు. ఆరోగ్యం విషయంలో మెలకువ వహించాలి. ఆర్థికంగా ఇబ్బందులేమీ ఉండవు.

ఫాల్గునం : శు, శ లు శుభులు. 14/3 కు రవి శుభుడు. తీర్థయాత్రలు చేయుట, భార్యా భర్తలకు అవగాహన, స్త్రీమూలక ధనం, వ్యాపారాభివృద్ధి, ఋణ విముక్తి, నవవస్త్రాభరణ ప్రాప్తి, కళత్ర సౌఖ్యము, రాజకీయ నాయకులకు పదవీ యోగం, భూ వివాదం పరిష్కారమగుట కలుగును. పాత బకాయిలు వసూళ్ళు అవుతాయి.

ఈ రాశివారికి నిత్యం శ్రీ గజానన స్తోత్ర పారాయణ ఉత్తమం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

సౌర గోచారము	**మకర రాశి**	నామ నక్షత్రము
మకర మాసములో		భో, జా, జీ, జూ, జే
పుట్టిన వారికి		జో, ఖా, గా, గీ
చాంద్ర గోచారము		ఆదాయం 14
ఉ.షాఢ 2,3,4 పాదాలు		వ్యయం 14
శ్రవణం 4 పాదాలు		రాజపూజ్యం 03
ధనిష్ఠ 1, 2 పాదాలు		అవమానం 01

గురువు : మే 1 వరకు 4న లోహమూర్తి. అనారోగ్య భావన, మానసిక ఆందోళన, అన్ని రంగములలో అడ్డంకులు ఏర్పడును. తదాది వత్సరపర్యన్తం 5న సువర్ణమూర్తి. అయిన వారితో చికాకులు, విరోధములు పెరుగును.

శని : వత్సరపర్యన్తం 2న సువర్ణమూర్తి. విరోధములు కలుగు చున్నను కార్యసిద్ధి యగును.

రాహువు : వత్సర పర్యన్తం 3న రజతమూర్తి. శుభాశుభములు మిశ్రమముగా ఉండును.

కేతువు : వత్సరపర్యన్తం 9న రజతమూర్తి. అన్ని రంగముల యందు విషమ సమస్యలు తీరును.

చైత్రం : శు, రా లు శుభులు. 13/4 కు రవి శుభుడు. 23/4 ల కుజుడు శుభుడు. 1/5 ల గురువు శుభుడు. ప్రయత్న పూర్వకముగా చేసిన పనులలో కొన్నింట విజయమును సాధించగలరు. ఇతరుల వ్యక్తిగత విషయాలలో మీ తోడ్పాటు అవసరమవుతుంది. ఆరోగ్యం విషయంలో మెలకువ వహించాలి. పనివారి ధోరణితో మీలో అనవసర ఆందోళన వృద్ధి చెందుతుంది.

వైశాఖం : గు, శు, రా లు శుభులు. 10/6 కు కుజుడు శుభుడు. 15/5 ల రవి అర్ధశుభుడు. ఆరోగ్యము, సంతోషము వృద్ధి చెందును. కుటుంబ సభ్యుల మధ్య ఏకీభావం కలుస్తుంది. ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు బిల్లుల వసూళ్ళు ఆలస్యమగు సూచనలు కలవు. ఫైనాన్స్ వ్యాపారులు ఆచితూచి వ్యవహరించ వలెను. నూతన ప్రయాణములకు అవకాశములు కలుగును. కోర్టు వ్యాపారములు, వ్యవహారములు అనుకూలముగా ఉండును.

జ్యేష్ఠం : గు, రా లు శుభులు. 14/6 ల 28/6 కు బుధుడు శుభుడు. 12/6 కు శుక్రుడు శుభుడు. 14/6 కు రవి అర్ధశుభుడు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుతున్నా జ్ఞాపకశక్తి లేమి వల్ల ఇబ్బంది పడుతూ ఉంటారు. కుటుంబ కలహం, దుర్వ్యసనాలకు ధనవ్యయం, ఆకస్మిక ప్రయాణాలు కలుగుతాయి. అప్పు చేయవలసి వచ్చును. వ్యాపారమునందు భాగస్వాములతో జాగరూకతతో మెదలవలెను. వ్యవసాయ రంగమునందు, కాంట్రాక్టుల వ్యవహారములలో చాలా జాగ్రత్తగా ఉండుట మంచిది.

ఆషాఢం : గు, రా లు శుభులు. 20/7 ల బుధుడు శుభుడు. 1/8 ల శుక్రుడు అర్ధశుభుడు. భార్యాబిడ్డలతో కీచులాటలు పెరిగి మనస్థిమితం తగ్గుతుంది. ధనవ్యయము ఎక్కువ అవుతుంది. వ్యాపారస్థులకు వ్యయము ఎక్కువగును. అన్ని రంగములందు పనులు స్తంభిస్తాయి. విద్యార్థులకు చదువుమీద శ్రద్ధ తగ్గి, ఇతర విషయముల మీద శ్రద్ధ పెరుగుతుంది.

శ్రావణం : గు, రా లు శుభులు. 26/8 ల కుజుడు శుభుడు. 21/8 కు బుధుడు శుభుడు. 24/8 కు శుక్రుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. కోర్టు వ్యవహారాలు మధ్యమముగా ఉంటాయి. వ్యాపారంలో భాగస్వామ్యం పనికిరాదు. కంపెనీ యజమానులకు, ఉద్యోగులకు సరిపడక పనులు స్తంభించును. ఆఫీసర్లు పైవారికి క్రింది వారికి మధ్యన ఇరుకుపడగలరు.

భాద్రపదం : కు, గు, రా లు శుభులు. 22/9 కు బుధుడు శుభుడు. 18/9 కు శుక్రుడు శుభుడు. 17/9 ల రవి అర్ధశుభుడు. వృత్తి ఉద్యమాదులలో అనుకూలత, ధన లాభము, ఋణ నివృత్తి, కుటుంబ సుఖము, మంచి ఆరోగ్యము, సమాజ గౌరవము లభించును. దూర బంధువులకు వివాహాది శుభములు కలుగును. వ్యాపార వ్యవహారములందు అభివృద్ధి సిద్ధించును.

ఆశ్వయుజం : గు, రా లు శుభులు. 19/11 కు కుజుడు శుభుడు. 10/10 ల బుధుడు శుభుడు. 13/10 ల శుక్రుడు శుభుడు. 16/10 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. విద్యార్థులు అనుకున్న ఫలితాలను పొందలేరు. లలిత కళలపై ఆసక్తి పెరుగుతుంది. ఆశించిన ద్రవ్యం కాని, కావలసిన వస్తువులు కాని త్వరలో పొందుతారు. కొత్త పథకాలకు ఆలోచన చేస్తారు. సంతానమునకు అభివృద్ధి కలుగుతుంది. శక్తికి మించిన కార్యములు చేయవలసి వచ్చును.

కార్తికం : ర, బు, గు, శు, రా లు శుభులు. కొత్త పరిచయాలకు ఈ మాసం అనుకూలం. దైవ సందర్శనము, మిత్రుల సహకారం, దానధర్మములు చేయుట, భార్యాభర్తల మధ్య అవగాహన, కీర్తి ప్రతిష్ఠలు కలుగును. మీ సమర్థతలకు గుర్తింపు లభిస్తుంది. నూతన ప్రయాణములకు అవకాశాలు కలుగును. అన్ని సమస్యలు నిదానంగా తొలుగుతాయి.

మార్గశిరం : బు, గు, శు, రా లు శుభులు. 15/12 కు రవి శుభుడు. సినీ, కళారంగంలోని వారు అధిక ప్రయాణాలు చేస్తారు. కొత్తగా పరిశ్రమలో ప్రవేశించేవారికి అనుకూలం. రాజకీయ రంగంలోని వారికి శ్రమ లోపం లేకుండా కష్టపడతారు కాని ఫలితం శూన్యం. స్త్రీలు తమ ఆలోచనలు సఫలం అయ్యేటందుకు కృషి చేసి విజయం పొందుతారు.

పుష్యం : గు, శు, రా లు శుభులు. 21/1 ల కుజుడు శుభుడు. 3/1 కు బుధుడు శుభుడు. మరల 24/1 ల బుధుడు అర్ధశుభుడు. 14/1 ల రవి అర్ధశుభుడు. బెల్లము, బంగారము వ్యాపారులకు బేరము సాగి పూర్వము కంటె మేలుగా ఉండును. గృహంలో శుభకార్యములు జరుగుతాయి. కొన్ని ప్రయాణాలు స్థిరపడతాయి. విద్యార్థులకు మంచి ఫలితములు ఏర్పడుతాయి. వ్యాపారస్థులకు అనువైన కాలము.

మాఘం : కు, గు, శు, రా లు శుభులు. రవి అర్ధశుభుడు. 10/2 కు బుధుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. వివాహాది శుభ కార్యములను బంధుమిత్ర సహకారముతో నిశ్చయం చేసికోగలుగు తారు. వ్యాపారస్థులకు ఆదాయ వ్యయములు సమానముగా ఉండును. భూ, గృహ సంబంధ విషయాలు అనుకూలంగా ఉన్నాయి. ఆర్థికాభివృద్ధి గత మాసము కంటే మేలు.

ఫాల్గునం : కు, గు, శు, రా లు శుభులు. 14/3 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. నిర్మాణ పథకాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. పనివారి ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ఆర్థికంగా ఒడుదుడుకులు ఎదుర్కో తప్పదు. ఫైనాన్స్, చిట్‌ఫండ్, తాకట్టు వ్యాపారులకు బకాయిలు వసూలు కాగలవు. మీ వ్యక్తిగత భావాలను బయటకు వ్యక్తం చేయకండి.

ఈ రాశివారికి నిత్యం దారిద్ర్యదహన శివస్తోత్ర పారాయణ ఉత్తమం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

సౌర గోచారము	**కుంభ రాశి**	నామ నక్షత్రము
కుంభ మాసములో		గూ, గే, గో, సా, సీ,
పుట్టిన వారికి		సూ, సే, సో, దా
చాంద్ర గోచారము		ఆదాయం 14
ధనిష్ఠ 3, 4 పాదాలు		వ్యయం 14
శతభిషం 4 పాదాలు		రాజపూజ్యం 06
పూ.భాద్ర 1,2,3పాదాలు		అవమానం 01

గురువు : మే 1 వరకు 3న తామ్రమూర్తి. అనారోగ్యమును, కార్యసిద్ధిని కలుగ చేయును. తదాది వత్సరపర్యన్తం 4న లోహమూర్తి. అన్నిరంగాలలో అడ్డంకులుండును.

శని : వత్సరపర్యన్తం 1న తామ్రమూర్తి. తరచు పలుకుబడికి నష్టము కలుగును.

రాహువు : వత్సరపర్యన్తం 2న లోహమూర్తి. శ్రమకు తగిన సుఖము, సమయమునకు తగిన ధనప్రాప్తి కలుగును.

కేతువు : వత్సరపర్యన్తం 8న లోహమూర్తి. విఘ్నములెక్కువ. ఆరోగ్యము తక్కువ.

చైత్రం : బు, శు లు శుభులు. 13/4 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. 22/4 కు కుజుడు అర్ధశుభుడు. ప్రయత్న పూర్వకముగా చేసిన పనులు సంతృప్తిని ఇస్తాయి. భూ, గృహ సంబంధ ప్రయత్నములు ఫలిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి కలుగును. కొన్ని సౌకర్యాలు అనుభవిస్తారు. విదేశీ ప్రయాణము ఆర్థికంగా అనుకూలత పెరుగుతుంది. రావలసిన బకాయిలు కొంత వరకు వసూలు అవుతాయి.

వైశాఖం : శుక్రుడు శుభుడు. 14/5 కు రవి శుభుడు. 02/06 ల కుజుడు శుభుడు. వ్యాపార రంగంలో ఉన్నవారికి పూర్తిగా అనుకూలించక పోయినను కొంత అనుకూలించును. వ్యవసాయ దారులకు పెట్టుబడులు అందుట కష్టము. డాక్టర్లకు, అడ్వకేట్లకు శ్రమయే మిగులు సూచనలు ఉన్నాయి. ఫైనాన్స్ వ్యాపారము చేయువారికి ఇక్కట్లు మొదలగును. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. చేపట్టిన పనులు ముగింపు దశకు వస్తాయి.

జ్యేష్ఠం : కుజ, శుక్రులు శుభులు. 29/6 ల బుధుడు శుభుడు. 15/6 ల రవి అర్ధశుభుడు. రాజకీయ వ్యవహారాలలో జయం కలుగుతుంది. వ్యవసాయ దారులకు సమయానికి ధనం అందు తుంది. బంగారపు వ్యాపారస్థులకు మేలైన ఫలితాలు కలుగుతాయి. గృహంలో సందడి ఉంటుంది. ఊహించని ఖర్చులు సంభవిస్తాయి. ట్రాన్స్‌పోర్టు, ఆటోమొబైల్, మెకానికల్ రంగాల్లోని వారికి గుర్తింపు లభిస్తుంది. కొద్దిగా అనారోగ్యం మనోవ్యాకులత పెరుగును.

ఆషాఢం : 12/7 కు కుజుడు శుభుడు. 19/7 కు బుధుడు శుభుడు. 15/7 కు రవి అర్ధశుభుడు. విలువ కల వస్తువులు పోగొట్టు కుంటారు. వ్యాపారస్థులు ఆర్థిక లావాదేవీలలో జాగ్రత్తగా ఉండాలి. విద్యార్థులకు సంతృప్తికరంగా ఉంటుంది. లాయర్లకు ఋణబాధలు అధిక మవుతాయి. ప్రవైటు ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి. గృహంలో సమస్యలు, శారీరిక శ్రమ, అలసట, తల త్రిప్పుట మొదలగు ఇబ్బందులు కలుగుతాయి.

శ్రావణం : 22/8 ల బుధుడు శుభుడు. 25/8 ల రవి అర్ధశుభుడు. రచయితలకు, శాస్త్రజ్ఞులకు, కళాకారులకు ఆయా వృత్తుల వారికి గుర్తింపు లభిస్తుంది. కాంట్రాక్టర్లకు అధికారులతో సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ ఉద్యోగులకు బదలీలు కలుగవచ్చు. జీవిత భాగస్వామితో మీ అభిప్రాయాలను వ్యక్తీకరించటంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గురువులయొక్క సహకారం లభించటం కష్టసాధ్యం.

భాద్రపదం : 23/9 ల బుధుడు శుభుడు. 18/9 కు శుక్రుడు అర్ధశుభుడు. తదాది శుభుడు. కుటుంబాన్ని అనుకోని ఖర్చులు చుట్టుముట్టవచ్చు. విద్యార్థులు నోట్ పుస్తకాల పట్ల శ్రద్ధ తీసుకోవాలి. ఇతరుల వ్యవహారాలలో తల దూర్చడం ప్రమాదకరం. రాజకీయ రంగంలోని వారికి శ్రమ లోపం లేకుండా కష్టపడతారు కాని ఫలితం శూన్యం. మీ నివాసంలో కాని, ఆఫీసులో కాని మార్పులు, చేర్పులు, సామగ్రుల ఏర్పాట్లు జరుగవచ్చు.

ఆశ్వయుజం : 20/11 ల కుజుడు శుభుడు. 9/10 కు బుధుడు శుభుడు. 12/10 కు శుక్రుడు శుభుడు. 17/10 ల రవి అర్ధ శుభుడు. ఉద్యోగస్తులు పని ఒత్తిడి, శ్రమ ఉన్నప్పటికీ తోటివారి సహాయంతో ఉల్లాసంగా ఉంటారు. శ్రమకు తగ్గ ప్రతిఫలం లభిస్తుంది. శ్రామికులకు, వ్యవసాయదారులకు మిశ్రమ ఫలితాలు లభిస్తాయి.

కార్తికం : కు, బు లు శుభులు. 7/11 ల శుక్రుడు శుభుడు. 15/11 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. మీ శ్రమకు తగిన ప్రతిఫలము దక్కుతుంది. వ్యాపారస్థులకు అనుకూలమైన సమయమే అయినప్పటికి భాగస్వాములతో మెలకువ అవసరం. కోర్టు వ్యవహారాదులు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగులకు అభివృద్ధి ఉండి, కోరిన చోట్లకు బదిలీలు పొందగలరు.

మార్గశిరం : ర, కు, బు, శు లు శుభులు. గృహమందు శుభకార్యములు, పెద్దల మన్ననలు, అధికారుల నుండి ప్రశంసలు, తలవని కార్యములు నెరవేర్చుట, బంధుదర్శనము కలుగును. రాజకీయ నాయకులకు పదవులు లభించును. వ్యాపారమున ఆశించిన లాభములు కొంత తగ్గును. అయినను ఇబ్బంది లేదు.

పుష్యం : శుక్రుడు శుభుడు. 13/1 కు రవి శుభుడు. 20/1 కు కుజుడు శుభుడు. 24/1 కు బుధుడు శుభుడు. వైజ్ఞానిక, ఆధ్యాత్మికచర్చలలో పాల్గొంటారు. కొనుగోళ్ళ విషయంలో శ్రద్ధ అవసరము. అనారోగ్యం, తల తిప్పుట ఎక్కువగా ఉండును. నిర్మాణ ప్రయత్నములు నిలిచిపోవును. వృత్తి వ్యాపారములందు మంచి చెడ్డలు సమానంగా ఉండును. కోర్టు వ్యవహారములు వాయిదా కోరుట మంచిది. సంగీత కళాకారులకు, విద్వాంసులకు గౌరవ, ప్రతిష్ఠలు సన్నగిల్లును.

మాఘం : శుక్రుడు శుభుడు. 13/2 ల రవి అర్ధశుభుడు. 11/2 ల బుధుడు అర్ధశుభుడు. ఉద్యోగ రంగంలో అధికారులు వత్తిడికి లోనవుతారు. ఆర్థిక విషయాలలో వత్తిడి ఎక్కువవుతుంది. ఆరోగ్యం మందగిస్తుంది. పనులలో చికాకు పెరుగుతుంది. సాంకేతిక, సివిల్ సర్వీసెస్ వారికి అధికంగా అనుకూలిస్తుంది. వృత్తి వ్యాపారము లందు మంచి చెడ్డలు సమానంగా ఉండును.

ఫాల్గునం : బు, శు లు శుభులు. రవి అర్ధ శుభుడు. కొన్ని సమస్యలు పరిష్కారవుతాయి. కొన్ని సౌకర్యాలు అనుభవిస్తారు. ఆర్థికంగా అనుకూలత పెరుగుతుంది. విద్యార్థులు అధ్యాపకుల స్థాయిని బట్టి మసులుకోవాలి. అప్పులు వసూలు చేయటంలో నైపుణ్యాన్ని చూపిస్తారు. మార్కెటింగ్, పర్యాటక రంగాల వారికి పదోన్నతి కలుగుతుంది.

ఈ రాశివారికి నిత్యం ఘోరకష్టోద్ధరణ స్తోత్ర పారాయణ ఉత్తమం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

సౌర గోచారము	**మీన రాశి**	నామ నక్షత్రము
మీన మాసములో		దీ, దూ, శ్ం, ఛా,
పుట్టిన వారికి		థా, దే, దో, చా, చీ
చాంద్ర గోచారము		ఆదాయం 11
పూ.భాద్ర 4వ పాదం		వ్యయం 05
ఉ.భాద్ర 4 పాదాలు		రాజపూజ్యం 02
రేవతి 4 పాదాలు		అవమానం 04

గురువు : మే 1 వరకు 2న రజతమూర్తి. ఆర్థిక ఇబ్బందులు కొంత సర్దుకుంటాయి. మంచిచెడుల మిశ్రమంగా ఉండును. తదాది వత్సరపర్యన్తం 3న అంతటా విజయము చేకూరగలదు.

శని : వత్సరపర్యన్తం 12న రజతమూర్తి. అంతటా శ్రమతో కూడిన విజయము సిద్ధించును.

రాహువు : వత్సరపర్యన్తం 1న తామ్రమూర్తి.పలుకుబడికి నష్టము కలుగును.

కేతువు : వత్సరపర్యన్తం 7న తామ్రమూర్తి. సమయమునకు ఆదుకొనువారు ఉందురు.

చైత్రం : శుక్రుడు శుభుడు. 30/4 కు గురువు శుభుడు. ర, బు, రా, కే లు అర్ధశుభులు. 23/4 ల కుజుడు అర్ధశుభుడు. వ్యాపారస్థులకు పూర్తిగా అనుకూలంగా లేనప్పటికి ఈ మాసం నుండి అనుకూలత పెరుగుతుంది. ఫైనాన్స్ వ్యాపారులకు వ్యాపారం మందకొడిగా సాగును. ప్రయాణములు కలసిరావు. మానసిక ఆరాటం, ఆందోళన, శ్రమ అధిక మవుతాయి.

వైశాఖం : శుక్రుడు శుభుడు. 31/5 కు బుధుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 14/5 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. 1/6 కు కుజుడు అర్ధశుభుడు. గత అనుభవాలు గుర్తుకు వస్తాయి. వ్యవసాయ దారులకు వాతావరణం అనుకూలించక చికాకుగా ఉంటుంది. దైవ సందర్శనము, మిత్రుల సహకారం, దాన ధర్మములు చేయుట, సంతానమునకు అభివృద్ధి కలుగును. వ్యాపారస్థులకు ధన నష్టములు, మిత్రులకు అనారోగ్యము, శారీరిక ఇబ్బందులు మొదలగునవి కలుగును. మానసిక చింతన ఎక్కువ.

జ్యేష్ఠం : శుక్రుడు శుభుడు. 14/6 కు రవి అర్ధశుభుడు. రా, కే లు అర్ధశుభులు. విలువైన ఆభరణాలు, వస్తువులు సమకూర్చు గోగలుగుతారు. ప్రయాణాలు లాభిస్తాయి. దూరపు బంధు మిత్రులు కొన్ని కార్యక్రమాలలో విశేషంగా సహకరిస్తారు. మాసాంతమున కొన్ని చికాకులు ఎదుర్కొంటారు. కొనుగోళ్ళ విషయంలో శ్రద్ధ అవసరము.

ఆషాఢం : 13/7 ల కుజుడు శుభుడు. 20/7 ల బుధుడు శుభుడు. 31/7 కు శుక్రుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 15/7 ల రవి అర్ధశుభుడు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల అవకాశం తక్కువ. నిరుద్యోగులకు ఉపాధి కలుగును. స్నేహితులతో జాగ్రత్తగా ఉండాలి. ఋణబాధలు తగ్గును. విద్యార్థులకు విద్యా వ్యాసంగము పెరుగును. కోపమును తగ్గించుకోవాలి. నూతన వ్యక్తుల పరిచయం ఎంతో సంతృప్తి నిస్తుంది.

శ్రావణం : 25/8 కు కుజుడు శుభుడు. 21/8 కు బుధుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 16/8 కు రవి అర్ధశుభుడు. లాయర్లకు, ఆడిటర్లకు ప్రాక్టీసు తగ్గును. విద్యార్థుల విద్యా వ్యాసంగానికి అవరోధాలు ఏర్పడును. మనోవ్యాకులత పెరుగును. అజీర్ణం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ఆఫీసర్లు పైవారికి క్రింది వారికి మధ్యన ఇరుకుపడగలరు.

భాద్రపదం : 22/9 కు బుధుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 18/9 ల శుక్రుడు అర్ధశుభుడు. ఫైనాన్స్ వ్యాపారులు, కంపెనీ యజమానులు ఆచితూచి అడుగులు వేయవలయును. లాయర్లకు, ఆడిటర్లకు ప్రాక్టీసు తగ్గును. స్థాన చలనములు, వివాహాది శుభకార్యములకు ఆటంకములు గోచరించుచున్నవి. వ్యవసాయ దారులకు వాతావరణం అనుకూలించక చికాకుగా ఉంటుంది.

ఆశ్వయుజం : 10/10 ల బుధుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 13/10 ల శుక్రుడు అర్ధ శుభుడు. మీ వాక్చాతుర్యంతో అందరిని ఆకట్టుకుంటారు. లాయర్లకు, డాక్టర్లకు అభివృద్ధి ఉన్నప్పటికి మాట దక్కుట కష్టము. ఋణబాధలు తగ్గును. విద్యార్థులకు విద్యా వ్యాసంగము పెరుగును. ఉద్యోగులు దూర ప్రాంతములకు బదిలీ అగుదురు. స్త్రీలు తమ ఆలోచనలు సఫలం అయ్యేటందుకు కృషి చేసి విజయం పొందుతారు.

కార్తికం : 6/11 కు శుక్రుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 16/11 ల రవి అర్ధశుభుడు. వస్త్రాలు, బంగారం, వెండి కొనుగోళ్ళు పెరుగుతాయి. హోటల్, తిను బండారాల వ్యాపారులకు ఇది కలసి వచ్చే సమయం. కొన్ని వ్యవహారాలు చికాకు అనిపించును. విద్యార్థులకు సమస్యలు ఉంటాయి. దూరప్రయాణాలకు చేసే ప్రయత్నాలు ఫలించవు. ప్రైవేట్ సంస్థలలోని వారికి బాధ్యతలు పెరుగుతాయి.

మార్గశిరం : గురువు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. 15/12 కు రవి అర్ధశుభుడు. తదాది శుభుడు. రచయితలకు, పత్రికారంగంలో ఉన్నవారికి పురోభివృద్ధి. దూర ప్రయాణాలకు చేసే ప్రయత్నాలలో సఫలీకృతులవుతారు. వైద్యరంగంలో ఉన్న వారికి లాభదాయకం. పెద్దలతో చర్చిస్తారు. మాసమధ్యంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు.

పుష్యం : ర, శు లు శుభులు. 4/1 ల బుధుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. అభివృద్ధితో కూడిన స్థాన చలనం ఉంటుంది. విద్యార్థులు విలువయిన ఫలితాలతో విజయాన్ని పొందుతారు. అయిన వారితో, రక్త సంబంధీకులతోను, స్వల్ప అభిప్రాయ భేదాలు రావచ్చును. కుటుంబంలో శుభకార్యం జరుగుతుంది.

మాఘం : శుక్రుడు శుభుడు. 12/2 కు రవి శుభుడు. 10/2 కు బుధుడు శుభుడు. రా, కే లు అర్ధశుభులు. ఇతరుల ప్రీతికోసం బృంద కార్యక్రమాలు, సరదాల కోసం వ్యర్థంగా డబ్బును వెచ్చిస్తారు. రుణాలు, పన్నులు చెల్లింపులు కోసం ఒత్తిడి పెరుగుతుంది. రాకపోకలలో ఆలస్యాలు, ఆటంకాలు, వ్యర్థ ప్రసంగాలు మీ పనులకు ఆటంకం కలిగిస్తాయి.

ఫాల్గునం : గురువు శుభుడు. బు,రా,కే లు అర్ధశుభులు. 15/3 ల రవి అర్ధశుభుడు. బంగారపు వర్తకులకు వ్యాపారం కొంత మందకొడిగా సాగును. విలాస వస్తువులకై ధనము విరివిగా ఖర్చు చేస్తారు. సోదరులతో విభేదాలు వచ్చు అవకాశాలు ఉన్నాయి. కవులకు, పండితులకు గౌరవ పురస్కారములు లభిస్తాయి. సంఘంలో మంచి కీర్తిని గడించగలరు. నిరుద్యోగులకు ఉపాధి లభించును.

ఈ రాశివారికి నిత్యం దత్తాత్రేయ స్తోత్ర పారాయణ ఉత్తమం.

అథ జ్యోతిశ్శాస్త్ర ప్రశంసా

స్వయం స్వయంభువా సృష్టం చక్షు ర్భూతం ద్విజన్మనామ్ ।
వేదాంగం జ్యోతిషం బ్రహ్మ సమం వేదై ర్వినిశ్చితమ్ ॥

జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రత్యక్ష మపి గోపితమ్ ।
చంద్రార్కౌ సాక్షిణౌ తత్ర శ్రౌత స్మార్తాది సాధనమ్ ॥

దైవజ్ఞ లక్షణం

అద్వేషీ నిత్య సంతోషీ గణితాగమ పారగః ।
ముహూర్త గుణ దోషజ్ఞో వాగ్మీ కుశల బుద్ధిమాన్ ॥

శాంత శ్చామృత వాక్సౌమ్య స్త్రికాలజ్ఞో జితేన్ద్రియః ।
నిత్యకర్మరతో యో వై స దైవజ్ఞః ప్రకీర్తితః ॥

అబ్దాది కృత్యం

బ్రాహ్మే ముహూర్తే చోత్థాయ దంతధావన పూర్వకమ్ ।
స్నానాది విధివత్కుర్యా ద్వర్ణాచారానుసారతః ॥

అబ్దాదౌ బంధు సంయుక్తో మంగళస్నాన మాచరేత్ ।
వస్త్రైరాభరణై ర్దేహ మలంకృత్య తత శ్శుచిః ॥

ఉదఙ్ముఖః ప్రాఙ్ముఖో వా దైవజ్ఞస్య తు సన్నిధౌ ।
విఘ్నేశం భారతీం ఖేటాన్ దైవజ్ఞం బ్రాహ్మణా న్గురూన్ ॥

సంపూజ్య వత్సర ఫలం సాంగోపాంగం యథాక్రమమ్ ।
వికాస వదనో ధీమాన్ సమ్యుజ్జ్ఞాత్వా ఫలం లభేత్ ॥

అబ్దాదౌ నింబకుసుమం శర్కరామ్ల ఘృతై ర్యుతమ్ ।
మరీచ గుడ సంయుక్తం భక్షయేత్పూర్వ యామకే ॥

ఆయుశ్శ్రీ ర్లభ్యతే వర్షే మనోవ్యాధిశ్చ నశ్యతి ॥

సాంగోపాంగం వత్సరస్య బ్రహ్మణో జన్మతః ఫలమ్ ।
యే శృణ్వంతి క్రతుఫలం తే లభన్తి న సంశయః ॥

-: ముహూర్తములకు వలయు కొన్ని అంశములు :-

ఔషధ ప్రారంభమునకు

అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి ఈ నక్షత్రములు మంచివి. ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, చవితి, నవమి, చతుర్దశి, అమావాస్య గాక మిగిలిన తిథులు మంచివి. చంద్ర, బుధ, గురు, శుక్రులు మిథున, కన్య, ధనుఃమీనరాశుల యందు బలవంతులై ఉన్నప్పుడును, లగ్నము నుండి 6, 7, 8, 12 స్థానములు శుద్ధముగా ఉన్నప్పుడును, ఆయుర్దాయకార యోగములు బలముగా ఉన్నప్పుడును ఔషధ క్రియను ప్రారంభించుట మంచిది. **కాగా, జన్మ నక్షత్రములో ప్రారంభించటం మంచిది కాదు.**

శస్త్ర చికిత్సలకు (ఆపరేషన్లు)

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఘ, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి తిథులు, వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నములు మంచివి. **కుజశనుల సమసప్తక స్థితి ఉత్తమం కాదు.** లగ్నము నుండి 6,7,8,12 స్థానములు శుద్ధముగా ఉన్నప్పుడును, లగ్న చంద్రుడు కాని సమయములోను, ఆయుర్దాయకార యోగములందును మంచిది.

సిజేరియన్ ఆపరేషన్లు

పంచమశుద్ధి మరియు శస్త్ర చికిత్సకు చెప్పబడినవి ముఖ్యమైనవి.

రోగ నిర్ముక్త స్నానమునకు

రోహిణి, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, మఘ, ఉత్తరఫల్గుని, స్వాతి, ఉత్తరాషాఢ, శతభిషం, ఉత్తరాభాద్ర రేవతులు నిషిద్ధ నక్షత్రములు. సోమ, శుక్ర వారములు నిషిద్ధము. త్రయోదశి తిథి నిషిద్ధము. మేష, కర్కట, తుల, మకర లగ్నములు మంచివి. చవితి, నవమి, చతుర్దశి తిథులు ప్రశస్తములు. జన్మరాశి నుండి చంద్రుడు 2,4,5,8,9,12 స్థానముల యందున్నప్పుడు పాపులు 1,4,5,7,9,10,11 స్థానములందు ఉన్నప్పుడు మంచిది.

ఆరోగ్య భంగ యోగములు

భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్రేష, పూర్వఫల్గుని, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర నక్షత్రములు. ఆది, మంగళ, శని వారములు, చవితి, షష్ఠి, నవమి, ద్వాదశి, చతుర్దశి తిథులను గూడిన దినమందు రోగము ప్రారంభమైన అనారోగ్యము పెరుగును.

ఉద్యోగములో చేరుటకు

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, చిత్ర, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు మంచివి. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నములు గాని, లగ్నాత్ 10, 11 స్థానాలలో రవి కుజులు ఉన్నప్పుడు కాని ఎక్కువ మంచిది.

వస్తువులను కొనుటకు

అశ్విని, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు శుభం. కేంద్ర కోణములయందు శుభులును, 3,6,11 స్థానములలో పాపులును, కుంభలగ్నం కాకుండా ఇతర లగ్నముల యందు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథుల యందు మంచిది.

వస్తువులను అమ్ముటకు

భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని, హస్త, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర నక్షత్రములు శుభం. కేంద్ర కోణములలో శుభులును, 3,6,11 స్థానములలో పాపులును, కుంభలగ్నం కాకుండా ఇతర లగ్నముల యందు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథుల యందు మంచిది.

విపణి (Market)

చవితి, నవమి, చతుర్దశి తిథులు, మంగళవారము, కుంభ లగ్నము మంచిది కాదు. అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, అనూరాధ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర నక్షత్రములు మంచివి. చంద్ర శుక్రులు లగ్నమందును, శుభులు 2,10,11 స్థానములలో ఉన్నప్పుడును, 8,12 స్థానములందు పాపులు లేకున్నప్పుడును మంచిది.

భూషణధారణము

త్రిపుష్కర దినమందును, అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, స్వాతి, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రముల యందును శుభము.

రత్నములు పొదిగిన ఆభరణములను ధరించుటకు

అశ్విని, కృత్తిక, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి మంచివి. ఆది, మంగళ వారములు, మేష, సింహ, వృశ్చిక లగ్నములు శుభప్రదములు.

ముత్యాలతో గూడిన ఆభరణములను ధరించుటకు

సోమ, శుక్రవారాలు, వృషభ, కర్కట, తులా లగ్నములు, అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, ఉత్తరాషాఢ, శ్రవణం, అనూరాధ, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రములు మంచివి.

వెండి బంగారు పాత్రల యందు భోజనమునకు

సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, అనూరాధ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, అమృత యోగములు ఆరోగ్యప్రదములు.

నాణెములు ముద్రించుటకు

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రములు, ఆది, మంగళ, బుధ, గురు, శుక్రవారములు, తదియ, పంచమి, అష్టమి, దశమి, త్రయోదశి, పూర్ణిమ తిథులును శుభము. మేష, సింహ, వృశ్చిక, మకర, కుంభ లగ్నములు, అంశలును మంచివి. గురు, శుక్రులు సప్తమమందు శ్రేష్ఠము కాదు.

నూతన వస్త్రములను శుద్ధి చేయుటకు

శుక్లపక్షములో పాడ్యమి, విదియ, తదియ, పంచమి, సప్తమి, అష్టమి, దశమి, ఏకాదశి, త్రయోదశి మంచివి. కృష్ణపక్షములో పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి మంచివి. అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, ధనిష్ఠ ఉత్తరాభాద్ర నక్షత్రములు మంచివి. మాస సంక్రాంతులు, శ్రాద్ధ దినములు, బుధ శని వారములు నిషిద్ధములు.

నూతన శయ్యా, ఆసన, పాదుకలను ఉపయోగించుటకు

అశ్విని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు మంచివి.

ఋణమును ఇచ్చుటకు

అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతులు ప్రశస్తము. మేష, కర్కాటక, తులా, మకర లగ్నములు శుభము. బుధవారము నిషిద్ధము. అష్టమశుద్ధి, కోణముల యందు శుభస్థితి ఉండవలెను. ఋణమును మంగళవారమున తీసికొనగూడదు. బుధవార మందు ఋణమును తీసికొనవలెను. మంగళవారమున ఋణమును తీర్చివేయ వలెను. రవి, కుజ సంక్రాంతుల యందు, వృద్ధి యోగమందును, హస్త నక్షత్రముతో గూడిన ఆదివారమందును ఋణము తీసికొనరాదు.

సంగీత నృత్యారంభమునకు

రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, అనూరాధ, జ్యేష్ఠ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. చంద్రుడు మిథున, కన్యల యందున గాని, లగ్నమందు బుధుడును, చతుర్థమునకు శుభ గ్రహస్థితి గాని, వీక్షణ గాని మంచిది.

సేవకులను నియమించుకొనుటకు

అశ్విని, మృగశిర, పుష్యమి, హస్త, చిత్ర, అనూరాధ, రేవతి నక్షత్రములు రవి, బుధ, గురు, శుక్రవారములు శుభము. శుభ గ్రహములు లగ్నమందును, రవి, కుజులు దశమ, ఏకాదశముల యందు శ్రేష్ఠము. స్వామి, సేవకులకు యోని మైత్రి యుండవలెను. గ్రహమైత్రి ఉండవలెను.

సిరామోక్షణము (Blood-Letting; Operation)

అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణం, శతభిషం నక్షత్రములు, ఆది, మంగళ, గురు వారములు మంచివి.

పంటల కోతలకు

భరణి, కృత్తిక, మృగశిర, ఆర్ద్ర, పుష్యమి, ఆశ్లేష, మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, నక్షత్రములందును, ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారము లందును, చవితి, నవమి, చతుర్దశి తిథులు కాకుండ మిగిలిన తిథుల యందును, వృషభ, సింహ, వృశ్చిక, కుంభ లగ్నములందును శ్రేష్ఠము.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

ధాన్యమర్దనము (మహనూలు)

రోహిణి, మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని, జ్యేష్ఠ, అనూరాధ, మూల, శ్రవణం, రేవతి నక్షత్రములు, సింహలగ్నము కాని గురు శుక్రులున్న లగ్నము గాని శుభప్రదము. రోహిణి యందు ధాన్యమర్దనము, హస్త యందు బీజావాపము, ఉత్తరాషాఢ యందు ధాన్యసంగ్రహము ఎక్కువ ప్రశస్తమైనవి.

ధాన్యమును నిల్వచేయుట

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతులు, వృషభ, మిథున, సింహ, కన్యా, వృశ్చిక, ధనుస్సు, మకర, కుంభ, మీన లగ్నములు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి.

ధాన్యవృద్ధి (వ్యాపారము)

అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రములయందును, రిక్త తిథులు, పర్వములను విడిచి మిగిలిన తిథుల యందును, సౌమ్య వారములందును, గురు శుక్ర మౌఢ్యములు లేని కాలమందును, సూర్యుడు దశమమందును, చంద్రుడు నాల్గింటను, గురువు లగ్నమందును ఉన్నప్పుడును, శుభ శకునములు కలుగు చున్నపుడును ఆరంభించవలెను.

కొత్త ధాన్యపు పంట

అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రములు, శుభగ్రహయుత, దృష్ట లగ్నములు శ్రేష్ఠము. పాడ్యమి, షష్ఠి, ఏకాదశి తిథులు, వర్జ్య దుర్ముహూర్తములు, శని మంగళ వారములు, పుష్య చైత్ర మాసములు నిషిద్ధము.

రాజదర్శనము

అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరఫల్గుని, హస్త, చిత్ర, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, ఉత్తరాభాద్ర, రేవతి శుభప్రదములు.

శిల్పవిద్యా ముహూర్తము

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర ఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు మంచివి. బుధ గురువులు లగ్నమునుండి 1 లేక 10 స్థానములలో యున్నపుడును, చంద్రుడు బుధ గురు వర్గుల యందున్నప్పుడును చాలా మంచిది.

అద్దె ఇంటి ప్రవేశము

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు మంచివి. శుభనక్షత్రములు, శుభవారములు, శుభలగ్నములు మంచివి.

మైత్రీ సంధాన ముహూర్తము

పుష్యమి, పూర్వఫల్గుని, అనూరాధా నక్షత్రములు, అష్టమీ ద్వాదశులు, తైతుల కరణము, శుక్ర యుత దృష్టమైన లగ్నము ప్రశస్తము.

విదేశీ ప్రయాణములు

అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, రేవతి నక్షత్రములు, 2,3,5,7,10,11,13 తిథులు, మేష, వృషభ, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నములు, శుభ చంద్ర స్థితి, 7, 8 స్థానముల శుద్ధి, లగ్నమునకు పాపగ్రహదృష్టి లేకుండుట, చంద్ర రాహువుల కలయిక లేని సమయములోను, లగ్నములో గురువు కాని, శుక్రుడు కాని ఉన్న చాలా మంచిది.

యాత్రా ప్రయాణములు

గురు, శుక్ర మౌఢ్య రహిత కాలములలోను, సంక్రమణము కాని దినములు, అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, రేవతి నక్షత్రములు, 2,3,5,7,10,11,13 తిథులు, మేష, వృషభ, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నములు, శుభ చంద్ర స్థితి, సప్తమ, అష్టమ స్థానముల శుద్ధి, లగ్నమునకు పాపగ్రహదృష్టి లేకుండుట. లగ్నములో కాని, భాగ్యములో కాని గురువు ఉన్న చాలా మంచిది.

దేవతా ప్రతిష్ఠ

సింహ లగ్నమందు సూర్యుని, కుంభమందు బ్రహ్మను, కన్యయందు విష్ణువును, మిథునమందు శివుని, మిథున కన్యా ధనుర్మీనముల యందు దుర్గా దక్షిణామూర్త్యాది దేవతలను, మేష, కర్కట, తులా, మకరములయందు చతుష్షష్టి యోగినీ ప్రభృతులగు క్షుద్ర దేవతలను, స్థిర లగ్నములందు నిఖిల దేవతలను ప్రతిష్ఠించుట ప్రశస్తము.

సూర్యుని హస్త నక్షత్రమందును, చంద్రాద్యష్ట గ్రహములను పుష్యమి నక్షత్రమందును, మహాదేవ బ్రహ్మలను పుష్యమి శ్రవణం అభిజిత్తుల యందును, కుబేరుని, స్కందుని అనూరాధ యందును, దుర్గా ప్రభృతి దేవతలను మూలా నక్షత్ర మందును, లక్ష్మీ వ్యాస వాల్మీక్యగస్త్యులను సప్తర్ష్యధిష్ఠిత నక్షత్ర మందును, గణేశ యక్ష సర్ప (వాసుక్యాదులు) భూతాదులను (దేవయోనులు) రేవతి యందును, ఇంద్రుని, కుబేరుని, విడిచి మిగిలిన లోకపాలురను ధనిష్ఠ యందును, ఇంకను మిగిలిన దేవతలను రోహిణి, ఉత్తరా త్రయముల యందును ప్రతిష్ఠించుట శుభప్రదము.

బీజావాపనము - ఫణి చక్రము

రాహ్వధిష్ఠిత నక్షత్రము నుండి మొదటి 8 నక్షత్రములు మంచివి; 9,10,11 శుభము; 12 అశుభము; 13,14,15 శుభము; 16 అశుభము. 17,18,19 శుభము;20 అశుభము; 21,22,23 శుభము; 24,25,26,27 అశుభము.

గల గ్రహః

1,4,7,8,9,13,14, పౌర్ణమి, అమావాస్య ఈ 8 తిథులును రెండు పక్షముల యందును గలగ్రహములని వ్యవహరింపబడును. ఈ తిథులయందు క్షౌర, విద్యారంభ, వ్రతోద్దేశ, చూడావ్రత, వివాహ, కర్ణవేధలను ఆచరింపదగదు. **గలగ్రహే న కర్తవ్యం యదీచ్ఛేత్పుత్ర జీవితం.** గలగ్రహ దోషము వసన్త ఋతువులో ఉండదు.

ముహూర్త దోషములు - వాటి మినహాయింపులు
ఏకవింశతి మహాదోషములు

(1) పంచాంగ శుద్ధిరాహిత్యము

ముహూర్త లగ్నమునకు శుభతిథి, శుభవార, శుభ నక్షత్ర, శుభయోగ, శుభకరణములు లేకుండుటను పంచాంగ శుద్ధి రాహిత్యమంటారు.

(2) సూర్యసంక్రమణము

సూర్యసంక్రమణ దినమున ఉపనయన వివాహాది శుభ కార్యములు చేయకూడదు. మేషాదిరాశులలోనికి సూర్యుడు ప్రవేశించిన సమయమునకు పూర్వము గం. 06:24 ని.లు, తరువాత గం. 06:24 ని.లు తప్పక విడువవలెను.

(3) పాపషడ్వర్గము

లగ్నము, హోరా, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశ మను వర్గ షట్కమునకు షడ్వర్గమని పేరు. షడ్వర్గాధిపతులు పాపగ్రహములయినచో, పాప షడ్వర్గమంటారు. శుభగ్రహములు అయినచో శుభషడ్వర్గమంటారు. పాప షడ్వర్గము దోషము, శుభ షడ్వర్గము ప్రశస్తము. **'షడ్వర్గః శుభదః శ్రేష్ఠః వివాహ స్థాపనాదిషు'** షడ్వర్గాధిపతులలో నలుగురు శుభులు అయినను మంచిదే. **'ముహూర్త లగ్న షడ్వర్గ కునవాంశ గ్రహోద్భవాः । యే దోషాస్తాన్నిహంత్యేవ యత్రైకాదశగः శశీ'** అను కశ్యప వచనం ప్రకారం చంద్రుడు 11లో ఉన్నచో పాపషడ్వర్గ దోషము హరించును.

(4) కునవాంశము

లగ్నం కంటే శుభనవాంశ బలమైనదని తెలియవలెను (**లగ్నాత్ నవాంశో బలీ**). మిథున, కన్య, తులా, వృషభ నవాంశలు శుభప్రదములు. తక్కిన నవాంశలు కునవాంశలు. అంత్య నవాంశము పనికిరాదు. కాని, అంత్య నవాంశము వర్గోత్తమాంశ మయిన దోషము లేదు. చరరాశి యొక్క ప్రథమ నవాంశము వర్గోత్తమాంశమయినను గ్రాహ్యము గాదు.

దోషాపవాదము

1. లగ్నమందు గురువు ఉంటే లగ్న, నవాంశ, పాపషడ్వర్గ దోషములు హరింపబడును. ఇందుకు జ్యోతిర్నిబంధము –

లగ్న దోషాంశదోషాः యే దోషాः షడ్వర్గగాశ్చయే ।
హన్తి తాన్ లగ్నగో జీవో మేఘసంఘ మివానిలः ॥

2. నవాంశ, గ్రహ, షడ్వర్గ, లగ్నజనిత దోషములను ఏకాదశ మందున్న చంద్రుడు నశింపచేయును.

కునవాంశ గ్రహోద్భూతాः షడ్వర్గ క్షణలగ్నజాः ।
శశిన్యేకాదశే సర్వే దోషా నశ్యన్తి వై ధ్రువమ్ ॥

(5) ఉదయాస్త శుద్ధిరాహిత్యము

ఉదయ అనగా లగ్నము. **అస్త** అనగా సప్తమము. ఈ రెండింటి శుద్ధి లేకపోవుట వలన ఉదయాస్త శుద్ధిరాహిత్య మనెడు దోషము కలుగుతుంది. ఉదయాస్త శుద్ధి ఈ దిగువ చెప్పబడిన అంశముల వలన కలుగును.

1. లగ్నాధిపతి లగ్నమందు ఉన్నను / చూచినను, నవాంశ లగ్నాధిపతి నవాంశ లగ్నమందు ఉన్నను / చూచినను, ఉదయ శుద్ధి అగును. ఇది వరునకు ప్రశస్తము.

2. లగ్నమందు నవాంశాధిపతి ఉన్నను / చూచినను, లగ్నాధిపతి నవాంశ లగ్నమందు ఉన్నను / చూచినను ఉదయశుద్ధి అగును. ఇది వరునకు ప్రశస్తము.

3. సప్తమ భావాధిపతి సప్తమందు ఉన్నను / చూచినను, సప్తమ నవాంశాధిపతి సప్తమ భావమందు ఉన్నను / చూచినను సప్తమశుద్ధి. ఇది కన్యకు శుభప్రదము.

4. నవాంశలగ్నాధిపతి యొక్క శుభమిత్రగ్రహము నవాంశ లగ్నమును కాని, లగ్నమును కాని చూచిన యెడల వరునకు శుభప్రదము. సప్తమ నవాంశాధిపతి యొక్క శుభ మిత్ర గ్రహము సప్తమాంశను గాని, లగ్నము యొక్క సప్తమ రాశిని గాని చూచిన యెడల వధువునకు శుభప్రదము.

(6) కర్తరీ దోషము

లగ్నమునకు ద్వితీయమునందు వక్రగ్రహ పాపగ్రహము, ద్వాదశమందు ఋజు పాపగ్రహము ఉన్నచో కర్తరీ దోషము ఏర్పడును. అనగా రెండు పాప గ్రహములు పరస్పరము అభిముఖముగా సంచరించుచు కత్తెర చేయునట్లు లగ్నమును ఛేదించును.

దోష పరిహారము

1. ద్వితీయమందు శుభగ్రహము లేక ద్వాదశమందు గురువు ఉన్నట్లయితే కర్తరీ దోషము ఉండదు. **(శుభైः ధనస్థె రథ వాన్యగే గురౌ న కర్తరీ స్యాదిహ భార్గవో విదుः.)**

2. ద్వితీయమందు ఋజుగ్రహము, ద్వాదశమందు వక్ర గ్రహమున్న కర్తరి ఉండదు.

3. లగ్నమందు శుభగ్రహమున్నను కర్తరీ దోషము నివారింప బడును.

శుభగ్రహయుతం లగ్నం క్రూరయో ర్నాస్తి కర్తరీ.

4. కర్తరి చేయు గ్రహము నీచయందున్నను, శత్రుక్షేత్ర మందు ఉన్నను, అస్తంగతుడైనను కర్తరీ దోషము ఉండదు.

పాపయోः కర్తరీ కర్త్రోः శత్రు నీచ గృహస్థయోः ।
యదా చాస్తగతయో ర్వాపి కర్తరీ నైవ దోషదా ॥

5. శుభుడైన సూర్యుడు / చంద్రుడు గాని లగ్నమందున్న కర్తరీ దోషము పోవును.

6. బుధ, గురు, శుక్రులలో ఎవరైనను కేంద్ర, త్రికోణములలో ఉన్నచో కర్తరీ దోషము పోవును. **క్రూర కర్తరి సంయుక్తం లగ్నం చంద్రం చ న తృజేత్ । కేంద్ర త్రికోణ సంస్థేషు గురు భార్గవ విత్సుచేత్ ॥**

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

(7) భృగుషట్కము

లగ్నమునకు శుక్రుడు షష్ఠ స్థానమందుండుట దోషము. షష్ఠ మందున్నప్పటికిని ఆ షష్ఠస్థానము శుక్రునకు నీచరాశి యగు కన్య అయినను శత్రుక్షేత్రములగు కర్కాటక సింహ ధనుస్సులైనను దోషము గాదు. **శత్రునీచర్క్షగః శుక్రో న దూష్యోహ్యరి సంస్థితః.**

(8) కుజాష్టమము

లగ్నమునకు అష్టమస్థానమందు కుజుడుంటే దోషము. కుజుడు అస్తంగతుడయినను, నీచరాశియగు కర్కాటక మందు ఉన్నను, శత్రు క్షేత్రములగు మిథున, కన్యల యందున్నను కుజాష్టమ దోషముండదు. **అస్తగే నీచే భౌమే శత్రు క్షేత్ర గతేపి వా । కుజాష్టవోద్భవో దోషో న కించిదపి విద్యతే ॥** కానీ, కాలామృతకారునకు భృగుషట్క, కుజాష్టమ దోషాపవాదములు సమ్మతము కాదు.

(9) షష్టాష్ట రిఃఫ చంద్రుడు

లగ్నమునకు షష్ఠమందు గాని అష్టమ మందు గాని, ద్వాదశ మందుగాని చంద్రుడున్నచో, షష్టాష్ట రిఃఫ చంద్ర దోషమనబడును. అయితే చంద్రుడు పై స్థానాలలో ఉన్న అన్నప్రాశనము శుభమని నారదవచనము.

దోషాపవాదము

1. ఆ రాశి వృశ్చికమయినను, నీచ నవాంశ యైనను అయిన యెడల దోషము ఉండదు.
   నీచే నీచనవాంశకే శశిని రిఃఫాష్టారి దోషోపి న ॥
2. లగ్నమందు గురువు గాని, శుక్రుడు గాని బలముగా నుండినను, శుభవర్గములను పొందిన చంద్రుడు శుభగ్రహముచే చూడబడినను, వృద్ధి చంద్రుడు శుభదృష్టి పొందినను దోషము ఉండదు.

(10) అష్టమ లగ్నము

వధూవరుల జన్మలగ్నములకు గాని, జన్మ రాశులకు గాని అష్టమ రాశి వివాహ ముహూర్త లగ్నమగుట దోషము.

దోష పరిహారము

1. జన్మ లగ్నాధిపతి లేక జన్మ రాశ్యధిపతి మరియు వివాహ ముహూర్త లగ్నాధిపతి ఒకే గ్రహమైనను లేక పరస్పర మైత్రి యున్నను అష్టమ లగ్న దోషపరిహారమగును.
   ఇందుకు ముహూర్త చింతామణి – **ఏకాధిపత్యే రాశీశే మైత్రే వా నైవ దోషకృత్** మరియు ముహూర్త గణపతి – **వృషభో వృశ్చికో మీనః కన్యా మకర కర్కటాః । లగ్నేష్వేతేషు నో దోషో జన్మత హ్యష్టమేష్వపి ॥**
2. అష్టమలగ్నాధిపతి కేంద్రమందుండి శుభ గ్రహములచే చూడ బడినను, అష్టమ లగ్న దోషము పరిహారమగును. **లగ్నాదష్టమ రాశీశః కేంద్రగః శుభవీక్షితః । యద్వష్టమ గతస్యోక్త దోష మాశు వ్యపోహతి ॥**
3. అష్టమ లగ్నాధిపతి శుభ నవాంశ యందున్నను, స్వక్షేత్ర మందున్నను, మిత్రక్షేత్ర మందున్నను అష్టమలగ్న దోషము ఉండదు.

(11) విషఘటీ దోషము

విషఘటికలు మూడు విధములు. (1) తిథి విషఘటికలు, (2) వార విషఘటికలు, (3) నక్షత్ర విష ఘటికలు. (వర్జ్యము లేక త్యాజ్యము).

(12) దుర్ముహూర్తము

దీనిని వార దుర్ముహూర్తమంటారు.

(13) సగ్రహ చంద్రుడు

చంద్రుడు మరియొక గ్రహముతో కలిసినచో సగ్రహచంద్ర దోషము అనబడుతుంది. కాలామృతము ప్రకారము చంద్రుడు రవితో కలిస్తే దారిద్ర్యము, కుజునితో కలిస్తే మరణము, శుక్రునితో కలిస్తే సవతి, బుధునితో కలిస్తే వైరాగ్యము, రాహువుతో కలిస్తే కలహము, కేతువుతో కలిస్తే దుఃఖము. కాని, చంద్రుడు బుధునితో కలిసిన శుభము, గురువుతో కలిసిన సౌఖ్యము అని కొందరి అభిప్రాయము.

చంద్రే సూర్యాది సంయుక్తే దారిద్ర్యం మరణం శుభమ్ ।
సౌఖ్యం సాపత్న్యం వైరాగ్యం పాపద్వయయుతే మృతిః ॥

మరియు చంద్రుడు రెండు పాపగ్రహములతో కలిసినచో దంపతులకు మరణము కలుగును. ఇందుకు **పాపద్వయయుతే చంద్రే దంపత్యో ర్మరణం ధ్రువమ్** అనునది నారద పురాణోక్తి. చంద్రుడు రెండు లేక అంతకంటే ఎక్కువ శుభగ్రహములతో కలసిన యెడల భర్త విదేశములకు పోవును. **శశియుతైః దీర్ఘ ప్రవాసః శుభైః** అనునది వశిష్ఠ వచనము. చంద్రుడు సూర్యాది గ్రహములతో కలసినను, నక్షత్రాంతర్గతుడైనను సగ్రహచంద్ర దోషము ఉండదని కొందరి అభిప్రాయము.

దోష పరిహారము

1. స్వకీయవర్గములోను, కేంద్రమందును ఉన్న గురువు చంద్రుని చూచిన యెడల సగ్రహ దోషము నివారింప బడును.
2. చంద్రుడు స్వక్షేత్రమగు కర్కాటకమందున్నను, స్వోచ్చయగు వృషభమందున్నను, మిత్ర క్షేత్రములగు సింహ, మిథున, కన్యల యందు ఉన్నను, వర్గోత్తమగతుడైనను, సగ్రహచంద్ర దోషము ఉండదు. దంపతులకు శ్రేయము కలుగును. **వర్గోత్తమ గతే చంద్రే స్వోచ్చే మిత్రర్క్షగే తథా । యుతిదోషశ్చ న భవేత్ దంపత్యోః శ్రేయసే సదా ॥**

(14) గండాంతము

గండాంతము 3 విధములు. (1) తిథి గండాంతము, (2) నక్షత్ర గండాంతము, (3) లగ్న గండాంతము.

తిథి గండాంతము

పంచమి తిథి యొక్క చివరి 24ని.లు మరియు షష్ఠి తిథి యొక్క మొదటి 24 ని.లు కలిసి 48 ని.ల కాలమును, దశమి యొక్క చివరి 24 ని.లు ఏకాదశి యొక్క మొదటి 24 ని.లు కలిసి 48 ని.ల కాలము, పౌర్ణమి యొక్క చివరి 24 ని.లు పాడ్యమి యొక్క 24 ని.లు కలిసి 48 ని.ల కాలము తిథి

గండాంతములు అగును. **తదైవ తిథి గండాంతం నాస్తీందౌ బలశాలినీ** అను శాకల్యసంహిత వచనము ప్రకారము, ముహూర్త లగ్నమునకు చంద్రుడు బలముగా నున్నట్లయితే తిథి గండాంత దోషము పోవును.

నక్షత్ర గండాంతము

రేవతి యొక్క చివరి 48 ని.లు అశ్విని యొక్క మొదటి48 ని.లు కలిసిన కాలము, ఆశ్లేష చివరి48 ని.లు మఘ యొక్క మొదటి48 ని.లు కలిసిన కాలము, జ్యేష్ఠ చివరి 48 ని.లు మూల మొదటి 48 ని.లు కలిసిన కాలము నక్షత్ర గండాంతములు అగును. నక్షత్రగండాంతదోషము నక్షత్రశాంతిచే పరిహరింప బడును.

లగ్న గండాంతము

మీనము యొక్క చివరి 12 ని.లు మేషము యొక్క మొదటి 12 ని.ల మొత్తము 24 ని.లు, కర్కాటకము యొక్క చివరి 12 ని.లు సింహము యొక్క మొదటి 12 ని.ల మొత్తము 24 ని.లు, ఇట్లే వృశ్చికము యొక్క చివరి 12 ని.లు ధనుస్సు యొక్క మొదటి 12 ని.ల మొత్తము కలిసి 24 ని.లు. ఈ మూడును లగ్న గండాంతములు అంటారు. **తదైవ లగ్నగండాంతం నాస్తి జీవే బలాన్వితే** అనునది శాకల్య సంహితా వచనము. కావున, గురువు బలముగా ఉన్నట్లయితే, లగ్న గండాంత దోషము పరిహరింప బడుతుంది.

తిథి, నక్షత్ర, లగ్న, గండాంత దోషములు అభిజిత్ ముహూర్తమందు నివారింపబడును. ఇందుకు వశిష్ఠ వచనము

గండాంత దోష మఖిలం ముహుర్తోభి జిదాహ్వయః ।
హన్తి యద్వన్మృగం వ్యాధః పక్షి సంఘ మివాఖిలమ్ ॥

అలాగే ఈ త్రివిధ గండాంత దోషములు, కేంద్రమందున్న శుభగ్రహము వలన గాని, 11వ స్థానమందున్న చంద్రుని వలన గాని పరిహరింప బడును.

తిథ్యాదీనాం సంధిదోషం తథా గండాంతసంజ్ఞితమ్ ।
హన్తి లాభగతశ్చంద్రః కేంద్రగో వా శుభగ్రహః ॥

అలాగే సౌర, చాంద్ర, బార్హస్పత్యాబ్దముల ఆద్యంతముల యందు శుభకర్మల విషయమై మూడు దినములు వర్జింప వలెను.

(15) ఖర్జూర లేక ఏకార్గళము

27 నైసర్గిక యోగములలో విష్కుంభ, అతిగండ, శూల, గండ, వ్యాఘాత, వజ్ర, వ్యతీపాత, పరిఘ, వైధృతి అనునవి 9 దుష్టయోగములు. ఈ 9 దుష్ట యోగములలో ఏదైన ఒక దుష్ట యోగమున్నప్పుడు, సూర్యుడున్న నక్షత్రము నుండి చంద్రుడున్న నక్షత్రము వరకు లెక్కించగా విషమ సంఖ్య వచ్చిన యెడల ఖర్జూరికా లేక ఏకార్గళ దోషము కలుగును. ఈ గణనయందు అభిజిన్నక్షత్రమును కూడ తీసుకొనవలయును.

దోషాపవాదము

కాలామృతములో – **స్యాతాం శీతగుభాస్కరౌ యది తయోః దృష్టి ర్మిథో మృత్యుకృత్** – అని చెప్పబడుట వలన, ఏకరేఖాంగత నక్షత్రములందు సూర్య చంద్రులు ఉన్నప్పటికిని, పరస్పర దృష్టి కలిగినప్పుడు మాత్రమే ఏకార్గళదోషము గలుగును. లేని యెడల ఏకార్గళదోషమని చెప్పరాదు. వీరిలో 4వ పాదమున నొకగ్రహము, 1వ పాదమున నొక గ్రహము, నుండగాను లేక 2వ పాదమున నొక గ్రహము, 3వ పాదమున నొక గ్రహము నుండగాను పరస్పర దృష్టి కలుగుతుంది. సమాన పాదములో నున్నను దృష్టి యుంటుంది. (**ఖర్జూరిక సమాంఘ్రిభం**) అటువంటప్పుడు ఏకార్గళ దోషము కలుగుతుంది. కాని, ఇతర పాదములలో నున్నప్పుడు మాత్రము ఏకార్గళ దోషముండదు. ఇందుకు దైవజ్ఞ విలాసము

చతుర్థగస్త్వాద్యపాద మాద్యగస్తు చతుర్థగమ్ ।
ద్వితీయగ స్తృతీయస్థం తృతీయస్థో ద్వితీయగమ్ ॥
సమాంఘ్రి వేధ స్సర్వత్ర విజ్ఞేయం దిష్ణ్యమండలమ్ ॥

దోషపరిహారము

రవి చంద్రులు బలముగా నుండినచో ఏకార్గళ దోషము ఉండదని ముహూర్త చింతామణిలో చెప్పబడినది.

(16) వేధ

1. పంచశలాక వేధ. 2. సప్తశలాక వేధ అని వేధ రెండు రకములు. వధూప్రవేశమునకు, కన్యాదానాది మహా దానములకు, కన్యావరణము, వివాహమునకు పంచశలాకవేధ అవశ్యము విచారణ చేయవలెను. మరియు **వేధోయం కరపీడనే నిగదితో నాన్యేషు తేషు స్మృతాః** అనుటవలన పంచశలాకవేధ వివాహమందు అవశ్యము విచారణ చేయవలెను. ఇతర శుభకర్మ లందు సప్తశలాక వేధ విచారణ చేయవచ్చును.

పంచశలాక వేధ

(01) కృత్తిక – విశాఖ	(02) రోహిణి – అభిజిత్
(03) మృగశిర – ఉత్తరాషాఢ	(04) ఆర్ద్ర – పూర్వాషాఢ
(05) పునర్వసు – మూల	(06) పుష్యమి – జ్యేష్ఠ
(07) ఆశ్లేష – ధనిష్ఠ	(08) మఘ – శ్రవణము
(09) పూర్వఫల్గుని – అశ్విని	(10) ఉత్తరఫల్గుని – రేవతి
(11) హస్త – ఉత్తరాభాద్ర	(12) చిత్ర – పూర్వాభాద్ర
(13) స్వాతి – శతభిషం	(14) అనూరాధ – భరణి

ఈ 14 జంట నక్షత్రములును పరస్పరము వేధ కలిగియుండును. అంటే ఈ జంట నక్షత్రములలో నేదైనయొక నక్షత్ర మందు గ్రహము ఉన్నచో రెండవ నక్షత్రమునకు ఆ గ్రహము యొక్క వేధ గలుగును. ఇది దోషము. ఈ విధముగ గ్రహవేధ యున్నపుడు వివాహము జరిగినచో

రవివేధే చ వైధవ్యం పుత్రశోకో భవేత్ కుజే ।
వంధ్యా పండితవేధే దీక్షాకరణం కరోతి గురువేధే ।
భృగుసుత వేధే పుత్రీ దాసీ రవిజేందు రాహు సంభూతే ॥

రవివేధ వలన వైధవ్యము, కుజవేధ వలన పుత్ర శోకము. బుధవేధ వలన వంధ్యా యోగము, గురువేధ వలన సంన్యాసము, శుక్రవేధ వలన కేవలము స్త్రీ సంతానము, చంద్ర, శని, రాహు వేధల వలన దాస్యము గలుగును.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

పాదవేధ విచారణ

జంట నక్షత్రములలో గ్రహము ఏదైన నక్షత్రము యొక్క ప్రథమ పాదమందుండెనేని, ద్వితీయ నక్షత్రము యొక్క చతుర్థ పాదమును, చతుర్థ పాదమునందున్న గ్రహము ప్రథమ పాదమును వేధచేయును. ద్వితీయ పాదమందున్న గ్రహము తృతీయ పాదమును, తృతీయ పాదమందున్న గ్రహము ద్వితీయ పాదమును వేధ చేయును.

ఆద్యాంశేన చతుర్థాంశః చతుర్థాంశేన చాదిమమ్ ।
ద్వితీయేన తృతీయం తు తృతీయేన ద్వితీయకమ్ ॥

కావున, ఏ నక్షత్ర పాదములో గ్రహముందో, తద్విద్ధ నక్షత్ర పాదమును విడిచిన తక్కిన పాదములు గ్రాహ్యములని చెప్పబడినది. ఇందుకు రాజమార్తాండము

యస్మిన్ పాదే గ్రహ స్తిష్ఠేత్ శుభో వా యది వా శుభః ।
తేనాంక్రిణాభ పాదోయో విద్ధోనేష్టః పరే శుభాః ॥

కాని, శుభగ్రహము విద్ధనక్షత్రముచే వేధపొందిన పాదము మాత్రమే నింద్యము. కాని, పాపగ్రహముచే విద్ధ నక్షత్రమును పూర్తిగా విడువవలెను.

ధిష్ణ్యం సౌమ్యగ్రహై ర్విద్ధం పాదమాత్రం పరిత్యజేత్ ।
క్రూరైస్తు సకలం త్యాజ్యమితి వేధ వినిశ్చయః ॥

పాపగ్రహముచే గాని శుభగ్రహముచే గాని, విద్ధ నక్షత్రమును పూర్తిగా విసర్జించవలెను, అనెనిడిది మతాంతరము.

సప్తశలాక వేధ

(01) జ్యేష్ఠ	– పుష్యమి	(02) శతభిషం	– స్వాతి
(03) పూ.షాఢ	– ఆర్ద్ర	(04) రేవతి	– ఉ.ఫల్గుని
(05) ధనిష్ఠ	– విశాఖ	(06) ఉ.షాఢ	– మృగశిర
(07) అశ్విని	– పూ.ఫల్గుని	(08) ఆశ్లేష	– అనూరాధ
(09) హస్త	– ఉ.భాద్ర	(10) రోహిణి	– అభిజిత్
(11) మూల	– పునర్వసు	(12) చిత్ర	– పూ.భాద్ర
(13) భరణి	– మఘ	(14) కృత్తిక	– శ్రవణం

ఈ జంట నక్షత్రములు సప్తశలాక వేధ గలవి యగును. దీనిని గూడా పంచశలాక వలె విచారణ చేయవలెను. వివాహ మందు కూడా సప్తశలాకవేధ విచారణ చేయవలెను.

దోష పరిహారము

1. వేధదోష కేవలము వింధ్య పర్వత సమీప ప్రాంతములందు చేయవలెను.

వేధ దోషస్తు వింధ్యాఖ్యే దేశే నాన్యేషు కేషు చ.

2. లగ్నమందు శుభగ్రహములచే వేధదోషము ఉండదు.
3. లగ్నాధిపతి లాభమందున్న వేధదోషము ఉండదు.
4. శుభగ్రహము యొక్క కాలహోరలో వివాహము చేసిన వేధ దోషము ఉండదు.
5. చంద్రుడు బలముగా నున్నను వేధదోషము ఉండదు.

(17) గ్రహణోత్పాతభము

భూకంపము, ధూమ కేతువు మొదలగు ఉత్పాతములును, సూర్య చంద్ర గ్రహణములు గలిగినేని 7 రోజుల వరకు శుభకర్మలు చేయకూడదు. ఏ నక్షత్ర మందు భూకంపనాది ఉత్పాతములు కలుగునో ఆ నక్షత్రమును 6 నెలల పర్యంతము వివాహాది శుభ కర్మలు చేయకూడదు. అర్ధ గ్రహణమైన యెడల గ్రస్తాస్తమైన సమయమునకు 3 దినములు, గ్రస్తోదయమునకు 3 రోజులు గ్రహణానంతరము వదలవలెను. సంపూర్ణ గ్రహణమైన నక్షత్రము 6 నెలలు, అర్ధ గ్రహణమైన నక్షత్రమును 3 నెలలు విడువవలెను.

(18) క్రూర సంయుత దోషము

పాపగ్రహముతో కూడిన నక్షత్రము **జ్వలిత** మనియు, పాపగ్రహము అధిష్ఠించిన నక్షత్రమునకు ముందున్న నక్షత్రము **భూమిత** మనియు, పాపగ్రహము అధిష్ఠించిన నక్షత్రమునకు తరువాత నక్షత్రము **దగ్ధ** మనియు కాలామృతాది గ్రంథములలో చెప్పబడినది. ఈ నక్షత్రములు వివాహాది శుభకర్మలకు నింద్యములు.

(19) అకాలగర్జిత వృష్టి

అకాలమున వర్షములు, ఉరుములు, మెరుపులు సంభవించిన దినమున శుభకర్మలు నింద్యములు.

(20) మహాపాత

మహాపాత 2 విధములు. **(1)** వ్యతీపాత మహాపాత, **(2)** వైధృతి మహాపాత.

క్రాంతిసామ్యమును బట్టి మహాపాత సంభవిస్తుంది. రవి చంద్రుల యొక్క స్పష్టక్రాంతులు సమముగా ప్రాప్తించునపుడు క్రాంతి సామ్యముగా పిలువబడుతుంది. రవిచంద్రులు ఒకే అయనములో నున్నప్పుడు, రవి చంద్రులున్న రాశుల మొత్తము సంఖ్య 12 అయితే, వైధృతి మహాపాత. రవిచంద్రులు భిన్న అయనములలో నున్నపుడు రాశుల మొత్తము సంఖ్య 6 అయితే వ్యతీపాత మహాపాత.

క్రాంతే స్సామ్యం నో శుభం మంగళేషు ।
యస్మిన్ దినే మహాపాతం తద్దినం వర్జయేత్ శుభే ॥

అనుటవలన, మహాపాత దోషము వివాహాది శుభకార్యములకు నింద్యము. గణితాగత క్రాంతి సామ్యము నింద్యము. సామాన్య క్రాంతి సామ్యము మధ్యమ ఫలము. ఇందుకు ముహూర్త గణపతి

ప్రాగుక్త సంభవస్యేత్థం యదిస్యాత్ గణితాగతమ్ ।
క్రాంతిసామ్యం తదానేష్టం మధ్య మన్యత్ర సంభవే ।
వైధృతివ్యతీపాతౌ యౌ క్రాంతిసామేర్క చంద్రయోః ।
సత్కర్మారంభణం తత్ర మరణం వ్యసనం విదుః ॥

(21) వైధృతి

27 నైసర్గిక యోగములలో వైధృతి యోగము అతిదుష్టమైనది. పూర్వోక్త ఏకవింశతి మహాదోషములను వివాహాది శుభకర్మలకు అవశ్యము విచారణ చేయవలెను.

పంచ పర్వములు

కృష్ణ పక్షమందలి అష్టమి, చతుర్దశి, అమావాస్య, పూర్ణిమ, మాస సంక్రాంతులు – ఈ ఐదును పంచ పర్వములు.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

పక్షచ్ఛిద్రములు

చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్దశి తిథులు పక్షచ్ఛిద్రములు. ఈ తిథుల ప్రారంభ సమయము నుండి చవితికి గం॥03:12 ని॥లు, షష్ఠికి గం॥03:36 ని॥లు, అష్టమికి గం॥05:36 ని॥లు, నవమికి గం॥09:36 ని॥లు, ద్వాదశికి గం॥04:00 ని॥లు, చతుర్దశికి గం॥02:00 ని॥లు విడువగా మిగిలిన సమయములు మంచివి. ఈ దోష సమయముల యందు చేసిన కార్యము నశించును. వివాహమైన స్త్రీ వైధవ్యము పొందును. ఉపవీతుడైన వటువు వ్రాత్యుడగును. సీమంతము చేసిన గర్భము నశించును. అన్నప్రాశనము చేసిన మరణము సంభవించును. గృహారంభ చేసిన గృహము తొందరలో అగ్నిచే దహించబడును. ప్రతిష్ఠాదులను చేసిన రాజ రాష్ట్రాది నాశము సంభవించును. సర్వసాధారణముగా పక్షచ్ఛిద్ర తిథులకు మొదటి గం॥04:00 ని॥లు విష సమయములని కశ్యపుని మతము.

అవమా

ఒకే రోజున 3 తిథులు కూడియున్న ఆ రోజు అవమా అను సంజ్ఞచే వ్యవహరింపబడును. ఉదయమున ఏ తిథి యుండునో ఆ తిథిని ఉదయమున మాత్రమే గ్రహించవలెను. తదనంతరము సర్వ నిత్య కర్మల యందును మధ్యమ తిథిని గ్రహించవలెను. అవమా శుభకర్మల యందు అతినింద్యము. కేంద్రమున గురువు ఉన్న అవమా దోషము నివృత్తమగును.

త్రిద్యుస్పృక్

మూడు దినములు ఒకే తిథి వ్యాపించిన అది త్రిద్యుస్పృక్. శుభకర్మల యందు అతినింద్యము. బుధుడు కేంద్ర గతుడైన ఈ దోషము నివారింపబడును.

ప్రదోషకాలము

సూర్యాస్తమయమునుండి చవితి తిథియందు మొదటి 3 గంటలు, సప్తమి తిథియందు మొదటి 4 1/2 గంటలు, త్రయోదశి తిథియందు మొదటి 6 గంటలు ప్రదోష సమయములని చెప్పబడినవి.

చతుర్థే ప్రథమే యామే సార్ధయామే చ సప్తమీ ।
యామద్వయే త్రయోదస్యాం ప్రదోషః సర్వఘాతకః ॥

ప్రదోష విషయములో మతాంతరములు

1. రాత్రి యొక్క మూడు యామముల లోపున సప్తమి గాని త్రయోదశి గాని ఉంటే ఆ సమయమును ప్రదోషకాలము అంటారు.

రాత్రౌ యామత్రయా దర్వాక్ సప్తమీ వా త్రయోదశీ ।
ప్రదోషః స తు విజ్ఞేయః సర్వవిద్యా విగర్హితః ॥

2. సూర్యాస్తమయమునుండి 2 గం. 24 ని.లు ప్రదోష సమయము. **త్రిముహూర్తః ప్రదోషఃస్యాత్ రవావస్తంగతే సతి.**
3. సూర్యాస్తమయమునుండి 1 గం. 12 ని.లు ప్రదోషకాలము. **ప్రదోషోస్తమయా దూర్ధ్వం ఘటికా త్రయమిష్యతే.**

వాస్తు కర్తరీ దోషము - అపవాదము

సూర్యుడు భరణి 3,4 పాదము లందు, కృత్తికా నక్షత్రమందు, రోహిణి ప్రథమ పాదమందును సంచరించు కాలము కర్తరి అని వ్యవహరింపబడును. సూర్యుడు కృత్తిక యందు సంచరించు కాలమున శంకుస్థాపన, గృహప్రవేశము, గుడి, గోపుర నిర్మాణములు, వృక్షములు, తృణము ఛేదించుట, భూమిని త్రవ్వుట, వ్యవసాయపు పనులు, వస్త్రములు నేయుట, దారుకర్మ, గ్రామారంభము, ఆరామ, తటాక కూపాదుల నిర్మాణము, క్షౌరము, శయ్య, ఆసనము, వనితా సంభోగము, శకటాశ్వ రోహణాదులను త్యజించవలెను. ఉపనయన, వివాహ, యజ్ఞకర్మ, మంటపాది కర్మలకు సూర్యుడు భరణీ, కృత్తికల యందు సంచరించు కాలము దోషము కాదు.

లగ్న చంద్ర దోషము - తదపవాదము

ఆగ్నేయ, ప్రాజాపత్య, సౌమ్య, వైశ్వదేవాఖ్య వేద వ్రతముల యందు ఉచ్చంగతుడైనను లగ్న చంద్రుడు దోషకరుడగును. వ్రతిని ధనరహితుని గను సతతము క్షయ రోగిగను చేయును. వివాహము నందు లగ్నచంద్రుని పరిహరించవలెను. చౌలవ్రత, ప్రయాణ, ప్రవేశ, రాజ దర్శనములందు లగ్నచంద్రుడు శుభుడు. పూర్ణ చంద్రుడైనను, క్షీణచంద్రుడైనను లగ్నచంద్రుడు సర్వత్ర గర్హితుడని కాశ్యప వచనము.

అభిజిత్

పగటికాలమందు 15 ముహూర్తములలో 8వ ముహూర్తము అభిజిత్ సంజ్ఞికము. అఖిల దోషములను నశింప జేయును. సూర్యుని నుండి 4వ లగ్నము అభిజిత్ అనబడును. సర్వదేశము లందును సర్వ వర్ణముల వారికిని ముఖ్యమైనది. అశేష దోషావహరము శుభప్రదము. వివాహాది సర్వకార్యము లందును ప్రశస్తము.

గండాంత దోషమఖిలం ముహూర్తోభిజిదాహ్వయః ।
హన్తి యద్వన్మృగం వ్యాధః పక్షి సంఘమివాఖిలమ్ ॥

అభిజిన్ముహూర్తమున ఉపనయనము నిషిద్ధము. సర్వ దేశములలోను ఉపనయనము పూర్వాహ్ణమందు అతిముఖ్యము. మధ్యాహ్నకాల మందు మధ్యమము. అపరాహ్ణమందు గర్హితము. ఉత్తరాషాఢా చతుర్థ చరణము, శ్రవణము నందు పదిహేనవ భాగము కలిసి అభిజిన్నక్షత్రముగా వ్యవహరింపబడుచున్నది.

గోధూళి ముహూర్తము

సూర్యోదయమునకు సప్తమ లగ్నము గోధూళి అనబడుతుంది.

చతుర్థమభిజిల్లగ్న ముదయర్షాత్తు సప్తమమ్ ।
గోధూళికం హి భవతి సంపత్ప్రత్రాది సౌఖ్యదమ్ ॥

సాయంకాలము పశువులు మేతమేసి తిరిగి ఇళ్ళకు వస్తుండగా పాదధూళి ఎగురుతూ ఉంటుంది. కాబట్టి ఆ సమయాన్ని గోధూళి కాలము అంటారు. గోధూళి లగ్న కాల పరిమితి గురించి భిన్నాభిప్రాయాలు.

1. సూర్యుని అర్ధబింబము అస్తమించుటకు పూర్వము 12 నిముషములు తరువాత 12 నిముషములు కలిపి గోధూళి సమయమంటారు.

అర్ధాస్తా త్పూర్వమప్యూర్ధ్వం ఘటికార్ధం తు గోరజః

2. సూర్యుని అర్ధాస్తమయానంతరము 2 ఘటికలు అనగా 48 నిముషముల కాలము. **తస్మాత్పరం నాడికయుగ్మమేకే గోధూళి కాలం మునయో వదన్తి**

3. మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గున మాసములందు, హేమంత శిశిరములందు సూర్యబింబము గోళాకారములో అస్తమించు నపుడును, గ్రీష్మమందు జ్యేష్ఠ ఆషాఢ మాసములలో సూర్య బింబము అర్ధాస్తమయి నపుడును, వసంతములో చైత్ర వైశాఖము లందును శ్రావణ భాద్రపద ఆశ్వయుజ కార్తిక మాసములందు వర్ష శరదృతువులలోను సూర్యబింబము సంపూర్ణముగ నస్తమించునపుడును గోధూళికాలముగా కూడా తెలియదగును. (రాజమార్తాండము).

గోధూళి ముహూర్త ప్రశంస

అశుభ తిథి వార నక్షత్ర యోగ కరణాదులు, లగ్నదోషములు, నవాంశ దోషము, జామిత్ర దోషము, లత్తా దోషము, పాత దోషము, లగ్నాష్టమదోషము, ముహూర్త దోషములను వర్జాష్టమమును విచారణ చేయనవసరము లేదని సమస్త శుభకార్యములకు గోధూళి సమయం ప్రశస్తమని రామ దైవజ్ఞుని అభిప్రాయము. ఇట్టే ముహూర్తగణపతి యందు గూడా చెప్పబడింది.

దోషాః పంచాంగజాః లగ్న గ్రహ జామిత్ర సంభవాః ।
లత్తా పాతాష్టమస్థాన నవాంశ క్షణజా స్తథా ॥
ఏతేన్యేప్యఖిలానైవ హేయా గోధూళికే సదా ॥ కాని,
ఘటీలగ్నం యదా నాస్తి తదా గోధూళికం శుభమ్ ।
శూద్రాదీనాం బుధాః ప్రాహు ర్న ద్విజానాం కదాచన ॥

అని జ్యోతిర్నిబంధములో చెప్పబడింది. అంటే దోషరహిత ముహూర్త లగ్నము లభించినట్లయితే, శూద్రాదులకు మాత్రము గోధూళి ముహూర్తము వివాహాది శుభ కార్యములు చేయుట సమ్మత మయినది కాని బ్రాహ్మణులకు మాత్రము ఏ పరిస్థితిలోనూ గోధూళి ముహూర్తము శుభప్రదము కాదు. అలాగే దైవజ్ఞ మనోహరములో

లగ్న శుద్ధి ర్యదా నాస్తి కన్యా యౌవనశాలినీ ।
తదా వై సర్వవర్ణానాం లగ్నం గోధూళికం శుభమ్ ॥

అని చెప్పబడుట వలన దోష రహితమగు ముహూర్తము లభించ నట్లయితే కన్య యౌవనవతి అయినపుడు గోధూళి ముహూర్తము చెప్పబడినది. ఇక్కడ సర్వవర్ణానాం అనుట వలన ద్విజులకు తప్ప (**న ద్విజానాం కదాచన**) ఇతర సర్వవర్ణముల వారికని అన్వయించుకొనవలెను. మరియు –

ప్రాచ్యానాం చ కళింగానాం ముఖ్యం గోధూళికం స్మృతమ్ ।
గాంధర్వాది వివాహేషు వైశ్యోద్వాహేషు యోజయేత్ ॥

అనునది నారద పురాణోక్తి. తూర్పు ప్రాంతీయులకు కళింగ (ఒరిస్సా), వైశ్యులకు, ప్రేమ వివాహములకును మంచి ముహూర్తము దొరకని పక్షమున, గోధూళి ముహూర్తం చెప్పబడింది. కావున, గత్యంతరము లేనపుడు మాత్రమే గోధూళి ముహూర్తము స్వీకరింపదగినది.

గోధూళి ముహూర్త దోషాంశములు

కుళిక క్రాంతి సామ్యం చ మూర్తౌ షష్టాష్టమ శ్థశీ ।
పంచగోధూళికే త్యాజ్యా అన్యే దోషాః శుభావహాః ॥

1. కుళిక, క్రాంతి, సామ్యం, లగ్నమందును, షష్టాష్టములందు చంద్రస్థితి అను ఈ 5 దోషములు గోధూళి ముహూర్తము నకు నింద్యములు. ముహూర్తచింతామణి ప్రకారము కుళిక ఆదివారము 14వ ముహూర్తము కావున గోధూళి ముహూర్తమున సంభవించ వచ్చును. ఇతర వారములలో సంభవించదు. రవిచంద్రుల స్పష్టక్రాంతులు సమముగా నున్న యోగమును క్రాంతి సామ్యము అంటారు.

2. క్రూరాక్రాంత నక్షత్రమున లేక శని వారమున గోధూళి ముహూర్తము నింద్యము. శనివారమున సూర్యాస్తమయిన తరువాత మొదటి ముహూర్తము కుళిక.

ధిష్ణ్యం క్రూరయుతం త్యాజ్యం మూర్తౌ షష్టాష్టమః శశీ ।
గోరజ స్తతో ప్రశంసన్తి సన్తః శనిదినం వినా ॥

3. గోధూళి లగ్నమందు సప్తమ అష్టమములందు కుజుడున్న ఆ ముహూర్తమును వదలి వేయవలెను.

4. అష్టమమందు గురు కుజులు కాని, బుధుడు కాని, శుక్రుడు కాని, ఉన్నపుడు గోధూళి ముహూర్తమును విడువవలెను.

5. గురువారమున సూర్యాస్తమయమునకు పూర్వము 12 ని.లకు నింద్యము.

6. షష్ఠ మందు కుజ బుధ గురు శుక్రులలో నెవరున్నను దోషమే.

దోషపవాదములు

1. గురువారమున సూర్యాస్తమయము తరువాత, శనివారమున సూర్యాస్తమయమునకు పూర్వము గోధూళి ముహూర్తము గ్రాహ్యము. **అస్తంయాతే గురుదివసే సౌరే సార్ధే.**

2. చంద్రుడు 2,3,11వ స్థానములలో నున్నపుడు గోధూళి లగ్నము శుభప్రదము. చంద్రుడు పైన చెప్పబడిన స్థానము లలో లేనట్లయితే అది గోధూళి ముహూర్తము గాదు. కేవలము ధూళే.

యత్రైకాదశగ శ్చంద్రః ద్వితీయో వా తృతీయగః ।
గోధూళికా తు విజ్ఞేయా శేషాధూళి రితి స్మృతాః ॥

కావున పూర్వోక్త అంశములను విచారణ చేయగా, ముహూర్త చింతామణ్యాదులలందున్న స్తుతి వాక్యములు కేవలము అర్ధ వాక్యములని స్పష్టమయినది. ఇందుకు రాజమార్తాండము

శుభాశుభయుతం నూనం రవే ర్దోషం చ నిందితమ్ ।
వివాహలగ్నవచ్ఛేషం గోధూళి మాహ భార్గవః ॥

కావున వివాహ లగ్నానికి చెప్పబడిన విచారణీయ అంశములు గోధూళి ముహూర్తమునకు కూడా చూడవలసియున్నది.

గురు శుక్రుల సమ సప్తక దోషము - అపవాదము

గురు శుక్రులు పరస్పరము సమ సప్తకమందున్నపుడు మూఢసమమగు దోషము కలుగును. అది శుభ కార్యములను నశింపజేయును. ఈ దోషము నర్మదా నదికి ఉత్తర ప్రాంతముల వారికి మాత్రమే వర్తించును. దక్షిణ ప్రాంతముల వారికి లేదు.

చంద్రాత్ జామిత్రస్థిత గ్రహదోషము - తదపవాదము

సర్వే జామిత్రజా విదధతి మరణమ్ – ఇతి వశిష్ఠః. పాపుల నుండి సప్తమమున చంద్రుడున్నను, పాతతోకూడి యున్నను దోషావహము గనుక అట్టి ముహూర్తమును ప్రయత్న పూర్వకముగా విడువ వలెను. అట్టి దోష సమయము నందు వివాహితయైన స్త్రీ వైధవ్యమును బొందును. వ్రతాదులు ఒనర్చిన మరణము సంభవించును. యాత్ర వలన విపత్తు సంభవించును. గృహారంభ ప్రవేశాదుల వలన అగ్నిభయము, క్షౌరము వల్ల రోగము తటస్థించును. కన్యా వివాహ సమయమున శుక్ల పక్షమున గురు, బుధ, శుక్రులలో ఒకరు జామిత్రమున ఉన్న దోషములు పరిహృతములగును. ఆ కన్య సౌభాగ్యవతి, పుత్రవతి యగునని అత్రి వచనము. వివాహ యాత్రా చూడాకర్మల యందు గృహ ప్రవేశము లందును చంద్రుని నుండి సప్తమమున రవి కుజ శనులను పరిహరింపవలెను.

గురు, శుక్ర, చంద్రుల బాలవృద్ధత్వములు

గురువు ఉదయించిన పిదప 15 రోజులు బాలుడు. అస్తమించుటకు పూర్వము 15 రోజులు వృద్ధుడు. శుక్రుడు తూర్పున ఉదయించిన పిదప 3 రోజులు బాలుడు. తూర్పున అస్తమించుటకు పూర్వము 15 రోజులు వృద్ధుడు. పశ్చిమమున అస్తమించుటకు పూర్వము 5 రోజులు వృద్ధుడు. పశ్చిమమున ఉదయించిన పిదప 10 రోజులు బాలుడు. గురు శుక్రుల ఉదయాస్తము లందు 5 రోజులు మాత్రమే బాలవృద్ధత్వములని కొందఱి అభిప్రాయము. కాగా,

వింధ్యస్య దక్షిణే దేశే వృద్ధబాల్యే సితేజ్యయోః ।
త్రిదినం వర్జయిత్వా తు తత స్తస్యాం చ శోభనమ్ ॥

వింధ్యపర్వతమునకు దక్షిణ ప్రాంతమంతటా గురు శుక్రుల బాల వృద్ధత్వముల యందు 3 రోజులు విడిచి సర్వశుభ కర్మలను చేసుకొవవచ్చును. చంద్రుడు కృష్ణద్వాదశి మొదటి 24 నిముషములు మొదలు చతుర్దశ్యంత్య సమయము వరకు వృద్ధుడు. శుద్ధ పాడ్యమి తుది 24 ని॥లు మొదలు విదియలో సగభాగము వరకు బాలుడు.

మాసఫలమును చూచుక్రమము

శుద్ధ పాడ్యమి ప్రవేశమునందే నక్షత్రము గలదో ఆ నక్షత్రము మొదలుకొని తన నక్షత్రము వరకు లెక్కించి ఆ సంఖ్యను 9 చే భాగింపగా మిగిలిన శేషమును బట్టి (1) ప్రయాణము, (2) మృష్టాన్నభోజనము, (3) తను తాపము, (4) శౌర్యము, (5) విద్య, (6) వస్త్ర లాభము, (7) శోకము, (8) అనంతపుణ్యము, (9) మహాఫలము.

గ్రహములకు మూర్తి నిర్ణయము

రవ్యాది గ్రహములు ఒక రాశినుండి మరొక రాశికి మారునప్పుడు తన రాశినుండి ప్రవేశ కాలమున గల నిత్య నక్షత్ర రాశి వరకు లెక్కింపగా 1,6,11 సువర్ణమూర్తి, 2,5,9 రజత మూర్తి, 3,7,10 తామ్రమూర్తి, 4,8,12 లోహమూర్తి యగును. గోచార రీత్యా గ్రహములు దుష్టస్థానములందు ఉన్నను సువర్ణ రజతమూర్తులైన శుభ ఫలితమునే యిత్తురు. తామ్ర, లోహ మూర్తులైన శుభ స్థానము లందున్నను దుష్టఫలితమునే యిత్తురు. శుభ గ్రహములకు సువర్ణ, రజతమూర్తులును పాప గ్రహములకు తామ్ర, లోహ మూర్తులును బలము గలిగియుండును.

గ్రహదోష శాంతికై ధరించు రత్నములకు ప్రత్యామ్నాయములు

గ్రహదోషశాంతి కొఱకు రత్నములను ధరించు శక్తిలేనివారు వాటికి ప్రత్యామ్నాయముగా – ఈ ఓషధుల వేళ్ళను ధరించ వచ్చును. **రవికి** బిల్వమూలము, **చంద్రునకు** క్షీరికామూలము, **కుజునకు** నాగజిహ్వామూలము, **బుధునకు** విధార మూలము, **గురువునకు** భాంగీమూలము, **శుక్రునకు** సింహపుచ్ఛమూలము, **శనికి** విచ్ఛోలమూలము; **రాహువునకు** చందనపుమూలము; **కేతువునకు** అశ్వగంధ మూలము.

వివాహ ప్రకరణము

వివాహ యోగ్యా యోగ్య సంబంధములు

కూటస్థ పురుషుని నుండి నాల్గవ పురుషుడు నాల్గవ స్త్రీని, అయిదవ స్త్రీని వివాహము చేసికొనవచ్చును. చతుర్థ పురుషుడు షష్ఠ స్త్రీని పరిణయ మాడరాదు. పంచమ పురుషుడు పంచమ స్త్రీని వివాహమాడరాదు. ఈ పంచమ స్త్రీ పంచమ పురుష వివాహము తండ్రి వరస కూడదనియు, తల్లి వరస ఉత్తమమని కొందరి మతము.

పంచమః పంచమీం కన్యాం నోద్వహేదితి యద్వచః ।
పితృపక్షే నిషేధోయం మాతృపక్షే న తద్భవేత్ ॥

తృతీయ పురుషునికి తృతీయ స్త్రీని వివాహము చేయవచ్చునని, చేయకూడదని రెండు మతములు ఉన్నవి. సప్త పురుషానంతరము సామాన్య బంధు సంబంధము వలెనే వివాహము చేయవచ్చును. **సప్తజనా దూర్ధ్వం పరేషా మివ.**

వివాహమునకు త్రిజ్యేష్ఠా విచారము

జ్యేష్ఠులైన స్త్రీ పురుషులకు జ్యేష్ఠ మాసమందు వివాహము చేయకూడదు. జ్యేష్ఠ మాస మందైనను, జ్యేష్ఠా నక్షత్రమందైనను పుట్టిన వధూవరులకును జ్యేష్ఠ మాసమందు వివాహము అశుభము. జ్యేష్ఠులైన స్త్రీ పురుషులకు రాశి మిత్రత్వము గాని, మాసాధిపతుల మిత్రత్వము గాని యున్న యెడల వారికి వివాహము శుభావహమని మన్వాదుల యభిప్రాయము.

గండ నక్షత్రమున పుట్టిన కన్యాఫలము

మూలా నక్షత్రమున పుట్టిన స్త్రీ మామకు కూడదనియు, ఆశ్లేష యందు బుట్టిన స్త్రీ అత్తకు గూడదనియు సామాన్యముగ చెప్పినను మూల 4 వ పాదమందు బుట్టిన స్త్రీ మామకు మారకురాలనియు, ఆశ్లేష 1 వ పాద మందు బుట్టిన స్త్రీ అత్తకు మారకురాలనియు కాలామృతకారుని యభిప్రాయము. చిన్తామణి గ్రంథకర్త అభిప్రాయమిందుకు విరుద్ధముగా నున్నది. మూల 4

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

వ పాదమందు పుట్టిన స్త్రీ మామకు, ఆశ్రేష 1 వ పాదమందు పుట్టిన స్త్రీ అత్తకు శుభకరమని చింతామణికర్త యభిప్రాయము. నారద వచనము గూడ నిట్లే చెప్పుచున్నది.

సుత స్సుతా వా నియతం శ్వశురం హంతి మూలజా ।
తదన్త్య పాదజో నైవ తథాశ్లేషాద్య పాదజః ॥

విశాఖ 4వ పాదమున జన్మించిన స్త్రీ మరిది నాశకర్త్రియని చింతామణికారుని అభిప్రాయము. కాలామృతకారుడు పాదవివక్ష చేయక '**ఇంద్రాగ్ని ప్రభవా వివాహ సమయే హన్త్యేవ సా దేవరం**' అని చెప్పియున్నాడు. జ్యేష్ఠా నక్షత్రమున బుట్టిన స్త్రీ భర్త జ్యేష్ఠ సోదరునికి మారకురాలు. '**జ్యేష్ఠరజా శ్రేష్ఠజం**'. ఈ గండర్ష దోషము స్త్రీ, పురుషులకు సమానమని కొందరి మతము. '**ఏతేష్వపి భేషు జాత పురుషో హన్తీతి కేచిజ్జగుః**' కొందరీ దోషము పురుష పర్యాయము గాదని చెప్పుచున్నారు.

మూలా సార్ప విశాఖాసు జ్యేష్ఠభే చోద్భవః పుమాన్ ।
న దోష కృద్వివాహేషు స్త్రియ స్సర్వత్ర వర్జయేత్ ॥

వివాహ పొంతనలు

బ్రాహ్మణులకు గ్రహమైత్రి, క్షత్రియులకు గణకూటము, వైశ్యులకు స్త్రీ దీర్ఘము, శూద్రాదులకు యోని పొంతన ముఖ్యము.

వివాహానంతర వధూ సంబంధ మాస దోషములు

వివాహానంతరమున స్త్రీ మొదటి జ్యేష్ఠ మాసమున భర్తృ గృహమున నున్న భర్తయొక్క జ్యేష్ఠ సోదరునకు హాని. మొదటి ఆషాఢమందు భర్త తల్లికి, మొదటి పుష్యమాసమున భర్తయొక్క తండ్రికిని, మొదటి క్షయమాసమున భర్తృ గృహముననున్న ఆమెకును, మొదటి చైత్ర మాసమున తన పితృగృహమున నున్న ఆమె తండ్రికిని హాని కలుగును. పిత్రాదుల అభావమందు కన్యక ఆయా మాసములందు ఆయా గృహముల యందున్నప్పటికిని దోషమేమియు నుండదు.

గ్రహముల మిత్రత్వ, సమత్వ, శత్రుత్వ నిర్ణయ చక్రము

గ్రహములు	మిత్రులు	సములు	శత్రువులు
రవి	చం, కు, గు	బు	శు, శ
చంద్ర	ర, బు	కు, గు, శు, శ	- - -
కుజ	ర, చం, గు	శు, శ	బు
బుధ	ర, శు	కు, గు, శ	చం
గురు	ర, చం, కు	శ	బు, శు
శుక్ర	బు, శ	కు, గు	ర, చం
శని	బు, శు	గు	ర, చం, కు

మృత్యు షడష్టకములు

మేషం	-	కన్య	
వృషభం	-	ధనుస్సు	
మిథునం	-	వృశ్చికం	
కర్కాటకం	-	కుంభం	
సింహం	-	మకరం	
తుల	-	మీనం	

ప్రీతి షడష్టకములు

మేషం	-	వృశ్చికం	
వృషభం	-	తుల	
మిథునం	-	మకరం	
కర్కాటకం	-	ధనుస్సు	
సింహం	-	మీనం	
కన్య	-	కుంభం	

దుఃఖ ద్విర్ద్వాదశములు

మేషం	-	వృషభం	
వృషభం	-	మిథునం	
మిథునం	-	కర్కాటకం	
తుల	-	వృశ్చికం	
ధనుస్సు	-	మకరం	
కుంభం	-	మీనం	

ప్రీతి ద్విర్ద్వాదశములు

మేషం	-	మీనం	
కర్కాటకం	-	సింహం	
సింహం	-	కన్య	
కన్య	-	తుల	
వృశ్చికం	-	ధనుస్సు	
మకరం	-	కుంభం	

అశుభ నవపంచకములు

మేషం	-	ధనుస్సు	
వృషభం	-	మకరం	
మిథునం	-	తుల	
సింహం	-	ధనుస్సు	
తుల	-	కుంభం	
వృశ్చికం	-	మీనం	

శుభ నవపంచకములు

మేషం	-	సింహం	
వృషభం	-	కన్య	
మిథునం	-	కుంభం	
కర్కాటకం	-	మీనం	
కన్య	-	మకరం	
వృశ్చికం	-	కర్కాటకం	

యోనిమైత్రి

ముంగిస	-	పాము	కుక్క	-	లేడి
ఏనుగు	-	సింహము	గుఱ్ఱము	-	మహిషము
మేక	-	కోతి	గోవు	-	వ్యాఘ్రము
పిల్లి	-	ఎలుక	ఇవి పరస్పర విరోధయోనులు.		

ఏకనాడీ దోష పరిహారము

ఉత్తరా శతతారా చ పూర్వాభాద్రా పునర్వసూ ।
రౌద్రీ మూలాశ్వినీ సప్త ఏకనాడీ న దోషభాక్ ॥

అశ్విని, ఆర్ద్ర, పునర్వసు, ఉత్తరఫల్గుని, శతభిషం, పూర్వాభాద్ర, మూల, అశ్విని ఈ నక్షత్రములకు ఏకనాడీ దోషము లేదు.

మధ్యైకనాడీ దోష పరిహారము

తోయానురాధా వసు పుష్య చిత్రాః భగేందుభే యస్య నరస్య సప్త ।
మధ్యైకనాడీ న హి నాడిదోషాః అరుంధతీ మేవ యథా వశిష్ఠః ॥

పూర్వాషాఢ, అనూరాధ, ధనిష్ఠ, పుష్యమి, చిత్ర, పూర్వఫల్గుని, మృగశిర ఈ నక్షత్రములకు మధ్యైకనాడీ దోషము లేదు.

పార్శ్వనాడీ దోష పరిహారము

వహ్ని ర్విశాఖ సార్పా చ శ్రవణే చ మఘా తథా ।
ఉత్తరాషాఢ రోహిణ్యాం పార్శ్వనాడీ న దోషభాక్ ॥

కృత్తిక, రోహిణి, ఆశ్రేష, మఘ, విశాఖ, ఉత్తరాషాఢ, శ్రవణం ఈ నక్షత్రములకు పార్శ్వనాడీ దోషము లేదు.

జన్మరాశి, నామరాశి విచారము

వరుని జన్మనక్షత్రమును, కన్య జన్మ నక్షత్రమును చూచుట శ్రేష్ఠము. కన్యకు జన్మనక్షత్రము లేనిచో వరుని జన్మనక్షత్రమును, కన్య నామ నక్షత్రమును బట్టి చూడాలి. వరునకును జన్మ నక్షత్రము లేనిచో ఇరువురకు నామ నక్షత్రములను చూడాలి. ఇదియును కుదరని పక్షమున కన్యకకు పేరు మార్చవలెను.

కన్యకకు పేరుమార్చుట

పెండ్లివేళ వధువు పేరు మార్పు చేయదలచినచో తెల్ల ఆవాలను నీటితో ఒక నూతన కలశమున నింపి దూర్వాశ్వత్థ దళములచే దానిని మూసి అందలి శుద్ధోదకమును ఒక ముత్తైదువచే కన్యపై సంప్రోక్షింపజేసి పిమ్మట పాత పేరును పరిహరించి శుభకరమగు నామాంతరమును పెట్టవలయును.

ధర్మశాస్త్ర విశేషములు

అభ్యంగ విధి నిషేధములు

అశ్విని, ఆర్ద్ర, జ్యేష్ఠ, శ్రవణ నక్షత్రములు, రాత్రికాలము, వ్యతీపాత మహాపాత దినములు, వైధృతి యోగము, 1, 6, 8, 11, 12, 14, 15, 30 తిథులు, మాస సంక్రమణములు, వ్రత దినములు, స్వకర్తృక శ్రాద్ధదినములు, దీక్షా దినములు, యాత్రా దినములు, మృతాశౌచ మధ్యకాలము, ఆది, మంగళ, గురు, శుక్రవారములు నిషిద్ధములు. శిశు వృద్ధ రోగుల విషయమున దూర్వాది ద్రవ్యాంతర యుతమైన తైలముతో అభ్యంగము శుభప్రదము. ఆదివారము గరికె, గురువారము పుష్పము, శుక్రవారము గోమయము, మంగళవారము మృత్తికయు తైలముతో చేర్చి యభ్యంగము చేయవచ్చును.

ఆదివారమున అభ్యంగము దుఃఖప్రదము; సోమవారమున కాంతిదము; మంగళవారమున మరణము నిచ్చును; బుధవారమున కీర్తి సంపదలనిచ్చును; గురువారమున శత్రువృద్ధి; శుక్రవారమున రోగప్రదము; శనివారమున భోగారోగ్య వృద్ధిని, సిరిసంపదలను యశస్సును నొసగును.

వివాహాది శుభకార్యముల ఆద్యంత దినములలో, అశ్వయుజ బహుళ చతుర్దశి, అమావాస్య, కార్తిక శుద్ధ పాడ్యముల యందును, మకర సంక్రమణమునకు పూర్వ దినమందును, ఆశౌచము పూర్తి అయిన దినమందును, చైత్ర శుద్ధ పాడ్యమి (చాంద్ర సంవత్సరాది) నాడును, దుష్ట సమయ తిథి వార నక్షత్రాదుల యందైనను అభ్యంగము విధిగా ఆచరింపవలెను. ధనకాముడు అగువాడు శుక్రవారమున మధ్యాహ్నము అభ్యంగము చేయవలయును.

దంతధావనము

ఆది, మంగళ, శుక్ర, శనివారములయందు దంతకాష్ఠములును, నవమి, ద్వాదశి, చతుర్దశి, పూర్ణిమ, అమావాస్య తిథుల యందును, శ్రాద్ధ దినమందును దంత ధావనము చేయరాదు. వివాహము, ఆశౌచములందు, సంక్రాంతి వ్యతీపాతలందు, జన్మదినమందు దంతధావనము వర్జింపవలెను. దంతధావన ప్రత్యామ్నాయము నీటిని 12 పర్యాయములు పుక్కిలించవలెను.

శ్రాద్ధకర్త, శ్రాద్ధభోక్తలు వర్జింపవలసినవి

దంతధావన తాంబూలే తైలాభ్యంగ మభోజనమ్ ।
రత్యౌషధ పరాన్నం చ శ్రాద్ధకృత్పష్ట వర్జయేత్ ॥
పునర్భోజన మధ్వానం యాన మాయాస మైథునమ్ ।
దానం ప్రతిగ్రహో హోమం శ్రాద్ధభుక్ష్పష్ట వర్జయేత్ ॥

గర్భిణీపతి నియమములు

భార్య గర్భిణియై ఆరుమాసములు నిండిన తరువాత భర్త వపనము, మైథునము, శ్రాద్ధభోజనము, తీర్థ సేవనము, గృహ నిర్మాణము, సముద్ర స్నానము, పుత్రుని చౌలము, వృక్షములను ఛేదించుట, ప్రేతవాహనము, విదేశ గమనము, గోళ్ళు తీయుట, ముఖ క్షౌరాదులను విసర్జించ వలెను.

పంచాయతన విషయము

గృహమందు లింగ ద్వయమును, సాలగ్రామ ద్వయమును, సూర్య ద్వయమును, శంఖ ద్వయమును, శక్తిత్రయమును, గణేశ త్రయమును, భగ్నమైన ప్రతిమను అర్చించరాదు. మత్స్యకూర్మాది దశకము అర్చింపరాదు. సాలగ్రామములను 4,6,8,... ఇట్లు సమసంఖ్యగ పూజింప వచ్చును. 3,5,... ఇట్లు విషమ సంఖ్యగ సాలగ్రామములను అర్చించరాదు. విషమ సంఖ్యయైనను ఒక సాల గ్రామము అర్చింపవచ్చును. సాలగ్రామ శిల భగ్నమైనను సచక్రకమైన పూజనీయము.

తులసీ గ్రహణమునకు కూడని దినములు, సమయములు

రాత్రులందు, ద్వాదశి యందును, శ్రవణా నక్షత్రమందును, వైధృతి వ్యతీపాతల యందును, సంధ్యా సమయము లందును, పర్వ ద్వయమందును, సంక్రాంతులందును, ఆది, మంగళ, శుక్రవారము లందును తులసీ దళములను త్రుంచరాదు. తులసీ దళములను కోయునప్పుడు **తులస్యమృత జన్మాసి సదా త్వం కేశవప్రియే । కేశవార్థం చినోమి వరదా భవ శోభనే ॥** అను మంత్రమును పఠియంపవలెను.

ఉసిరికాయలను వాడుట యందు నిషేధములు

అష్టమి, నవమి, చతుర్దశి తిథులలోను, పర్వములు, ఆది వారములు, రాత్రికాలము నిషేధము. కార్తిక పౌర్ణమినాడే క్రొత్త ఉసిరికాయలను గ్రహించవలెను. అంతకు పూర్వమందు పనికిరాదు.

సంధ్యావందనాది నిత్య కర్మల యందు సంకల్పము

స్నాన సంధ్యా జప హోమ బ్రహ్మ యజ్ఞ పితృతర్పణ వైశ్వదేవ దేవతార్చనాది నిత్య కర్మలయందు సూర్యోదయ కాలిక తిథినే ఆ దినమంతయు సంకల్పమున చెప్పుకొనవలెను. వృద్ధియందు ఒక తిథి రెండు దినముల సూర్యోదయ కాలములకు వ్యాపించి యుండును. అపుడా రెండు దినముల యందును నిత్యకర్మలకు ఆ తిథినే సంకల్పమున జెప్పుకొనవలెను.

జనన మరణ అభ్యంగన యాన సముద్రస్నానముల యందును, వివాహాది నైమిత్తిక కర్మలందును తాత్కాలిక తిథిని సంకల్పమున జెప్పుకొనవలెను.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

శూన్యతిథులయందు చేయదగినవి

శూన్యతిథిలో చేయదగిన పైతృకాదులను, జాతాశౌచ మృతాశౌచాదుల వలన ఆగిపోయిన ప్రత్యాబ్దికాదులను, ఊన త్రయాదులను శూన్య తిథియందైనను జరుపకొనవలెను. అట్లు జరుపునపుడు సంకల్పమున మరునాటి తిథినే చెప్పుకొన వలెను.

శూన్యతిథులయందు వర్జింపవలసినవి

శూన్యతిథి యందు సీమంత వ్రత చౌల నామకరణ యాత్రా వివాహ విద్యాస్వీకరణ ఆధాన యజ్ఞములను, వాపీకూప తటాక నిర్మాణములను, మంత్రానుష్ఠానారంభమును, దర్శాబ్దిక మాసికములను జరుపరాదు.

ద్విపుష్కర యోగః

ఆది మంగళ శనివారాలు, విదియ సప్తమి ద్వాదశి తిథులు, మృగశిర చిత్త ధనిష్ఠ (ద్విపాద) నక్షత్రాలు కలసినపుడు ద్విపుష్కర యోగం అనబడును. ఈ రోజుల్లో వస్తువు పోయినా, లాభించినా ఆ క్రియలు మరల జరుగుతాయి.

త్రిపుష్కర యోగః

ఆది మంగళ శనివారాలు, విదియ సప్తమి ద్వాదశి తిథులు, కృత్తిక పునర్వసు ఉత్తర విశాఖ ఉత్తరాషాఢ పూర్వాభాద్ర (త్రిపాద) నక్షత్రాలు కలిస్తే త్రిపుష్కర యోగం. ఈ రోజుల్లో కలిగిన మృతి, వస్తు లాభనష్టాలు మొదలగు క్రియలు మరల మరల జరుగుతాయి.

గురు శుక్ర మౌఢ్యములందు వర్జింపవలసినవి

ఉపనయనము, వివాహము, చేలము, కర్ణవేధ, మంత్ర దీక్ష, దేవతా ప్రతిష్ఠ, నూతన గృహప్రవేశము, నూతన గృహారంభము, షోడశ మహా దానము, సోమయాగం, చాతుర్మాస్య వ్రతం, సమావర్తనము, ప్రప్రథమ తీర్థయాత్ర, దేవ దర్శనములు, సంన్యాస స్వీకారము.

గురు శుక్ర మౌఢ్యములందు చేయతగినవి

గర్భాధానము, పుంసవనం, జాతకర్మ, నామకరణం, అన్న ప్రాశనము, నిష్క్రమణము, జీర్ణ గృహప్రవేశము, నూతన వధూ ప్రవేశము, నిత్యయానము, గంగా గోదావరీ తీర్థయాత్రలు.

నామ నక్షత్రములయందు చేయదగినవి

యుద్ధము, క్రయ విక్రయాది వ్యవహారము, క్షేత్రార్వణము, నగరార్వణము, గ్రామార్వణము చూచునపుడు జన్మనక్షత్రము కంటే నామనక్షత్రమే ఫలదమగును.

జన్మ నక్షత్రమందు జేయదగినవి

జన్మ నక్షత్రము నిషేకము, యాగము, చౌలకర్మ, అన్నప్రాశన, వ్యవసాయ, ఉపనయన, పట్టాభిషేక, అక్షరాభ్యాస, భూసంపాదన యందు శుభకరము. స్త్రీలకు వివాహ విషయమై జన్మ నక్షత్రము శ్రేష్ఠము.

జన్మ నక్షత్రమందు వర్జింపవలసినవి

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాధానము, శ్రాద్ధము, క్షౌరకర్మ, ఔషధసేవ, ప్రయాణము, వివాహము (పురుషులకు) లందు అశుభప్రదము.

పుర శుక్ర దోషము - అపవాదము

సూతనవధువు, గర్భిణీస్త్రీ, శిశుసహితయగు స్త్రీయును, శుక్రుడు తూర్పున నున్నప్పుడు పశ్చిమము నుండి వాయవ్యము నకు, ఉత్తరమునకు, ఈశాన్యమునకు, తూర్పునకు ప్రయాణము చేయకూడదు. శుక్రుడు పశ్చిమమున నున్నపుడు తూర్పునుండి ఆగ్నేయమునకు, దక్షిణమునకు, నైర్ఋతికి, పశ్చిమమునకు ప్రయాణము చేయగూడదు. ఈ దోషము భారద్వాజ, వశిష్ఠ, వాత్స్య, భృగు, అత్రి, ఆంగిర, కాశ్యప, గార్గ్య, గౌతమ గోత్రజుల కును, యాచకులకును, ఒక ఊరిలో ఒక గృహము నుండి మరొక గృహమునకు పోవువారికిని, వివాహమునకు పోవువారలకు, దేశోపద్రవ సమయమునను, దుర్భిక్ష సమయమునను, మహా యోగులకును, ఆర్తులగు వారికిని వర్తించదు.

అధికమాసమున చేయదగినవి - తగనివి

అధిక మాసమందు నిత్య నైమిత్తిక కర్మములు చేయదగినవి. ఉపవాస, ఏకభుక్త, నక్త, యాచిత, దాన వ్రతములనెడు దేవ కార్యములు ఆరును, ఆధానమును, అపూర్వ తీర్థ గమనమును, నామకరణ, అన్నప్రాశన, చౌల, అక్షరాభ్యాస, ఉపనయన, వివాహాదులును, రాజాభిషేకమును, నూతనానుష్ఠానమును, సర్వప్రతిష్ఠ ఉత్సవాదులును, సర్వ ప్రాయశ్చిత్తమును, ఆశ్రమ స్వీకారమును, కాల సహజమైన కామ్య కర్మలును విడువదగినవి.

స్వప్న విషయములు

పగటి నిద్రయందును, వాత ప్రకోపములందును వచ్చు కలలను పట్టించుకొన నవసరము లేదు. రాత్రి 1 ఝామయినచో 1 సంవత్సరము లోపున ఫలము, 2వ ఝామునందయిన 3 నెలల లోపున, 3వ ఝామునందయిన 1 నెలలోను, అరుణోదయ మందైన 10 రోజులలోను, వేకువ వేళయందైన ఆ రోజే ఫలము నిచ్చును. సుస్వప్నము వచ్చిన తర్వాత నిద్రింపగూడదు. దుస్స్వప్నమైనచో కాళ్ళుచేతులు ప్రోక్షించుకొని పరమేశ్వరుని ధ్యానించి నిద్రింపవలెను.

సుస్వప్నములు

మేడలు, పర్వతములు, పుష్ప వృక్షములు, రథములు, ఏనుగులు, గుఱ్ఱములు... వీనిని ఎక్కినట్లును, అద్దము చూచినట్లును, ప్రభువుతో మాట్లాడినను, చంద్ర సూర్యులను చూచినట్లును, అమేధ్యంలో పడినట్లును, తెల్లని వస్తువులను చూచినట్లును, దేవతా స్త్రీలతో సంభోగించినట్లును, తనకు కల్యాణమైనట్లును, పసుపు కుంకుమాదులచే అలంకారములు ధరించినట్లును, తాను మృతి చెందినట్లును, వేదాధ్యయనము చేసినట్లును, గంగాస్నానము చేసినట్లును, దేవతలు, గోవులను చూసినట్లును, రక్తము చూసినట్లును, పరుల గృహము కాలినట్లును, నరమాంసం భుజించినట్లును, క్షీర పానము చేసినట్లును, తానేడ్చినట్లును, సురాపానము చేసినట్లును ఇత్యాది శుభ స్వప్నములు, ద్రవ్యలాభము, శుభమును కలుగజేయును.

దుస్స్వప్నములు

సర్పము, నక్క, పంది, గాడిద మొదలైన క్రూర జంతువులు, నువ్వులు, నూనె, ఆముదము, ఎముక, ప్రత్తి, నిప్పు, ఇనుము, మురికినీళ్ళు పడిన ఇల్లు, వీటిని చూచినను, సముద్రమందు ఉండుట, బురదయందు మునుగుట, ఖైదగుట, రైలు నుండి పడుట, తుపాకి దెబ్బ తగులుట, మృతవార్త వినుట, క్షుర కర్మ చేసుకొనుట, విధవను, వైద్యుని చూచుట, మృగముతో రమించుట, పక్వమాంస భోజనము ఇత్యాది దుస్స్వప్నములు ధనహాని, దరిద్రమును, రోగమును, ఆపదలను కలుగజేయును.

బల్లి పాటునకు ఫలములు

శిరస్సు – కలహము, ముఖము – బంధుత్వము, కనుబొమ్మల నడుమ – రాజానుగ్రహము,
పైపెదవి – ధన వ్యయము, క్రిందపెదవి – ధనలాభము,
ముక్కు చివర – రోగము, కుడిచెవి – దీర్ఘాయువు,
ఎడమ చెవి – వర్తక లాభము, నేత్రములు – ఖైదు,
గడ్డము – రాజదండనము, నోరు – భయము,
కంఠము – శత్రుహాని, కుడిభుజము – ఆరోగ్యము,
ఎడమభుజము – స్త్రీ సంగమము, కుడిముంజేయి – కీర్తి,
ఎడమ ముంజేయి – రోగము, స్తనయుగ్మము – ధాన్యలాభం,
రొమ్మునను, నాభి – ధనలాభం, గోళ్ళు – ధనవ్యయము,
లింగములు – దారిద్ర్యము, జుట్టుకొన – మృత్యువు.
ఈ ప్రదేశములలో తొండ పాకినను ఫలమిటులనే ఉండునని తెలిసి కొనవలయును.

అవయవములు అదరుట వలన ఫలము

కుడిపక్క అదిరిన మేలు. ఎడమ పక్కన మధ్యన ఫలము. నడి నెత్తిన మృష్టాన్నము, నొసలు మేలు, కుండిచంప రాజభయం, ఎడమ చేయి ఉద్యోగం, స్త్రీలకు కుడికన్ను కీడు, ఎడమ కన్ను మేలు. రెండు కన్నులు అదిరిన మేలు. ముక్కు రోగం. పై పెదవి కలహము. కింది పెదవి భోజన సౌఖ్యము. గడ్డము లాభము. కుడి చెక్కిలి ధనము. ఎడమ చెక్కిలి దొంగల భయం. కుడి భుజము సంభోగం. ఎడమభుజము కీడు. రొమ్ము ధనము. చేతులు వాహన బలం, అరచేయి సంతానం. కుడి తొడ రాజ విజయము. మోకాళ్ళు ధాన్యలాభము. అరికాళ్ళు సౌఖ్యము. ప్రక్క ఆభరణ ప్రాప్తి.

శకున రత్న పంచము

నల్లమచ్చల పిచ్చుక, కుక్క, కాకి, గువ్వ, ఆడనక్క. వీటికి సాధ్యపడినపుడు ఆహారము పెట్టవలెను. ఎన్నడు కొట్టరాదు

కార్యసిద్ధికి సూచనలు

1. ఏ పని మీదనైన బయలుదేరినపుడు కన్పించు పక్షులు, జంతువులు తన ఎడమ నుండి కుడివైపునకు పోవుట.
2. ఏ జంతువయిన ఆహారమందుకొనుచుండగా గమనించుట. (గడ్డి, గింజలు తినుచున్నచో కార్యము సుగమము)
3. పెరుగు, నెయ్యి, పచ్చగడ్డి, అక్షతలు, నిండుకుండ, పండ్లబుట్ట, గంధం, అద్దము, మాంసము, చేపలు. ఆవుపేడ, తేనె, వీణ, పూలు, గొడుగు, క్రొత్త బట్టలు, ఏనుగు, గొఱ్ఱె, పట్టుబట్టలు, ధాన్యము, కూరగాయలు,
   వీనిపేర్లు వినిపించుట, ఇవి కనిపించుట.
4. మద్దెల, డోలు, భేరి, సంగీతము, వేద ధ్వని, చెవులకు ఇంపుగా విన్పించుట.
5. ఎడమ వైపు నుండి ఏడుపు వినిపించుట.
6. వెనుక నుండి వెళ్ళు అను మాట, ముందు నుండి (రా) అను మాట వినిపించుట.
7. పసిపిల్లలు తుమ్ముట.
8. ఎడమ చెవి ప్రక్కన తుమ్ముట.
9. ఎడమ కంటి కెదురుగా తుమ్ముట.

కార్య భంగ సూచనలు

1. జంతువులు కుడివైపు నుండి ఎడమ వైపునకు పోవుట.
2. బొగ్గులు, బూడిద, కట్టెలు, మినుప సున్ని, దూది, తవుడు, ఊక, త్రుప్పు పట్టిన వస్తువులు, కంకర రాళ్ళు, నూనె, ఉప్పు, ఎండుగడ్డి, సంకెళ్ళు.
3. కాలు జారుట, మోకాలు మడత పడుట, ఏదియో తగులబోయి వెనుకకు జంకుట, దేహముపై బట్టలు జారుట.
4. పిల్లలు పోట్లాడుకొనుచు కన్పించుట, వారి పోట్లాట సవ్వడి విన్పించుట
5. దిగంబరులు, అవయవ లోపమున్నవారు, రజస్వల, గర్భవతి, పిచ్చి వాళ్ళు, రోగి, జుట్టు విరబోసిన వారు, ఏడ్చుచున్నవారు.
6. వెనుక నుండి (రా) అను మాట, ముందు నుండి (పో) అను మాట వినిపించుట.
7. తుమ్ము వినిపించుట. (జంతువుల తుమ్ము ప్రాణ ప్రమాదము)
8. కుడి కంటికి ఎదురుగా తుమ్ముట.
9. కుడిచెవి ప్రక్కన తుమ్ముట.(వరుస తుమ్ములు, కఫము తోడి తుమ్ములు ఫలితము నీయవు)

పుట్టుమచ్చల ఫలితాలు

పుట్టుమచ్చ నుదుటి కుడి భాగంపైనా, కుడి కణతమీదైనా వున్న ధనము, సంపదలు కలుగును. కుడి చెవి చివరనున్న నీటి గండము. కుడి చెవి మీద గాని, ఎడమ చెవి మీద గాని వున్న వారు ధనవంతులు, గౌరవనీయులు; కండ్ల ఎడమ కొలకుల యందున్న మనస్తాపం కలవారు అవుతారు. కను బొమ్మల పైన వున్న వివాహం త్వరగా అవుతుంది. ముక్కు రంధ్రముల కింద భాగంలో వుంటే అదృష్టవంతులవుతారు. ముక్కుపైన వుంటే ప్రయాణాలు బాగా చేస్తారు. కుడి బుగ్గపైన వుంటే యుక్త వయస్సులో వివాహం అవుతుంది. గడ్డంపైన వుంటే గొప్పవారు అవుతారు. పెదవులపైన వుంటే తిండిపోతులు అవుతారు. మెడపైన వుంటే భాగ్యవతి అయిన భార్య దొరుకుతుంది. మెడ కుడి పక్కన వుంటే చాలా గొప్పవారవుతారు. భుజము పైన వుంటే బాధ పొందుతారు. ఎడమ భుజముపైన వున్న జగడము లాడుతారు. కుడిచేతి పైన లేదా కుడి భుజముపైన వున్న బుద్ధిమంతులు, దూరదృష్టి ఉన్నవారు అవుతారు. చంకకు, గుండెకు దగ్గర వుంటే ధనవంతులు, గౌరవ నీయులవుతారు.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

చేతి మీద ఉన్నవారు. ఐశ్వర్యము కలిగి, పిల్లల వల్ల సుఖ సంతోషాదులు పొందుతారు. కుడి రొమ్ముపైన ఉన్నవారు మంచి తెలివి తేటలున్నవారై కష్టపడి పనిచేయువారై వుంటారు. రొమ్ము ఎడమ భాగంలో వుంటే దారిద్ర్యంచే బాధలు పొందుతారు. గుండెకు ఎడమ భాగమున వున్న దుర్మార్గులు, మోటుగా మాట్లాడతారు. తొందర స్వభావం గలవారు అవుతారు. కడుపు పైన వున్న తిండి పోతులవుతారు. కడుపు కింద భాగమున వున్న జబ్బుతో బాధపడుతారు. కడుపునకు ఎడమ పక్కన వుంటే సంతోషమును, మితిమీరిన సౌఖ్యాన్ని కోరతారు. కడుపు మధ్యభాగమున వున్న జబ్బుతో బాధపడతారు. మొలమీద వున్న వారు దరిద్రులవుతారు. ఎడమతొడ మీద వున్న సుఖ సంబంధమైన జబ్బుతో బాధపడతారు. కుడితొడపైగాని, అండాశయం మీద గాని వున్న చాలా ధనాన్ని కలిగి వుంటారు. లేదా వివాహం మూలకముగా కాని వివాహానంతరము గాని గొప్ప ధనవంతులవుతారు. మోకాలిపై వున్న స్త్రీ మంచి నడవడి కలిగి, ప్రేమ గల భర్తను కలిగి వుంటుంది. కుడి పాదం మీద కలవారు మంచి తెలివితేటలు గలవారును, మంచి వాక్‌చాతుర్యం, ఎడమ మోకాలిపై వున్న స్త్రీ మంచి సంతానవతి అవుతుంది. కాళ్ళ గుత్తుల మీదను, పాదాల మీదను వున్న పురుషులు, స్త్రీ స్వభావులుగాను, స్త్రీలు పురుష స్వభావులుగాను వుంటారు.

రజస్వలాశాంతి నక్షత్రాదులు

చైత్ర, జ్యేష్ఠ, ఆషాఢ, భాద్రపద, పుష్యమాసము లందును; శుక్ల కృష్ణ పక్షములలో పాడ్యమి, చవితి, నవమి, ద్వాదశి, చతుర్దశులయందును, అమావాస్య యందును; ఆది, మంగళ, శనివారముల యందును; మేష, వృషభ, కర్కాటక, మకరముల యందును, ధనుర్లగ్నాది యందును; భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్లేష, మఘ, పూర్వఫల్గుని, పునర్వసు, జ్యేష్ఠ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రములయందును; సంక్రమణము, గ్రహణము, వైధృతి, వ్యతీపాత, భద్రకరణము, సంధ్యాకాలము, నిద్రలోను రజస్వల యగునేని యథావిధిగ శాంతి చేసికొనవలెను. అట్లు చేసికొని తిరుగ మంచికాలమందు రజస్వలయగు వరకు గర్భాధానము చేయరాదు. భరణి, ఆశ్లేష, పూర్వఫల్గుని, పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రముల ప్రథమ పాదమందు భర్తృనాశము, ద్వితీయ పాదము పుత్రనాశము, తృతీయ పాదము ధననాశము, చతుర్థ పాదమందు అశుభము కలుగును.

కృత్తిక, ఆర్ద్ర, పునర్వసు, మఘ, జ్యేష్ఠ నక్షత్రముల ప్రథమ పాదమందు శుభము, ద్వితీయ పాదమందు 25 మందికి భోజనము పెట్టవలయును. 3,4 పాదములందు యథావిధిగా శాంతి చేసికొనవలెను. నక్షత్రము దుష్టమైనచో హోమ విధానముగా శాంతి చేయవలెను. నక్షత్రము మంచిదై తక్కినవి చెడువైనచో సామాన్య శాంతి చేయవలెను. పరిఘా యోగ పూర్వార్ధమున, దిగంబరురాలై యుండగను, తటాకాది జల మధ్యమున నున్నపుడును, ఉన్నత స్థలమందుండగను, గ్రామాంతరమందు ఉండగను, ఊరికి వెలుపలి ప్రదేశమునను, అర్ధరాత్రి యందును, ఉషఃకాలమందును, రజస్వల యగునేని సామాన్యశాంతి చేయవలెను. తిథికి తండులములు, వారమునకు శాకము, నక్షత్రమునకు ఆజ్యము, యోగమునకు ఫలము, కరణమునకు వస్త్రయుగ్మము దోషపరిహారార్థము ఋతు స్నానమైన పిమ్మట దానమొసగవలెను. దుష్టనక్షత్రాదుల యందు రజస్వల యగు కన్యక తాంబూల చర్వణము చేయగూడదు. పుష్పాదులను ధరింపరాదు. దుష్ట తిథ్యాదుల యందు రజస్వలయైన కన్యక ముఖమును భర్తయు, భర్త ముఖమును కన్యకయు చూడరాదు. అజ్ఞానవశమున చూచిరేని తిరిగి రజస్వల నక్షత్రము రాక మునుపే శాంతి చేసికొనవలెను. నేయి, దూర్వా తిలాక్షలతో ప్రత్యేకముగా 800 పర్యాయములు హోమము చేయవలెను.

జనసకాల నక్షత్రములు - శాంతులు

అశ్విని : 1వ పాదమందు శిశుజననమైన శిశువునకు, తండ్రికి దోషము. ఈ దోషము 3 మాసములుండును. హోమ శాంతి, నక్షత్ర నవగ్రహ జపములు, హోమములు, తర్పణములు, దానములు, మహాన్యాస పూర్వక ఏకాదశవార రుద్రాభిషేకము చేయవలయును. సువర్ణ దాన మొనర్పవలెను. 2, 3, 4 పాదములకు దోషము లేదు. అయినను తండ్రి శిశుముఖమును ఆజ్యములో చూడవలెను.

భరణి : 1, 2, 4 పాదములలో జన్మించిన వారికి దోషము లేదు. అయినను తండ్రిచే ఆజ్యా వేక్షణము చేయించ వలెను. 3వ పాదములో పుత్రజననమైన ఆ శిశువు నకు, తండ్రికిని – పుత్రికా జననమైన శిశువునకు, తల్లికిని దోషము. ఈ దోషము 27 రోజులుండును. హోమ శాంతి, రుద్రాభిషేక, నక్షత్ర, నవగ్రహ జప, హోమ, తర్పణ దానములు చేయవలయును.

కృత్తిక : మూడవ పాదములో పురుష జననమైన శిశువునకు, తండ్రికి, స్త్రీ జననమైన శిశువునకు, తల్లికి దోషము. హోమ శాంత్యాదులు జరుపవలెను. 1,2,4 పాదము లలో జననమైన దోషము లేనప్పటికిని తండ్రిచే ఆజ్యావేక్షణము చేయించవలెను.

రోహిణి : 1వ పాదము తల్లికి మేనమామలకు, 2వ పాదము తల్లికి, తండ్రికి, మేనమామలకు, 3వ పాదము తల్లికి, మేనమామలకు దోషము. 4వ పాదము మేనమామ లకు దోషము. ఈ నక్షత్రములో ఏ పాదమున జనన మైనను హోమ శాంత్యాదులు జరుపవలెను.

మృగశిర : శాంతులు అవసరము లేదు.

ఆర్ద్ర : శాంతులు అవసరము లేదు.

పునర్వసు: శాంతులు అవసరము లేదు.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

పుష్యమి : 1వ పాదము మేనమామలకు, 2,3 పాదములు తల్లి దండ్రులకు దోషము. యథావిధిగా హోమ శాంత్యాదికములు నిర్వర్తించవలెను. గంధపు చెక్కను దానమొనర్చవలెను. 4వ పాదము దోషము గాదు. అయినను తండ్రి శిశు ముఖమును ఆజ్యములో చూడవలెను.

ఆశ్లేష : 1వ పాదము దోషము లేదు. తండ్రి శిశుముఖమును ఆజ్యములో చూడవలెను. 2వ పాదము తండ్రికిని, ధనమునకు దోషము. 3వ పాదము తల్లికి దోషము. 4వ పాదము శిశువునకు తండ్రికి దోషము. యథావిధి హోమ శాంత్యాదికములు చేయవలెను. సువర్ణదాన మొనర్పవలెను.

మఘ : 1వ పాదము తండ్రికి, శిశువునకు దోషము. 2వ పాదము దోషము గాదు. 3వ పాదమున పురుష జననము తండ్రికి, స్త్రీజననము తల్లికి దోషము. యథావిధి హోమశాంత్యాదులు, సువర్ణ దానము చేయవలెను.

పూ.ఫల్గుని: అన్ని పాదములు సామాన్య దోషము. తండ్రి శిశు ముఖమును ఆజ్యము నందు చూడవలెను.

ఉత్తర : 1వపాదము తల్లితండ్రులకు, 4వ పాదము సోదరులకు దోషము. యథావిధి హోమ శాంత్యాదులు, తిలపాత్ర దానము చేయవలెను. రెండు, మూడు పాదములు సామాన్యశాంతి. తండ్రి ఆజ్యా వేక్షణము చేయవలెను.

హస్త : 3వ పాదమున పురుషజననమున తండ్రికి, స్త్రీ జనన మున తల్లికి సామాన్యదోషము. ఆజ్యావేక్షణము చేయవలెను.

చిత్ర : 1వ పాదము తండ్రికి, 2వ పాదము తల్లికి, 3వ పాదము సోదరులకు దోషము. యథావిధి హోమ శాంత్యాదికము లొనర్పవలెను. సువర్ణముతో మేక రూపమును చేయించి దానమొసగ వలెను. 4వ పాదములో జననమైన సామాన్యశాంతి చేసికొన వలయును.

స్వాతి : శాంతులు అవసరము లేదు.

విశాఖ : సామాన్య దోషము. ఆజ్యావేక్షణము చేయించవలెను.

అనూరాధ: శాంతులు అవసరము లేదు.

జ్యేష్ఠ : ప్రబలమైన దోషము. హోమశాంత్యాదికములు జరుప వలెను. **జ్యేష్ఠా నక్షత్ర గండములు :** 1వ భాగము తల్లి తల్లికి, 2వ భాగము తల్లితండ్రికి, 3వ భాగము మేనమామలకు, 4వ భాగము తల్లికి, 5వ భాగము శిశువునకు, 6వ భాగము పశువులకు, ధనమునకు 7వ భాగము ఉభయవంశములకు, 8వ భాగము వంశ నాశము, 9వ భాగము శ్వశరునకు, 10వ భాగము సర్వమునకు దోషము. మంగళవారముతో గూడిన జ్యేష్ఠయందు జననమైన జ్యేష్ఠ సోదరునకు హాని.

మూల : 1వ పాదము పుత్రజననమున తండ్రికి, పుత్రికా జనన మున పశువులకు దోషము. 2వ పాదము పుత్ర జనన మున తల్లికి దోషము. పుత్రికా జననమున సామాన్య సౌఖ్యము. 3వ పాదమున పురుష జననమున ధన నష్టము. పుత్రికా జననమున పితృపక్షమునకు హాని. 4వ పాదము పురుషజన్మమున సామాన్య దోషము. స్త్రీ జన్మమున మాతృపక్షమునకు చేటు. కాన ఏ పాదమున జననమైనను యథావిధిగా హోమ శాంతి, సువర్ణ మహిష ప్రతిమాదానము చేయవలెను.

మూలా నక్షత్ర గండములు : నక్షత్రాద్యంత ఘడియలు పన్నెండు భాగములు చేయగా 1. తండ్రికి, 2. తల్లికి, 3. సోదరులకు, 4. ఆడతోబుట్టువులకు, 5. మామకు, 6. మేనత్తకు, 7. పినతల్లికి, పెత్తల్లులకు, 8. మామకు, 9. శిశువునకు హాని, 10. దారిద్ర్యము, 11. రాజ్యలాభము, 12. భాగ్యము.

పూర్వాషాఢ : 1, 2, 4 పాదములలో శిశు జననమున సామాన్య దోషము. ఆజ్యావేక్షణము కర్తవ్యము. 3వ పాదము పురుష జననమున తండ్రికి, స్త్రీజననమున తల్లికి దోషము. హోమ శాంత్యాదులు చేయవలెను.

ఉత్తరాషాఢ: శాంతులు అవసరము లేదు.

శ్రవణం : శాంతులు అవసరము లేదు.

ధనిష్ఠ : శాంతులు అవసరము లేదు.

శతభిషం : శాంతులు అవసరము లేదు.

పూర్వాభాద్ర : సామాన్య దోషము. ఆజ్యావేక్షణము చేయవలెను.

ఉత్తరాభాద్ర : శాంతులు అవసరము లేదు.

రేవతి : మొదటి మూడు పాదములు దోషము లేదు. ఆజ్యా వేక్షణము మాత్రము చేయవలెను. నాల్గవ పాదమున పురుష జననమున తండ్రికి, స్త్రీ జననమున తల్లికి దోషము. కావున యథావిధిగ హోమ శాంత్యాదులు నిర్వర్తించవలెను.

జనన కాల దోష శాంతి

జనన కాలమందు దోషయుక్తమైన గ్రహములకు గ్రహ జప సంఖ్యలో 1/100 (ఉదా :- రవి గ్రహమునకు జపసంఖ్య 6000. కావున హోమసంఖ్య 60) హోమము చేయవలెను. ఇతర గ్రహములకు కూడ 11 చొప్పున చేయుట మంచిది. ఆశ్లేష నక్షత్రము అత్తగారి గండ మనియు, మఘ, మూల నక్షత్రములు మామగారి గండమనియు, విశాఖ నక్షత్రములో జన్మించినవారికి మరుదులు ఉండరని, జ్యేష్ఠా నక్షత్రములో జన్మించినవారికి బావగార్లు ఉండరని దోషములు చెప్పబడినను జననకాలము నందు శాంతి చేయించుకొన్న వారికి ఆ దోషములు పోవునని పెద్దల అభిప్రాయము.

అమావాస్య నాడు, గ్రహణము నందు జన్మించిన వేదోక్తమైన మంత్రములతో శాంతి చేయించుకొనవలెను. శిశువు నక్షత్రము (శుభ నక్షత్రమైనను) తండ్రి, తల్లి, అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ళ యొక్క నక్షత్రమదే అయినచో గూడ నక్షత్రమునకు 1000 జపము, 108 నక్షత్ర హోమము చేయించుకొనవలెను.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

రాశి గండములు

మీన మేషములు, కర్కాటక సింహములు, వృశ్చిక ధనుస్సుల సంధి అర్ధ ఘడియ. ఈ సమయమున జననమయిన నవగ్రహ జపము, నక్షత్ర జపము, అపమృత్యు జపము, హోమము, రుద్రాభిషేకము, అశ్వత్థ ప్రదక్షిణము, అన్నదానము యథావిధిగా జేసినచో శాంతి యగును. తిథి గండమునకు వృషభ ప్రతిమను, నక్షత్ర గండమునకు గోవు ప్రతిమను, లగ్న గండమునకు బంగారమును దానము చేయవలయును.

బాలారిష్ట దోషములు

జనన కాల లగ్నమునకు చంద్రుడు 8టను, కుజుడు 7టను, రాహువు 9టను, శని 1టను, గురువు 3టను, సూర్యుడు 5టను, శుక్రుడు 6టను, బుధుడు 4టను, కేతువు 12టను యున్న బాలారిష్ట దోషములు ఉండును. శిశువు జన్మ లగ్నమునకు 1,5,6,7,8,12 భావములలో పాప గ్రహములు ఉన్నను, లేక పాపగ్రహములచే చూడబడినను మరియు క్షీణ చంద్రుడు 12వ రాశి యందుండగా 1,8 భావములలో పాప గ్రహములుండినను బాలారిష్టములు అగును.

బాలారిష్ట దోష భంగం

శిశువు జన్మ లగ్నమునకు పై చెప్పిన భావములలో ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలవంతులగు శుభ గ్రహములు చూచినను, అలాగే కేంద్రము లందు అనగా 1-4-7-10 రాశులందు కనీసం ఒక శుభ గ్రహమైనను ఉన్నచో బాలారిష్ట దోషము తొలగి దీర్ఘాయుష్యము కలుగును.

త్రిక ప్రసవము

ముగ్గురు పుత్రుల పైన కన్య పుట్టినను, ముగ్గురు కన్యలపై పుత్రుడు పుట్టినను తల్లిదండ్రులకు, కులమునకును గొప్ప అరిష్టము, జ్యేష్ఠునకు ధన హానియు, దుఃఖమును సంభవించును. ఈ దోషము శాంతికై విధివిధానముగా హోమ శాంత్యాదులను చేయవలెను.

నామ నక్షత్రములు

చూ,చే,చో,లా	అశ్విని	రూ,రె,రో,తా	స్వాతి
లీ,లూ,లే,లో	భరణి	తీ,తూ,తే,తో	విశాఖ
ఆ,ఈ,ఊ,ఏ	కృత్తిక	నా,నీ,నూ,నే	అనూరాధ
ఓ,వా, వీ, వు	రోహిణి	నో,యా,యీ,యు	జ్యేష్ఠ
వే,వో, కా, కి	మృగశిర	యే,యో,భా,భీ	మూల
కూ,ఖం,ఙ్గ,చ్ఛ	ఆర్ద్ర	భూ,ధ,ప,ఢా	పూ.షాఢ
కే,కో,హ,హి	పునర్వసు	భే,భో,జా,జీ	ఉ.షాఢ
హూ,హే,హో,డా	పుష్యమి	జా,జె,జో,ఖ	అభిజిత్
డి,డూ,డే,డో	ఆశ్లేష	ఖి,ఖూ,ఖె,ఖో	శ్రవణం
మా,మి,మూ,మే	మఘ	గా,గీ,గూ,గే	ధనిష్ఠ
మో,టా,టి,ట	పుబ్బ	గో,సా,సి,సు	శతభిషం
టే,టో,పా,పి	ఉత్తర	సే,సో,దా,ది	పూ.భాద్ర
పూ,ష,ణ,ఠ	హస్త	దూ,ఇ,ఝ,ఢా	ఉ.భాద్ర
పే,పో,రా,రి	చిత్ర	దే,దో,చా, చీ	రేవతి

పైన పేర్కొనబడిన చూ,చే,చో,ల మొదలగు అక్షరములు క్రమముగా ఆయా నక్షత్రములకు 1,2,3,4 పాదములకు సంబంధించిన నామ ప్రథమ అక్షరములని తెలిసి కొనవలెను. ఉదా ॥ చెన్నయ్య అనే పేరుకు అశ్విని 2వ పాదము అగును. ఇట్లే అన్ని పేర్లకు తెలిసికొనవలెను. బ్రహ్మయామిళ ములో కొన్ని నక్షత్రములకు నామములు చెప్పబడినవి. ఆర్ద్ర 3 - జ్ఞానేశ్వర; పునర్వసు 1 - క్షేమ; ఉత్తర 3 - ఫణి; హస్త 2 - క్షేత్రపాల; చిత్త 4 - శ్రీధర; స్వాతి 1 - కృష్ణ; స్వాతి 3 - ద్రౌపది; మూల 3 - భీమ; పూర్వాషాఢ 3 - భైరవ.

నామరాశి గృహారంభ ప్రవేశములకును, వ్యాపారము నకును, మంత్రదీక్షకును, పునర్వివాహమునకును ఉపయోగించ వచ్చును.

మాసనామములు

మాసం	పురుష నామ	స్త్రీ నామ
చైత్రం	కృష్ణుఃు	భూదేవీ
వైశాఖం	అనంతఃు	కల్యాణీ
జ్యేష్ఠం	అచ్యుతఃు	సత్యభామా
ఆషాఢం	చక్రీ	పుణ్యవతీ
శ్రావణం	వైకుంఠఃు	రూపిణీ
భాద్రపదం	జనార్దనఃు	ఇందుమతీ
ఆశ్వయుజం	ఉపేంద్రఃు	చంద్రావతీ
కార్తికం	యజ్ఞపురుషఃు	లక్ష్మీ
మార్గశిరం	వాసుదేవఃు	వాగ్దేవీ
పుష్యం	హరిఃు	పద్మావతీ
మాఘం	గోవిందఃు	శ్రీదేవీ
ఫాల్గునం	పుండరీకాక్షఃు	సావిత్రీ

ఆశౌచ ప్రకరణము

(**జాతాశౌచము** = పురుడు, **మృతాశౌచము** = మైల, **సన్నిధానం** = ప్రాణం పోయే సమయములో ఆ వ్యక్తి దగ్గర ఉండటం లేదా ఆ ఇంట్లో ఉండటం లేదా శవదహనం లోపు శవదర్శనం చేయడం, **అసన్నిధానం** = పై సందర్భములో వేరేచోట ఉండడం, **పక్షిణి** = రోజున్నర, **స్రావాశౌచము** = గర్భధారణ అయి 4 నెలల లోపు జరుగు గర్భచ్యుతి, **పాతాశౌచము** = 5,6 నెలలలో జరుగు గర్భచ్యుతి)

01. గర్భధారణ అయి 3/4 నెలల లోపు గర్భస్రావమయిన తల్లికి మాత్రము 3/4 రోజులు స్రావాశౌచము ఉండును. తండ్రికి, జ్ఞాతులకు మాత్రము స్నానముతో శుద్ధి అగును.
02. గర్భధారణ అయిన 5,6 నెలలలో గర్భపాతమయిన తల్లికి మాత్రము నెల సంఖ్యను బట్టి అన్ని రోజులు మృతాశౌచము

ఉండును. తండ్రికి, జ్ఞాతులకు మాత్రము 3 రోజులు జాతాశౌచము ఉండును. మృతాశౌచము ఉండదు.

03. శిశువు ప్రాణముతో పుట్టి నాభిచ్ఛేదనకు పూర్వమున మరణించెనేని తల్లికి మాత్రము 10 రోజులు సంపూర్ణ మృతాశౌచము ఉండును. తండ్రికి, సోదరీసోదరులకు, జ్ఞాతులకు మృతాశౌచము స్నానముతోనే శుద్ధి అగును. కాగా, వీరందరకు 3 రోజులు జాతాశౌచము మాత్రము ఉండును.

04. శిశువు మృత ప్రసవమైనచో తల్లికి మాత్రము 10 రోజులు సంపూర్ణ మృతాశౌచము ఉండును. తండ్రికి, సోదరీ సోదరులకు, జ్ఞాతులకు సంపూర్ణ జాతాశౌచము ఉండును. కాగా, వీరందరకు మృతాశౌచము మాత్రము స్నానముతోనే శుద్ధి అగును.

05. శిశువు నాభిచ్ఛేదనమైన తరువాత 10 రోజుల లోపుల మరణించినచో తల్లికి మాత్రము 10 రోజులు సంపూర్ణ మృతాశౌచము ఉండును. తండ్రికి, సోదరీసోదరులకు, జ్ఞాతులకు జననాది శేషదినములతో జాతాశౌచము ఉండును. కాగా, వీరందరకు మృతాశౌచము మాత్రము స్నానముతోనే శుద్ధి అగును.

06. శిశువు దంతములు వచ్చు లోపు మరణించినచో జ్ఞాతులకు మృతాశౌచము స్నానమాత్రముననే శుద్ధి అగును.

07. శిశువు చూడాకర్మ లోపు మరణించినచో జ్ఞాతులకు 1 రోజు మృతాశౌచము ఉండును.

08. పిల్లవాడు ఉపనయనము అగు లోపల మరణించినచో తల్లి దండ్రులు, సోదరీసోదరులకు, జ్ఞాతులకు 3 రోజులు మృతాశౌచము ఉండును.

09. వివాహమైన స్త్రీ తండ్రి యింటిలో మరణించిన తల్లి, తండ్రి, సోదరులు, పెండ్లికాని అక్కచెల్లెళ్ళకు 3 రోజులు మృతాశౌచము ఉండును. పెండ్లియైన స్త్రీలకు స్నాన మాత్రముననే శుద్ధి అగును.

10. పెండ్లియైన స్త్రీకి తల్లిదండ్రుల మరణమున 3 రోజులు మృతాశౌచము ఉండును. అలాగే 4వ రోజునుండి 10వ రోజులోగా ఎప్పుడు విన్ననూ కూడా 3రోజులు మృతాశౌచము ఉండును.

11. సోదరీ సోదరుల మరణమున సోదరీ సోదరులకు సన్నిధానాసన్నిధానముల యందు 3 రోజులు మృతాశౌచము ఉండును.

12. **పురుషులకు, అవివాహిత స్త్రీలకు :-** అమ్ముమ్మ, తాతగారు, మేనమామ, పినతల్లి, పెత్తల్లి, మేనత్త, మేనల్లుడు, పెత్తల్లి పుత్రుడు, పినతల్లి పుత్రుడు, మేనమామ పుత్రుడు, మేనత్త పుత్రుడు, బావమరిది, దౌహిత్రుడు – వీళ్ళకు సన్నిధాన మందు 3 రోజులు మృతాశౌచము ఉండును. గ్రామాంతర మందు ఉన్నచో పక్షిణి. పక్షిణి కాలాతిక్రమణ మందు గ్రామాంతరముల నుండి వినినచో పగలయితే ఆ పగలు మృతాశౌచమును పాటించి రాత్రి స్నానం చేసిన శుద్ధి అగును. రాత్రి వినినచో ఆ రాత్రి మృతాశౌచమును పాటించి మరునాడు ఉదయము స్నానం చేసిన శుద్ధి అగును. (**వివాహిత స్త్రీలకు** స్నానమాత్రముననే శుద్ధి అగును.)

12. **పురుషులకు, అవివాహిత స్త్రీలకు :-** మేనమామ భార్యకు సన్నిధానములో పక్షిణీ. అసన్నిధానమున స్నానమాత్రము ననే శుద్ధి అగును. (**వివాహిత స్త్రీలకు** స్నానమాత్రముననే శుద్ధి అగును.)

13. భార్యా, సంతానం ఉండగా అత్తమామల మృతి యందు అల్లునకు సన్నిధానములో 3 రోజులు మృతాశౌచము ఉండును. అసన్నిధానమున 1 రోజు మృతాశౌచము ఉండును.

14. అల్లుని మృతి యందు సన్నిధానమందైన అత్తమామలకు 3 రోజులు మృతాశౌచము ఉండును. అసన్నిధానమందైన పక్షిణి ఆశౌచము ఉండును.

15. సవతి తల్లి, సవతి సోదరీ సోదరుల మరణములో వివాహిత స్త్రీకి సన్నిధానమునందొక 1 రోజు మృతాశౌచము ఉండును. అసన్నిధానమున స్నానమాత్రముననే శుద్ధి అగును.

16. సవతి కూతురు మృతియందు సవతి తల్లికి 1 రోజు మృతాశౌచము ఉండును.

17. తల్లిదండ్రులు చనిపోయినప్పుడు ప్రేత క్రియలు జరగనిచో పుత్రులు తాము బ్రతికియుండు కాలములో ఎప్పుడు విన్నను వారికి 10 రోజులు మృతాశౌచము ఉండును. ప్రేత కృత్యములైనచో 20 సం॥లలో ఎప్పుడు విన్నను 10 రోజులు మృతాశౌచము ఉండును.

18. దశరాత్ర జ్ఞాతులు ఎవరేని దశరాత్ర జ్ఞాతి మృతవార్తను 11 వ రోజు నుండి 3 మాసముల లోపల ఎప్పుడైనను వారికి 3 రోజులు మృతాశౌచము ఉండును. తదాది 6 మాసముల లోపల ఎప్పుడు విన్నను పక్షిణి మృతాశౌచము ఉండును. తదాది సంవత్సరము లోపల ఎప్పుడు విన్నను 1 రోజు మృతాశౌచము ఉండును. **మహానది అడ్డమున్నచో అతిక్రాంతాశౌచం ఉండదు** (అనగా పాటించనవసరము లేదు).

19. త్రిరాత్ర జ్ఞాతులకు త్రిరాత్రాతిక్రమణ మందు స్నాన మాత్రము ననే శుద్ధి అగును. (కొన్ని ప్రాంతములలో 4 వ రోజునుండి 10 వ రోజులోపు ఎప్పుడు విన్నను 1 రోజు మృతాశౌచమును పాటించు సంప్రదాయము కలదు.)

20. 10 రోజుల మృతాశౌచమును ఆచరించుచుండగా వేరొక 10 రోజుల మృతాశౌచము గాని, 3 రోజుల మృతాశౌచము గాని సంభవించినప్పుడు – మొదటి మృతాశౌచ శుద్ధితోనే నివృత్తి అగును.

21. 10 రోజుల జాతాశౌచమును పట్టుచుండగా 3 రోజుల మృతాశౌచము వచ్చినప్పుడు జాతాశౌచముచే నివృత్తి అగును. మృతాశౌచముచే అధిక జాతాశౌచము పోదు.

22. 10 రోజుల మృతాశౌచం మధ్య 10 రోజుల జాతాశౌచం వచ్చినచో మృతాశౌచముచే నివృత్తి అగును.
23. 10 రోజుల జాతాశౌచము మధ్య 10 రోజుల మృతాశౌచము వచ్చినచో మృతాశౌచముచే నివృత్తి అగును.
24. 10 రోజుల మృతాశౌచం పట్టుచుండగా 10వ రోజున రాత్రి వేళొక మృతాశౌచము వచ్చిననూ, మొదటి దానితోనే నివృత్తి అగును.
25. 10వ రోజు రాత్రి 3వ జామున (రాత్రి కాలమును 4 భాగములు చేయగా అందు మూడవది) వినిన 2 రోజులు, 4వ జామున అనగా సూర్యోదయాత్పూర్వమున వేరొక పూర్వ మృతిని వినిన 3 రోజులు మృతాశౌచము ఉండును.
26. పుత్ర పుత్రికా జనన సంబంధమగు జాతాశౌచమును ఆచరించుచుండగా వేళొక మృతాశౌచము వచ్చినచో తల్లిదండ్రులకు జాతాశౌచమే గాని మృతాశౌచము ఉండదు.

మృతి విషయకమైన దుష్ట తిథివార నక్షత్రములు

భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, పునర్వసు, మఘ, ఉత్తర, చిత్ర, విశాఖ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రముల యందును, 1,2,6, 7,11,12,13, 14,30 ఈ తిథుల యందును, ఆది, మంగళ, శుక్ర, శని వారముల యందును మృతి సంభవించిన గృహమునకు దోషము. కేవలం తిథి వలన దోషము లేదు. తిథివారముల వలన స్వల్పదోషము. తిథి, నక్షత్రముల వలన అర్ధదోషము, వార, నక్షత్రముల వలన సంపూర్ణ దోషము. ద్విపాద నక్షత్రములగు మృగశిర, చిత్రల యందును, రోహిణి, మఘలలో మరణము కలిగెనేని మూడు మాసములు, త్రిపాద నక్షత్రములగు కృత్తిక, పునర్వసు, ఉత్తరఫల్గుని, విశాఖ, ఉత్తరాషాఢలయందు మరణము కలిగెనేని 4 మాసములు, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, రేవతుల యందు మరణ మొందెనేని ఆ గృహమును 6 మాసములు విడువవలెను.

సర్పదంశమృతి

భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్లేష, మఘ, విశాఖ, మూల నక్షత్రములందు పాముకాటు వేసిన మరణము జరుగును.

అశౌచాంతరిత ప్రత్యాబ్దికమునకు కాలము

ప్రత్యాబ్దికాలకు జాతాశౌచము గాని, మృతాశౌచము గాని అడ్డువచ్చినచో శుద్ధిరోజున పెట్టుకొనవలెను. ఆ శుద్ధిరోజు నాడు శూన్యతిథి అయినచో, ఆ రోజు ఆబ్దికమును పెట్టకూడదు కాబట్టి మరునాడు ప్రత్యాబ్దికాదులను పెట్టుకొనవలెను. ఇట్లే సంవత్సర విమోచనమునకు, ప్రథమ ఆబ్దికములకును గూడ జాతాశౌచ, మృతాశౌచములు అడ్డువచ్చినచో శుద్ధిరోజు నాడు ముందుగా సంవత్సర విమోకమును, తరువాత ప్రథమ ఆబ్దికమును పెట్టుకొన వలెను. సంవత్సర విమోకమునకు శూన్యతిథి దోషము లేదు. అశౌచాంతరితము కానపుడు మృతతిథి నాడు ప్రథమ ఆబ్దికమును జరిపించవలెను. సంవత్సర విమోకమునకు తిథి ప్రధానము కాదు.

పితామహశ్రాద్ధం

పితామహి, పితామహులకు కర్మ చేయవలసి వచ్చునపుడు దహనాది సపిండీకరణాంతము 12 మాసికములను, సంవత్సర విమోకమును, ప్రథమ ఆబ్దికమును మాత్రం చేయవలెను. ద్వితీయాబ్దికము మొదలు ప్రత్యాబ్దికములను పెట్టనక్కరలేదు.

కర్తృనష్ట శ్రాద్ధం

నిస్సంతువులగు పినతండ్రి, పెదతండ్రులకు, అన్నదమ్ములకు, వీరి భార్యలకును తాను ఆబ్దికములు జరిపించవలెను. తన తరువాత తన కుమారులు జరిపించవలెను. అయితే తన కుమారులు, తన పినతండ్రి, పెదతండ్రులకు జరిపించనక్కర లేదు. అనగా చిన్నతాత, పెద్దతాతల ఆబ్దికాదులు జరిపించనక్కర లేదు.

అధికమాస మృతునకు ఆద్య శ్రాద్ధ నిర్ణయము

అధికమాస మృతునకు అధికమాసమునందే దహనాది దశాహాంతము వరకు జరిపించి, 11వ రోజునందు ఆద్య శ్రాద్ధమును, షోడశ శ్రాద్ధమును ప్రకృతిగా జరిపించి, 12వ రోజున సాపిండ్యము జరిపించవలెను. నిజమాసమృత తిథియందు అన్వాద్య మాసికమును పార్వణవిధిగ జరిపించి, నిజమాసము నందే ఊనమాసికమును పెట్టుకొనవలెను. ద్వితీయ మాసికమును నిజమాసమునకు రెండవమాసములో పెట్టుకొనవలెను.

అధికమాస త్రైపక్షికాది నిర్ణయము

మృతమాసమునకు రెండవ మాసము అధిక మాసమయితే అధికమాసములో త్రైపక్షికమును పెట్టుకొనవలెను. ఆరవమాసము అధికమాసము అయితే అధిక మాసమందే ఊనషాణ్మాసికమును పెట్టుకొనవలెను. ద్వాదశ మధికమయితే అధికమాసమునందే ఊనాబ్దికమును పెట్టుకొనవలెను. నిజమాసమందు త్రైపక్షిక, ఊన షాణ్మాసిక, ఊనాబ్దికములు పెట్టకూడదు.

అధిక మాసమందు ప్రథమాబ్దిక నిర్ణయములు

అధిక మాసము లేని సంవత్సరములో ఒకానొక మాసము నందు మృతి పొందిన వారికి ఆ పై సంవత్సరమందు ఆ మృత మాసము అధికమైనచో ఆ అధికమాసమునందే ప్రథమాబ్దికమును పెట్టవలెను. నిజ మాసమునందు మరల జరిపించకూడదు.

అధికమాస మృతునకు ఆబ్దిక నిర్ణయము

అధికమాసమున మృతి చెందినవారికి తరువాతి సంవత్సరము లలో ఎప్పుడైనను మరల ఆ మృతమాసము అధిక మయినచో ఆ అధిక మాసము నందే ఆబ్దికము పెట్టవలెను. నిజమాసము నందు మరల పెట్టనక్కరలేదు.

కర్మ చేయునపుడు

11వ రోజునాడు కర్త భార్య గాని, ప్రేత భార్య గాని బహిష్టు అయినచో ఆద్యశ్రాద్ధమునకు వృషోత్సర్జనము, రుద్రగణాఖ్య శ్రాద్ధము, ఆద్యమాసికము వీనిని మాత్రము పెట్టవలెను. ఊనాది

పంచదశైకోద్దిష్ట శ్రాద్ధములు శుద్ధిరోజున (స్నానదినమున) పెట్టుకొనవలెను. సపిండీకరణము స్నానము రోజునగాని, మరునాడు గాని చేయవలెను. 12వ రోజున స్నానమయినచో, ఆనాటి మధ్యాహ్నమున రెండవ స్నానము చేయించి, అద్యమాసికాదులను, షోడశ శ్రాద్ధములను, సపిండీకరణమును పెట్టవలెను. 13వ రోజు స్నానమయితే 12వ రోజునాడే ఆద్యమాసికాది షోడశ శ్రాద్ధములు పెట్టుకొని, 13వ రోజున సపిండీకరణమును, ఊన మాసికమును పెట్టవలెను.

సంవత్సర సూతకములో చేయకూడని పనులు

తల్లి దండ్రులు గతించిన సంవత్సరములోపు తన పుత్రులకు, పుత్రికలకు వివాహమును చేయరాదు. తన కుమారులలో ఎవరికైనను భార్య పోయినచో రెండవ వివాహము చేయవచ్చును. (కొందరు కన్యాదానము చేయవచ్చునని చెప్పుచున్నారు. కానీ, ఇది షోడశ మహాదానాదులలో చెప్పబడిన కన్యాదానమే గాని, అందరు మామూలుగా చేయుచున్న బ్రాహ్మ్య వివాహమునకు సంబంధించినది కాదు.) తను గాని, తన సోదరులలో నెవరికి గాని ప్రథమ వివాహము కూడదు. యజ్ఞాది క్రతువులను చేయుట, చేయించుట, పౌరోహిత్యము, లక్షహోమము, మహాదానాది కామ్య కర్మలు, తీర్థయాత్ర, శివారాధన, ఉపవాస వ్రతములు, నూతన వ్రతారంభములు, తీర్థశ్రాద్ధము, గయా శ్రాద్ధము చేయకూడదు. తన కుమార్తెకు గాని, కుమారునకు గాని అత్యవసరముగా వివాహము చేయవలసి నంత సంకట పరిస్థితి ఉన్నచో శాస్త్రవిధిని అనుసరించి మాసికాదులను అపకర్ష చేసి ఆచరించి, వినాయక శాంతి జరిపించి, తరువాత వివాహములను చేయవచ్చును.

కన్యాదానము చేయుటకు అధికారులు

1. తండ్రి 2. పితామహుడు (తండ్రి తండ్రి) 3. సోదరుడు 4. పితృ కులములో ముఖ్యులు (పెదతండ్రి, పినతండ్రి మొ॥వారు) మేనమామ కులములో మాతామహుడు (తల్లి తండ్రి), మేనమామ పైన క్రమముగ తండ్రినుంచి ఒక్కొక్కరు లేనిచో తరువాత వారు అధికారులు అగుదురు. పైన తెలిపినవారు ఎవరూ లేనియెడల తల్లి కూడ చేయవచ్చును.

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులలో ఉపనయనమైన సోదరులకు మాత్రమే అధికారముండును. ఉపనయనము కాని సోదరులు చేయకూడదు. ఉపనయనము కాని సోదరులు తల్లి మాత్రమే ఉన్న యెడల తల్లి కన్యాదానమును చేయవచ్చుననియు కలదు. తల్లి లేకుండ ఉపనయనముకాని సోదరులు మాత్రమే యుండి, పైన చెప్పిన అధికారులెవ్వరు కూడ లేనియెడల తమ బంధువులలో ఎవరైన కానీ, తమ కులములో యోగ్యులగే మరెవరైనను కూడ కన్యాదానము చేయవచ్చును.

విశేషము :- ఇతరుల కన్యను కన్యాదానమును చేసే యెడల కన్య యొక్క తల్లిదండ్రులకు సువర్ణాదులనిచ్చి, కన్యను తన కన్యగా చేసుకొని ధర్మపద్ధతిన వివాహమును చేయవచ్చును. సగోత్రులు కాకపోయినను కూడ కన్యాదానమును చేయవచ్చును గాని అప్పుడు కన్య జనక గోత్రమునకు – తమ గోత్రమునకు తగిన గోత్రునకే దానమీయవలెను.

వివాహమునకు ప్రతికూల విషయము

వివాహము నిశ్చయమైన తరువాత వరుని / వధువు యొక్క సగోత్ర త్రిపూరుష రూపమైన తన కులమందు ఎవరైనా మరణించినచో ప్రతికూల దోషమందురు. అనగా వివాహమును చేయకూడదు అనుట. వివాహ నిశ్చయము – వాగ్దానము అని ఒకటి, లగ్నాదులు నిశ్చయమై, కట్నకానుకలను నిశ్చయించి తాంబూలములను తీసుకొనుట యనునది రెండవది.

సగోత్ర త్రిపూరుషమనగా

1. వరుని యొక్క ప్రథమ భార్య, వరుని తల్లిదండ్రులు, పితామహుడు, పితామహి, తండ్రి అవివాహిత సోదరి (మేనత్త). వీరలను **త్రిపూరుషము** అందురు.
2. వరుని సోదరుడు (భార్య, పుత్రులు, అవివాహిత కూతురు), వరుని అవివాహిత సోదరి, వరుని కోడలు, పుత్రులు, అవివాహిత కూతురు, పౌత్రుడు (కొడుకునకు కొడుకు), పౌత్రుని భార్య, అవివాహిత పౌత్రి. వీరిని **వర త్రిపూరుషము** అందురు.
3. పినతండ్రి, పెదతండ్రులు, వారి భార్యలు, వారి కుమారులు, కోడళ్ళు, వివాహము కాని కూతురు. సంతాన భేదమందు సగోత్ర త్రిపూరుష పురుషగణనము పురుష విషయములో గ్రహించ తగినది.

   పైన వ్రాసినవారిలో ఎవరు మరణించినను వివాహమునకు **ప్రతికూలము** అనబడును. ఇక్కడ సోదరుడు, పుత్రుడు, పౌత్రుడు వీరలకు ఉపనయనము కాకపోయినను, 3సం॥లు దాటినను 3 సం॥లు దాటి వివాహముకాని సోదరియైనను లెక్కలోనికి తీసుకోవాలి. (3 సం॥రాల లోపు చనిపోయినచో లెక్కలోనికి తీసుకోనవసరం లేదు).

   ఇదే విధముగ కన్య యొక్క కులమందు గూడ తెలుసుకొనవలెను. కన్య యొక్క తల్లిదండ్రులు, పితామహుడు, పితామహి ఇత్యాదులను గ్రహించవలెను. ఈ విషయమును వివాహ, ఉపనయనములందు త్రిపూరుషగణనను ఊహించు కోవాలి.
4. ప్రతికూలమందు విశేషము చెప్పబడుచున్నది. తండ్రి, తల్లి, పితామహుడు, పితామహి, పినతండ్రి, పెదతండ్రులు, ప్రథమ భార్య, ప్రథమ భార్య కుమారుడు, సోదరులు, అవివాహిత సోదరి వీరల యొక్క మరణము సంభవించినప్పుడు విశేష దోషము ఉండుట చేత వివాహమును చేయకూడదు. ఈ వ్రాసినవారి కంటే భిన్నులైన త్రిపూరుష సపిండుల యొక్క మరణము కలిగినచో శాంతి జరిపించి, దోషమును పోగొట్టుకొని వివాహము చేయవచ్చును. ఇది సాధారణ పరిస్థితులందు గ్రహించవలెను.

5. సంకట పరిస్థితులు ఏర్పడినపుడు తండ్రి మొదలగువారు చనిపోయినచో వారివారి మరణ సమయముల నుండి ఆగవలసినంత కాలము ఆగి తరువాత శాంతిని జరిపించుకొని దోషమును పరిహరించి వివాహమును చేయవచ్చును. అందులో మరియొక విషయమేమనగా వివాహము నిశ్చయమైన పిమ్మట తల్లి దండ్రులు ఇద్దరు చనిపోయినచో కాల ప్రతీక్ష శాంతుల వలన గూడ దోషము పోదు. కావున సంవత్సరము దాటిన తరువాతనే వివాహము చేయవలెను. ఒకవేళ తల్లిగాని, తండ్రిగాని యెవరో ఒకరు మాత్రమే చనిపోయినచో కాల ప్రతీక్షశాంతుల వలన దోషమును పోగొట్టుకొని వివాహము చేయవచ్చును. సంకట పరిస్థితులు ఏర్పడినప్పుడు వివాహ నిశ్చయమైన పిదప తండ్రి పోతే 1 సం॥ము ఆశౌచము. తల్లికి 6 మాసములు, భార్య పోయినచో 3 మాసములు, సోదరులకు, పుత్రులకు $1\frac{1}{2}$ మాసములు ఆశౌచములని భావించవలెను. పైన వ్రాసిన వారి కంటె ఇతరులైన సపిండులకు 1 నెలరోజులు పూర్తి అయిన పిమ్మట శాంతిని జరుపుకొని వివాహ లగ్నమును పెట్టుకొనవలెను.

సంకటము, అతి సంకటము, మహా సంకటమని బాధాకరమైన కాలమును 3 రకాలుగా చెప్పినారు.

సాధారణ స్థితియందు తండ్రి మరణించినచో ఒక సంవత్సరము దాటిన తరువాత వినాయక శాంతిని జరిపించి వివాహమును జరుపవలెను. అతిసంకట పరిస్థితులెదురైనచో 6 మాసములు దాటిన పిమ్మట వినాయక శాంతిని, శ్రీపూజనము చేసి వివాహమును జరుపవలెను.

విశేషముగ చెప్పిన ముఖ్య విషయము

వివాహ నిశ్చయమునకు పూర్వమందే మాతాపితరులలో నెవరు మరణించినను 1 సం॥ము వరకు వివాహమును చేయరాదను వచనము ఏ విధమైన సంకట పరిస్థితులు లేనప్పుడు అని గ్రహించవలెను.

ప్రతికూలమునకు అపవాద వచనములు

మాత్రాది మరణములందు అతి సంకట పరిస్థితులు ఏర్పడినప్పుడు, నెలరోజులు కూడ ఆగుటకు అవకాశము లేని విషమ పరిస్థితులు కలిగి నపుడు, 10 రోజులు దాటిన తరువాత కొద్ది రోజులు దాటించి నెల లోపుగ కూడ వివాహమును జరిపించ వచ్చును. వినాయక శాంతి, శ్రీపూజనము జరిపించవలెను. మరియు గోదానము విధిగా చేయవలెను. పై విషయములను బాగా ఆలోచించి సంకట తారతమ్యముచే గ్రహించవలెను. సంకట స్థితి లేకపోయినను, అతిసంకటస్థితి వచ్చినదని చెప్పినచో, అట్లు చెప్పినవారికి, చేసెడి వారికి గూడ దోషము సంక్రమించును. దుర్భిక్ష, రాష్ట్ర భంగము మొదలగు భయము కలిగినను, తల్లిదండ్రులకు ప్రాణసంకటస్థితి వచ్చినను అతి సంకటస్థితి అని గ్రహించవలెను. దీర్ఘ వ్యాధిపీడితులై ప్రాణ సందేహ స్థితి కలిగినప్పుడును, వధూవరులలో ఎవరికైనా దూరదేశమునకు పోవలసిన అత్యవసరస్థితి కలిగినప్పుడును, ప్రౌఢ కన్యల విషయములో ప్రతికూల విషయములను చూడనవసరము లేదు.

ఏకోదరులకు ఉపనయన వివాహములు

ఏకోదరులగు ఇద్దరు కుమారులకు ఒక సంవత్సరమున ఉపనయనము గాని, వివాహము గాని చేయరాదు. కుమారునకు ఉపనయనము, కుమార్తెకు వివాహము చేయవచ్చును. కాని, కుమార్తె వివాహము కంటె కుమారుని ఉపనయనము ముందు చేయవలెను. ఒక కుమారునకు, ఒక కుమార్తెకు ఒక సంవత్సరములో వివాహము చేయవచ్చును. అయితే కూతురు వివాహము మాత్రం ముందు చేయవలెను. ఇద్దరు కొడుకులకు, ఒక సంవత్సరము నందు ఉపనయన, వివాహాలు చేయరాదు. కవల పిల్లలగు స్త్రీ పురుషులకు మాత్రము జ్యేష్ఠ క్రమముగ ఒక సంవత్సర మందే చౌలోపనయన వివాహములను చేయవచ్చును. (వీరికి నిషేధము లేదని భావము.) తక్కిన కార్యములు చేయవచ్చును.

ఉపనయన కర్తలు

ఉపనయనమును చేయుటకు తండ్రి ముఖ్యుడు. అతడు లేనపుడు వరుసగా పితామహుడు, పెదతండ్రి, పినతండ్రులు, ఉపవీతులగు భ్రాతలు, పినతాత, పెదతాతలు, సపిండులు, సగోత్రుల, గురువులు వీరధికారులు. ఉపనయనము మధ్యలో తల్లి బహిష్ఠ యగుట, ఉపనయనమున వటువు బ్రహ్మచారులతో భోజనము చేయుటకు పూర్వం తల్లి బహిష్ఠ అయినచో మరల జేయవలెను. భోజనము అయిన తరువాత అయినచో బాధలేదు. ఐతే వటుడు కన్నకొడుకు గాక ఇతరులు ఎవరైనను (తమ్ముడైనను) తన భార్య ఎప్పుడు బహిష్ఠ అయినను ఉపనయనము మాననక్కర లేదు.

ప్రభవాది 60 సంవత్సరముల పేర్లు

ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోదూత, ప్రజాపతి, ఆంగీరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర, బహుధాన్య, ప్రమాథి, విక్రమ, వృష, చిత్రభాను, స్వభాను, తారణ, పార్థివ, వ్యయ, సర్వజిత్, సర్వధారి, విరోధి, వికృతి, ఖర, నందన, విజయ, జయ, మన్మథ, దుర్ముఖ, హేమలంబ, విలంబ, వికారి, శార్వరి, ప్లవ, శుభకృత్, శోభకృత్, క్రోధి, విశ్వావసు, పరాభవ, ప్లవంగ, కీలక, సౌమ్య, సాధారణ, విరోధికృత్, పరీధావి, ప్రమాది, ఆనంద, రాక్షస, నల, పింగళ, కాళయుక్త, సిద్ధార్థ, రౌద్ర, దుర్మతి, దుందుభి, రుధిరోద్గారి, రక్తాక్ష, క్రోధన, క్షయ.

తిథులలో చేయదగిన కార్యాలు

కృష్ణపాడ్యమి : అధిపతి అగ్నిః. వివాహం, యాత్ర, చౌలం, సీమంతం, దేవతా ప్రతిష్ఠ, గృహప్రవేశం, వృక్షచ్ఛేదన మొదలగు శుభకర్మలు చేయవచ్చు.

విదియ : అధిపతి విధాతా. వాస్తు కార్యాలు, ప్రతిష్ఠ, యాత్ర, వివాహం, గృహకర్మలు, స్వర్ణ, రజత భూషణ ధారణ, సమస్త పుష్టికర్మలు చేయవచ్చు.

తదియ : అధిపతి గౌరీ. సంగీతం, శిల్పం, విద్యారంభం, సీమంతం, అన్నప్రాశన, చౌలం, గృహప్రవేశం, పశు క్రయ విక్రయాలు, ప్రతిష్ఠలు మొదలగునవి చేయవచ్చు.

చవితి : అధిపతి గణేశః. ఆయుధ, అగ్ని సంబంధ శస్త్ర మారణాద్యఖిల కర్మలు చేయవచ్చు.

పంచమి : అధిపతి నాగః. చర, స్థిర రూపాలైన సమస్త శుభాలు, ఋణాలివ్వడం, మంగళోత్సవాలు, ఉపనయనం, వివాహం, గ్రహశాంతిక పౌష్టిక క్రియలు చేయవచ్చు.

షష్ఠి : అధిపతి కుమారః. వస్త్ర అలంకార క్రియలు, యుద్ధసామగ్రి, పౌష్టిక క్రియలు చేయవచ్చు.

సప్తమి : అధిపతి రవిః. విదియ, తదియ, పంచమి తిథుల్లో చెప్పబడ్డ కార్యాలు చేయవచ్చు.

అష్టమి : అధిపతి మహేశః. వాస్తు, శిల్ప, నృత్యక్రియలు, స్త్రీ, రత్న, అలంకార క్రియలు, యుద్ధసంబంధమైన క్రియలు, అఖిల లేఖనాలు, కృషి, వాణిజ్యం మొదలగు క్రియలు చేయవచ్చు.

నవమి : అధిపతి దుర్గా. అగ్నిసంబంధ కర్మలు, విరోధాలు, మిత్ర భేదాదికాలు, సంభాషణ ఘాతుక కర్మలు మొదలగువానికి పనికి వస్తాయి.

దశమి : అధిపతి యమః. 2,3,5,7 తిథుల్లో చెప్పబడినవి చేయవచ్చు. శాంతి పుష్ట్యాదికాలు, ప్రాసాద స్థాపనం మొదలగు కార్యాలకు మంచిది.

ఏకాదశి : అధిపతి విశ్వేదేవాః. వ్రతాలు, ఉపవాసాలు, అన్ని ధర్మ కర్మలు, వివాహ, దేవతోత్సవాలు, వాస్తు యుద్ధ కర్మలు, కృషి, వాణిజ్య, భూషణాదికాలు, శిల్ప, నృత్య, గృహకర్మలు చేయవచ్చు.

ద్వాదశి : అధిపతి హరిః. శాన్తిక, పౌష్టిక కర్మలు, శుభకర్మలు చేయవచ్చు. యాత్ర, అన్నప్రాశన చేయరాదు.

త్రయోదశి : అధిపతి కామః. 2,3,5,10 తిథులకు చెప్పిన శుభకర్మలు చేయవచ్చు.

చతుర్దశి : అధిపతి శివః. అగ్ని ప్రధాన, ఉగ్రకృత్యాలు, యుద్ధ, శస్త్ర, అస్త్ర, లోహ, వ్రణ క్రియలు చేయవచ్చు.

పూర్ణిమ : అధిపతి చంద్రః. యజ్ఞక్రియలు, మంగళ కృత్యాలు, వాస్తుకర్మలు, వివాహ, దేవతా ప్రతిష్ఠలు చేయవచ్చు. అభ్యంగన, క్షౌర క్రియలు చేయరాదు.

అమావాస్య : అధిపతి చంద్రః. శుభకర్మలు చేయరాదు. పితృకర్మలు చేయాలి.

వారములలో చేయదగిన కార్యాలు

ఆదివారం : ఉద్యోగంలో చేరడం, మంగళ కృత్యాలు, ఉత్సవాలు, నృపాభిషేకం, లోహం, చెక్క, చర్మ, ఊక పనులు, యుద్ధం, అస్త్రకర్మలు, వ్యవసాయపు పనులు, ధ్యాన క్రియలు, ఔషధ సేవనం, వైద్యం, మంత్ర తంత్రాలు, ఉపదేశాలు, ఉల్లి, పొగాకు, మిర్చి మొదలగు తోటలు వేయడం, ఉత్తరదిక్కుకు ప్రయాణం, కెంపు ధరించడం చేయవచ్చు.

సోమవారం: ముత్యం, స్ఫటికం, నూతులు, కాలువలు, చెఱువులు, జలం, ఉపనయనం, భూమి, పైకప్పులు, సంగీత, నృత్య, నాటకాది కళలు ప్రారంభించడం, స్తంభ ప్రతిష్ఠ, భూ సంబంధ కార్యాలు, తెల్లని వస్త్రాలు ధరించడం, వెండి వస్తువులు ఉపయోగించడం, ముత్యాలు ధరించడం, దక్షిణదిక్కుకు ప్రయాణం, కృషి క్రియలు, సమస్త వాస్తు కర్మలు చేయవచ్చు.

మంగళవారం: విష, అగ్ని, ఆయుధ, ఉగ్ర, అసత్యక్రియలు, వెండి, బంగారం, రాగి, ఇత్తడి, ఇనుము, ధాతువులు కరిగించడం, కోర్టు వ్యవహారాలు, ధైర్య సాహస విషయాలు, కందులు, వేరుశనగ వంటి ధాన్యాలు సాగు చేయడం, తూర్పుదిక్కుకు ప్రయాణం, పగడపు ఉంగరం ధరించడం చేయవచ్చు.

బుధవారం: బంగారం మొదలైన నగలు చేయడం, వాహనం, శిల్పం, విద్య, రాజీలు, వివాహం, వ్యాపారం, క్రయ విక్రయాలు, గణితం, రత్నాభరణ ధారణ క్రియలు, దస్తావేజులు, నూతన వ్యాపారాలు, యుక్తిగా కార్యాలు నిర్వర్తించడం, చిత్ర శిల్ప గణిత శాస్త్ర వ్యాకరణాది విద్యల నభ్యసించడం, అరటి, కొబ్బరి, మామిడి తోటలు పెంచటం, పెసలు మొదలైన పైర్లు వేయడం. పడమట దిక్కుకు ప్రయాణం మంచిది.

గురువారం: యజ్ఞయాగాది క్రియలు, వివాహాది శుభకార్యాలు, వైదిక కార్యాలు, నూతన విద్యారంభం, వృక్షదోహద క్రియలు, అలంకార ధారణ క్రియలు, గురువులను, దేవతలను పూజించడం, యుద్ధారంభం, తీర్థ యాత్రలు, అక్షరాభ్యాసం, శనగలు, చెఱకు, ప్రత్తి వంటి వ్యాపారాలు ప్రారంభించడం, పుష్యరాగం ధరించడం మొదలైనవి. పడమర దిశగా ప్రయాణం మంచిది. దస్తావేజులు, ఒప్పంద పత్రాలు వ్రాయడం మంచిది కాదని సంప్రదాయం.

శుక్రవారం: స్త్రీ సంబంధ క్రియలు, ముత్యం, వజ్రం, వైఢూర్యం, ఆభరణ ధారణ, సుగంధ శయ్యాభరణాలు, ఉద్యోగ కృషి, వ్యవసాయం, కాలువలు, వివాహం, పుష్ప సంబంధమైన మంగళకార్యాలు, నూతన వస్త్రాలు ధరించడం, కొనడం, రాజకీయరంగ ప్రవేశం, ధాన్య సంబంధపు పనులు ప్రారంభించడం, సాహిత్య విషయాలు, కళలు నేర్చుకోవడం. ఉత్తరం వైపు ప్రయాణం మంచిది.

శనివారం : చెక్కడం, కొట్టడం, సీసపు పనులు, దీక్షావలంబన, తగర లోహపు పనులు, స్థిరమైన పనులు, గృహ నిర్మాణాది క్రియలు, ఆవులు, గేదెలు మొదలగు వాని పనులు, ఇనుమునకు సంబంధించినవి, పాప కార్యాలు. అసత్య వాదన, దాసదాసీలను చేర్చు

కొనడం మొదలగు పనులకు మంచిది. ఆయుధ నిర్మాణం, మోసం, దుష్ట సంభాషణం, శని దోష పూజాది కార్యక్రమాలు.

నక్షత్రాలలో చేయదగిన కార్యములు

అశ్విని : అధిపతి అశ్వినౌ. గర్భాధానం, నామకరణం, రథారోహణం, పుర ప్రవేశం, కృషి, వైద్యం, యాత్ర, చౌలం, బీజావాపం, మంత్రోపదేశం, గృహారంభం, వర్తకం, వ్యవసాయం, ప్రయోగం, అన్నప్రాశన, వ్రాతపని, పట్టాభిషేకం, వనప్రతిష్ఠ, ఉద్యోగారంభం, క్రతువులు, ఉపనయనం, విద్యారంభం, వాస్తు కర్మలు, స్త్రీ సంపర్కం, చిత్రలేఖనం.

భరణి : అధిపతి యమః. యుద్ధారంభం, కొట్లాటలు, వధ, బంధనం, సాహస కర్మ, అగ్నికర్మలు, శస్త్రకర్మ, అనృతం, తాంత్రికం, జూదాలు, అభిచార కర్మ, దొంగతనం, మంత్ర పునశ్చరణ, బిలప్రవేశం, సేవక స్వీకారం, ధన గ్రహణం.

కృత్తిక : అధిపతి అగ్నిః. అప్పుతీర్చడం, దుష్టకృత్యాలు, ధనం దాచడం, ఔషధ సేవ, ధాతువాదం, అగ్ని సంబంధ లోహకార్యాలు, పశు విక్రయం, ఓషధీకరణ, మంత్ర స్వీకారం.

రోహిణి : అధిపతి ప్రజాపతిః. పుంసవనం, నామకరణం, వివాదం, చౌలం, సీమంతం, అన్నప్రాశన, ఉపనయనం, యజ్ఞయాగాదులు, శాంతి, పౌష్టిక కర్మలు, హోమకర్మలు, వాస్తుకర్మలు, నూత వస్త్రధారణ, ఆభరణ ధారణ, విద్యారంభం, పదవీ స్వీకారం, ఉపదేశాలు, గృహప్రవేశం, కృష్యారంభం.

మృగశిర : అధిపతి చంద్రుడు. ప్రయాణం, ఉద్యోగారంభం, దేవతా ప్రతిష్ఠ, ఆభరణ ధారణ, సీమంతం, గృహారంభం, ఉపనయనం, అక్షరాభ్యాసం, వ్రతాలు, వ్యవసాయ ఆరంభం, నామకరణం, వివాహం, చౌలం, విద్యారంభం.

ఆర్ద్ర : అధిపతి రుద్రుడు. ఆయుధక్రియ, గర్భాధానం, ఈశ్వర ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం.

పునర్వసు : అధిపతి అదితిః. పదవీ స్వీకారం, సీమంతం, పుంసవనం, ఉపనయనం, కర్ణవేధ, అన్నప్రాశన, నామకరణ, ఆభరణ ధారణ, గృహారంభం, ఔషధ సేవ, ఉద్యోగం.

పుష్యమి : అధిపతి బృహస్పతిః. యాత్ర, యానం, ఉపదేశం, వాహనం, గృహకర్మలు, సీమంతం, నామకరణం, కృషి, చౌలం, గృహప్రవేశం, భృత్యస్వీకారం, అస్త్ర గ్రహణం, పట్టాభిషేకం, పూజారంభం, విద్యారంభం, ఉపనయనం. (వివాహానికి పనికిరాదు). నూతన ఆభరణ ధారణ, పశుసంగ్రహం.

ఆశ్లేష : అధిపతి సర్పాః. మాయ, అగ్నిప్రవేశం, యుద్ధ ప్రయాణం, అనృత ప్రసంగం, అస్త్ర వినోదం, వాదం, అభిచారక్రియ, నుయ్యి, తటాకం, మంత్ర స్వీకారం.

మఘ : అధిపతి పితరః. వివాహం, వాపీకూప తటాకాదులు, వివిధసర్ప మంత్రాలు, గయాది పితృతర్పణాలు, కర్ణవేధ, ఉపనయనం.

పూర్వఫల్గుని : అధిపతి అర్యమా. మంత్రప్రయోగం, అగ్నికర్మ, అస్త్ర విద్యాభ్యాసం, వాపీ కూప తటాక ప్రతిష్ఠ, వృక్షస్థాపన, అక్షరాభ్యాసం, అభిఘాతకర్మ, శత్రు సంహారం.

ఉత్తరఫల్గుని : అధిపతి భగః. దేవతా ప్రతిష్ఠ, వివిధ భూషణధారణ, కృషి, చౌలం, వివాహం, వేద శాస్త్రారంభం, బీజావాపనం, ఉపనయనం, నామకరణం, చతుష్షష్టి కళాభ్యాసం, అన్నప్రాశన, రథారోహణం, సీమంతం, పుంసవనం, నూతన వస్త్రధారణ, దేవతాపూజ, వాపీ కూప తటాకాదులు, ఉద్యోగారంభం, వాస్తుకర్మలు.

హస్త : అధిపతి సవితా. వివాహం, ఆభరణధారణ, చౌలం, సీమంతం, యాత్ర, అక్షరాభ్యాసం, ఉద్యోగం, నూతన వస్త్రధారణం, నూతనాలంకారం, ధాన్య సంగ్రహణ, నామకరణం, ఉపనయనం, ధన సంగ్రహణ, అన్నప్రాశన, గృహారంభం చేయవచ్చు. గృహప్రవేశం చేయరాదు.

చిత్ర : అధిపతి త్వష్టా. చౌలం, ఉపనయనం, అన్నప్రాశన, నామకరణం, ఉద్యోగం, నాట్యారంభం, రథం, గుఱ్ఱం, ఏనుగుల శిక్షణలు, వైద్యం, అలంకరణలు, కర్ణవేధ, వ్యాపారం, గృహకర్మలు, వివాహం.

స్వాతి : అధిపతి వాయుః. గర్భాధానం, విద్యారంభం, కృషి, అన్నప్రాశన, వన ప్రతిష్ఠ, బీజావాపనం, అలంకార ధారణ, నామకరణం, ఉపనయనం, పుంసవనం, నృత్యారంభం, అక్షరాభ్యాసం, సంగీతారంభం. వివాహానికి చాలా మంచిది.

విశాఖ : అధిపతి ఇంద్రాగ్నీ. బీజావాపం, కృషి ప్రయత్నం, తటాక, కూప, సేతు, పరిఘాది ప్రవేశం, దిగుడు బావులు, వృక్షస్థాపన, లతాది స్థాపన, నిర్మాణం.

అనూరాధ : అధిపతి మిత్రః. గృహప్రవేశం, ఆభరణధారణ, ఉద్యోగం, యాత్ర, ద్రవ్య ప్రసంగం, విద్యాభ్యాసం, చౌలం, అన్నప్రాశన, నామకరణం, ఉపనయనం, వివాహం.

జ్యేష్ఠ : అధిపతి ఇంద్రః. యుద్ధం, శస్త్రం, దహనం, కత్తి, ధనుస్సు, మంత్రగ్రహణ, దుష్ట కృత్యాలు, పశు విక్రయం, దాస దాసీ స్వీకారం, శత్రువిజయం.

మూల : అధిపతి అసురః. యాత్ర, చౌలం, వివాహం, యజ్ఞ యాగాదులు, వైద్యం, వాపీ కూపాదులు, నామ కరణం, గర్భాధానం, బీజావాపనం, తరు గుల్మాది ప్రతిష్ఠ, ఉపనయనం, ఆభరణ ధారణ, విద్యారంభం, పుంసవనం.

పూర్వాషాఢ: అధిపతి ఆపః. వాపీ, కూప ప్రారంభం, నిధి, ద్రవ్య ప్రసంగం, గణిత శాస్త్రం, పశుసంగ్రహం, వేదాంత శాస్త్రం, అభిచార కృత్యం, బీజావాపనం, హింసార్థక కర్మలు, ఋణ విమోచనం, ధనుర్విద్యాభ్యాసం.

ఉత్తరాషాఢ: అధిపతి విశ్వేదేవాః. విద్యాభ్యాసం, అన్నప్రాశన, గృహకర్మలు, వాహనాలు, సీమంతం, నామకరణం, చౌలం, గర్భాధానం, దేవాగారం, ఆభరణం, ఉత్సవాలు, బీజావాపనం, ఉద్యోగం, వివాహాదులు.

శ్రవణం : అధిపతి విష్ణుః. విద్యాభ్యాసం, అలంకారం, గృహ కర్మలు, అక్షరాభ్యాసం, అన్నప్రాశన, ప్రయాణం, కృషి, వైద్యం, చౌలం, ఉపనయనం, గర్భాధానం, యజ్ఞ యాగాదులు, రాజ్యాభిషేకం, కర్ణవేధనం, నామకరణం చేయవచ్చు. గృహప్రవేశం చేయరాదు.

ధనిష్ఠ : అధిపతి వసూ. ఉపనయనం, విద్యారంభం, యాత్ర, అలంకారం, వివాహం, పట్టాభిషేకం, అన్నప్రాశన, వైద్యం, గృహకర్మలు, వాహనం, శాన్తికర్మలు, పశు క్రయ విక్రయాలు, గృహప్రవేశం, గర్భాధానం.

శతభిషం : అధిపతి వరుణఃి. వర్తకం, నామకరణం, అన్నప్రాశన, ఉపనయనం, విద్య, కృషి, ఉద్యోగం, వాహనం, వైద్యం, గర్భాధానం, చౌలం, యాత్ర, వివాహం, అక్షరాభ్యాసం, వడ్డీవ్యాపారం.

పూర్వాభాద్ర: అధిపతి అజచరణఃి. వాపీకూపాదులు, శస్త్రపు శిక్షణ, శత్రుహరణం, మంత్ర తంత్ర శిక్షణ, వస్తువులు కొనడం.

ఉత్తరాభాద్ర: అధిపతి అహిర్బుధ్న్యుఃి. యాత్ర, యాగం, ఉద్యోగం, వైద్యం, చౌలం, సీమంతం, వివాహం, గృహకర్మలు, పుంసవనం, తరుప్రతిష్ఠ, శిల్ప విద్య, ఉపనయనం, వాహనం, నామకరణం, అన్నప్రాశన, గర్భాధానం, అక్షరాభ్యాసం, అలంకారం.

రేవతి : అధిపతి పూషా. ఉపనయనం, వివాహం, సమస్త విద్యలు, గృహకర్మలు, అలంకారం, అక్షరాభ్యాసం, గర్భాధానం, రాజ్యాభిషేకం, అన్నప్రాశన, కృషి, క్రయ విక్రయాదులు, వాహనం.

ఊర్ధ్వముఖ నక్షత్రాలు

రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పుష్యమి, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర :- మేడలు కట్టడానికి, పందిళ్ళు వేయడానికి, పట్టాభిషేకాలకు, ప్రాకారాదులకు (ప్రహారీ లకు), సింహద్వారాలు ఎత్తడానికి, తోటలు (ఆరామాలు), ప్రతిష్ఠలు చేయడానికి, వృక్ష, లతా స్థాపనాదులు, గొడుగు వేసుకోవడానికి, గృహారంభాలకు శుభప్రదం.

అధోముఖ నక్షత్రాలు

భరణి, కృత్తిక, ఆశ్లేష, మఘ, పూర్వఫల్గుని, విశాఖ, మూల, పూర్వాషాఢ, పూర్వాభాద్ర :- వాపి(కోనేరు), కూప(బావి), తటాకాదు(చెఱువులు)లకు శుభం. నిధినిక్షేపాలు దాచటానికి, ప్రవేశానికి, గణితానికి మంచివి.

సమస్త కార్యాలకు శుభనక్షత్రాలు

అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, మఘ, ఉత్తర ఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రాలలో సమస్త శుభకార్యాలు చేయడం శుభం.

నక్షత్రాలకు క్షిప్రాది సంజ్ఞలు

స్థిర : రోహిణి, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర – ఇవి బీజావాపన, గృహారంభ, శాంతి, ఉద్యాపన ప్రతిష్ఠాదులకు మంచివి. ఆదివారం ప్రశస్తం.

చర : పునర్వసు, స్వాతి, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం – ఇవి గజ, అశ్వాది ఆరోహణాలకు, తోటలు, యాత్రాదులకు మంచిది. సోమవారం ప్రశస్తం.

ఉగ్ర : భరణి, మఘ, పూర్వఫల్గుని, పూర్వాషాఢ, పూర్వాభాద్ర – ఇవి మారణ, అగ్ని సంబంధ కర్మలు, కపట కృత్యాలు, శస్త్ర, ఉగ్రాది కర్మలకు మంచిది. మంగళవారం ప్రశస్తం.

మిశ్ర : కృత్తిక, విశాఖ – ఇవి అగ్ని సంబంధ కర్మలకు, వృషోత్సర్జనాది కార్యములకు మంచిది. బుధవారం ప్రశస్తం.

క్షిప్ర : అశ్విని, పుష్యమి, హస్త – ఇవి శీఘ్రంగా ఫలితాలను ఇస్తాయి. శిలలు, శాస్త్ర జ్ఞానం, అలంకారం, నృత్యాది చతుష్షష్టి (64) కళలకు మంచివి. గురువారం ప్రశస్తం.

మృదు : మృగశిర, చిత్ర, అనూరాధ, రేవతి – ఇవి వస్త్ర, క్రీడా, మిత్ర కృత్యాదులకు మంచివి. శుక్రవారం ప్రశస్తం.

దారుణ : ఆర్ద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, మూల – ఇవి భయాన్ని కలుగ చేస్తాయి. దారుణ నామధేయాలు, హింసకు సంబంధించిన కర్మ, భయంకరకృత్యాలు, విద్వేష, పశువుల శిక్షణాదులకు శనివారం ప్రశస్తం.

యోగాలు – ఉపయోగాలు

విష్కుంభ : అధిపతి యముడు. చౌలం, విత్తులు నాటడం, కఱ్ఱపని (వడ్రంగం), శత్రువులను వెళ్ళగొట్టడం మొదలగు పనులకు మంచిది.

ప్రీతి : అధిపతి విష్ణువు. స్నేహం, అలంకరణ, ధారణ, భూక్రయం, రాజవశ్యం, ఉత్సాహ కార్యాలు.

ఆయుష్మాన్ : అధిపతి ధాత. నూతన వస్త్రధారణ, అలంకరణ, సౌభాగ్య కర్మలు.

సౌభాగ్య : అధిపతి ధాత. నూతన వస్త్రధారణ, అలంకరణ, సౌభాగ్య కర్మలు.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

శోభన : అధిపతి జీవుడు. పదవీ స్వీకారం, వివాహం, దానాలు, ఆయుర్వృద్ధికర్మలు, భూ, స్థలక్రయం.

అతిగండ : అధిపతి చంద్రుడు. యుద్ధం, నిగ్రహం, బంధనం, వధ, వృక్షచ్ఛేదనం, వంచన క్రియలు, క్షుద్రక్రియలు.

సుకర్మ : అధిపతి ఇంద్రుడు. చిత్రలేఖనం, గృహారంభం, పట్టాభిషేకం, భూమి కొనడం, మంగళకార్యాలు.

ధృతి : అధిపతి తోయం. దేవాలయం, గృహనిర్మాణం, ప్రాకారం, తోరణాది నిర్మాణాలు.

శూల : అధిపతి అహిః. క్రూర, మారణ, దహన, శత్రు సంహారక క్రియలు, బంధన, అవమాన క్రియలు.

గండ : అధిపతి సూర్యుడు. వివాహం, తటాకం, ధన గ్రహణం, సేతుబంధనం, విత్తులు చల్లడం, వస్త్ర ధారణలు.

వృద్ధి : అధిపతి రవిః. భూ సంపాదన, వివాహాదులు, శుభకర్మలు, ఆయుష్కర్మలు.

ధ్రువ : అధిపతి భూమి. వస్త్ర, రత్నధారణ, గృహారంభ, తటాక, సేతు బంధన, అలంకరణలు.

వ్యాఘాత : అధిపతి మరుత్తు. బంధన, రోదన, ఘాతన, ఛేదన, క్రూరకర్మలు.

హర్ష : అధిపతి రుద్రుడు. వివాహాదులు, శుభకర్మలు, భూ సంపాదన, ఆయుష్కర్మలు, వాహనారోహణం, వస్త్ర ధారణ.

వజ్ర : అధిపతి తోయపః. సౌమ్యకర్మలు, ఆయుధ ధారణ.

సిద్ధి : అధిపతి గణేశుడు. ఉంగరాలు, హస్తాభరణాలు, కంఠాభరణాలు.

వ్యతీపాత : అధిపతి రుద్రుడు. శుభకర్మలు చేయరాదు. శ్రాద్ధ క్రియలు, దానాలు, ఉచ్చాటన, విషహరణ క్రియలు చేయవచ్చు.

వరీయాన్ : అధిపతి ధనదుడు. ఆభరణ ధారణ.

పరిఘ : అధిపతి తృష్ట. బంధనం, భేదనం, క్రూరకర్మలు.

శివ : అధిపతి మిత్రుడు. పుష్పమాలలు, అలంకారాలు ధరించవచ్చు.

సిద్ధ : అధిపతి షణ్ముఖుడు. దేవతా ప్రతిష్ఠలు, గృహారంభం. నగర, ప్రాకార, తోరణాది నిర్మాణాలు.

సాధ్య : అధిపతి సావిత్రి. దేవ గురుపూజ, సరస్వతీ పూజ, మంత్రదీక్ష.

శుభ : అధిపతి కమల. గృహారంభ, ప్రవేశాలు, విత్తనాలు, నాటడం, రత్నధారణ, భూమిని కొనడం, ధనధాన్య సంగ్రహం.

శుక్ల : అధిపతి గౌరి. కన్యాదానం, భూషణం, లేపనం.

బ్రహ్మ : అధిపతి పితరులు. గ్రహశాంతులు, రోగశాంతులు, ఉపనయనం, చౌలం, క్షౌరం.

ఐంద్ర : అధిపతి అదితి. గజారోహణ, కావ్య నాటక గాన విద్యలు నేర్చడం.

వైధృతి : హింసించడం, ఇతర రాష్ట్ర వంచన, క్రూరకర్మలు.

కరణాలలో చేయదగిన కార్యాలు

బవ : చరకరణం. అధిపతి ఇంద్రుడు. ఇందులో శుభకార్యాలు, ధర్మకార్యాలు, పుష్టిని కలిగించే పనులు, వాణిజ్య, పశు సంబంధమైన, ధాన్య సంబంధమైన పనులు, శ్రౌతస్మార్తాది కర్మలు చేయవచ్చు.

బాలవ : చరకరణం. అధిపతి బ్రహ్మ. స్నేహం, ధర్మకార్యాలు, ఉత్సవాలు, మంగళకృత్యాలు, వాస్తు క్రియలు, అన్న ప్రాశనాదులు, రాజ్యాభిషేకాలు, యుద్ధక్రియలు చేయవచ్చు.

కౌలవ : చరకరణం. అధిపతి మిత్రుడు. కన్యావరణము, శుభకార్యాలు, స్నేహం, అన్నప్రాశనాదులు, వాస్తు క్రియలు, రాజ్యాభిషేకాలు, ఉపనయనం, యుద్ధ క్రియలు, ఏనుగులు, ఒంటెలు, గుఱ్ఱాలకు సంబంధించిన పనులు, అడవులను పెంచడం చేయవచ్చు.

తైతుల : చరకరణం. అధిపతి అర్యముడు. ముఖ్యులతో కలవడం, గృహ సంబంధ కృత్యాలు, తోటలు, విగ్రహాలు, క్రయవిక్రయాలు, యాత్ర, బావులు, చెఱువులు త్రవ్వించడం మొదలగు వాటికి శుభం.

గరజి : చరకరణం. అధిపతి భూమి. కృషి, బీజావాపనం, ప్రాకారాలు కట్టడం, వ్యవసాయపు పనులు, జల సంబంధ క్రియలకు మంచిది.

వణిజ : చరకరణం. అధిపతి లక్ష్మి. వ్యాపారాలు, స్థిర కార్యములకు, ధాతు క్రియలకు శుభం.

భద్ర : చరకరణం. అధిపతి యముడు. అశుభ కార్యములకు, మంత్ర ప్రయోగమునకు, శత్రునాశనానికి, వధ, బంధన, అగ్ని, భేదన, ఉచ్చాటన కార్యములు నిర్వర్తించవచ్చు. శుభకర్మలు చేయరాదు.

శకుని : స్థిరకరణం. అధిపతి కలి. ఓషధులను గ్రహించడం, వ్యాధి నివారణ, ఔషధాలు తేవడం, నూరడం, మంత్రసాధన, మంత్ర ఉపదేశం, పౌష్టిక క్రియలు, ఔషధసేవ, గో సంబంధ క్రియలకు మంచిది.

చతుష్పాత్ : స్థిరకరణం. అధిపతి వృష(రాక్షసుడు). గో సంబంధ కార్యాలు, పితృదేవతలను గూర్చి బ్రాహ్మణులకు దానమివ్వడం, రాజ కార్యాలు మంచివి.

నాగవం : స్థిరకరణం. అధిపతి ఫణి. దారుణ కర్మలు, అందరికి ద్వేషం కలిగించే ద్వేష కర్మలు.

కింస్తుఘ్నం: స్థిరకరణం. అధిపతి వాయువు. శుభకర్మలు, పుత్ర కామ్యాది యజ్ఞ కర్మలు, శరీర పోషణ, వివాహాది మంగళకర కార్యాలు, సిద్ధి కార్యాలకు మంచిది.

పంచక రహితము

(1) ముహూర్త సమయమునకు గల తిథి వార నక్షత్ర లగ్న సంఖ్యలను కూడి ఆ మొత్తమును 9 చే భాగించగా మిగిలిన శేషము 1 మృత్యు పంచకము, 2 అగ్ని పంచకము, 4 రాజపంచకము, 6 చోరపంచకము, 8 రోగ పంచకము. ఈ ఐదును పరిహార్యములు.

(2) పక్షాంతరమున కృష్ణపక్షమందలి ముహూర్తములకు తిథిని శుక్లపక్షాదిగా గణన చేయవచ్చును. మతాంతరాను సారముగా గత తిథిని, లగ్న సంఖ్యను కలిపిన మొత్తమును 9చే భాగించగా వచ్చిన శేషమును అనుసరించి పై విధముగా పంచకమును నిర్ణయింపవచ్చును. ఈ పద్ధతి యందును కృష్ణ పక్ష మందలి ముహూర్తములకు తిథిని శుక్ల పక్షాదిగా గణన చేయవచ్చును.

(3) మేషమునకు4, వృషభమునకు 5, మిథునమునకు 6, కర్కాటమునకు 5, సింహమునకు 4, కన్యకు 3, తులకు 2, వృశ్చికమునకు 1, ధనుస్సుకు 0, మకరమునకు 1, కుంభమునకు 2, మీనమునకు 3. ఈ ప్రకారముగా ధ్రువక సంఖ్యను చేర్చి రహితము చేయవలెను.

గమనే కృషి వాణిజ్యే తటాకే ధన నిక్షిపే ।
శివలింగ ప్రతిష్ఠాయాం రహితం ధ్రువకాన్వితమ్ ॥

ప్రయాణమునకు, వ్యవసాయమునకు, వ్యాపారమునకు, చెరువులు త్రవ్వించుటకు, ధనము దాచుటకు, శివలింగ ప్రతిష్ఠాదులకు ధ్రువక యుక్తముగా రహితము చేయవలెను.

తారాబలము

జన్మ నక్షత్రము నుండి నిత్య నక్షత్రము వరకు గణన చేసి 9 చే భాగించగా శేషము 1. జన్మతార,2. సంపత్తార, 3. విపత్తార, 4 క్షేమతార, 5 ప్రత్యక్తార, 6 సాధనతార, 7 నైధనతార, 8 మిత్రతార, 9 పరమ మిత్రతార అగును. 2,4,6,8,9 తారలు శుభప్రదములు. 1,3,5,7 తారలు అశుభ ప్రదములు. జన్మతార యందు 3వ పాదము, విపత్తార యందు 1వ పాదము, ప్రత్యక్తారయందు 4వ పాదము నైధన తారయందు 2వ పాదము అశుభకరములు. కావున ఈ పాదములను కాక మిగిలిన వాటిని దానపూర్వకముగ గ్రహించవచ్చును.

జన్మతారకు తోటకూర, విపత్తారకు బెల్లము, ప్రత్యక్తారకు లవణము, నైధన తారకు నువ్వులతో గూడిన సువర్ణమును దానము చేసిన నిషిద్ధ వ్యతిరిక్త పాదములు శుభకరములగును. జన్మతార ప్రథమ నవకమందును, విపత్తార ద్వితీయ నవక మందును, ప్రత్యక్తార తృతీయ నవకమందును, నైధన తార 3 నవకములందును నిషిద్ధమని మఱియొక మతము.

తారా ఫలితములు

1. జన్మతార :- దేహపీడ, కార్యహాని, చికాకులు, అధికశ్రమ, ఆటంకాలు.

2. సంపత్తార :- ఆర్థిక సదుపాయం, బాకీల వసూలు, ఋణ సౌకర్యం, బ్యాంకు వ్యవహారాలు, కొనుగోళ్ళు, ఋణ తీర్మాణం, వ్యాపార వ్యవహార లాభం, వస్తు ప్రాప్తి, సౌఖ్యం, ప్రయోజన సిద్ధి, మనో వికాసం.

3. విపత్తార :- ఆపద, అపాయం, గాయాలు, నిర్బంధం, శ్రమ, అనారోగ్యం, ఆందోళన, భయం, ఆటంకం, నష్టం, అవమానం, చిక్కులు, కష్టాలు, ప్రమాదాలు.

4. క్షేమ తార :- ఆరోగ్యం, సౌకర్యం, రక్షణ, భద్రత, కష్ట విమోచనం, శ్రేయోభిలాషుల సహకారం, ప్రయాణం, కార్యానుకూలత, నిరపాయ స్థితి, శుభకార్యం, నూతన కార్యారంభం.

5. ప్రత్యక్తార :- ఆశాభంగం, విపరీతాలు, దుఃఖం, నిరాశ, కార్యభంగం, ఆటంకాలు, అవమానం, నష్టం, కష్టం, ఓటమి, మనోవ్యాకులత.

6. సాధనతార :- కార్య సాధన, ప్రయోజన సిద్ధి, ఆశయ సాఫల్యం, గుర్తింపు, రాణింపు, ఇష్ట వస్తు ప్రాప్తి, ద్రవ్య సదుపాయం, శ్రమకు ప్రతిఫలం.

7. నైధన తార :- విరోధం, కలహం, వివాదాలు, పోటీలు, శత్రుభయం, ఒత్తిడి, వ్యతరేకత, అవమానం, పరాజయం, పెద్దల విముఖత, వంచన, శోకం, అపాయం, ప్రమాదాలు.

8. మిత్ర తార :- ఆనందము, స్నేహితుల సహకారం, అనుకూల వ్యవహారములు, సౌకర్యాలు, గుర్తింపు, కార్యానుకూలతలు, లాభములు.

9. పరమమిత్రతార :- పరిచయ లాభం, మిత్ర సహకారం, పెద్దల సుముఖత, శుభ కార్యం, విందు వినోదాలు, వ్యక్తిత్వ వికాసం, సమర్థతకు రాణింపు, అనుకూల పరిణామాలు, పలుకుబడి, ఆనందం, సదుపాయాలు కార్యసిద్ధి, లాభం.

జన్మతార యందు గం॥ 02:48 ని॥లు, విపత్తారయందు గం॥ 01:12 ని॥లు, ప్రత్యక్, నై ధన తారలందు గం॥ 03:12 ని॥లు విడువవలెనని కొందరి మతము. చంద్రుడు జన్మ, పరమ మిత్ర తారలందు గాక విపత్ప్రత్యక్తారలందు స్వోచ్ఛ స్వగతుడైన సర్వ కర్మలయందు శుభప్రదుడని కొందరి అభిప్రాయము.

చంద్రబలము

జన్మరాశి నుండి చంద్రుడున్న రాశి వరకు గణన చేయగా 1,3,6,7,10,11 రాశుల యందు చంద్రుడున్న ధనలాభము, కార్యసిద్ధి, శుభమును ఇచ్చును. మిగిలిన రాశుల యందు కార్యవిఘ్నము కలిగించును. శుక్లపక్షమున 2,5,9 రాశుల యందును, కృష్ణ పక్షమున 4,8,12 రాశులయందును నున్న చంద్రుడు తల్లి కుమారుని రక్షించునట్లు రక్షించునని కొందఱు గ్రంథకర్తల అభిప్రాయము. శుక్లపక్షమున చంద్ర బలమును, కృష్ణపక్షమున తారా బలమును ముఖ్యముగా జూడవలెనని కొందఱి అభిప్రాయము.

వాస్తు ప్రకరణము

ధీమంతుడు మొదట గ్రామార్వణమును పరిశీలించాలి అంటే తనకు ఏ గ్రామము లేక పట్టణము లేక నగరము అనుకూలిస్తుందో తెలుసుకోవాలి. తరువాత తన నివాసము కొరకు గృహనిర్మాణానికి తగిన దిశ, భూమి నక్షత్రాదికములను పరిశీలించవలసి వుంటుంది.

గ్రామార్వణము :

సంస్కృత భాషలోని అక్షరాలను 8 వర్గాలుగా విభజించ వచ్చును. అవి **అ** వర్గము (12), **క** వర్గము (5), **చ** వర్గము (5), **ట** వర్గము (5), **త** వర్గము (5), **ప** వర్గము (5), **య** వర్గము (4), **శ** వర్గము (4).

-: 1వ పద్ధతి :-

అ క చ ట త ప య శ లు తూర్పు మొదలు 8 దిక్కులలో ఉంచవలెను. ఈ 8 వర్గములకు వరుసగా గ్రద్ద, పిల్లి, సింహము, కుక్క, పాము, ఎలుక, లేడి, కుందేలు అధిపతులు. ప్రతి వర్గమునకు తన నుంచి 5 వది శత్రువర్గము అవుతుంది.

ఈశాన్యం	తూర్పు	ఆగ్నేయం
శ వర్గము కుందేలు	అ వర్గము గ్రద్ద	క వర్గము పిల్లి
య వర్గము లేడి		చ వర్గము సింహము
ప వర్గము ఎలుక	త వర్గము పాము	ట వర్గము కుక్క
వాయువ్యం	పడమర	నైర్ఋతి

ఉత్తరం / దక్షిణం

ఉదా:- **అ** వర్గమునకు అధిపతి గ్రద్ద, అ వర్గమునకు 5వ వర్గము త వర్గము, త వర్గమునకు అధిపతి పాము, కావున పరస్పర శత్రుత్వము. ఈ పై వర్గచక్రము సులభ గ్రాహ్యము.

అ వర్గము - అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఏ, ఐ, ఓ, ఔ (12అక్షరములు)
క వర్గము - క, ఖ, గ, ఘ, ఙ (5 అక్షరములు)
చ వర్గము - చ, ఛ, జ, ఝ, ఞ (5 అక్షరములు)
ట వర్గము - ట, ఠ, డ, ఢ, ణ (5 అక్షరములు)
త వర్గము - త, థ, ద, ధ, న (5 అక్షరములు)
ప వర్గము - ప, ఫ, బ, భ, మ (5 అక్షరములు)
య వర్గము - య, ర, ల, వ (4 అక్షరములు)
శ వర్గము - శ, ష, స, హ (4 అక్షరములు)

ఒక వ్యక్తి తన నామము యొక్క ప్రథమాక్షరము ఏ వర్గములోనిదో తెలిసికొని ఆ వర్గమునకు 5వ వర్గములోని అక్షరములతో ప్రారంభించు గ్రామములలో నివాసము చేయుట లాభకరము కాదు. **స్వవర్గాత్ పంచమో రిపుః రిపు వర్గం పరిత్యజ్య శేషవర్గాः శుభప్రదాः** - కావున, 5వ వర్గమును వదిలి ఇతర వర్గాలలోని అక్షరములతో అరంభమయిన గ్రామములో నివాసము చేయవచ్చును.

ఉదా:- రాముడు అనే వ్యక్తికి హైదరాబాదునందు నివాసము అనుకూలిస్తుందా లేదా?

రా అనే అక్షరము య వర్గములోనిది. హై అనే అక్షరము శ వర్గములోనిది. య వర్గమునకు, శ వర్గము 5వది కాదు. కావున రామునకు హైదరాబాదు అనుకూలిస్తుంది. మరియు, **కేప్యాహు రధవర్గాణాం స్వస్థానే శుభదం గృహమ్** - అనుట వలన స్వవర్గము గల గ్రామ నివాసము ఉత్తమమనుట మతాంతరము.

-: 2వ పద్ధతి :-

వ్యావహారిక నామరాశి నుండి 2,5,9,10,11 వ రాశులందున్న గ్రామములో నివసించుట ఉత్తమము. 1,3,4,7 వ రాశులలో గల గ్రామ నివాసము మధ్యమము, 6,8,12 రాశులలో గల గ్రామ నివాసము అధమము.

ఉదా: రాముని నామ రాశి తుల, హైదరాబాదు నామరాశి కర్కాటకము. తులకు హైదరాబాదు 10వ రాశి కావున హైదరాబాదు నివాసము ఉత్తమము.

-: 3వ పద్ధతి (వాస్తురత్నావళి) :-

గ్రామ నక్షత్రమునుంచి నివాస కర్త యొక్క నక్షత్రము వరకు లెక్కించవలెను. ఈ సంఖ్య **నరాకృతి చక్రము** లోని అవయవమునకు సంబంధించిన ఫలితమునిచ్చును.

(01-05 నక్షత్రములు)	శిరస్సు	-	లాభము
(06-08 నక్షత్రములు)	ముఖము	-	ధననష్టము
(09-13 నక్షత్రములు)	కుక్షి	-	ధనలాభము
(14-19 నక్షత్రములు)	పాదము	-	స్త్రీ హాని
(20 వ నక్షత్రము)	పృష్ఠము	-	పాదహాని
(21-24 నక్షత్రములు)	నాభి	-	సంపద
(25 వ నక్షత్రము)	గుహ్యము	-	భయం
(26 వ నక్షత్రము)	దక్షిణ హస్తము	-	శోకం
(27 వ నక్షత్రము)	వామ హస్తము	-	భేదము

ఉదా: నివాసకర్త యొక్క పేరు రాముడు. కావున నామ నక్షత్రము చిత్ర, గ్రామము, హైదరాబాదు. గ్రామముయొక్క నామ నక్షత్రము పుష్యమి. చిత్ర నుంచి పుష్యమి వరకు లెక్కించగా 22. ఈ సంఖ్య నాభిలో పడినది. కావున సంపద కలుగును. అంటే రామునకు హైదరాబాదు నివాసానికి అనుకూలమని తేలినది.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

-: 4వ పద్ధతి (కాలామృతము) :-

అకారమునుంచి గ్రామ నామము యొక్క మొదటి అక్షరము వరకు లెక్కించగా వచ్చిన సంఖ్యకు ఎడమవైపున, అకారమునుండి నివాసకర్త యొక్క నామ ప్రథమాక్షరము వరకూ లెక్కించగా వచ్చిన సంఖ్యను ఉంచాలి. ఈ విధముగా వచ్చిన సంఖ్యను 8చే భాగించగా శేష సంఖ్య ధన సంజ్ఞకమవుతుంది. మరల ఆ సంఖ్యలను తారుమారు చేసి, 8చే భాగిస్తే, శేష సంఖ్య ఋణ సంజ్ఞకమవుతుంది. ధన సంఖ్య ఋణ సంఖ్యకంటే ఎక్కువగా నుంటే ఆ గ్రామము నివాసానికి అనుకూలంగా వుంటుంది. **ఉదా:** హైదరాబాదులోని హై అను అక్షరపు సంఖ్య 45, (అ, అను అక్షరము మొదలు) నివాస కర్త రాముడు 'ర' యొక్క సంఖ్య 39, కావున ఈ సంఖ్యను 45కి ఎడమవైపు ఉంచితే వచ్చే సంఖ్య 3945, దీనిని 8 చే భాగిస్తే, శేషము 1. ఇది ధనము, ఇప్పుడు 45కి కుడివైపున 39 వుంచితే 4539 అవుతుంది. దీనిని 8 చే భాగిస్తే శేషము, 3 ఇది ఋణము. ధనము కన్న ఋణము ఎక్కువ.

-: 5వ పద్ధతి (ముహూర్త చింతామణి) :-

ఇంతకు ముందు అ మొదలు హ వరకు గల అక్షరములు 8 వర్గములుగా విభజించబడినవి. గ్రామముయొక్క మొదటి అక్షరము, ఏ వర్గములోనిదో ఆవర్గ సంఖ్యకు, ఎడమవైపున నివాస కర్త యొక్క నామాక్షర వర్గసంఖ్య ఉంచి 9 చే భాగిస్తే ధనము. మరల తారుమారు చేసి 8చే భాగిస్తే ఋణము. ఋణముకంటే ధనము ఎక్కువగా వుంటే ఆ గ్రామము తనకు అనుకూలము.

ఉదా :- హైదరాబాదులోని 'హ' - శ వర్గములోనిది. శ వర్గ సంఖ్య 8. రాముడులో 'ర' య వర్గములోనిది. 'య' వర్గ సంఖ్య 7 కావున, 78ని 8 చే భాగిస్తే శేషం 6. ఇది ధనము. ఇప్పుడు తారుమారు చేయగా, 87. దీనిని 8 చే భాగిస్తే శేషము 7. ఇది ఋణము. ధనము కంటె ఋణము ఎక్కువ. కావున హైదరాబాదు రామునకు అనుకూలము కాదు.

:- 6వ పద్ధతి (జ్యోతిర్నిబంధం) :-

నివాసకర్తయొక్క నామాక్షర వర్గసంఖ్యను ద్విగుణించి, గ్రామనామాక్షర వర్గ సంఖ్యను కలిపి, 8చే భాగిస్తే, శేషసంఖ్య నామకాకిణి అవుతుంది. గ్రామనామాక్షర వర్గ సంఖ్యను ద్విగుణించి, నామాక్షర వర్గ సంఖ్యను కలిపి 8 చే భాగిస్తే, శేష సంఖ్య గ్రామకాకిణీ అవుతుంది. అధిక సంఖ్య ఋణీ అవుతుంది, అంటే ధన ప్రదమవుతుంది. కావున గ్రామకాకిణీ, నామకాకిణీ కంటే ఎక్కువగా ఉండుట మంచిది.

ఉదా : రాముని వర్గసంఖ్య 7, ద్విగుణీకరించగా, 14. దీనిని, హైదరాబాదు వర్గసంఖ్య 8ని కలిపి 8చే భాగిస్తే, శేషము 6. ఇది నామకాకిణి సంఖ్య. హైదరాబాదు వర్గ సంఖ్యయగు 8ని ద్విగుణీకరించగా 16 దీనికి రాముని వర్గసంఖ్య 7ను కలిపితే 23. దీనిని 23చే భాగిస్తే శేషము 7. ఇది గ్రామకాకిణి సంఖ్య. నామకాకిణి కంటె గ్రామకాకిణి ఎక్కువ కావున హైదరాబాదు రామునకు ధనమునిచ్చును.

-: 7వ పద్ధతి :-

అ మొదలు హ వరకు గల అక్షరములను 7 వర్గములుగ విభజించ వలెను. సప్తవర్గములకు సప్త గ్రహములు ఈ దిగువ తెలియదగును.

అ వర్గము -	రవి	**త** వర్గము -	బుధుడు
క వర్గము -	చంద్రుడు	**ప** వర్గము -	గురువు
చ వర్గము -	కుజుడు	**య** వర్గము -	శని
ట వర్గము -	శుక్రుడు	- 8 అక్షరములు.	

నివాసకర్త వర్గాధిపతి, గ్రామవర్గాధిపతి పరస్పరము మిత్రులయినను, ఏకాధిపతులైనను, ఆ గ్రామ నివాసము అనుకూలముగా నుండును. పరస్పరము సములయినచో మధ్యమము. అన్యోన్య శత్రువులయితే హానికరము. రాముని వర్గాధిపతి శని, హైదరాబాదు వర్గాధిపతి కూడ శని. కావున హైదరాబాదు రామునకు అనుకూలము.

-: 8వ పద్ధతి :-

గ్రామనామాక్షర సంఖ్యను, 4చే గుణించి, నివాస కర్తయొక్క నామాక్షరము సంఖ్యను కలిపి, 7చే భాగిస్తే, 1,2,4,6 శేషములయితే లాభము, 3,5,7 శేషములయితే హాని కల్గును.

-: దిగర్వణము :-

తనకు ఏ గ్రామము, పట్టణము లేక నగరము అనుకూలిస్తుందో, తెలిసికొనిన తరువాత ఆ గ్రామము మధ్య బిందువు నుండి ఏ దిశలో గృహనిర్మాణము చేయవలెనో తెలిసికొనవలెను.

వృషభ, మిథున, సింహ, మకర రాశుల వారు **గ్రామ మధ్యన,** మీన, వృశ్చిక, కన్యారాశుల వారు **తూర్పున,** కర్కాటక రాశివారు **దక్షణమున,** ధనూరాశివారు **పడమర,** మేష, తులా, కుంభరాశి వారు **ఉత్తరమున** గృహనిర్మాణము చేసి **నివసించ రాదు.**

-: దిగ్దశ (వాస్తుప్రదీప) :-

అకారాది 8 వర్గముల స్వరాంకములు వరుసగా 8, 5, 6, 4, 7, 1, 3, 2 వీటిని తూర్పు మొదలు 8 దిక్కుల స్వరాంకములుగ తెలిసికొనవలెను.

అ వర్గము తూర్పు	- 8	**క** వర్గము ఆగ్నేయము	- 5
చ వర్గము దక్షిణము	- 6	**ట** వర్గము నైఋతి	- 4
త వర్గము పడమర	- 7	**ప** వర్గము వాయవ్యము	- 1
య వర్గము ఉత్తరము	- 3	**శ** వర్గము ఈశాన్యము	- 2

గ్రామము యొక్క, నివాస కర్త యొక్క, దిశ యొక్క స్వరాంకములను కలిపి 9చే భాగించవలెను. శేషము 1 నుంచి 9 వరకు వరుసగా రవి, చంద్ర, కుజ, రాహు, గురు, శని, బుధ, కేతు, శుక్ర వింశోత్తరీ దశలు గృహనిర్మాణ సమయము

నుంచి ప్రారంభమవుతాయి.

ఉదా : హైదరాబాదు శ వర్గములోనిది. శ వర్గము యొక్క స్వరాంకము 2, రాముడు నివాసకర్త. య వర్గము స్వరాంకము 3. ఉత్తరదిశ స్వరాంకము 3, అపుడు 2,3,3 కలిపితే 8. కావున 8వ దశ కేతు దశ 7 సంవత్సరములు గృహనిర్మాణ సమయము నుండి ప్రారంభమగును.

-: దశాఫలితములు :-

రవి దశ చిత్త చాంచల్యము. చంద్ర దశ ధనము, కుజ దశ భయవ్యాకులము, రాహు దశ జ్వరాదిపీడ, గురు దశ సౌఖ్యము, శని దశ రోగము, బుధ దశ సౌఖ్యము, కేతు దశ దుఃఖము, శుక్ర దశ సౌఖ్యము నిచ్చును. పైన చూపిన ఉదాహరణలో కేతుదశ 7 సంవత్సరములయిన తరువాత శుక్ర దశ 20 సంవత్సరములు సౌఖ్యము నిచ్చును.

ప్రకారాన్తరము (వాస్తురాజవల్లభము) : నివాస కర్తయొక్క నామాక్షర వర్గసంఖ్య, గ్రామము యొక్క నామాక్షర వర్గ సంఖ్య, దిశ యొక్క సంఖ్య ఈ మూడింటినీ కలిపి 9చే భాగిస్తే శేషము సూర్యాది వింశోత్తరీ దశను తెలుపును.

ఉదా: నివాసకర్త రాముడు కావున య వర్గము, య వర్గము 7వది. హైదరాబాదు శ వర్గములోనిది. శ వర్గము 8వ ది. దిశ ఉత్తరము కావున దిశ సంఖ్య 7. మొత్తము 22, 9చే భాగించగా శేషము 4 అంటే, రాహుదశ 18 సంవత్సరములు గృహనిర్మాణ సమయము నుండి ప్రారంభమగును.

-: భూ పరీక్ష :-

గృహనిర్మాణము చేయుటకు, స్థలమును పరీక్షించాలి. మట్టి యొక్క రంగు, రుచి, వాసన, స్పర్శ, శబ్దములను బట్టి స్థల నిర్ణయము చేయవచ్చును. తెలుపు లేక ఎరుపు రంగు గల మట్టి పుష్పములు సువాసన లేదా తేనె వాసన, మధురమయిన ధ్వనులు భూమినుండి వినబడుట ఇవి కలిగి ఉన్న స్థలము యోగ్యము. మద్య మాంసాదుల వాసన ఉండకూడదు. భూమిలోంచి భయంకర శబ్దములు వినబడకూడదు. మట్టి ఎక్కువగా కఠినముగా ఉండకూడదు. మట్టి ఎక్కువగా వేడిగాను, ఎక్కువ చల్లగాను ఉండకూడదు.

-: స్థల పరీక్షలు :-

1. కాలామృత పద్ధతి

పిడి తక్కువ మూరెడు పల్లమును త్రవ్వి యీ పల్లమును దాని మట్టిచే పూర్చగా మన్ను తక్కువయితే కీడు కలుగచేయును. సరిపోతే సామాన్యఫలము. అధికమయితే ఉత్తమఫలము ఇస్తుంది. ఆ మట్టిని బయటకు తీసి సాయంకాలమున ఆ పళ్ళములో నిండా నీరుపోసి మరునాడు ఉదయమున చూడగా నీరు ఉంటే ఆ స్థలము శుభప్రదము, బురదుంటే దరిద్రము, దుమ్ముంటే మృతిని కలుగచేస్తుంది.

2. వాస్తురాజ వల్లభ పద్ధతి

గుంటనిండా నీరుపోసి, 100 అడుగుల దూరము వెళ్ళి వచ్చి చూస్తే నీరు సగానికి పైగా ఉంటే శ్రేష్ఠము, సగానికి తక్కువంటే మధ్యమ ఫలము, నాలుగోవంతు కన్న తక్కువుంటే అనిష్టప్రదము. స్థలము యొక్క లక్షణము తెలిసికొనుట తాను గృహనిర్మాణము చేయదలచిన స్థలముయొక్క జీవిత మృతాది లక్షణములను తెలిసికొనవలెను. దానికి పద్ధతులు –

-: 1వ పద్ధతి :-

గ్రామ, నామ, దిశల యొక్క వర్గ సంఖ్యలను కలిపి 3 చే భాగిస్తే, శేషము 1 అయితే జీవిత, 2 అయితే మృతి, 3 అయితే శూన్యస్థలమగును. జీవిత స్థలము – శుభప్రదము.

ఉదా: గ్రామము హైదరాబాదు. కావున అది శ వర్గమునకు చెందినది. శ వర్గ సంఖ్య 8, నివాసకర్త రాముడు. కావున య వర్గము. య వర్గ సంఖ్య 7. ఉత్తరదిశలో నిర్మాణము దిశసంఖ్య 7. అప్పుడు 8,7,7 కలుపగా 22, 3చే భాగిస్తే శేషము 1.

కావున రాముడు ఇల్లు కట్టదలచిన స్థలము జీవిత లక్షణము కలది కావున ఉత్తమము.

-: 2వ పద్ధతి :-

నివాస కర్త గ్రామ, దిశలయొక్క స్వరాంకమును కలిపి 3చే భాగిస్తే, శేషము 1 అయితే జాగరిత స్థలము, 2 అయితే సమ స్థలము, 3 అయితే రాక్షస స్థలము. రాక్షస స్థలము నింద్యము.

ఉదా: హైదరాబాదు శ వర్గమునకు చెందినది. శ వర్గము యొక్క స్వరాంకము 2, రాముడు య వర్గమునకు సంబంధించుటచే, య వర్గము యొక్క స్వరాంకము 3. దిశ ఉత్తరము, ఉత్తరము యొక్క స్వరాంకము 3. అపుడు, 2,3,3 కలిపితే 8, దీనిని 3చే భాగిస్తే శేషము 2 కావున సమస్థలము.

-: 3వ పద్ధతి :-

గ్రామ, నామ, దిశల యొక్క స్వరాంకములను కలిపి వచ్చిన సంఖ్యకు 9 కలిపి ఈ మొత్తమును 7చే గుణించి 4చే భాగిస్తే శేషము 1 అయితే సౌఖ్యము, 2 అయితే సుప్తము, 3 అయితే మృతము, 4 అయితే శూన్యము.

ఉదా: హైదరాబాదు శ వర్గములోనిది. శ వర్గము యొక్క స్వరాంకము 2. రాముడు య వర్గమునకు సంబంధించుటచే య వర్గముయొక్క స్వరాంకము 3. దిశ ఉత్తరము. స్వరాంకము 3. అపుడు, 2,3,3 కలిపితే 8. ఆ 8కి 9 కలిపితే 17. 17ని 7చే గుణిస్తే వచ్చినది 119. ఈ 119ని 4చే భాగిస్తే శేషము 3. కావున నింద్యము.

-: 4వ పద్ధతి :-

స్థలమందు జల్లిన సర్వబీజములు 3 రోజులలో మొలిస్తే ఆ స్థలము ఉత్తమము. 5 రోజులలో మొలిస్తే మధ్యమము. 7 రోజులలో మొలిస్తే అధమము. (సర్వ బీజములు – వడ్లు, పెసలు, గోధుమలు, ఆవాలు, నువ్వులు, యవలు మొదలగునవి.)

-: శల్యోద్ధరణము :-

ఎముకలు, బూడిద, ఊక, బొగ్గులు, కట్టెలు, లోహ శకలములు

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

మొదలగునవి శల్యములనబడును. స్థలము త్రవ్వి శల్యములను తీసివేయవలెను. **పురుషాధః స్థితం శల్యం న గృహే దోషదం భవేత్** – అనగా పురుష ప్రమాణము లోతుకంటె ఎక్కువ లోతులో శల్యములు కలబడితే గృహనిర్మాణమునకు దోష ప్రదములు కావు. పురుష ప్రమాణము అంటే 120 అంగుళములు. 6 అడుగులని కొందరి అభిప్రాయము.

శల్య విచారణ :- అ క చ ట త ప య శ లను 8 అక్షరములు వరుసగా తూర్పు మొదలు ఈశాన్యము వరకు 8 దిక్కులు, హ ప య లు మధ్యను సూచించును.

ఈశాన్యం	తూర్పు	ఆగ్నేయం
శ వర్గము	అ వర్గము	క వర్గము
య వర్గము	హ ప య వర్గములు	చ వర్గము
ప వర్గము	త వర్గము	ట వర్గము
వాయవ్యం	పడమర	నైర్ఋతి

ఉత్తరం / దక్షిణం

ప్రాశ్నికుడు ఉచ్చరించిన ప్రథమాక్షరమును బట్టి శల్యములు ఏ దిక్కులో నుండునో తెలిసికొనవచ్చును.

ఉదా: ప్రశ్న క అను అక్షరముతో మొదలయితే శల్యములు ఆగ్నేయమందు ఉండునని ఊహించవచ్చును. ప్రశ్న పైన చెప్పబడిన ఏ అక్షరముతోను ప్రారంభము కాకపోతే స్థల మందు శల్యములు లేవని చెప్పవచ్చును.

-: తానున్న గృహములో శల్యములను తెలిసికొనుట :-

మూడు సంవత్సరాలకొకసారి ఇంటిలో మరణము కలుగుతూ ఉంటే, తూర్పు భాగమున మనుష్య శల్యములు ఉండవచ్చును. ఆ ఇంటిలో నున్నవారికెవరికైన ఉద్యోగభంగము తత్సంబంధమైన కష్టములు కలిగితే ఆగ్నేయమున గాడిద ఎముకలు ఉండవచ్చును. గృహ యజమాని దీర్ఘవ్యాధితో బాధ పడుతూ వుంటే, దక్షిణమున ఎముకలుండ వచ్చును. మృత శిశువులు కలుగుతూ వుంటే నైఋతిలో కుక్క ఎముకలు ఉండ వచ్చును. కుటుంబములో ఎవరికైనను ఉన్మాదము కలిగితే పడమరన శిశుశల్యములు ఉండవచ్చును. గృహయజమాని 12 సంవత్సరములలో సంపత్తు క్రమముగా కోల్పోయినచో ఉత్తరమున మనిషి ఎముకలు ఉండవచ్చును. గృహ యజమాని దావాలతోను, శత్రువులతోను 12 సంవత్సరములుగా బాధ పడుతూ వుంటే బొగ్గులు ఊక వాయవ్యమున ఉండ వచ్చును. పశునష్టము కలుగుతూ ఉంటే ఈశాన్యమున పశుశల్యములు ఉండవచ్చును. వంశ క్షయము కలిగితే గృహ మధ్య భాగమున ఇనుపముక్కలు, ఎముకలు, బూడిద ఉండవచ్చును.

స్థలమును శుభ్రపరచడానికి త్రవ్వుతున్నపుడు బంగారము, ఇటుకలు, రాళ్ళు కనబడితే మంచిది. ఊక, ఎముకలు, గ్రుడ్లు, పాములు, చినిగిన గుడ్డ పీలికలు కనపడుట మంచిది కాదు. బొగ్గుముక్కలు కనిపిస్తే అగ్ని ప్రమాద సూచకము. దూది కనబడితే వ్యాధి సూచకము. గవ్వలు కనబడితే తరచు కలహములు కలుగుతాయి. కావున అటువంటి వాటిని తీసివేసి స్థలమందు తెల్లని మట్టితో చదును చేయవలెను.

స్థలములు ఆకారమును బట్టి సాధారణముగా 10 రకములుగా చెప్పుకోవచ్చు. అవి (1) త్రికోణము, (2) చతురస్రము, (3) వృత్తము, (4) భద్రాసనము, (5) చక్రము, (6) విషమ బాహువు, (7) వ్యజనము, (8) త్రికోణము, (9) కూర్మ పృష్ఠము, (10) ధనుస్సు. వీటిలో చతురస్ర మరియు ఆయత అనగా దీర్ఘచతురస్ర స్థలములు గృహనిర్మాణానికి ప్రశస్తములు.

అన్ని దేశములకును ధ్రువస్థానము ఉత్తరమున ఉండుటచే దిక్సూచి యంత్రముచే ముందుగా ఉత్తరదిశను తెలిసికొనినచో, ఇతర దిశలను సులభముగా తెలిసికొనవచ్చును. చతురస్ర, దీర్ఘచతురస్ర స్థలములు శ్రేష్ఠములు అయినను, మినప గింజ ప్రమాణమైనను ఈశాన్యము పెరిగియుంటే మంచిది. ఆగ్నేయము వడ్లగింజ ప్రమాణము పెరిగినను శుభావహము కాదు. ఈశాన్యము ఎంత పెరిగితే అంత మంచిది అనుట ఆధునికుల అభిప్రాయము కాని ఇది విషమబాహు స్థలము అవుతుంది.

-: స్థలము – వీధులు :-

1. తూర్పు స్థలము : తూర్పున వీధియుంటే తూర్పు స్థలమంటారు. లేక తూర్పు ఉత్తర దక్షిణములందు వీధులున్నను తూర్పు స్థలమవుతుంది. ఇట్టి స్థలములో తూర్పున సింహద్వారము గల గృహము ప్రశస్తము.

2. ఆగ్నేయ స్థలము : తూర్పు దక్షిణములందు వీధులుంటే ఆగ్నేయ స్థలమవుతుంది. సింహద్వారము తూర్పున ఉండటం ప్రశస్తము. నిర్మాణానన్తరము దక్షిణమున తక్కువ స్థలము తూర్పున ఎక్కువ స్థలము ఉండటం శ్రేష్ఠము.

3. దక్షిణ స్థలము : దక్షిణమున వీధియున్నను లేక దక్షిణ తూర్పు పడమరలయందు వీధులున్నను దక్షిణ స్థలమవుతుంది. సింహద్వారము దక్షిణమున ఉండవచ్చును.

4. నైర్ఋతి స్థలము : దక్షిణ పడమరలయందు వీధులుంటే నైర్ఋతి స్థలమవుతుంది. సింహద్వారము పడమర ఉంటే ప్రశస్తము.

5. పశ్చిమ స్థలము : పడమరన వీధి లేక దక్షిణ ఉత్తరములందు వీధులున్నను పశ్చిమ స్థలము అవుతుంది. సింహద్వారము పడమరన ఉంటే ప్రశస్తము.

6. వాయవ్య స్థలము : ఉత్తర పడమరలందు వీధులుంటే వాయువ్య స్థలమవుతుంది. సింహద్వారము పడమరన ప్రశస్తము. తూర్పు ఉత్తరములందు స్థలము ఎక్కువ

పదలవలెను.

7. ఉత్తర స్థలము : ఉత్తరమున గాని లేక ఉత్తర తూర్పు పడమరలందు వీధులున్నను, ఉత్తర స్థలమవుతుంది. సింహ ద్వారము ఉత్తరమున ప్రశస్తము.

8. ఈశాన్య స్థలము : ఉత్తర తూర్పులందు వీధులుంటే ఈశాన్యపు స్థలమవుతుంది. సింహద్వారము తూర్పున ఉంచి ఎక్కువ స్థలమును ఉత్తరమున వదలవలెను. ఉత్తరమున సింహద్వారముంటే తూర్పున ఎక్కువ స్థలమును వదలవలెను.

-: స్థలముల ఎత్తు పల్లములు :-

తూర్పు ఈశాన్య ఉత్తర భాగములందు, పల్లముగా నుండుట, ఆగ్నేయ, దక్షిణ, నైర్ఋతి, పడమర వాయవ్య భాగములందు మెరకగా నుండుట మంచిది.

1. సుపథ వాస్తు : దక్షిణ ఆగ్నేయముల మధ్య మెరకగా నుండి వాయువ్య ఉత్తరముల మధ్య పల్లముగా ఉంటే సుపథ వాస్తు అని చెప్పబడుతుంది.

2. దీర్ఘాయుర్వాస్తు : ఉత్తర ఈశాన్యముల మధ్య పల్లము, నైర్ఋతి దక్షిణముల మధ్య మెరకగాను ఉంటే దీర్ఘాయుర్వాస్తు అనబడుతుంది. ఇది వంశాభివృద్ధి ప్రదము.

3. పుణ్యక వాస్తు : ఉత్తర ఈశాన్యముల మధ్య పల్లము, నైర్ఋతి పశ్చిమముల మధ్య మెరకగాను ఉంటే పుణ్యకవాస్తు అనబడుతుంది. ఇది ద్విజులకు అనగా బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులకు శుభప్రదము.

4. గజపృష్ఠ స్థలము : దక్షిణ, పడమర, నైర్ఋతి, వాయవ్యములందు మెరకగా నుండు స్థలము గజపృష్ఠ స్థలము అనబడు తుంది. దీర్ఘాయురారోగ్యములను ఇచ్చును.

5. కూర్మపృష్ఠ స్థలము : మధ్య భాగమందు మెరకగా నుండిన, కూర్మపృష్ఠ స్థలము అనబడుతుంది. సుఖసంతోషములనిచ్చును.

6. దైత్యపృష్ఠ స్థలము : పడమర పల్లము, తూర్పు ఆగ్నేయ ఈశాన్యములు మెరకగా నుండుట దైత్యపృష్ఠ స్థలమనబడును. ధన, పుత్ర, పశు హాని.

7. నాగపృష్ఠ స్థలము : తూర్పు పడమరలు పొడవు, దక్షిణోత్తరములు మెరక ఉన్న స్థలమును నాగపృష్ఠ స్థలము అంటారు. మృత్యు భయము, శత్రుభయము.

-: పల్లములున్న స్థలములు :-

1. గోవీధి స్థలము : తూర్పున పల్లముగా ఉంటుంది. ఇది పశుసంపదను ఇస్తుంది.

2. ధాన్యవీధి స్థలము : వాయవ్యమున పల్లముగా ఉంటుంది. ఇది ధాన్య సంపదనుఇస్తుంది.

3. గజవీధి స్థలము : ఉత్తరమున పల్లముగా ఉంటుంది. ఇది సంపదనిస్తుంది.

4. ధనవీధి స్థలము : ఈశాన్యమున పల్లముగా ఉంటుంది. సుఖసంపదలనిస్తుంది.

5. వహ్నివీధి స్థలము : ఆగ్నేయమున పల్లముగా ఉంటుంది. రోగ భయము కలుగజేస్తుంది.

6. ప్రేతవీధి స్థలము : దక్షిణమున పల్లముగా ఉంటుంది. రోగభయము కలుగజేస్తుంది.

7. నాగవీధి స్థలము : నైర్ఋతి పల్లముగా ఉంటుంది. సర్పబాధ కలుగుతుంది.

8. జలవీధి స్థలము : పడమర పల్లముగా ఉంటుంది. ఎప్పుడూ డబ్బు కొరత ఏర్పడుతుంది.

-: అశుభ వాస్తు స్థలములు :-

1. పితామహ వాస్తు : తూర్పు, ఆగ్నేయములందు మెరక, పడమర వాయవ్యములందు పల్లము. శుభప్రదము కాదు.

2. అపథ వాస్తు : తూర్పు, ఆగ్నేయములందు పల్లము, పడమర వాయవ్యములందు మెరక. కలహములు కల్గును.

3. రోగకృద్వాస్తు : దక్షిణ, ఆగ్నేయములందు పల్లము, వాయువ్య ఉత్తరములందు మెరక. రోగభయము.

4. అర్గళ వాస్తు : దక్షిణ, ఆగ్నేయములందు పల్లము, ఉత్తర ఈశాన్యములందు మెరక. బ్రహ్మహత్యాదోషము కలుగును.

5. శ్మశాన వాస్తు : తూర్పు, ఈశాన్యములందు మెరక, పడమర నైర్ఋతి లందు పల్లము. కులక్షయము.

6. శ్వేనక వాస్తు : ఆగ్నేయమున పల్లము, నైర్ఋతి వాయువ్య ఈశాన్యములందు మెరక. మృత్యుభయము.

7. శ్వముఖ వాస్తు : నైర్ఋతిన పల్లము, ఈశాన్య ఆగ్నేయ పడమరలందు మెరక. దరిద్రము కలుగజేయును.

8. బ్రహ్మఘ్ని వాస్తు : నైర్ఋతి ఆగ్నేయ ఈశాన్యములందు మెరక. తూర్పు వాయవ్యములందు పల్లము. అశుభప్రదము.

9. స్థావర వాస్తు : ఆగ్నేయమందు మెరక, నైర్ఋతి వాయవ్య ఈశాన్యములందు పల్లము. కులనాశనము కలుగజేయును.

10. స్థండిల వాస్తు : నైర్ఋతి యందు మెరక, ఆగ్నేయ వాయవ్య ఈశాన్యములందు పల్లము. నాశనము.

11. శాండుల వాస్తు : ఈశాన్యమందు మెరక, ఆగ్నేయ నైర్ఋతి వాయవ్యములందు పల్లము. అశుభము.

-: కొలమానము :-

స్థలగృహాదులను కొలుచుటకు అంగుళహస్తముల గురించి గ్రంథములలో వివరింపబడిననూ, అంగుళహస్తముల నిర్వచన ములో భిన్నాభిప్రాయములు, హస్తముల రకములలో బాహుళ్యము ఉన్నట్లు సర్వవిశదము (మయమతములో).

8 పరమాణువులు	=	1 రేణువు
8 రేణువులు	=	1 వాలాగ్రము
8 వాలాగ్రములు	=	1 లీక్ష
8 లీక్షలు	=	1 యూక
8 యూకలు	=	1 యవ
8 యవలు	=	1 అంగుళము

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

అంగుళంతు భవేన్మాత్రం వితస్తిర్ద్వాదశాంగుళమ్ – అని చెప్పుటచే 12 అంగుళములు 1 వితస్తి, 2 వితస్తులు 1 హస్తము. అనగా 24 అంగుళములు. దీనిని కిష్కువంటారు. 24 అంగుళముల హస్తము ప్రాజాపత్యము. 20 అంగుళముల హస్తము ధనుర్ముష్టి. 27 అంగుళముల హస్తము ధనుర్గ్రహం అంటారు. ఈ నాలుగు రకముల హస్తములలో ధనుర్ముష్టి వాస్తువులకుపయోగించాలి. మధ్యవ్రేలు యొక్క మధ్య పర్వము యొక్క విస్తారము ఎంత ఉండునో ఆ ప్రమాణము మాత్రాంగుళముగా చెప్పబడినది. సమరాంగణ మందు ప్రాశయ, సాధారణ, శయహస్తములు చెప్పబడినవి. వాస్తురాజ వల్లభమందు ఉత్తమ గజము, మధ్యమ గజము, అధమ గజము అను 3 భేదములు చెప్పబడినవి. ప్రాసాదములకు మధ్యమ గజముచే కొలుచుకొనవలెను **"మధ్యేన హర్మ్యాదికం".** 7 యవోదరములచే నిర్ణయింపబడినది మధ్యమగజము. బ్రొటన వ్రేలు యొక్క చుట్టుకొలతలో సగము ప్రమాణము 1 అంగుళము. ఇట్టి 24 అంగుళములు 1 హస్తమని జ్యోతిర్నిబంధములో చెప్పబడింది.

శ్రీ విద్యామాధవీయములో – **బ్రహ్మక్షత్రేధనుస్తథా** – అని చెప్పుటవలన బ్రాహ్మణులకు, క్షత్రియులకు ధనువనెడి హస్తముతో కొలువవలెను. **"షట్ త్రింశత్ ధనురిత్యుక్తమ్"** అనుట వలన 36 అంగుళములు గల ధనువనెడి హస్తమని చెప్పబడినది. 36 అంగుళములు కల ధనుర్వస్తము బ్రాహ్మణ క్షత్రియులకు చెప్పబడుట వలన ధనుర్వస్తము అనగా 36 అంగుళముల గజముతో అన్ని వర్గముల వారు కొలత తీసికొనవచ్చును. ఇది సులభము.

–: మేలనము :–

వివాహ విషయంలో వధూవరులకు మేలపక విచారణ చేసినట్టు గృహ గృహాధిపతులకు విచారణ చేయవలెనని జ్యోతిర్నిబంధములో చెప్పబడినది. కాలామృత మందు కూడా – **దంపత్యోరపి యత్ఫలం పరిణయే కర్తుః గృహే తత్ఫలమ్** – అని చెప్పబడినది. ముహూర్త చింతామణిలో చెప్పబడిన అష్టవిధ కూటములతో గృహ యజమాని నక్షత్రమునకు ఏ నక్షత్రము గృహమునకు కుదురుతుందో విచారణ చేయవలెను. ఇచట గృహ నక్షత్రమంటే గృహనిర్మాణ సమయమున నుండు నక్షత్రము కాదని తెలియ దగును. జ్యోతిర్నిబంధమున వాస్తు విషయమున నామరాశి ప్రధానత్వమే చెప్పబడినది **"దేశే గ్రామే యుద్ధే సేవాయాం వ్యవహారకే। నామరాశేః ప్రధానత్వం జన్మరాశిం న చిన్తయేత్".** ఇచ్చట రాశి కల్పనము భిన్నముగా చెప్పబడినది. మేషమందు అశ్విని భరణి కృత్తిక, సింహమందు మఘ పుబ్బ ఉత్తర, ధనుస్సునందు మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ నక్షత్రములు కల్పించబడినవి. మిగిలిన రాశులలో, రెండేసి నక్షత్రములను కల్పించాలి. వృషభంలో రోహిణి మృగశిరలు, మిథునంలో ఆర్ద్ర పునర్వసులు, కర్కాటకములో పుష్యమి ఆశ్లేషలు, కన్యలో హస్త చిత్రలు, తులలో స్వాతి విశాఖలు, వృశ్చికములో అనూరాధ జ్యేష్ఠలు, మకరంలో శ్రవణ ధనిష్ఠలు, కుంభంలో శతభిష పూర్వాభాద్రలు, మీనంలో ఉత్తరాభాద్ర రేవతులు కల్పించబడినవి. ఇందుకు గర్గమహర్షి – **అశ్విన్యాది త్రయం మేషే సింహే ప్రోక్తం మఖాత్రయం। మూలాదిత్రితయం చాపే శేషభేషు ద్వయం ద్వయమ్** ॥ మరియొక విశేషము. వివాహ విషయంలో ఏకనాడీ నక్షత్రములు నింద్యములు. కాని వాస్తు విషయంలో, ఏకనాడీ నక్షత్రములు ప్రశస్తములు. **సేవ సేవకయో శ్చైవ గృహ తత్స్వామినో రపి। పరస్పరం మిత్రయోశ్చ హ్యేకనాడీ ప్రశస్యతే** ॥

–: క్షేత్రఫల సాధనము :–

పైన చెప్పబడిన ప్రకారము అష్ట కూటములను విచారించి, తన నామ నక్షత్రమునకు, అనుకూలమయిన గృహనక్షత్రమును నిర్ణయించుకొనవలెను. సామాన్యముగా ఆర్ద్ర పునర్వసు పుష్యమి ఆశ్లేష మఘ పుబ్బ శతభిషం పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర ఈ 9 నక్షత్రములును గృహనక్షత్రములుగ పనికి వస్తాయి. వీటిలో తమకు యోగ్యమైన నక్షత్రమును నిర్ణయించుకొనవచ్చును. మరియు తనకు ఇష్టమైన ఆయమును నిర్ణయించుకొనవలెను. **ఆయములు 8 :** అవి 1. ధ్వజ, 2. ధూమ, 3. సింహ, 4. శునక, 5. వృషభ, 6. ఖర, 7. గజ, 8. కాక. వీటిలో ధ్వజాయము, సింహాయము, వృషభాయము, గజాయములు శుభప్రదములు.

క్షేత్రఫలమునకు గృహపిండమని, పదమని నామాంతరములు కలవు. పైన చెప్పబడినట్లుగా తన కిష్టమయిన గృహ నక్షత్ర సంఖ్యలో 1 తీసివేసి, 152 చే గుణించవలెను. తన కిష్టమయిన ఆయ సంఖ్యలో 1తీసివేసి 81 చే గుణించవలెను. ఈ రెండింటి గుణఫలములు కలిపి, దీనికి 17 కలిపి, 216 చే భాగించగా, మిగిలిన శేషము క్షేత్రఫలము లేక పదము అవుతుంది.

ఉదా:– గృహ నిర్మాత ఆనంద్. నామ నక్షత్రము కృత్తిక. మేషరాశి. ఇష్ట నక్షత్రము మఘ. అశ్విని నుంచి మఘ 10వ నక్షత్రము.

కావున : 10–1=9, 9 × 152 = 1368.

ఇష్టమయిన ఆయము గజాయము. ఇది 7వ ఆయము. కాబట్టి,

7×1 = 7, 6 × 81 = 486.

1368 + 486 = 1854.

1854 + 17 = 1871

1871 ని 216 చే భాగిస్తే శేషము = 143.

అంటే, 143 హస్తములు గృహము యొక్క పదమవుతుంది. వెడల్పు 11 హస్తములు ఉంచితే పొడవు 13 హస్తములు అవుతుంది. (పదము = పొడవు×వెడల్పు) పదమును ప్రధాన

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

గృహమునకు గాని, లేక గర్భమునకు గాని అవశ్యము సాధించ వలెను. హస్తములనగా గజములు. వెడల్పుచే పదమును భాగించగా, శేషము మిగిలితే, 36 చే గుణించి, వెడల్పుచే భాగిస్తే అంగుళములగును. ఈ అంగుళాది నిక్షేపణ కేవలము పొడవునందే గాని వెడల్పునందు చేయరాదు. తూర్పు పడమరల కొలత కంటె నాలుగవ వంతైన అధికం దక్షిణోత్తరముల కొలత ఉండవలెను. దీనిని చంద్రవిద్ధ అంటారు. దీనికి వ్యత్యయము సూర్యవిద్ధ. ఇది శుభప్రదము కాదు.

పూర్వపశ్చిమయోర్దీర్ఘం సపాదం దక్షిణోత్తరమ్ ।
శుభావహం చంద్రవిద్ధం సూర్యవిద్ధం న శోభనమ్ ॥

-: ఆయాది వర్గ సాధన :-

వర్గులను సాధించు విషయములో కొందరు చతుర్దశ వర్గులను, కొందరు ఏకాదశ వర్గులను సాధిస్తారు. కాని కనీసము, షడ్వర్గులైన సాధించుట ఆవశ్యకమని వశిష్ఠ సంహిత యందు చెప్పబడినది.

1. (పదము × 9) / 8 = ఆయము
2. (పదము × 8) / 12 = ధనము
3. (పదము × 3) / 8 = ఋణము
4. (పదము × 9) / 7 = వారము
5. (పదము × 8) / 27 = నక్షత్రము
6. (పదము × 6) / 9 = అంశ

1. ఆయములలో ధ్వజ (1), సింహ (3), వృషభ (5), గజ (7) ఆయములు శుభప్రదములు. కావున ఆయ సాధనలో బేసి సంఖ్యలగు 1,3,5,7 శేషములు ప్రశస్తములు. 2,4,6,8 శేషములు అశుభప్రదములు. బ్రాహ్మణుని విషయములో సింహాయనమును త్యజించుట మంచిది.

2. ధనసంఖ్య ఋణసంఖ్య కంటే ఎక్కువ ఉండుట ప్రశస్తము.

3. ఋణసంఖ్య ధనసంఖ్య కంటె తక్కువ ఉండవలెను.

4. వారములో శని ఆది మంగళవారములు త్యాజ్యములు.

5. గృహనిర్మాత యొక్క నామ నక్షత్రమునుండి గృహ నక్షత్రము వరకు లెక్కించి 9చే భాగించగా శేషములు 1,2,4,6,8 యోగ్యములు. నామనక్షత్రము, గృహ నక్షత్రము ఒకటే అగుట, భిన్నరాశులయినపుడు మాత్రమే శుభప్రదముగాని రాశి ఒకటే అయినప్పుడు శుభప్రదము గాదని కొందరి అభిప్రాయము. **రాశ్యైక్యే యం దోషః న తు భిన్నరాశిత్వే - పీయూషధారా.**

మరియు, గృహనక్షత్రములు ఉత్తమ మధ్యమ అధమములుగా విభజింపబడినవి.

ఉత్తమ నక్షత్రములు

అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, చిత్ర, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం.

మధ్యమ నక్షత్రములు

ఆర్ద్ర, పునర్వసు, ఉత్తరఫల్గుని, జ్యేష్ఠ, ఉత్తరాభాద్ర, రేవతి.

అధమ నక్షత్రములు

భరణి, కృత్తిక, ఆశ్లేష, మఘ, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, స్వాతి, విశాఖ, మూల.

6. అంశ అనగా నవాంశ. శేషములు 1,4,5,6 నిండ్యాంశలు. శేషములు 2, 3, 7, 8, 9 యోగ్యములు.

షడ్వర్గ సాధనకు ఉదాహరణము: ఇంతకుముందు ఉదాహరణములో సాధిత పదము (క్షేత్ర పదము) 143.

1. (143 × 9) / 8 = శేషము 7.
   అనగా గజాయము. ఇది ప్రశస్తము.
2. (143 × 8) / 12 = శేషము 4.
   ఇది ధనము.
3. (143 × 3) / 8 = శేషము 5.
   ఇది ఋణము.
4. (143 × 9) / 7 = శేషము 6.
   అనగా శుక్రవారము, మంచిది.
5. (143 × 8) / 27 = శేషము 10.
   10వ నక్షత్రము మఘ. అధమ నక్షత్రము.
   కానీ తారాబలము కుదిరినది.
6. (143 × 6) / 9 = శేషము 3.
   ఇది ప్రశస్తము.

కావున 6 వర్గులలో ఆయ, వార, నక్షత్ర అంశలు ప్రశస్తములు. ఈ దిగువ పట్టికలో చతుర్దశ ఏకాదశ నవ వర్గులు సుబోధకములు.

చతుర్దశవర్గు		ఏకాదశవర్గు	నవవర్గు	షడ్వర్గు
గృ - హా				
ఆయం	9 - 8	ఆయం	ఆయం	ఆయం
ఆయువు	9 - 120	ఆయువు	ఆయువు	
ధనం	8 - 12	ధనం	ధనం	ధనం
ఋణం	3 - 8	ఋణం	ఋణం	ఋణం
తిథి	6 - 30	తిథి	తిథి	
వారం	9 - 7	వారం	వారం	వారం
నక్షత్రం	8 - 27	నక్షత్రం	నక్షత్రం	నక్షత్రం
అంశ	6 - 9	అంశ	అంశ	అంశ
దిక్పతి	9 - 8	దిక్పతి	దిక్పతి	
యోగం	4 - 27	యోగం		
కరణం	5 - 11	కరణం		
భూతం	3 - 5			
కులం	9 - 4			
లగ్నం	9 - 12			

ముహూర్తగణపతిలో తిథి విషయమున గుణకము 8 హారకము 15 అని చెప్పబడింది. మరియు, ఆయు ర్విషయములో గుణకము 8 అని చెప్పబడింది. కావున, ఈ రెండు అభిప్రాయములు కాలామృతాభిప్రాయానికి భేదించినవి.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

గమనిక : సాధించిన గృహపిండము లేక పదముచే గృహ ప్రమాణము తక్కువగా ఉంటే దానికి 216 లేక 2 ని 216చే గుణించి, లేక 3 ని 216 చే గుణించటం, తన ఇచ్ఛానుసారము సాధిత గృహపిండమునకు కలిపితే, వాస్తవిక గృహపిండము లేక పదము అవుతుంది. ఇప్పుడు వెడల్పును కల్పించి పొడవును నిశ్చయించవలెను. **ఆయుః షష్ట్యధికం శుభం గృహపతేః హీనంతు హానిప్రదం** – కాలామృతం. ఆయు ర్విషయమున ఆయుస్సంఖ్య 60 కంటె ఎక్కువ ఉండుట మంచిది. తక్కువ నింద్యము.

రిక్త తిథులు

అమావాస్య, శుక్ల పాడ్యమి, అనిష్టప్రదములు. తక్కినవి యోగ్యములు.

పైన చూపిన పట్టిక పరిశీలిస్తే ఆయ సంఖ్యకును దిక్పతి సంఖ్యకును భేదము లేదు. మరియు, ఆయ ఫలితములు దిక్పతి ఫలితములు సమానముగా చెప్పబడుట వలన ముహూర్త చింతామణిలో, 9వ వర్గ దిక్పతికి బదులు యోగము చెప్పబడినది.

ఇక భూత విషయమున శేషం 1 భూతత్త్వము, 2 మిగిలితే జలతత్త్వము, 3 మిగిలితే అగ్నితత్త్వము, 4 మిగిలితే వాయుతత్త్వము, 5 మిగిలితే ఆకాశతత్త్వము. వీటిలో భూతత్త్వ, జలతత్త్వములు ప్రశస్తములు.

కుల విషయములో, శేషం 1 బ్రాహ్మణ, 2 క్షత్రియ, 3 వైశ్య, 4 శూద్ర. ఏ కులం వారికి ఆ కులసంఖ్య యోగ్యము. ఇక లగ్న విషయంలో పాపగ్రహాధిపత్య లగ్నములు నింద్యములు. ఈ దిగువ పట్టికలో 9 యోగ్య నక్షత్రములకు (మతాంతరము), ధ్వజ, సింహ, వృషభ, గజాయములకు సాధిత పదములు తెలియదగును.

ఈ క్రింద చూపిన పట్టికలో చూపబడిన పదములకు ద్విగుణీకృతాదులను చేసికొనవచ్చును.

ధ్వజ సింహ వృషభ గజాయనముల పట్టిక

గృహనక్షత్రము	ధ్వజ	సింహ	వృషభ	గజ
ఆర్ద్ర	129	75	21	183
పునర్వసు	65	11	173	119
పుష్యమి	1	163	109	55
ఆశ్రేష	153	99	45	207
మఘ	89	35	197	143
పూర్వఫల్గుని	25	187	133	79
శతభిషం	57	3	165	111
పూర్వాభాద్ర	209	155	101	47
ఉత్తరాభాద్ర	145	91	37	199

–: శంకు విన్యాసము :–

శంకువును తయారుచేయుటకు కావలసిన చెక్కకు ఉపయోగించు వృక్షములు బిల్వ, శమి, దేవదారు, మద్ది, క్షీర, వృషములు మొదలగునవి. **వితస్తి మాత్రం శంకు స్స్యాత్సర్వేషాం సర్వదా శుభం** – అను వశిష్ఠోక్తి ననుసరించి సర్వ వర్ణముల వారికి 12 అంగుళముల శంకువును వినియోగించవచ్చును. **శంకు వృత్తం తదర్ధకమ్** అనగా శంకు ప్రమాణము సగటు చుట్టుకొలత యుండవలెను. ఈశాన్యమున శంకుస్థాపనము బహుసమ్మతమయియున్నది. సూత్రన్యాస, శిలాన్యాస ,ప్రథమేష్టకాదులన్ని ఈశాన్యము నుండి ప్రారంభము చేయవలెను.

సంప్రార్థ్య స్థాపయే ద్గేహే శంకుం వైథిత్తి మధ్యమే ।
ప్రధాన సదనం వీక్ష్య శంకుం తత్రైవ విన్యసేత్ ॥

అను ప్రామాణిక వచనముల బట్టి ప్రధాన గృహప్రదేశమందే శంకుస్థాపన చేయుట శాస్త్రీయము.

–: ఏకాశీతిపద వాస్తు :–

ప్రాసాదభవన గృహారంభ ప్రవేశాదుల యందు ఏకాశీతి పదవిన్యాస పూర్వకముగ వాస్తు పూజను చేసి, వాస్తుబలి, బ్రాహ్మణ భోజనం, బీదలకు అన్నదానం, మొదలగునవి జరుపవలెను. మత్స్యపురాణమందు చెప్పబడిన ప్రకారము ఏకాశీతి పదవిన్యాస చక్రము ఈ దిగువ చూడదగును. పడమర మొదలు తూర్పు వరకు పది రేఖలు దక్షిణము నుంచి ఉత్తరము వరకు 10 రేఖలును మొత్తం 20 రేఖలు వరుసగా శాన్తా, యశోవతీ, కాంతా, విశాలా, ప్రాణవాహినీ, సతీ, వసుమతీ, నందా, సుభద్రా, మనోరమా, మరిణీ, సుప్రభా, లక్ష్మీ, విభూతీ, విమలా, ప్రియా, జయా, జ్వాలా, విశోకా, ఇడా అను పేర్లతో వ్యవహరింపబడినవి.

ఏకాశీతి పద విన్యాస చక్రము

చరకి — తూర్పు — విదారి

1	2	3	4	5	6	7	8	9
32	1						2	10
31		8		1		2		11
30			బ్ర	బ్ర	బ్ర			12
29		7	బ్ర	బ్ర	బ్ర	3		13
28			బ్ర	బ్ర	బ్ర			14
27		6		5		4		15
26	4						3	16
25	24	23	22	21	20	19	18	17

పాపరాక్షసి — పడమర — పూతన

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

పైన చూపబడిన పట్టికలో మధ్యభాగమున 9 గదులున్నవి. బ్ర అను అక్షరముతో చూపబడినవి. అధిష్ఠాన దేవత బ్రహ్మ, ఈ భాగము వాస్తు పురుషుని హృదయము. ఈ మధ్య భాగమునకు వాస్తు నామము గర్భము. ఈ భాగమునకైనను క్షేత్రఫలము లేక పదము అవశ్యము సాధించవలెను. తరువాత 16 గదులలో 8 అధిష్ఠాన దేవతలు.

1.	ఆర్యము	–	దక్షిణస్తనము
2.	సవిత	–	అంగుళ్యాగ్రము
3.	వివస్వంతుడు	–	దక్షిణ జఠరము
4.	విబుధ	–	మేఢ్రం
5.	మిత్ర	–	వామ జఠరం
6.	రాజయక్ష్మ	–	అంగుళ్యాగ్రము
7.	పృథ్వీధర	–	వామస్తనము
8.	అపవత్స	–	వక్షస్థలము

తరువాత 24 గదులలో నలుగురు అధిష్ఠాన దేవతలు.

1.	ఆపః	–	ముఖము
2.	సావిత్రి	–	అంగుళీమూలం
3.	ఇంద్ర	–	మేఢ్రం
4.	రుద్ర	–	అంగుళీమూలం

తరువాత 32 గదులు, 32 అధిష్ఠాన దేవతలు.

1.	శిఖీ	–	శిరస్సు
2.	పర్జన్య	–	దక్షిణనేత్రము
3.	జయన్త	–	దక్షిణ కర్ణము
4.	ఇంద్ర	–	దక్షిణ భుజము
5.	సూర్య	–	దక్షిణ బాహువు
6.	సత్య	–	బాహుమూలం
7.	భృశ	–	బాహుమధ్యం
8.	ఆకాశ	–	దక్షిణ కఫోణి
9.	వాయు	–	ప్రకోష్టము
10.	పూషా	–	దక్షిణ మణిబంధం
11.	వితథ	–	దక్షిణ పార్శ్వం
12.	గృహర్షత	–	దక్షిణ పార్శ్వం
13.	యమ	–	దక్షిణ ఊరు
14.	గంధర్వ	–	దక్షిణ జానూ
15.	భృంగరాజ	–	దక్షిణ జంఘం
16.	మృగ	–	దక్షిణ స్ఫిక్
17.	పితృగణ	–	పాదములు
18.	దౌవారిక	–	వామస్ఫిక్
19.	సుగ్రీవ	–	వామ జంఘము
20.	పుష్పదంత	–	వామ జానూ
21.	జలాధిప	–	వామ ఊరూ
22.	అసురః	–	వామపార్శ్వం
23.	శోష	–	వామపార్శ్వం
24.	పాప	–	వామ మణిబంధం
25.	రోగ	–	ప్రకోష్టము
26.	నాగ	–	వామ కఫోణి
27.	ముఖ్య	–	బాహుమధ్యము
28.	భల్లాట	–	బాహుమూలం
29.	సోమ	–	వామ బాహు
30.	సర్ప	–	వామభుజము
31.	అదితి	–	వామ కర్ణము
32.	దితి	–	వామ నేత్రము

పైన చూపిన 45 అంగాధిష్ఠాన దేవతలు గృహకర్త యొక్క అంగాధిష్ఠాన దేవతలగుదురు. గృహకర్త యొక్క ఏ అంగమందు దోషము కలుగునో, వాస్తు పురుషుని యొక్క ఆ అంగాధిష్ఠానదేవత బలహీనమైనదని తెలుసుకొని ఆ దేవతను పూజా, బలి, దానములతో సంతుష్టిపరచినచో క్షేమము కలుగును. వాస్తు పురుషుని కుడి భుజము బలహీనమయితే స్త్రీ దోషములు కలుగును, ఎడమ చెయ్యి బలహీనమైతే ధనధాన్య నష్టము కలుగును. శిరస్సు బలహీనమయితే అనారోగ్యము, పాదములు బలహీనమైతే స్త్రీ దోషములు, పుత్ర మరణము కలుగును. వాస్తుపురుషుని అన్ని అంగములు బలముగా నుండిన, ధనధాన్యాది సంపద కల్గుచుండును.

-: షోడశ వేధలు :-

01. అంధక : సింహద్వారమునకు (ప్రధాన ద్వారము) ఇరువైపుల కిటికీలు లేక పోవుట అంధక వేధ. **అంధకే రోగమతులం స్యాత్** – అనగా యజమానికి తరచు రుగ్మత కలుగుతుంది.

02. రుధిర : ఏకాశీతి పదవాస్తు ననుసరించక, గృహము కట్టితే రుధిర వేధ. **రుధిరేతి సారజం భయం** – అతిసార వ్యాధి కలుగుతుంది.

03. కుజ్జ : గృహమునకు తగునట్లు ద్వారములు, కిటికీలు పొడవు వెడల్పులు నుండనట్లయిన కుజ్జవేధ. కుష్ఠు, క్షయ, ఉబ్బసము మొదలగు వ్యాధులు కలుగవచ్చును. **కుజ్జే కుష్ఠాది రోగం స్యాత్.**

04. కాణ : సింహద్వారమునకు ఒకవైపున మాత్రమే కిటికీ ఉంటే కాణ వేధ కలుగుతుంది. – **కాణేంధత్వం ప్రజాయతే** – అనునట్లు నేత్ర రోగము కలుగవచ్చును.

05. బధిర : గృహముయొక్క నేలమట్టమునకు దిగువ భాగములో సింహద్వారముంటే బధిర వేధ – **పృథ్వీద్వారే సర్వదుఃఖం మరణం చ జాయతే** – దుఃఖములు, మృతి కలుగును.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

06. దిగ్వక్ర : గృహమునకు తగినట్లు గాక ద్వారములు కిటికీలు పెద్దవిగా నుండిన దిగ్వక్ర వేధ. **దిగ్వక్రే గర్భ నాశః స్యాత్** – సంతాన నష్టము కలుగుతుంది.

07. చిపిట : ఇంటి స్థలమునకు తగినట్లు గాక, తక్కువ ఎత్తుకల గృహమయితే చిపిట వేధ. **చిపిటే నీచ సంగతిః** – నీచులతో సాంగత్యము కలుగును.

08. మురజ : సింహద్వారమునకు ఏ పార్శ్వమైన ఎక్కువ ఎత్తు వుంటే మురజ వేధ. **మురజే చ కులక్షయః** – కులక్షయము కలుగుతుంది.

09. వ్యంగ్య : గృహము చూచుటకు అందహీనముగ, అనహ్యముగ నుండినచో వ్యంగ్య వేధ. **వ్యంగ్యే చ అంగతాహీనం** – అంగవైకల్యము కలుగును.

10. కుటిల : గృహ యజమాని ఎత్తు కంటే ఎత్తు తక్కువుంటే కుటిల వేధ. **కుటిలే చ గృహక్షయః** – వంశక్షయము కలుగును.

11. కుట్టక : గృహనిర్మాణమునకు స్థలము చదునుచేయకపోతే కుట్టకవేధ. పిశాచ బాధ కలుగును.

12. సుప్త : సూర్యుడున్న నక్షత్రము నుండి 5,7,9,12,19,26 వ నక్షత్రములందు క్రమముగా 4,8,5,3,6,7 ఘటికలలో గృహ నిర్మాణము ప్రారంభమయితే సుప్తవేధ. **సుప్తే గృహపతేః మృత్యుః** – మృత్యువు కలుగుతుంది.

13. శంకపాలక : స్తంభములు లేకుండా గృహనిర్మాణము జరిగితే శంకపాలక వేధ. అందు నివశించువారు కురూపులవుతారు.

14. వికటి : సింహద్వారము వికటముగాను, చాల పెద్దదిగాను ఉంటే వికట వేధ. **వికటే చ పతినాశనం** – గృహపతికి మృత్యువు.

15. కంక : విషమ సంఖ్యాక వసారాలు, అసమాన కొలతలును కలిగియున్న కంక వేధ. **కంకైశ్శూన్యం** – దారిద్ర్యముతో బాధపడును.

16. కైకర : చాల ఎత్తు, చాల విశాలము గల గృహము కైకర వేధ కలిగించును. గృహ యజమాని భార్యకు హాని కలుగును. **స్త్రీ హానిః కైకరే భవేత్.**

–: ద్వారములు :–

తూర్పు సింహద్వారము : కర్కాటక, వృశ్చిక, మీన రాశుల వారికి మంచిది.

దక్షిణ సింహద్వారము : కన్యా, మకర, వృషభ రాశుల వారికి మంచిది.

పశ్చిమ సింహద్వారము : మిథున, తుల, కుంభ రాశులవారికి మంచిది.

ఉత్తర సింహద్వారము : మేష, సింహ, ధనూ రాశుల వారికి మంచిది.

ఇది బహుగ్రంథ సమ్మతం.

ధ్వజాయము గల సింహ ద్వారము నాల్గుదిక్కులందును, సింహాయము గల సింహ ద్వారము పడమర వదిలి మిగిలిన దిక్కులందును, గజాయము గల సింహద్వారము తూర్పు, దక్షిణము లందును, వృషభాయము గల సింహద్వారము తూర్పునందును శుభప్రదమైనది.

సింహేచ్ఛోత్తర దిగ్ద్వారం పశ్చిమాస్యం వివర్ణయేత్ – అను విశ్వకర్మ ప్రకాశికా వాక్యమును బట్టి సింహాయము గల సింహద్వారము ఉత్తరమునందు కూడా శుభప్రదముగాదని తెలియదగును. బ్రాహ్మణులకు పశ్చిమ ద్వారము, క్షత్రియులకు ఉత్తర ద్వారము, వైశ్యులకు తూర్పు ద్వారము, శూద్రాదులకు దక్షిణ ద్వారము ప్రశస్తము.

–: ప్రధాన ద్వారస్థాన నిర్ణయము :–

దక్షిణమున 5 భాగములు, ఉత్తరమున 3 భాగములను వదలగా మిగిలిన భాగములలో ప్రధానద్వారము నుంచవలెను. మధ్యభాగమునందు ద్వారము పనికి రాదు. ఇంటిలో ప్రవేశించునప్పుడు ఏ భాగము దక్షిణభాగమో, ఆ భాగమే దక్షిణము.

విశతాం యథా భవనం భవన్తి తాన్యేవ దక్షిణతః

ప్రధాన ద్వారము తప్ప మిగిలిన ద్వారములు సమాన ప్రమాణములో నుండవలెను. సింహద్వారమందు, కుంభ పత్ర ఫలాది గంగళ చిహ్నములను చిత్రించవలెను.

సామాన్యముగ శిల్పులు ఉలి లోపల ప్రమాణమును తీసుకొని సింహద్వార ప్రమాణమును, ఇతర ద్వార ప్రమాణములను ఈ క్రింది విధముగా గ్రహిస్తున్నారు.

1. సింహద్వారము పొడవు 73 అంగుళములు. వెడల్పు 37 అంగుళములు. ఇతర ద్వారములు పొడవు 69 అంగుళములు. వెడల్పు 33 అంగుళములు.
2. సింహద్వారము పొడవు 71 అంగుళములు, వెడల్పు 35 అంగుళములు. ఇతర ద్వారముల పొడవు 69 అంగుళములు. వెడల్పు 33 అంగుళములు.
3. సింహద్వారము పొడవు 67 అంగుళములు. వెడల్పు 31 అంగుళములు. ఇతర ద్వారముల పొడవు 66 అంగుళములు. వెడల్పు 30 అంగుళములు.

సమసంఖ్యగల ద్వారములుండవలెను. 10, 20, 30 మొదలగు సున్నలు గల సంఖ్య పనికి రాదు. కిటికీలు అలమారలు ఈ విధముగానే చూచుకొనవలయును. ద్వారం లేని దిశలలో కిటికీలు ఉంచవలెను. ఒక ద్వారము, మరియొక ద్వారమునకు గాని కిటికీగాని అభిముఖముగా నుండవలెను. రెండుకంటె ఎక్కువ ద్వారములు దూరదర్శన యంత్రములోవలె నుండకూడదు.

ద్వారస్యోపరి యద్వారం, ద్వారం ద్వారస్య సమ్ముఖమ్ ।
న కార్యం వ్యయదం యచ్చ సంకటం తద్దరిద్రకృత్ ॥

ద్వారమునకు పైన ద్వారము, ద్వారమునకు సరిగా ఎదుటనున్న ద్వారము నింద్య మనుట వేరు వేరు ఆయములు గల అభిముఖ సింహద్వార విషయమని, జ్యోతిర్నిబంధ వాక్యోద్దేశముగా తెలియదగును. ద్వారములు మరీ పెద్దవి గాను, మరీ చిన్నవి గాను ఉండకూడదు. తలుపులు స్వయముగా తెరుచుకుంటున్నచో చిత్రభ్రమ కలుగుతుంది. స్వయముగా మూసుకుంటున్నచో కులనాశనము. లోపలకు వంగి యున్న ద్వారము యజమాని మృతిని కలిగించును. వెలుపలకు వంగిన ద్వారము పరదేశ ప్రవాసమును కలిగించును.

మధ్యే ద్వారం న కర్తవ్యం మనుజానాం కదం చ న ।
మధ్యే ద్వారు కృతే తత్ర కులనాశః ప్రజాయతే ॥

గర్భముయొక్క మధ్యరేఖలో సింహద్వారమధ్యమ ముండునట్లు ద్వారమును ఉంచరాదు.

-: ద్వార వేధ :-

ద్వారమునకు ఎదురుగా చెట్టు, బావి, స్తంభము, జల యంత్రము, వీధి మొదలగునవి ఉంటే ద్వారవేధ కలుగుతుంది. బృహత్సంహితలో -

రథ్యావిద్ధం ద్వారం నాశాయ కుమార దోషదం తరుణా
పంకద్వారే శోకో వ్యయోంబు నిస్రావిణీ ప్రోక్తః ।
కూపే నాపస్మారో భవతి వినాశశ్చ దేవతా విద్ధే
స్తంభేన స్త్రీ దోషాः కులనాశో బ్రహ్మణాభి ముఖే ॥

1. వీధికి ఎదురుగా ద్వారముంటే గృహ యజమానికి అనారోగ్యము.
2. చెట్టుకు ఎదురుగా ద్వారముంటే సంతాన నష్టము.
3. ద్వారమునకు ఎదురుగా ఎల్లపుడు బురద ఉంటే శోకము.
4. జలయంత్రముంటే వృధా ధన వ్యయం.
5. బావి ఉంటే అపస్మారక రోగము.
6. దేవతా విగ్రహముంటే వినాశము.
7. బ్రహ్మస్థానమునకు ఎదురుగా ద్వారముంటే కులనాశము.

వాస్తురత్నాకర వాఖ్యయందు, **బ్రాహ్మణాభిముఖే** - అని తీసుకొని బ్రాహ్మణ గృహాభిముఖద్వారమని చెప్పబడింది. కాని భట్టోత్పలుని వివృతియందు -

దేవ ద్వారం వినాశాయ శంకర ద్వారమేవ చ ।
బ్రహ్మణా యచ్చ సంవిద్ధం తద్ద్వారం కులనాశనమ్ ॥

అని వ్యాఖ్యానించబడినది. **ఉత్తరే పంచమ ద్వారం బ్రహ్మణో విద్ధముచ్యతే** అని విశ్వకర్మ ప్రకాశికలో చెప్పబడుట వలన ఉత్తరదిశ యందు 5వ భాగమందున్న ద్వారము బ్రహ్మవేధ యనబడుతుంది.

పైన చెప్పబడిన ద్వార వేధకములు, ద్వారము యొక్క ఎత్తుకు రెట్టింపు దూరములో ఉంటే, వేధ దోషము ఉండదు అని బృహత్సంహితయందు చెప్పబడింది. ముహూర్త గణపతిలో గృహముయొక్క ఎత్తుకు రెట్టింపు దూరములో ఉంటే వేధ దోషముండదని చెప్పబడింది.

శివలింగము గృహమునకు ఎదురుగా 100 దండముల దూరములో ఉన్ననూ, విష్ణు సంబంధ ఆలయమునకు వెనుక 100 దండములలో గృహమున్ననూ, దుర్గ గుడి పార్శ్వమందున్ననూ, గణపతి ఊర్ధ్వదృష్టి కలిగినను శుభావహము గాదు. దేవాలయ సన్నిధానమున నున్న గృహములకు ఛాయా వేధ కలుగుతుంది. ఇది 2, 3 యామములందు పడితే దోషము గాని మిగిలిన యామములందు పడితే ఛాయా దోషముండదు.

ఔత్తరాహులు కొందరు అన్ని గోడలతో సహా ఆయమును గణించి గృహ నిర్మాణము చేయుచున్నారు. కొందరు ప్రధాన గర్భమునకు మాత్రమే ఆయాదులను చూస్తున్నారు.

పాషాణే సర్వతో బాహ్యం ఇష్టికాయాం తదర్ధకం ।
వృత్తికాయాం పిండమాత్ర మిత్యుక్తం బ్రహ్మయామిళే ॥

రాళ్ళతో కట్టబడిన గృహము, ఆయము గోడ లోపలికే (ఇలి లోపల) ఉండవలెను. ఇటుకలతో కట్టిన గోడలకు ఆయం మధ్య ఉండవలెను. మట్టితో కట్టిన గోడలకు ఆయము లోపల నుండవలెను. కాని శిల్పరత్నమందు, **గృహాణాం భిత్తి మధ్యే తు** అనుట వలన గృహములన్నిటికిని, అన్ని విధములైన గోడలకును ఆయం గోడల మధ్యకే ఉండాలి. ఈ విషయం ఆంధ్రదేశంలో ఎక్కువగా ప్రచారంలో ఉన్నది.

-: ప్రహారీ గోడలు, గేటు, వీధిశూలలు :-

ఇల్లు కట్టుటకు ముందు ప్రహరీ గోడ చుట్టూ కట్టుట మంచిది. ఇది సమీప పరిసరాలలోని వాస్తుదోషము నుంచి కాపాడుతుంది. తూర్పుప్రహరీ గోడ యొక్క ఎత్తు, పడమర ప్రహరీ గోడ ఎత్తుకంటే తక్కువ ఉండవలెను. ఉత్తరపు ప్రహరీ గోడ ఎత్తు దక్షిణ ప్రహరీ గోడ ఎత్తు కంటె తక్కువగా ఉండవలెను. ఈ విధముగా ఉంటే, సంపద, వృద్ధి, సత్సంతానము కలుగుతుంది.

గేటును సింహద్వారమునకు ఎదురుగా పెట్టదలచుకుంటే సింహద్వార మధ్య బిందువు గేటు యొక్క మధ్యబిందువు లంబరేఖలో నుండకూడదు. గేటు యొక్క ఎత్తు సింహద్వారము ఎత్తుకంటే తక్కువ ఉండవలెను. సింహద్వారము యొక్క వెడల్పు కంటె గేటు యొక్క వెడల్పు ఎక్కువగా ఉండవలెను. గేటు తూర్పున గాని, ఈశాన్యమున గాని, ఉత్తరమున గాని ఉండుట మంచిది. తూర్పు సింహ ద్వారమునకు ఈశాన్యమున, పడమర సింహద్వారమునకు ఆగ్నేయమున, ఉత్తర సింహద్వారమునకు వాయవ్యమున గేటు పెట్టవచ్చును. **రథ్యావిద్ధం ద్వారం నాశాయ** అనగా వీధికి ఎదురుగా ద్వారమున్న గృహ యజమానికి కీడు కలుగుతుంది. గృహముయొక్క ఇరు పార్శ్వములకు ఒక వీధి

రెండుగా చీలిపోతే అది మార్గవేధ. ఇది శోక సంతాపములను కలిగిస్తుంది.

మార్గశ్చైకో యథా గచ్ఛేత్ ఉభయోః గృహ పార్శ్వయోః ।
మార్గవేధా స్తథా స స్యాత్ శోక సంతాప కారకః ॥

తూర్పున స్నానగృహము, ఆగ్నేయమున వంట యిల్లు, దక్షిణమున శయన గృహము, నైర్ఋతిన ఆయుధ గృహమును, పడమర భోజన గృహమును, వాయవ్యమున పశుశాల, ఉత్తరమున ధనశాల, ఈశాన్యమున పూజా గృహమును కట్టవలెను. వాటి వాటి ఆయముల నెరిగి కట్టవలెను. (కాలామృతము)

-: మెట్లు కట్టుట :-

పై అంతస్థులకు వెళ్ళడానికి మెట్లు ఇంటికి పడమర ఉత్తర దిక్కు లందు ప్రారంభమై దక్షిణావర్తముగా ఉండాలి. మెట్లకు పైభాగమున ఉన్న ద్వారము తూర్పు దక్షిణ దిక్కుల వైపు ఉండాలి. మెట్లకు క్రిందిద్వారము పై ద్వారము కంటే 12వ వంతు తక్కువ ఉండాలి. క్రిందనున్న అంతస్తు కంటే పై అంతస్తు 12వ వంతు తక్కువ ఉండాలి. మేడల అంతస్తులు 11 వరకు ఉండవచ్చును. అంతస్తులు బేసి సంఖ్యలో ఉండాలి.

-: ఖాళీ స్థలము:-

ఇంటికి నాలుగు వైపుల ఖాళీస్థలముంటే ప్రశస్తము. తూర్పు ఖాళీ స్థలము పడమర ఖాళీస్థలము కంటే కొంచెము ఎక్కువ ఉండాలి. ఉత్తరపు ఖాళీస్థలము దక్షిణపు ఖాళీస్థలము కంటే ఎక్కువ ఉండాలి. ఈశాన్యభాగమున ఖాళీ స్థలముండుట శ్రేయస్కరము. నైర్ఋతి దిక్కున పాకీదొడ్డి కట్టాలి. బావి లేక పంపు లేక బోర్‌వెల్ ఈశాన్యమున ఉండాలి. ఉపగృహము నైర్ఋతి మూల గాని, వాయవ్య మూల గాని కట్టుట మంచిది. గృహమును పెంచాలంటే నాలుగు దిక్కులందు సమానంగా పెంచాలి. ఒక్కవైపు మాత్రమే పెంచకూడదు. అవసరం అనుకుంటే తూర్పు, ఉత్తర దిశలందు మాత్రము పెంచవచ్చును. దక్షిణ పశ్చిమ దిశలయందు మాత్రము పెంచకూడదు. తూర్పున పెంచితే మిత్ర వైరము. దక్షిణమున పెంచితే మృత్యు భయము. పడమరన పెంచితే ధనక్షయము. ఉత్తరమున పెంచితే మనస్తాపము కలుగుతుంది.

గృహానికి ప్రక్కన మరియొక గృహమును దక్షిణదిక్కున గాని, పశ్చిమ దిక్కున గాని నిర్మించుట గాని, కొనుట గాని శుభావహము కాదు. ఉత్తర దిక్కున గాని, తూర్పుదిక్కున నిర్మించుట గాని, కొనుట గాని మంచిది. ఒకవేళ దక్షిణ దిశలో గాని, పశ్చిమ దిశలో గాని గృహమును కొనవలసి వచ్చినచో లేక నిర్మించవలసి వచ్చినచో తన గృహమునకు రెట్టింపు దూరములో నిర్మించుట మంచిది. ఇది మాండవ్య వచనము.

గృహావరణములో ముండ్ల చెట్లు శత్రుభయమును, క్షీర వృక్షములు ధన నష్టమును కలుగచేయును. ఫల వృక్షములు సంతానం వలన వేదన కలుగచేయును. ఒకవేళ ఫలవృక్షములను ఛేదించటానికి ఇష్టము లేకపోతే ఆ చెట్లమధ్య ఒక శుభ వృక్షమును స్థాపించిన శుభము కలుగుతుంది.

కొందరు అరటి చెట్టు గృహావరణమందు మంచిదని చెప్పిరి. కాని, వశిష్ఠుడు మాత్రము అరటి, పసుపు, మాదీఫల వృక్షములు పనికిరావని దృఢముగ చెప్పెను. మామిడి చెట్లు, కొబ్బరి చెట్లుండుట శ్రేష్ఠము. సువర్ణ వృక్షమైనను గృహమందు పనికిరాదు. కాని, తులసి మొక్క సర్వపాప నాశకరము. కొందరు తులసికోట వంటింటికి ఎదురుగా నుంటే శుభకరమని చెప్తారు.

యది స్వర్ణమయం వృక్షం గృహమధ్యే న రోపయేత్ ।
అజిరే తులసీ వృక్షం రోపయేదఘనాశనమ్ ॥

-: జల ప్రవాహము :-

ఇంటిలోనుండి నీరు పోయేటందుకు ఏర్పరచిన తూము గాని, గృహావరణములో నున్న నీరు బయటకు పోయేందుకు ఏర్పరచిన తూము గాని ప్రాగాది దిశలందుండిన గలుగు ఫలితములు వాస్తు సంగ్రహములో చెప్పబడినవి.

శుభం మృతిశ్చ నిర్ధనం క్షయం చ పుత్రనాశనమ్ ।
సుఖం చ రాజ్య సంపదః ధనం క్రమేణ పూర్వతః ॥

తూర్పు నుండి బయటకు నీరుపోతే శుభము. అగ్నేయము నుండి పోతే మృతి. దక్షిణము నుండి పోతే దరిద్రము. నైర్ఋతి నుండి పోతే నాశము. పడమర నుండి పోతే సంతాన నష్టము. వాయవ్యము నుండి పోతే సుఖము. ఉత్తరము నుండి పోతే రాజ్యసంపద. ఈశాన్యము నుంచి పోతే ధనము కలుగును. కాలామృతందు తూర్పు ఈశాన్య ఉత్తర దిక్కులు మాత్రమే ప్రశస్తములని చెప్పబడింది.

గృహమునకు పడమర, దక్షిణ దిశలందున్న స్థలములను కలుపుకొనరాదు. అట్లు కలుపుకొనవలసి వచ్చినచో 6 సంవత్సరముల వరకు ఆ స్థలమును దొడ్లుగా గాని, తోటగా గాని ఉంచి, తదుపరి స్థలమందు కలుపుకొనవచ్చును.

వంటిల్లు ఇంటికి ఆగ్నేయ భాగమున ఉండుట ప్రశస్తము. దక్షిణ నైర్ఋతి దిశలందుండుట మధ్యమ పక్షము.

ఏ దిశయందైనను మూడు ద్వారములు బయటకు కనిపించునట్లు పెట్టరాదు. సామాన్యముగ అన్ని ద్వారములు భూమట్టమునకు సమాన స్థాయిలోనే ఉండాలి.

గర్భగృహము కంటె వసారాల భూమి కొంచెము పల్లముగా నుండాలి. ఇతరుల ఇంట్లోంచి దీపకాంతి తన సింహద్వారము నుండి గృహములోనికి రాకూడదు.

గృహ ఆవరణలో కట్టబడిన ఉపగృహములు ప్రధాన గృహము కంటె ఎక్కువ విశాలముగా గాని, ఎత్తుగా గాని యుండరాదు.

శుభమ్

ఆయా సన్నిహిత ప్రాంతములకు సూర్యోదయ, సూర్యాస్తమయ కాలములు

నెల		కాంచీపురం		తిరుపతి		కర్నూలు		వరంగల్		నిజామాబాద్		విజయవాడ		విశాఖపట్టణం		ముంబయి	
		సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ	సూ.ఉ	సూ.అ
ఏప్రిల్	10	6-05	6-19	6-07	6-22	6-10	6-28	6-02	6-23	6-08	6-29	5-59	6-19	5-47	6-07	6-29	6-50
	20	5-59	6-20	6-01	6-23	6-03	6-29	5-55	6-26	6-01	6-32	5-52	6-21	5-40	6-10	6-21	6-53
	30	5-54	6-21	5-55	6-24	5-58	6-32	5-49	6-28	5-54	6-35	5-46	6-23	5-34	6-12	6-15	6-56
మే	10	5-50	6-23	5-51	6-27	5-53	6-34	5-44	6-32	5-49	6-38	5-42	6-26	5-29	6-15	6-10	6-59
	20	5-48	6-26	5-49	6-28	5-50	6-37	5-41	6-35	5-45	6-42	5-39	6-29	5-26	6-19	6-06	7-03
	30	5-47	6-28	5-49	6-32	5-49	6-41	5-39	6-39	5-44	6-46	5-38	6-32	5-24	6-23	6-04	7-07
జూన్	10	5-48	6-32	5-48	6-36	5-49	6-44	5-39	6-43	5-44	6-50	5-38	6-36	5-24	6-26	6-04	7-11
	20	5-49	6-33	5-50	6-38	5-50	6-47	5-40	6-45	5-45	6-52	5-40	6-39	5-26	6-29	6-05	7-14
	30	5-52	6-36	5-52	6-40	5-53	6-49	5-43	6-47	5-48	6-54	5-42	6-40	5-28	6-31	6-08	7-15
జూలై	10	5-54	6-37	5-55	6-41	5-56	6-49	5-46	6-47	5-51	6-54	5-45	6-41	5-31	6-31	6-11	7-16
	20	5-57	6-36	5-58	6-40	5-59	6-48	5-49	6-46	5-54	6-53	5-49	6-39	5-34	6-30	6-15	7-14
	30	5-59	6-35	6-00	6-38	6-02	6-46	5-53	6-42	5-58	6-49	5-52	6-37	5-38	6-27	6-18	7-11
ఆగష్టు	10	6-01	6-31	6-02	6-34	6-05	6-41	5-56	6-37	6-01	6-44	5-54	6-32	5-41	6-22	6-21	7-06
	20	6-02	6-25	6-03	6-29	6-06	6-35	5-58	6-31	6-04	6-38	5-56	6-26	5-43	6-16	6-24	6-59
	30	6-02	6-19	6-04	6-22	6-08	6-29	6-00	6-24	6-06	6-30	5-58	6-18	5-45	6-08	6-26	6-51
సెప్టెంబరు	10	6-02	6-12	6-04	6-15	6-09	6-20	6-02	6-15	6-08	6-21	5-59	6-10	5-47	6-00	6-28	6-42
	20	6-02	6-05	6-05	6-07	6-10	6-12	6-03	6-06	6-09	6-12	6-00	6-02	5-48	5-51	6-30	6-33
	30	6-03	5-58	6-06	6-01	6-11	6-04	6-05	5-58	6-11	6-03	6-01	5-54	5-50	5-43	6-32	6-25
అక్టోబరు	10	6-03	5-52	6-06	5-53	6-12	5-57	6-07	5-50	6-13	5-55	6-03	5-46	5-51	5-35	6-34	6-16
	20	6-04	5-46	6-07	5-48	6-14	5-50	6-10	5-42	6-16	5-48	6-05	5-40	5-54	5-28	6-37	6-09
	30	6-07	5-41	6-10	5-43	6-17	5-45	6-13	5-37	6-20	5-42	6-08	5-34	5-57	5-22	6-41	6-03
నవంబరు	10	6-10	5-38	6-13	5-39	6-21	5-41	6-18	5-32	6-25	5-37	6-13	5-30	6-02	5-17	6-46	5-58
	20	6-15	5-38	6-18	5-39	6-26	5-40	6-23	5-30	6-30	5-35	6-18	5-29	6-07	5-15	6-52	5-56
	30	6-20	5-38	6-23	5-39	6-32	5-40	6-29	5-30	6-36	5-35	6-24	5-29	6-13	5-15	6-58	5-55
డిశంబరు	10	6-25	5-41	6-28	5-41	6-37	5-42	6-35	5-32	6-43	5-37	6-30	5-32	6-19	5-17	7-04	5-57
	20	6-31	5-45	6-34	5-46	6-43	5-46	6-41	5-36	6-48	5-41	6-35	5-36	6-25	5-21	7-10	6-01
	30	6-35	5-50	6-39	5-51	6-47	5-52	6-46	5-42	6-53	5-46	6-40	5-41	6-30	5-27	7-14	6-07
జనవరి	10	6-39	5-56	6-43	5-57	6-51	5-58	6-49	5-49	6-56	5-53	6-43	5-47	6-33	5-34	7-17	6-14
	20	6-41	6-02	6-44	6-03	6-52	6-04	6-50	6-55	6-57	6-00	6-43	5-53	6-34	5-40	7-18	6-20
	30	6-41	6-07	6-44	6-08	6-51	6-10	6-48	6-01	6-55	6-06	6-42	5-59	6-33	5-46	7-17	6-26
ఫిబ్రవరి	10	6-38	6-13	6-41	6-13	6-48	6-15	6-45	6-07	6-51	6-12	6-39	6-04	6-29	5-51	7-13	6-32
	20	6-34	6-14	6-37	6-16	6-44	6-18	6-40	6-11	6-46	6-16	6-34	6-08	6-24	5-55	7-07	6-37
	28	6-30	6-16	6-33	6-18	6-39	6-21	6-34	6-14	6-41	6-19	6-30	6-11	6-19	5-58	7-02	6-40
మార్చి	10	6-24	6-16	6-27	6-19	6-33	6-23	6-27	6-16	6-33	6-22	6-22	6-13	6-12	6-01	6-54	6-43
	20	6-18	6-18	6-21	6-20	6-25	6-25	6-19	6-19	6-25	6-05	6-14	6-15	6-04	6-03	6-46	6-45
	30	6-11	6-18	6-14	6-21	6-18	6-26	6-11	6-21	6-17	6-27	6-07	6-17	5-56	6-05	6-38	6-48

వింశోత్తరీ దశాంతర్దశా పట్టిక

రవి దశ – 6 సం.లు

గ్రహ అంతర్దశ	అంతర్దశ			మొత్తం		
	సం	నె	రో	సం	నె	రో
రవి	0	3	18	0	3	18
చంద్ర	0	6	0	0	9	18
కుజ	0	4	6	1	1	24
రాహు	0	10	24	2	0	18
గురు	0	9	18	2	10	6
శని	0	11	12	3	9	18
బుధ	0	10	6	4	7	24
కేతు	0	4	6	5	0	0
శుక్ర	1	0	0	6	0	0
రవి		---			---	
చంద్ర		---			---	

చంద్ర దశ – 10 సం.లు

అంతర్దశ			మొత్తం		
సం	నె	రో	సం	నె	రో
	---			---	
0	10	0	0	10	0
0	7	0	1	5	0
1	6	0	2	11	0
1	4	0	4	3	0
1	7	0	5	10	0
1	5	0	7	3	0
1	8	0	9	6	0
1	8	0	9	6	0
0	6	0	10	0	0
	---			---	

కుజ దశ – 7 సం.లు

అంతర్దశ			మొత్తం		
సం	నె	రో	సం	నె	రో
	---			---	
	---			---	
0	4	27	0	4	27
1	0	18	1	5	15
0	11	6	2	4	21
1	1	9	3	6	0
0	11	27	4	5	27
0	4	27	4	10	24
1	2	0	6	0	24
0	4	6	6	5	0
0	7	0	7	0	0

రాహు దశ – 18 సం.లు

గ్రహ అంతర్దశ	అంతర్దశ			మొత్తం		
	సం	నె	రో	సం	నె	రో
రాహు	2	8	12	2	8	12
గురు	2	4	24	5	1	6
శని	2	10	6	7	11	12
బుధ	2	6	18	10	6	0
కేతు	1	0	18	11	6	18
శుక్ర	3	0	0	14	6	18
రవి	0	10	24	15	5	12
చంద్ర	1	6	6	16	11	12
కుజ	1	0	18	18	0	0
రాహు		---			---	
గురు		---			---	

గురు దశ – 16 సం.లు

అంతర్దశ			మొత్తం		
సం	నె	రో	సం	నె	రో
	---			---	
2	1	18	2	1	18
2	6	12	4	8	0
2	3	6	6	11	6
0	11	6	7	10	12
2	8	0	10	6	12
0	9	18	11	4	0
1	4	0	12	8	0
0	11	6	13	7	6
2	4	24	16	0	0
	---			---	

శని దశ – 19 సం.లు

అంతర్దశ			మొత్తం		
సం	నె	రో	సం	నె	రో
	---			---	
	---			---	
3	0	3	3	0	3
2	8	9	5	8	12
1	1	9	6	9	21
3	2	0	9	11	21
0	11	12	10	11	3
1	7	0	12	6	3
1	1	9	13	7	12
2	10	6	16	5	18
2	6	12	19	0	0

బుధ దశ – 17 సం.లు

గ్రహ అంతర్దశ	అంతర్దశ			మొత్తం		
	సం	నె	రో	సం	నె	రో
బుధ	2	4	27	2	4	27
కేతు	0	11	27	3	4	24
శుక్ర	2	10	0	6	2	24
రవి	0	10	6	7	1	0
చంద్ర	1	5	0	8	6	0
కుజ	0	11	27	9	5	27
రాహు	2	6	18	12	0	15
గురు	2	3	6	14	3	21
శని	2	8	9	17	0	0
బుధ		---			---	
కేతు		---			---	

కేతు దశ – 7 సం.లు

అంతర్దశ			మొత్తం		
సం	నె	రో	సం	నె	రో
	---			---	
0	4	27	0	4	27
1	2	0	1	6	27
0	4	6	1	11	3
0	7	0	2	6	3
0	4	27	2	11	0
1	0	18	3	11	18
0	11	6	4	10	24
1	1	9	6	0	3
0	11	27	7	0	0
	---			---	

శుక్ర దశ – 20 సం.లు

అంతర్దశ			మొత్తం		
సం	నె	రో	సం	నె	రో
	---			---	
	---			---	
3	4	0	3	4	0
1	0	0	4	4	0
1	8	0	6	0	0
1	2	0	7	2	0
3	0	0	10	2	0
2	8	0	12	10	0
3	2	0	16	0	0
2	10	0	18	10	0
1	2	0	20	0	0

వివాహమునకు ఉపయోగించు రాశికూటాది పట్టిక

నక్షత్రము	రాశి	వర్ణం	వశ్యం	యోని	గణం	నాడి	రాశ్యధిపతి
అశ్విని	మేషం	క్షత్రియ	చతుష్పద	అశ్వం	దేవ	ఏక	కుజుడు
భరణి	మేషం	క్షత్రియ	చతుష్పద	గజం	మనుష్య	మధ్యైక	కుజుడు
కృత్తిక 1వ పాదము	మేషం	క్షత్రియ	చతుష్పద	మేషం	రాక్షస	పార్శ్వ	కుజుడు
కృత్తిక 2,3,4 పాదములు	వృషభం	వైశ్య	చతుష్పద	మేషం	రాక్షస	పార్శ్వ	శుక్రుడు
రోహిణి	వృషభం	వైశ్య	చతుష్పద	సర్పం	మనుష్య	పార్శ్వ	శుక్రుడు
మృగశిర 1,2 పాదములు	వృషభం	వైశ్య	చతుష్పద	సర్పం	దేవ	మధ్యైక	శుక్రుడు
మృగశిర 3,4 పాదములు	మిథునం	శూద్ర	మనుష్య	సర్పం	దేవ	మధ్యైక	బుధుడు
ఆర్ద్ర	మిథునం	శూద్ర	మనుష్య	శునకం	మనుష్య	ఏక	బుధుడు
పునర్వసు 1,2,3 పాదములు	మిథునం	శూద్ర	మనుష్య	మార్జాలం	దేవ	ఏక	బుధుడు
పునర్వసు 4వ పాదము	కర్కాటకం	బ్రాహ్మణ	జలచర	మార్జాలం	దేవ	ఏక	చంద్రుడు
పుష్యమి	కర్కాటకం	బ్రాహ్మణ	జలచర	మేషం	దేవ	మధ్యైక	చంద్రుడు
ఆశ్లేష	కర్కాటకం	బ్రాహ్మణ	జలచర	మార్జాలం	రాక్షస	పార్శ్వ	చంద్రుడు
మఘ	సింహం	క్షత్రియ	చతుష్పద	మూషికం	రాక్షస	పార్శ్వ	రవి
పూర్వఫల్గుని	సింహం	క్షత్రియ	చతుష్పద	మూషికం	మనుష్య	మధ్యైక	రవి
ఉత్తరఫల్గుని 1వ పాదము	సింహం	క్షత్రియ	చతుష్పద	గోవు	మనుష్య	ఏక	రవి
ఉత్తరఫల్గుని 2,3,4 పాదములు	కన్య	వైశ్య	మనుష్య	గోవు	మనుష్య	ఏక	బుధుడు
హస్త	కన్య	వైశ్య	మనుష్య	దున్న	దేవ	ఏక	బుధుడు
చిత్ర 1,2 పాదములు	కన్య	వైశ్య	మనుష్య	వ్యాఘ్రం	రాక్షస	మధ్యైక	బుధుడు
చిత్ర 3,4 పాదములు	తుల	శూద్ర	మనుష్య	వ్యాఘ్రం	రాక్షస	మధ్యైక	శుక్రుడు
స్వాతి	తుల	శూద్ర	మనుష్య	దున్న	దేవ	పార్శ్వ	శుక్రుడు
విశాఖ 1,2,3 పాదములు	తుల	శూద్ర	మనుష్య	వ్యాఘ్రం	రాక్షస	పార్శ్వ	శుక్రుడు
విశాఖ 4వ పాదము	వృశ్చికం	బ్రాహ్మణ	కీట	వ్యాఘ్రం	రాక్షస	పార్శ్వ	కుజుడు
అనూరాధ	వృశ్చికం	బ్రాహ్మణ	కీట	లేడి	దేవ	మధ్యైక	కుజుడు
జ్యేష్ఠ	వృశ్చికం	బ్రాహ్మణ	కీట	లేడి	రాక్షస	ఏక	కుజుడు
మూల	ధనుస్సు	క్షత్రియ	మనుష్య	శునకం	రాక్షస	ఏక	గురువు
పూర్వాషాఢ	ధనుస్సు	క్షత్రియ	చతుష్పద	వానరం	మనుష్య	మధ్యైక	గురువు
ఉత్తరాషాఢ 1వ పాదము	ధనుస్సు	క్షత్రియ	చతుష్పద	ముంగిస	మనుష్య	పార్శ్వ	గురువు
ఉత్తరాషాఢ 2,3,4 పాదములు	మకరం	వైశ్య	చతుష్పద	ముంగిస	మనుష్య	పార్శ్వ	శని
శ్రవణం	మకరం	వైశ్య	చతుష్పద	వానరం	దేవ	పార్శ్వ	శని
ధనిష్ఠ 1,2 పాదములు	మకరం	వైశ్య	జలచర	సింహం	రాక్షస	మధ్యైక	శని
ధనిష్ఠ 3,4 పాదములు	కుంభం	శూద్ర	మనుష్య	సింహం	రాక్షస	మధ్యైక	శని
శతభిషం	కుంభం	శూద్ర	మనుష్య	అశ్వం	రాక్షస	ఏక	శని
పూర్వాభాద్ర 1,2,3 పాదములు	కుంభం	శూద్ర	మనుష్య	సింహం	మనుష్య	ఏక	శని
పూర్వాభాద్ర 4వ పాదము	మీనం	బ్రాహ్మణ	మనుష్య	సింహం	మనుష్య	ఏక	గురువు
ఉత్తరాభాద్ర	మీనం	బ్రాహ్మణ	జలచర	గోవు	మనుష్య	మధ్యైక	గురువు
రేవతి	మీనం	బ్రాహ్మణ	జలచర	గజం	దేవ	పార్శ్వ	గురువు

వధూవర గుణమేళన చక్రము

వర నక్షత్రం

వధూ నక్షత్రం	అశ్వి భర కృ1	కృ2 రో మృ1,2	మృ3,4 ఆర్ద్ర పున1-3	పున4 పుష్య ఆశ్లే	మ పు.ఫ ఉ.ఫ1	ఉ.ఫ.2-4 హ చి1,2	చి3,4 స్వా వి1-3	వి4 అనూ జ్యేష్ఠ	మూ పూ.షా ఉషా1	ఉ.షా.2-4 శ ధ1,2	ధ3,4 శ పూ.భా1,3	పూ.భా4 ఉ.భా రే
అశ్విని	28 33 28	18 21 22	26 17 18	22 31 27	21 26 17	11 09 13	22 26 22	19 26 15	13 27 24	26 24 21	21 15 16	14 24 26
భరణి	34 28 29	19 22 15	18 26 26	30 23 24	21 19 28	21 19 06	14 29 22	19 17 19	20 20 27	28 26 10	10 20 24	22 16 28
కృత్తిక 1	27 27 28	17 09 15	19 20 21	25 26 23	17 21 22	15 15 18	27 15 19	16 20 26	24 19 14	15 10 25	25 25 19	17 19 11
కృత్తిక 2, 3, 4	18 18 19	28 19 25	16 17 18	22 23 20	19 23 24	21 21 23	22 10 14	21 25 31	20 13 09	14 10 23	29 31 23	20 22 14
రోహిణి	23 23 10	19 28 36	27 23 23	27 26 13	12 26 28	25 26 20	19 15 09	16 30 24	14 20 11	17 18 20	26 24 30	27 26 19
మృగశిర 1, 2	22 13 15	27 34 28	20 25 23	26 19 22	21 17 25	23 27 13	10 25 17	23 22 25	15 11 18	21 24 13	19 27 29	26 17 27
మృగశిర 3, 4	27 18 21	18 25 20	28 33 31	19 10 15	24 20 28	30 34 21	14 27 19	14 11 13	23 18 24	20 25 12	13 21 23	27 17 27
ఆర్ద్ర	19 27 21	18 24 26	34 28 25	13 20 13	23 29 22	24 24 27	20 27 20	13 17 04	16 27 27	22 22 17	18 11 16	19 27 27
పునర్వసు 1,3	19 26 22	19 23 24	32 24 28	16 23 16	22 27 21	23 24 25	18 27 21	13 20 05	13 26 27	27 23 17	18 11 17	19 27 28
పునర్వసు 4	21 28 23	20 24 25	19 10 14	28 35 28	15 20 14	18 18 20	20 27 20	19 26 10	08 20 21	28 27 21	12 07 11	17 25 25
పుష్యమి	30 21 26	23 24 17	10 18 21	35 28 30	18 14 23	26 27 12	11 26 21	20 19 22	17 11 22	26 25 13	04 14 18	24 18 27
ఆశ్లేష	25 23 22	19 12 21	13 12 15	28 28 28	15 15 17	20 20 26	25 11 16	15 20 26	22 16 08	12 13 27	18 18 12	18 20 12
మఘ	21 21 17	18 11 19	22 22 21	16 18 16	28 30 26	16 16 22	25 11 17	24 26 34	24 21 11	05 04 18	24 25 18	17 18 24
పూర్వఫల్గుని	27 19 21	22 25 17	20 28 27	22 16 16	30 28 34	24 22 08	11 25 19	26 24 24	19 19 27	21 18 04	11 19 24	23 16 24
ఉత్తరఫల్గుని 1	18 27 22	23 27 25	28 21 21	16 25 18	26 34 28	18 16 14	17 26 17	24 32 19	10 27 28	21 20 11	18 12 16	15 26 24
ఉ.ఫల్గుని 2,3,4 హస్త 13	21 16 21	25 23 30	23 23 19	28 21 17	25 19 28	25 24 16	25 16 18	27 13 15	28 29 26	25 16 16	10 14 18	29 27
చిత్ర 1,2	11 20 16	21 26 26	33 23 23	19 28 21	17 22 17	26 28 27	19 26 17	19 26 12	14 26 27	23 24 19	19 07 14	19 27 27
చిత్ర 3,4	13 06 19	25 20 12	19 26 24	20 12 26	23 09 15	24 27 28	20 19 26	28 11 25	28 13 21	17 19 18	18 24 18	22 11 21
స్వాతి	22 15 28	23 20 12	13 20 18	20 12 26	25 10 17	17 20 21	28 27 34	24 07 21	28 13 21	25 27 26	20 26 20	15 04 13
విశాఖ 1,2,3	27 29 17	12 16 27	27 26 26	28 28 15	13 25 25	25 27 21	28 28 20	10 23 18	23 26 18	22 23 27	21 20 25	19 20 13
విశాఖ 4	22 22 20	15 10 18	19 21 21	22 21 19	17 19 18	17 18 27	34 18 28	18 17 21	28 21 13	17 17 32	26 26 22	16 13 05
అనూరాధ	16 16 14	19 14 22	13 14 14	19 18 15	21 23 21	18 19 28	23 08 17	28 27 31	23 17 09	12 12 27	27 26 22	21 18 09
జ్యేష్ఠ	24 14 19	24 27 20	11 16 21	26 18 21	24 20 29	26 27 12	07 22 17	28 28 31	16 14 22	25 26 12	12 22 24	24 18 27
మూల	12 18 24	29 22 22	13 03 06	10 20 26	31 23 16	13 12 25	20 17 20	31 30 28	15 17 17	20 20 25	25 18 11	09 21 21
పూర్వాషాఢ	12 20 24	19 13 14	21 15 12	08 17 24	25 19 09	13 13 27	27 21 27	24 26 16	28 27 25	15 15 21	25 21 11	17 25 27
ఉత్తరాషాఢ 125	27 20 19	13 20 12	18 26 26	23 13 17	21 19 27	27 26 11	11 26 19	18 18 19	27 28 34	24 23 08	15 22 29	32 23 32
ఉ.షాఢ 2,3,4	27 14 08	11 18 24	26 28 23	24 09 11	27 28 28	27 20 20	19 12 11	25 19 25	34 28 18	15 15 22	22 28 31	32 23
శ్రవణం	28 29 16	14 17 22	20 22 22	27 28 13	06 22 23	26 25 17	24 23 16	14 28 22	16 25 19	28 25 25	17 17 23	30 32 23
ధనిష్ఠ 1,2	27 26 13	10 17 26	23 21 23	28 26 15	17 18 20	23 25 18	25 23 16	14 28 23	17 25 15	24 28 30	20 18 23	32 31 24
ధనిష్ఠ 3, 4	20 10 26	23 20 12	08 17 17	22 13 28	18 05 12	16 18 16	24 26 30	28 14 28	21 09 16	25 21 28	18 23 21	26 15 22
శతభిషం	20 11 26	30 27 19	10 19 19	14 05 20	25 11 19	17 21 18	19 22 25	28 12 26	29 16 13	18 21 20	28 33 28	18 07 14
పూర్వాభాద్ర 1,2,3 18	15 21 28	32 25 25	18 10 10	07 15 20	26 20 13	11 08 26	26 19 26	26 21 19	22 23 23	18 18 25	33 28 19	09 17 16
పూర్వాభాద్ర 4	25 20 24	31 31 24	17 17 13	20 14 19	25 17 15	17 18 19	28 21 21	27 12 15	30 29 24	25 20 27	19 28 18	23 20
ఉత్తరాభాద్ర	14 21 16	19 26 26	25 18 18	18 25 18	16 22 14	16 18 19	12 20 14	21 27 11	15 31 30	28 30 25	17 07 16	28 33 30
రేవతి	24 15 18	21 25 17	16 25 27	26 19 20	17 15 25	27 26 09	03 19 12	19 20 22	24 22 31	29 29 14	06 16 21	33 28 34
	25 24 11	14 17 26	25 24 25	24 27 13	12 22 22	24 26 20	13 11 05	12 27 22	27 30 21	19 22 22	14 16 18	29 33 28

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణకూటమును, వైశ్యులకు రాశి కూటము లేక స్త్రీ దీర్ఘకూటము, శూద్రులకు యోని పొంతనము శుభముగా ఉండి 18 గుణములకు పైన వచ్చినచో వివాహమునకు అధిక శుభం, ఏకగుణం శుభం. దేవ మనుష్య గణములు మధ్యమము, దేవ రాక్షస గణములు శత్రుత్వము, రాక్షస మనుష్య గణములు నిషిద్ధము. మనుష్య రాక్షసయోః వివాహాః న కార్యాః

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

గ్రహదినాధిపతులు - తారాబలము - దినాధిపతుల ఫలములు

పంచాంగములోని నక్షత్రము → / జన్మ (లేక) నామ నక్షత్రములు ↓			అశ్విని మఘ మూల	భరణి పూర్వఫల్గుని పూర్వాషాఢ	కృత్తిక ఉత్తరఫల్గుని ఉత్తరాషాఢ	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్ర ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూ.భాద్ర	పుష్యమి అనూరాధ ఉ.భాద్ర	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి
అశ్విని	మఘ	మూల	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9
భరణి	పూ.ఫల్గుని	పూ.షాఢ	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8
కృత్తిక	ఉ.ఫల్గుని	ఉ.షాఢ	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7
రోహిణి	హస్త	శ్రవణం	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6
మృగశిర	చిత్ర	ధనిష్ఠ	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5
ఆర్ద్ర	స్వాతి	శతభిషం	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
పునర్వసు	విశాఖ	పూ.భాద్ర	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
పుష్యమి	అనూరాధ	ఉ.భాద్ర	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1

1. జన్మతార **2. సంపత్తార** 3. విపత్తార **4. క్షేమతార** 5. ప్రత్యక్తార **6. సాధనతార** 7. నైధనతార **8. మిత్రతార** **9. పరమమిత్రతార**

రవిఫలము :- సాహసము, మనోచాంచల్యము, ఉష్ణము, ధనవ్యయము, సంచారము, కార్యాలస్యము, రాజకీయ వ్యవహారములు, నూతన వార్తా శ్రవణము, అకాల భోజనము మొదలగునవి కలుగును.

చంద్ర ఫలము :- నూతన వస్త్రలాభము, ధనలాభము, స్త్రీ సౌఖ్యము, బంధుమిత్ర దర్శనము, ఉత్సాహము, గౌరవము, మృష్టాన్న భోజన ప్రాప్తి, గొప్ప వారితో పరిచయము, శుభ వర్తమానము మొదలగునవి.

కుజఫలము :- సాహసము, ఇతరుల సహాయము కోరుట, వ్యవహారపు చిక్కులు, అకాలభోజనము, కలహము, ధన వ్యయము, ఆకస్మిక అపాయములు మొదలగునవి.

బుధ ఫలము :- క్రయ విక్రయములలో ధనలాభము, యత్నకార్యసిద్ధి, శాస్త్ర ప్రసంగము, శుభ వర్తమానము, సౌఖ్యము, పండితులతో పరిచయము, నూతన విషయములలో పాల్గొనుట మొదలగునవి.

గురు ఫలము :- దైవభక్తి, విద్యా గోష్ఠి, ధనలాభము, బంధు మిత్ర దర్శనము, పరోపకార బుద్ధి, సత్ప్రవర్తన, గౌరవము, అధికారము, ప్రయత్న కార్య జయము మొదలగునవి.

శుక్ర ఫలము :- స్త్రీ సౌఖ్యము, వాహన ప్రాప్తి, నూతన వస్త్రప్రాప్తి, సంగీత సాహిత్య గోష్ఠి, బంధుమిత్ర దర్శనము, వినోదములు, సద్గ్రంథ పఠనము మొదలగునవి.

శని ఫలము :- నీచ జన సహవాసము, ధన వ్యయము, మలిన వస్త్రధారణ, ప్రయత్న కార్య విలంబనము, అనాచారము, త్రిప్పుట, మనస్తాపము కలుగును.

రాహు ఫలము :- ధనవ్యయము, నీచ జన సహవాసము, యత్న కార్య విఘ్నము, వ్యవసాయమున ధనలాభము, సంచారము, దురాలోచనము, అకాల భోజనము మొదలగునవి కలుగును.

కేతు ఫలము :- విచిత్ర వస్తు ప్రాప్తి, పురాణ శ్రవణము, పుణ్యనదీ జల స్నానము, చోరభయము, విషజంతు సందర్శనము, కార్య విలంబము, సజ్జన సహవాసము, నష్ట ధన ప్రాప్తి కలుగును.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

ప్రయాణమునకు తిథి వార నక్షత్ర శూల, దానాది వివరములు

దిక్కులు	తిథిశూల	వార శూల	దోషసమయం	దానం	శుభవారాలు	నక్షత్రశూల	దానం	లగ్నశాంతి
తూర్పు	పాడ్యమి నవమి	శనివారం సోమవారం	గం 8:00 ని	పాలు	మంగళవారం	జ్యేష్ఠ ధనిష్ఠ	పెరుగు	తుల కుంభం
ఆగ్నేయం	తదియ ఏకాదశి	గురువారం శనివారం	గం 8:48 ని గం 2:24 ని	పెరుగు మినుములు				మకరం
దక్షిణం	పంచమి త్రయోదశి	గురువారం	గం 3:12 ని	పెరుగు	సోమవారం శనివారం	శ్రవణం అశ్విని	నూనె	మీనం వృశ్చికం
నైర్ఋతి	చవితి ద్వాదశి	సోమవారం శుక్రవారం	గం 2:24 ని గం 4:24 ని	పాలు యవలు				కటకం
పశ్చిమం	షష్ఠి చతుర్దశి	శుక్రవారం ఆదివారం	గం 4:48 ని	గోధుమలు నేయి	బుధవారం గురువారం	పుష్యమి రోహిణి	బెల్లం	ధనుస్సు సింహం
వాయవ్యం	సప్తమి పూర్ణిమ	మంగళవారం ఆదివారం	గం 4:48 ని గం 4:24 ని	బెల్లము నేయి				మేషం
ఉత్తరం	విదియ దశమి	బుధవారం మంగళవారం	గం 6:24 ని	గోధుమలు బెల్లము	శుక్రవారం ఆదివారం	హస్త పూర్వఫల్గుని	క్షీరాన్నం	వృషభం కన్య
ఈశాన్యం	అష్టమి అమావాస్య	బుధవారం	గం 6:48 ని	గోధుమలు				మిథునం

నవ గ్రహములకు జపహోమాదులు

గ్రహ నామం	నవ రత్నములు	అల్ప పూజ	జప పూజ	నవ ధాన్యములు	జప సంఖ్య	ఫలం
రవి	కెంపు	పగడం	అభిషేక	గోధుమ	6 వే	ఆరోగ్యం
చంద్ర	ముత్యం	వెండి	గౌరీ	బియ్యం	10వే	కార్యసిద్ధి
కుజ	పగడం	పగడం	సుబ్రహ్మణ్య	కందులు	7 వే	శత్రుజయం
రాహు	గోమేధికం	లాజావ	దుర్గాపూజ	మినుము	18వే	ధనప్రాప్తి
గురు	పుష్యరాగం	ముత్యం	నమక శివ సహస్రం	శెనగ	16వే	కుటుంబ వృద్ధి
శని	నీలం	లోహ	శివపూజ	నువ్వులు	19వే	ఆరోగ్యవృద్ధి
బుధ	పచ్చ	బంగారు	విష్ణుపూజ	పెసలు	17వే	బుద్ధిబలం
కేతు	వైఢూర్యం	లాజావ	గణపతి	ఉలవ	7 వే	ఆరోగ్యం
శుక్ర	వజ్ర	వెండి	లక్ష్మీపూజ	బొబ్బర్లు	20వే	ధనవృద్ధి

అత్యవసరముగా ప్రయాణము చేయవలసి వచ్చినప్పుడు సూర్యోదయ సమయమందు ఉత్తరదిశకును, మధ్యాహ్నమున తూర్పు దిశకును, అస్తమయమున పశ్చిమమునకును, అర్ధరాత్రి యందు దక్షిణమునకును, తిథి వార నక్షత్రాది వివేచన చేయకున్నను వర్జ్యమును వదిలి, గౌరీ పంచాంగమును గాని, హోరను గాని చూచుకొని బయలుదేరవచ్చును. తూర్పునకు 2,11 తిథులు, దక్షిణమునకు 2,7,12 తిథులు, పశ్చిమమునకు 3,8,13 తిథులు, ఉత్తరమునకు 5,10,15 తిథులును ఉత్తమములు. ప్రయాణము చేసినది మొదలు 9వ దినమున గాని, 9వ నక్షత్రమున గాని, 9వ తిథియందు గాని మళ్ళీ ప్రయాణము చేయరాదు. ప్రయాణ/ప్రవేశ/ప్రత్యక్ష నవముల యందు ప్రయాణము వల్ల ఇబ్బందులగును.

సూర్యోదయ సూర్యాస్తమయములు 6 గంటలకు అగుచో

	రాహు కాలము	గుళిక కాలము	యమగండము
వారములు	పగలు	పగలు	పగలు
ఆది	04:30 ల 06:00	03:00 ల 04:30	12:00 ల 01:30
సోమ	07:30 ల 09:00	01:30 ల 03:00	10:30 ల 12:00
మంగళ	03:00 ల 04:30	12:00 ల 01:30	09:00 ల 10:30
బుధ	12:00 ల 01:30	10:30 ల 12:00	07:30 ల 09:00
గురు	01:30 ల 03:00	09:00 ల 10:30	06:00 ల 07:30
శుక్ర	10:30 ల 12:00	07:30 ల 09:00	03:00 ల 04:30
శని	09:00 ల 10:30	06:00 ల 07:30	01:30 ల 03:00

వృషభ చక్రము		కలశ చక్రము	
01-03	మృత్యువు	00-01	శిరచ్ఛేదము
04-07	దుర్దశ	02-05	ప్రవాసము
08-11	ధైర్యము	06-09	అభయము
12-14	భ్రమణము	10-13	ధాన్యము
15-18	ధనము	14-17	నిర్ధనము
19-22	ధాన్యము	18-21	గర్భస్రావము
23-25	సంపత్తు	22-24	లక్ష్మీః
26-28	పశువృద్ధి	25-27	ఆయుష్యము

సూర్యనక్షత్రము మొదలు చంద్రనక్షత్రము వరకు లెక్కింపగా వచ్చు సంఖ్యను బట్టి పై ఫలములను తెలుసు కొనవలెను. వృషభ చక్రమునందు అభిజిత్తును గూడ చేర్చవలెను. **శంకుస్థాపనకు** వృషభ చక్రమును, **గృహ ప్రవేశమునకు** వృషభ, కలశ చక్రములు రెండును చూడవలెను.

పగలు 12 హోరలు – రాత్రి 12 హోరలు ; ప్రశ్నకాలే తు యా హోరా తస్యాఃు ఫలమవాప్నుయాత్ – పీయూషధారా

వారములు		1	2	3	4	5	6	7	8	9	10	11	12
ఆదివారము	పగలు	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
	రాత్రి	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
సోమవారము	పగలు	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
	రాత్రి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగళవారము	పగలు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
	రాత్రి	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర
బుధవారము	పగలు	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
	రాత్రి	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
గురువారము	పగలు	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
	రాత్రి	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
శుక్రవారము	పగలు	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శు	బుధ	చంద్ర	శని	గురు
	రాత్రి	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
శనివారము	పగలు	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర
	రాత్రి	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

సూర్యోదయ సూర్యాస్తమయ మధ్యకాలాన్ని 12చే భాగించి 12 కాలాలు చూసి ఫలాన్ని తెలుసుకోవాలి. అట్లే రాత్రికాలం ఫలాన్ని చూసుకోవాలి. శుభగ్రహ హోరలు శుభాన్ని, పాపగ్రహ హోరలు పాప ఫలాన్ని ఇస్తాయి.

హోరాకాలంలో చేయదగిన పనులు

రవి :- కోర్టు / రాజకీయ / ఆధికారిక వ్యవహారాలు, ఉత్తరాలు, దస్తావేజులు, నోట్లు వ్రాయడం, సన్మానాలు, న్యాయమైన పనులు, అధికారులను కలుసుకోవడం. ఉద్యోగ ప్రయత్నాలకు మంచిది.

చంద్ర :- గృహారంభం, గృహప్రవేశం, నగలు ధరించడం, వ్యవసాయారంభం, స్త్రీ సౌఖ్యం, గొప్పవారిని దర్శించటం, నీటి ప్రయాణం, క్రొత్తపాత్రల్లో భుజించడం, నౌకాయానం, ఉప్పు, ప్రత్తి, వెండి, కంచు, పశువులు, బెల్లం, పంచదార మొదలగు తెల్లరంగు వస్తువులు కొనడం.

కుజ :- కష్టనష్టాలు, చిక్కులు. దీనిలో మంచిపనులు ఆరంభించ కూడదు. విఘాతం, రక్తదర్శనం అవుతుంది. యుద్ధాలు, సాహసకృత్యాలు, భూసంబధమైన విషయాలు, సువర్ణం, తామ్రం, కంబళి మొదలగు వస్తువులు కొనడానికి మంచిది. ఇందుకు సంబంధించిన వ్యాపారాలకు కూడా మంచిది.

బుధ :- విద్య, శుభకార్యాలు, దస్తావేజులు, నూతన వ్యాపారం, ఆటలు, అప్పు తీర్చడం, ముద్రణ, సువర్ణం, వస్త్రాలు, ప్రత్తి, నూలు, చర్మం మొదలగు వ్యాపారాలకు మంచిది.

గురు :- ఉయ్యాల, ముక్కు, చెవులు కుట్టడం, శుభాలకు, గొప్పవారిని దర్శించడం, బహుమతులు పొందడం, ఉద్యోగ సంబంధమైన విషయాలు, బాకీలు వసూలు చేయడానికి, కొనడానికి, నూతన వస్త్రాలు, వివాహం, ఉపనయనం, గ్రంథరచన, ఉద్యోగంలో చేరడం.

శుక్ర :- సంబంధాలు నిశ్చయించడం, సంతకాలు పెట్టడం, ఔషధసేవ, నూతన వస్త్రాలు ధరించడం, సమస్త శుభకార్యాలు, నిశ్చయ తాంబూలాలు, ఏ వస్తువైనా అమ్మడం, నువ్వులు, నూనె, మినుములు, ఇనుము, నేతి వస్తువులు మొదలగు వ్యాపారాలకి మంచిది.

శని :- భూమి అమ్మడం, తైల సంబంధ వ్యాపారాలు, పొగాకు, దున్నలకు కాడిగట్టడం, తైల వ్యాపారాలు, గానుగ వేయడం.

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

నవగ్రహములు ద్వాదశ స్థానముల యందుండినప్పుడు ఇచ్చుచుండెడి గోచార ఫలములు

గ్రహః	1	2	3	4	5	6	7	8	9	10	11	12
రవి	స్థానచలనం	భయం	సంపత్తు	మానభంగం	భయం	శత్రుభయం	దేహపీడ	రోగం	భయం	లాభం	ఆరోగ్యం	వ్యయం
చంద్రుఁ	సౌజన్యం	వ్యయం	లాభం	రోగం	కార్యనాశనం	ధనం	లాభం	వ్యయం	వ్యాకులం	లాభం	సుఖం	దుఃఖం
కుజుఁ	భేదం	వ్యయం	లాభం	శత్రుపీడ	శత్రుభయం	ధనలాభం	కలహం	భయం	వ్యయం	చలనం	లాభం	రోగం
బుధుఁ	బంధనం	లాభం	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	వ్యయం
గురుఁ	గమనం	ధనలాభం	ఆపత్తు	నాశనం	సంపత్తు	క్లేశము	ఆరోగ్యం	హాని	ధనాగమనం	హాని	సంతోషం	పీడ
శుక్రుఁ	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభం	మానహాని	క్లేశము	భయం	ధనలాభం	హాని	సౌఖ్యం	లాభం
శనిఁ	విపత్తు	హాని	సంపత్తు	కుక్షిరోగం	సుతక్షయం	లక్ష్మీకరం	రాజదండం	దుఃఖం	రోగం	జాడ్యం	లాభం	క్లేశము
రాహుఁ	భయం	కలహం	సౌఖ్యం	మానహాని	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యువు	సంతానం	కలహం	లాభం	హాని
కేతుఁ	భయం	విరోధం	సుఖం	మానహాని	ధనక్షయం	సుఖం	భీతి	హాని	కలహం	విరోధం	ధనాగమనం	హాని

గౌరీ పంచాంగము

న తిథిర్న చ నక్షత్రం చ న యోగఃకరణం తథా । న హోరా యోగినీ చక్రం న లగ్నం న తమోగుణమ్ ॥
వ్యతీపాతే చ సంక్రాంతౌ భద్రాయా మశుభే దినే । శివాలిఖిత మాలోక్య సర్వత్ర విజయీ భవేత్ ॥

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
కాలములు శుభాశుభములు ౧	ఉద్యోగం	అమృతం	రోగం	విషం	ఉద్యోగం	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యోగం	అమృతం	విషం	జ్వరం	అమృతం
౩	విషం	ఉద్యోగం	ఉద్యోగం	శుభం	జ్వరం	అమృతం	ఉద్యోగం
౪	అమృతం	లాభం	అమృతం	ఉద్యోగం	లాభం	కలహం	జ్వరం
౫	శుభం	జ్వరం	లాభం	రోగం	అమృతం	లాభం	శుభం
౬	ధనం	అమృతం	ఉద్యోగం	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృతం	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	జ్వరం	లాభం	అమృతం	జ్వరం	అమృతం	లాభం

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
కాలములు శుభాశుభములు రాహు ౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృతం	విషం
౨	అమృతం	లాభం	ఉద్యోగం	రోగం	రోగం	జ్వరం	ఉద్యోగం
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యోగం	లాభం	ఉద్యోగం	లాభం	లాభం	అమృతం
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యోగం	శుభం	కలహం
౬	లాభం	అమృతం	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యోగం	విషం	ఉద్యోగం	ధనం	లాభం	అమృతం	అమృతం
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యోగం	విషం	లాభం

స్వస్తి శ్రీ చాన్ద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం 2024-2025

ఆనందాది యోగములు

	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఫలితములు
01	**అశ్విని**	**మృగశిర**	**ఆశ్రేష**	**హస్త**	**అనూరాధ**	**ఉత్తరాషాఢ**	**శతభిషం**	**ఆనందయోగము. (15 దినములలో కార్యసిద్ధి)**
02	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభిజిత్	పూర్వాభాద్ర	కాలదండనము. (27 దినములలో కార్యసిద్ధి అపశకునం)
03	కృత్తిక	పునర్వసు	పూర్వఫల్గుని	స్వాతి	మూల	శ్రవణం	ఉత్తరాభాద్ర	ధూమ్రయోగము. (15ది వరకు పనికాదు. సొమ్ము నష్టం)
04	రోహిణి	పుష్యమి	ఉత్తరఫల్గుని	విశాఖ	పూర్వాషాఢ	ధనిష్ఠ	రేవతి	ధాత్రీ యోగం. (15ది.లలో కార్యమగును. నీళ్ళకుండలు కనబడును)
05	**మృగశిర**	**ఆశ్రేష**	**హస్త**	**అనూరాధ**	**ఉత్తరాషాఢ**	**శతభిషం**	**అశ్విని**	**సౌమ్యయోగము. (16 ది.లలో కార్యమగును. సర్వసౌఖ్యము)**
06	ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభిజిత్	పూర్వాభాద్ర	భరణి	ధ్వాంక్ష యోగము. (కార్యహాని, దుఃఖ ప్రాప్తి)
07	**పునర్వసు**	**పూర్వఫల్గుని**	**స్వాతి**	**మూల**	**శ్రవణం**	**ఉత్తరాభాద్ర**	**కృత్తిక**	**ధ్వజ యోగము. (27 ది.లలో కార్యసిద్ధి, వేశ్యాగమనము)**
08	**పుష్యమి**	**ఉత్తరఫల్గుని**	**విశాఖ**	**పూర్వాషాఢ**	**ధనిష్ఠ**	**రేవతి**	**రోహిణి**	**శ్రీవత్స యోగము. (లాభము)**
09	ఆశ్రేష	హస్త	అనూరాధ	ఉత్తరాషాఢ	శతభిషం	అశ్విని	మృగశిర	వజ్రయోగము. (కార్యనాశనం చచ్చిన జంతువులు కన్పించును)
10	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభిజిత్	పూర్వాభాద్ర	భరణి	ఆర్ద్ర	ముద్గర యోగము. (కలహము, దుష్టశకునము)
11	**పూర్వఫల్గుని**	**స్వాతి**	**మూల**	**శ్రవణం**	**ఉత్తరాభాద్ర**	**కృత్తిక**	**పునర్వసు**	**ఛత్ర యోగము.(27 ది.లలో స్త్రీ లాభము కమల దర్శనము)**
12	**ఉత్తరఫల్గుని**	**విశాఖ**	**పూర్వాషాఢ**	**ధనిష్ఠ**	**రేవతి**	**రోహిణి**	**పుష్యమి**	**మిత్రయోగము. (27ది.లలో తీర్థ దర్శనము, సన్మిత్రలాభము)**
13	**హస్త**	**అనూరాధ**	**ఉత్తరాషాఢ**	**శతభిషం**	**అశ్విని**	**మృగశిర**	**ఆశ్రేష**	**మానస యోగము. (కార్యలాభము)**
14	**చిత్ర**	**జ్యేష్ఠ**	**అభిజిత్**	**పూర్వాభాద్ర**	**భరణి**	**ఆర్ద్ర**	**మఘ**	**పద్మ యోగము. (15 దినములలో ఐశ్వర్య ప్రదము)**
15	స్వాతి	మూల	శ్రవణం	ఉత్తరాభాద్ర	కృత్తిక	పునర్వసు	పూర్వఫల్గుని	లంబ యోగము. (కార్య విలంబనము అపశకునము)
16	విశాఖ	పూర్వాషాఢ	ధనిష్ఠ	రేవతి	రోహిణి	పుష్యమి	ఉత్తరఫల్గుని	ఉత్పాత యోగము. (ద్రవ్య నాశనం, అవమానం)
17	అనూరాధ	ఉత్తరాషాఢ	శతభిషం	అశ్విని	మృగశిర	ఆశ్రేష	హస్త	మృత్యుయోగము. (హాని. సర్పదర్శనము)
18	జ్యేష్ఠ	అభిజిత్	పూర్వాభాద్ర	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్ర	కాలయోగము. (అవమానము, వృద్ధ బ్రాహ్మణ దర్శనము)
19	**మూల**	**శ్రవణం**	**ఉత్తరాభాద్ర**	**కృత్తిక**	**పునర్వసు**	**పూర్వఫల్గుని**	**స్వాతి**	**సిద్ధయోగము. (14 దినములలో పనియగును. సువాసినీ దర్శనము)**
20	**పూర్వాషాఢ**	**ధనిష్ఠ**	**రేవతి**	**రోహిణి**	**పుష్యమి**	**ఉత్తరఫల్గుని**	**విశాఖ**	**శుభయోగము. (14 దినములలో పనియగును)**
21	**ఉత్తరాషాఢ**	**శతభిషం**	**అశ్విని**	**మృగశిర**	**ఆశ్రేష**	**హస్త**	**అనూరాధ**	**అమృతయోగము. (కార్యసిద్ధి, వస్త్ర లాభము)**
22	అభిజిత్	పూర్వాభాద్ర	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	ముసలయోగము. (దుఃఖము)
23	శ్రవణం	ఉత్తరాభాద్ర	కృత్తిక	పునర్వసు	పూర్వఫల్గుని	స్వాతి	మూల	గదాయోగము. (వ్యతిరేకతలు కలుగును)
24	**ధనిష్ఠ**	**రేవతి**	**రోహిణి**	**పుష్యమి**	**ఉత్తరఫల్గుని**	**విశాఖ**	**పూర్వాషాఢ**	**మాతంగయోగము. (అశ్వలాభము. బ్రాహ్మణ దర్శనము)**
25	శతభిషం	అశ్విని	మృగశిర	ఆశ్రేష	హస్త	అనూరాధ	ఉత్తరాషాఢ	రాక్షసయోగము. (చెడ్డది. మిత్ర కలహము)
26	పూర్వాభాద్ర	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభిజిత్	చరయోగము. (దుర్వాక్య శ్రవణము)
27	**ఉత్తరాభాద్ర**	**కృత్తిక**	**పునర్వసు**	**పూర్వఫల్గుని**	**స్వాతి**	**మూల**	**శ్రవణం**	**స్థిరయోగము. (శుభాశుభ మిశ్రమము)**
28	**రేవతి**	**రోహిణి**	**పుష్యమి**	**ఉత్తరఫల్గుని**	**విశాఖ**	**పూర్వాషాఢ**	**ధనిష్ఠ**	**వర్ధమానయోగము. (శివాదర్శనము. ఉత్తమము)**

ఏక చక్రరథారూఢం
హాయసప్తక వాహనమ్ ।
అనూరుణా సేవ్యమానం
వందే సూర్యమహర్నిశమ్ ॥

Co Sponserd By:

Sri Chintha Narayana Sarma,
Hyderabad - 20. Ph: 94414 69232
In Cherished Memories of
Smt. Chintha Hymavathi and
sri Chintha Somasundara Josyulu
Smt. Chintha Lakshmi Devamma and
Chintha Venkata Kanaka Sundara Sarma

శ్రీ వేదమాత్రే నమః



శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్ట్ (రి)

(ISO 9001:2015 Certified Organisation)

ఇ.నెం. 1-6-1/2/6, చైతన్యపురి, హైదరాబాద్ - 500060.

Phone: 94905 13438, 98490 11009

Email: sjssstrust@gmail.com I www.sjssstrust.org

శ్రీ క్రోధి నామ సంవత్సరములో ట్రస్టు నిర్వహించు ముఖ్య కార్యక్రమ వివరాలు

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారి ఆరాధన : 2024, మే 09 మరియు 10 తేదీలలో (వైశాఖ శుద్ధ విదియ, తదియ)
(హైదరాబాదు-కుంట్లూరులో గల శ్రీ వేదవ్యాస పాఠశాల లో)

సంధ్యావందన శిక్షణా శిబిరము : 2024, మే 16 నుండి మే 26 వరకు (వైశాఖ శుద్ధ అష్టమి నుండి కృష్ణ తదియ వరకు)
(హైదరాబాదు-కుంట్లూరులో గల శ్రీ వేదవ్యాస పాఠశాల లో)

రాయలసీమ ప్రాంత వేద విద్వన్మహా సభలు : 2024, జూలై 12 నుండి జూలై 14 వరకు (ఆషాఢ శుక్ల షష్ఠి నుండి అష్టమి వరకు)
(శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా - ఆస్తిక వరేణ్యుల సహకారములతో)

తెలంగాణ రాష్ట్ర వేద విద్వన్మహా సభలు : 2024, అక్టోబర్ 24 నుండి అక్టోబర్ 27 వరకు (ఆశ్వయుజ కృష్ణ అష్టమి నుండి ఏకాదశి వరకు)
(హైదరాబాద్, తెలంగాణ - ఆస్తిక వరేణ్యుల సహకారములతో)

స్మార్త విద్వన్మహా సభలు : 2025, జనవరి 03 నుండి జనవరి 05 వరకు (పుష్య శుద్ధ చవితి నుండి పుష్య శుద్ధ షష్ఠి వరకు)
(హైదరాబాద్, తెలంగాణ - ఆస్తిక వరేణ్యుల సహకారములతో)

Bank Details:
S.J.S.S.S. Trust:

SB A/C NO: 523401000021 26, Bank of Baroda, Uppal Branch, Hyderabad.
IFSC Code: BARBOUPPALX (Please read it as BARB ZERO UPPALX)

ఈ సంస్థకు ఆదాయ పన్ను చట్టం క్రింద పన్ను మినహాయింపు సౌకర్యం కలదు. Under Section 80 G

Scan to PAY